వాల్యూం VI
నంబరు 3

18 ఆగస్టు, 1988
గురు వారము
(శక సం. 1910 శ్రావణం 27

# ఆంధ్ర ప్రదేశ శాసనసభ కార్యకలాపములు

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## అధికార నివేదిక

## OFFICIAL REPORT

విషయ సూచిక.

| | | పేజీలు |
|---|---|---|
| 1. | ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు ... . | 277 |
| 2. | సభా కార్యక్రమము ... ... | 305 |
| 3. | స్వల్పకాలిక చర్చ: ... .. | 306 |
| | రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు, సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి ("వెల్" లో 12 మంది రాయలసీమ గౌరవ సభ్యుల నిరాహారదీక్ష ప్రారంభమైనది) (మార్షల్ అభ్యర్థనతో సభ్యులు సభ వెలుపలికి వెళ్ళుట జరిగినది ) | |
| 4. | సభా సమక్షమునందు వుంచిన పత్రములు | 395 |
| 5. | ప్రభుత్వ బిల్లు : | |
| | "1987" ఆంధ్రప్రదేశ సాధారణ అమ్మకాల పన్ను (నాల్గవ సవరణ) బిల్లు, (1987 సంవత్సరపు 46వ ఎల్. ఎ. బిల్లు) | 395 |
| | (ఆమోదించబడినది) | |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT THE GOVERNMENT REGIONAL PRESS KURNOOL
1989

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధానాధికారులు

సభాపతి : శ్రీ బి. నారాయణరావు

ఉప సభాపతి : శ్రీ ఎం. వి. సూర్యనారాయణ రాజు

అధ్యక్షుల పేర్ల పట్టిక :
- శ్రీ బషీరుద్దీన్ బాబుఖాన్
- శ్రీ ఎ. మహిపాల్ రెడ్డి
- శ్రీ కె. వివేకానంద
- శ్రీ కె. ఎర్రన్నాయుడు
- శ్రీ శివరావు షేట్కార్
- శ్రీ డి. చిన్నమల్లయ్య

కార్యదర్శి : శ్రీ ఇ. సదాశివ రెడ్డి

సంయుక్త కార్యదర్శులు :
- శ్రీ ఎ. వి. బి. కృష్ణమూర్తి
- శ్రీ పి. వెంకటేశన్

ఉప కార్యదర్శులు :
- శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి
- శ్రీ పి. వి. కె. ఎల్. ఎన్. వి. రాఘవ శర్మ
- శ్రీ కె. ఆర్. గోపాల్

సహాయ కార్యదర్శులు :
- శ్రీ టి. మురళీధర రావు
- శ్రీ వి. వి. భాస్కర రావు
- శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి
- శ్రీ బి. కె. రామారావు
- శ్రీమతి ఎన్. బి. సుమిత్రాబాయి
- శ్రీ ఎ. ఈశ్వర శాస్త్రి
- శ్రీ ఎ. పద్మనాభన్
- శ్రీ బి. సూర్యనారాయణ రెడ్డి
- శ్రీమతి యం. వి. యస్. జయలక్ష్మి

చీఫ్ రిపోర్టర్ : శ్రీ ఎం. హెచ్. కేశవరావు

పదకొండవ సమావేశము (పద్దెనిమిదవ రోజు)

గురువారము, 18 ఆగస్టు, 1988

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు—వాగ్రూప సమాధానములు

క్రొత్త రైల్వే లైనులను వేయుటకు భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి.

171—

*9103— శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :— రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో క్రొత్త రైల్వేలైనులను వేయుటకు రాష్ట్ర ప్రభుత్వం యిటీవల భారత ప్రభుత్వమునకు ఏదైనా విజ్ఞప్తిని చేసిందా;

(ఆ) అయినచో, సూచించబడిన లైనుల పేర్లేవి ?

రోడ్లు భవనాల శాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి) :— (అ) అవునండి. దక్షిణ మధ్య రైల్వేలో నిర్మాణంలో వున్న రైల్వే లైనులను త్వరితంగా పూర్తిచేయడానికి అవసరమైన నిధులను సమకూర్చవలసిందిగా మరియు కొన్ని కొత్త రైలుమార్గాలు చేబట్ట వలసిందిగా కోరుతూ 14-6-1985 తేదీన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు అప్పటి రైల్వేశాఖ మంత్రిగారికి ఒక మెమోరాండమును సమర్పించడం అయింది

నిర్మాణంలో ఉన్న రైలు మార్గాలు:—

(ఆ) 1. నడికుడి, బీబీనగరుల మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ లైను (149 కి. మీ. పొడవు)

2. గుంటూరు నుండి మాచెర్ల వరకు మీటరుగేజ్ లైనును బ్రాడ్‌గేజ్ లైనుగా మార్చడం. (130 కి.మీ. పొడవు)

3. తేలాపూరు, పఠానుచెరువుల మధ్య కొత్తగా బ్రాడ్‌గేజ్ లైను వేయడం. (8.35 కి.మీ. పొడవు)

*An asterisk before the name indicates confirmation by the Member.

4. హైదరాబాదు, తేలాపూరు మధ్యభాగంలో జంటమార్గాలు చేయడం. (25.57 కి.మీ. పొడవు)

5. కాజీపేట, సికిందరాబాదుల మధ్య భాగంలో జంటమార్గాలు వేయడం. (45.40 కి. మీ. పొడవు)

6. ఆదిలాబాదు నుండి పింపలకుట్టి వరకు కొత్తగా బ్రాడ్‌గేజి లైను వేయడం. (21 కి. మీ. పొడవు)

అదిగాక—

కొత్తరైలు మార్గాలు:—

1. పటాన్‌చెరు నుంచి పెద్దపల్లి బ్రాడ్‌గేజు లైను.
2. నిజామాబాద్ నుంచి రామగుండం బి. జి. లైను
3. గుంటూరు నుంచి ద్రోణాచలం వరకు ఎమ్. జి. లైను నుంచి బి. జి. లైను ఇంప్రూవ్‌మెంటు.
4. నంద్యాల నుంచి ఎర్రగుంట్ల వరకు
5. నడికూడి నుంచి గూడూరు లేక కాళహస్తి వరకు.
6. కృష్ణా స్టేషనునుంచి వికారాబాద్ వరకు.
7. మాచెర్లనుంచి రాయచూరు వయా గద్వాల.
8. బిట్రబోలు నుంచి నిజాంపట్నం వరకు.
9. ఆదిలాబాద్ నుంచి పంపలకుట్టి వరకు ఇంప్రూవ్‌మెంటు
10. కర్నూలునుంచి సికింద్రాబాద్ వరకు కొత్త బి. జి. లైను.

వీటిని కొత్త రైలు మార్గాలుగా చేబట్టాలని సూచించడం జరిగింది

శ్రీ ఎమ్. కాశిరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, కోస్తా తీరప్రాంతాలలో తరచుగా తుఫానులు సంభవించి రైలురవాణాకు ఆటంకం కలుగుతున్నది. నడికూడి నుంచి శ్రీకాళహస్తి వరకు మెట్ట ప్రాంతాలమీదుగా పోయే రైలు మార్గాన్ని ప్రతిపాదించడం జరిగింది. దాని విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధతీసుకొని రవాణాలో ఆలస్యం నివారించడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటుందా?

శ్రీ కె. జానారెడ్డి :— సభ్యులు అభిప్రాయపడినట్టు దీని అత్యవసరాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చి పర్స్యూ చేస్తున్నాము. ప్రస్తుతం ఇది సర్వే స్టేజిలో— ప్రోగ్రెస్‌లో ఉన్నట్లు మాకు సమాచారం అందింది.

గౌరవ సభ్యుడు :— ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విశాఖపట్టణం, విజయనగరం, తూర్పుగోదావరి సైడు గురించి ఏమీ చెప్పలేదు. మాకు ఓవర్ బ్రిడ్జిలు చాలా అవసరం. కొత్త ఓవర్ బ్రిడ్జిలు గురించి ఏమైనా పరిశీలిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— రైల్వే మార్గాలు కొత్తవి ఏమైనా సూచించారా అనేది ప్రశ్న. వారు ఓవర్ బ్రిడ్జిల గురించి అడుగుతున్నారు. దీనికి దానికి సంబంధంలేదు. రాష్ట్రప్రభుత్వం ఏ అంశాలు ప్రతిపాదించిందో వాటి గురించి పర్స్యూ చేస్తున్నాము.

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి) :— నర్సరావుపేట నుంచి విజయపట్టణం వరకు కొత్త రైలు మార్గం గురించి అడిగామని పలువురు చెప్పారు. కోస్తా ఆంధ్రలో తుఫానులు, వరదలు వచ్చే ప్రాంతాలలో ఏందు ప్రయారటీ ఇస్తారా?

(జవాబు లేదు)

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి (నక్రేకల్) :— నడికుడి-బీబీనగర్ లైను 1974లో ప్రారంభించారు. ఇప్పటివరకు దిక్కులేదు. అది ఎప్పటికి పూర్తి అవుతుంది? మొదట ఉద్దేశించినవిధంగా పూర్తి చేయకుండా ఉండడానికి గల కారణం ఏమిటి? పూర్తి అయినటువంటి మిరియాలగూడ లైనుకు ట్రెయిన్ నడపకుండా ఉండడానికి కారణం ఏమిటి? దీనికి ఏమైనా ప్రయత్నం చేసారా? చేస్తే వారు ఏమి చెప్పారు? నడికుడి-బీబీనగర్ లైను తొందరగా పూర్తి చేయడానికి ఏమి ప్రయత్నాలు చేస్తున్నారు?

శ్రీ కె. జానారెడ్డి :— మిరియాలగూడ-విష్ణుపురం విరాటంగేజి వరకు గూడ్స్‌కు ఎలౌ చేయడానికి ఏర్పాటు చేసారు. ట్రాఫిక్‌కు మిరియాలగూడ నుంచి వాడపల్లికి సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— లైన్సు పూర్తిచేయకుండా ఇంతకాలం ఉంచటానికి కారణం ఏమిటి? ఇదివరకు ఇచ్చిన టైము కన్నా ఎక్కువ టైము తీసుకుంటున్నారు. దీనికి ఎలొకేషను తక్కువ చేస్తున్నారా? దీనికోసం ప్రభుత్వం ఏమి చేసింది?

మిస్టర్ స్పీకర్ :— ఇది సెంట్రల్ గవర్నమెంటు పరిధిలోనిది. స్టేట్ గవర్నమెంటు ఏమి చేయగలుగుతుంది?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— స్టేటు గవర్నమెంటు పర్సూ్య చేయాలి కదా.

మిస్టర్ స్పీకర్ —పర్సూ్య చేసారు, లెటర్సు వ్రాయడం జరిగింది.

శ్రీ కె. జానారెడ్డి :— నల్గొండ నుంచి నడికూడి పాసింజరు ఓపెన్ చేయడానికి అన్‌హ్యాండ్ ఉంది

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— ఆ లైను పూర్తికాకుండా ఎందుకు ఇంతకాలం ఆలస్యం జరుగుతున్నది. ఎలొకేషను లేదా? ఇదివరకు ఫలానా టైము నుంచి ఫలానా టైములో పూర్తి చేస్తామని చెప్పారు.

శ్రీ కె జానారెడ్డి — పూర్తి అయింది. మాకు ఇచ్చిన సమాచారం ప్రకారం పూర్తి అయింది. 27-2-1988 న విష్ణుపురం-నడికూడి 18 కిలోమీటర్లు It is also opened for goods traffic on 27th February, 1988. Further works for opening the section from Nadikudi to Nalgonda also for passenger traffic are on hand

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— నడికూడి నుంచి మాచెర్ల వరకు బ్రాడ్‌గేజి లైను ఏమి అయింది?

శ్రీ కె జానారెడ్డి:— నడికూడి నుంచి మాచెర్లకు 13 కోట్ల రూపాయల ఎక్స్‌పెండిచరు అయింది. ఇంకా పని జరుగుతున్నది

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి (గద్వాల్) — అధ్యక్షా, ఈస్టు లైన్ అండ్ వెస్ట్ లైన్ మధ్యలో ఉన్నటువంటి డిస్టెన్సు కట్ చేసేటటువంటి ముఖ్యమైన లింక్ ఏదైతే ఉందో మాచెర్ల టు రాయచూరు సర్వే పూర్తి అయి చాలాకాలం అయిన మాట వాస్తవమా ? సర్వే పూర్తి అయిన తరువాత సత్వరం చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వంనుంచి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దానిని చేబట్టడానికి ఏమి యాక్షను
ఉ. 8–40 తీసుకొంటారు ? సికిందరాబాదు—గుంతకల్లు లైనును బ్రాడ్‌గేజ్‌గా మార్చే ప్రతిపాదన పంపారా ? దేశవ్యాప్తంగా ఒకే గేజి మెథడ్ ఏర్పాటు చేయాలని ఆలోచన ఉన్నట్లుగా మనం పత్రికలద్వారా చూస్తున్నాం. బెంగుళూరు నుంచి మంగుళూరు రైల్వే లైను బ్రాడ్‌గేజిగా మార్చడం జరిగింది. అట్లాగే సికిందరాబాదు టు గుంతకల్లు రైల్వే లైనును బ్రాడ్‌గేజిగా మార్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వము నుంచి కేంద్ర ప్రభుత్వానికి ఏదైనా ప్రతిపాదన పంపారా ?

శ్రీ కె. జానారెడ్డి :— అధ్యక్షా, రాయచూరు—మాచర్లకు సంబంధించి ప్రతిపాదన పంపడం, మంత్రిగారిని ఈ విషయంలో కలసి మాట్లాడడం జరిగింది. సర్వే జరుగుతూంది. బోర్డు ఆఫ్ డైరెక్టర్సుకు పంపడం జరుగుతూంది అని అన్నారు. పరిస్క్రూ చేస్తున్నారు. సికిందరాబాదు-గుంతకల్లు బ్రాడ్‌గేజిగా మార్చే ప్రతిపాదన ఎంపలేదు. సికిందరాబాదు—కర్నూలు బ్రాడ్‌గేజి గురించి ప్రతిపాదన పంపాము. సర్వే జరుగుతూందని మాకు సమాచారం .....

మిస్టర్ స్పీకర్ :— సెంట్రల్ గవర్నమెంటు సబ్జక్టు తీసుకుని వచ్చి స్టేట్ గవర్నమెంట్‌మీద ఒత్తిడి చేస్తే ఎట్లాగు ?

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— కోస్తా తీరంలో పెరుగుతున్న రద్దీ తట్టుకోవడానికి క్రొత్తగా రైల్వే మార్గము ఏదీకూడా తీసుకునే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నట్లుగా లేదు. అట్లా ప్రయత్నించే అవకాశం కూడా లేని పరిస్థితులు ఉన్నాయి. తరువాత ప్రధానమైనటువంటి మార్గము కొవ్వూరు—మాచర్ల రైల్వే లైను వేసినట్లయితే చాలా వీలుగా ఉంటుంది. మన రాష్ట్రము పట్ల కేంద్ర ప్రభుత్వము శ్రద్ధ చూపించడంలేదని అటువంటి అసంతృప్తి మన రాష్ట్ర ప్రజలలో ఉంది. ఆందోళన ఉంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి శాసనసభలో తీర్మానం చేసి పంపితే బాగుంటుంది. తీరప్రాంతాలలో ఒక్కొక్కసారి, రైల్వేలైను జామ్ అయితే వేరే మార్గము ఉండడము లేదు రైళ్ళు మళ్లించడానికి వేరే మార్గము లేదు కాబట్టి ఒంగోలు—మాచెర్ల నడికూడి వరకు రైల్వే లైను కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— రాష్ట్రములో కావలసినటువంటి రైల్వే లైన్ను గురించి శాసనసభలో తీర్మానం చేసి పంపడానికి ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు. ఒంగోలు—నడికూడి ప్రతిపాదనకు సంబంధించిన సమాచారం అవసరమని సభ్యులు కావాలంటే ఆ సభ్యులకు నేను అందచేస్తాను.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :— అధ్యక్షా, భద్రాచలం—విశాఖపట్టణం రైల్వే మార్గము గురించి వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి చెబుతూ వచ్చారు. భద్రాచలం నుంచి మణుగూరు అక్కడ నుంచి వైజాగు వరకు రైల్వే

లైను కొరకు ప్రతిపాదన ఎంపి ఎలోపల ఉన్నదా ? అయితే దీని విషయంలో కేంద్ర ప్రభుత్వానికి వ్రాసారా ? లేక పోతే యిక ముందైనా దాని గురించి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ కె. జానారెడ్డి :— మణుగూరు—విశాఖపట్టణం రైల్వే లైను ప్రతిపాదన గురించి నా దగ్గర సమాచారం లేదు. దీన్ని అవసరాన్ని గురించి ప్రతిపాదించేందుకు ప్రభుత్వానికి అభ్యంతరం లేదు. మీరు కోరిన ప్రతిపాదనలన్నీ పెట్టి శాసనసభలో తీర్మానం చేసి పంపడానికి ప్రభుత్వానికేమీ అభ్యంతరం లేదు. జిల్లాపరిషత్తులో ఎన్నో తీర్మానాలు చేసి పంపుతూ ఉంటారు. అవసరమైన రైల్వే లైన్సు గురించి పంపడం అవసరం. కాంప్రెహెన్సివ్‌గా లిస్టు తయారు చేసి పంపడానికి ప్రయత్నం చేద్దాము.

శ్రీ యం. ఓంకార్ :— కేంద్ర ప్రభుత్వానికి పంపాలనే ప్రతిపాదనలను జిల్లా పరిషత్తులలో చేసిన తీర్మానాలు లాగున అని వ్యాఖ్యానించడం చాలా దురదృష్టకరం విచారకరం మణుగూరు, రామగుండం వద్ద బొగ్గుగనులు ఉన్నాయి. అక్కడ థర్మల్ విద్యుత్ కేంద్రము, బారి జల కేంద్రము మొదలైనవి ఉన్నాయి. మణుగూరు, నుంచి రామగుండానికి వయా భూపాలపల్లి మీదుగా రైల్వేలైను ప్రతిపాదన 1974 సంవత్సరములో కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లుగా మీ దృష్టిలో ఉన్నదా ? పంపక పోయినట్లయితే ఆ ప్రతిపాదన మీరు ఎందుకు పెట్టలేదు. అదే విధంగా విశాఖపట్టణం లైను కూడా తీసుకొంటే బృహత్ పథకంగా ఉంటుంది. మన రాష్ట్ర ప్రభుత్వము నుంచి అటువంటి ప్రతిపాదన పంపారా ? పంపకపోతే పంపుతారా ?

శ్రీ కె. జానారెడ్డి :— మణుగూరు—రామగుండం విషయం ప్రస్తుతం నా దగ్గర లేదు. మణుగూరు—విశాఖపట్టణం కూడా లేదు. నేను తెలుసుకొని మరొకసారి సమాధానం యిస్తాను. జిల్లా పరిషత్తులు పంపినవి అన్నీకూడా మేము చేయము అవి కాదుగాని, ప్రతి చిన్న విషయం అని కాకుండా—ముఖ్యమైన విషయాలు గురించి అడగండి అని కోరుకుంటున్నాను.

ఆంధ్రప్రదేశ కల్లుగీత కార్మిక సంఘంనుండి మెమోరాండం

172—

*9678—సర్వశ్రీ ఎం. రామకిషన్ రావు (ఖమ్మం) బి. హనుమంతు (పాలేరు) జె. వెంకయ్య (అల్లూరు), ఎన్. రాఘవరెడ్డి :— అబ్కారీ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1988, ఏప్రిల్ మొదటి వారంలో ఆంధ్రప్రదేశ కల్లుగీత కార్మిక సంఘం నుండి రాష్ట్రంలోని గీతకార్మికుల సమస్యలకు సంబంధించి ఏదైనా మెమోరాండం ప్రభుత్వానికి అందినదా,

(ఆ) అయినచో, వారు విజ్ఞప్తి చేసిన సమస్యలేవి ? అందుపై తీసుకొన్న చర్య ఏమి ?

Minister for Excise (P. Ashok Gajapathi Raju) --(a) Yes Sir

(b) Copies of orders issued on several problems represented, are placed on the table of the House The other problems are under active consideration of the Government.

COPIES OF ORDERS ISSUED ON SEVERAL PROBLEMS REPRESENTED, ARE PLACED ON THE TABLE OF THE HOUSE

Copy of —

OFFICE OF THE COMMISSIONER OF EXCISE, ANDHRA PRADESH, HYDERABAD.

CR. No. 23607/87/Ex/E1 Dated 17th June, 1988

Sri Mohan Kanda, I A S, Commissioner of Excise

Sub —Excise — Sanction of Ex-gratia payments to the legal heirs of deceased tappers and disabled tappers — Instructions issued

Ref —1 This Office Cr No 18822/87/Ex/A2, dated 4th July, 1987
2 This Office Cr No 23607/Ex/E1, dated 13th November 1987
3 G O Ms No 145, Social Welfare Department, dated 4th July, 1985
4 Govt in Rev. Deptt Memo No 1648/T1/87, dated 3rd June, 1988

The attention of all the Excise Superintendents in the State is invited to the references cited and they are informed that the ex-gratia benefit sanctioned in G O. Ms No 145, Social Welfare Department, dated 4th July, 1985 is applicable to all the Tappers including those working under auction licensees, provided accident resulting in death or disability of a tapper is due to fall from a numbered Excise tree, while actually engaged in tapping Further they are requested to dispose of ex-gratia cases promptly

The receipt of the Circular Memo should be acknowledged

Sd/- K KRISHNA REDDY,
for Commissioner of Excise

OFFICE OF THE COMMISSIONER OF EXCISE, ANDHRA PRADESH, HYDERABAD

CR No 5500/88/Ex/E1. Dated 25th June, 1988

Sri Mohan Kanda I A S, Commissioner of Excise

Sub —Excise — While fixing ration for 1988-89 to TCS/TFT shops, additional trees sanctioned during 1987-88 shall be included — Instructions — Issued

During the meeting held with the representatives of Toddy Tappers Associations on 3rd June, 1988, it was represented that the additional trees sanctioned to TCS/TFT shops shall be included while fixing the ration for the Excise year 1988-89.

After careful examination of the demand, it is felt that the demand of the representatives is justified and deserves consideration

All the Excise Superintendents are therefore requested to see that while fixing ration for the Excise year 1988-89, trees actually consumed out of additional trees sanctioned during the Excise year 1987-88 shall also be included in the regular quota of the respective TCSs/TFTs

Sd/- K KRISHNA REDDY,
Assistant Secretary.

OFFICE OF THE COMMISSIONER OF EXCISE,
ANDHRA PRADESH, HYDERABAD.

Cr. No. 5500/88/Ex/E1, Dated 28th June, 1988

Sri Mohan Kanda, I A S, Commissioner of Excise

Sub —Excise — Fixation of ration and assignment of topes to T. C. Ss. and T. F. Ts. — Certain instructions -- Issued.

Ref —1 This Office Cr No. 17750/Ex/E1/83, dated 3rd May, 1983.
2 This Office Cr No 9999/Ex/E1/84, dated 31st May, 1984
3 This Office Cr No 9090/Ex/E1/85, dated 31st May, 1985
4. This Office Cr. No 8181/86/Ex/E1, dated 26th June, 1986

On representation that in certain cases though local trees are available, trees from long distances are being allotted to T. Cs / T F. Ts. and local trees are allotted to big contractors causing inconvenience to the poor tappers involving more transport charges etc, instructions have been issued in this office reference cited first to all the Excise Superintendents to give an opportunity to the district representatives of tappers Associations to represent their cases regarding allotment of trees to T.Cs./T F.Ts. fixing a date as early as possible by 15th of May Where there is difference of opinion between the representatives regarding allotment of trees, discretion should be used by the Excise Superintendents to help the tappers.

2 The above instructions were reiterated in this office reference 2nd to 4th cited However, inspite of issuing clear instructions, it is again brought to the notice of the Commissioner during the meeting of the representatives of the Tappers Associations held on 3rd June, 1988 that most of the Excise Superintendents have not convened the meeting of Tappers Associations before preparations of statements of allotments of trees of their districts

3 Therefore, all the Excise Superintendents are directed to convene a meeting of representatives of District Tappers Associations to give them an opportunity to represent their grievances, take into consideration the representations made by them, besides the other representations received in writing and then prepare statements of allotment of trees in accordance with the rules ensuring that no inconvenience or injustice is caused to the local tappers and local trees are made available to them keeping in view their need and eligibility.

4. A certificate in the following proforma duly signed by the Excise Superintendent should be enclosed to the statement of allotment of trees submitted to the Commissioner of Excise through the Deputy Commissioner of Excise.

"Certified that in accordance with the instructions issued in Cr. No 5500/88/Ex/E1, dated June, 1988 a meeting of the representatives of the Tappers Associations of the district was convened on ——— ——————— at ——————— and the enclosed statement is prepared following the rules, instructions and the Excise Policy and after careful consideration of all the representations and grievances including those made in the meeting on the above date I further certify that local trees have not been proposed for allotment to other shops without meeting the needs of the local tappers in accordance with their needs and eligibility.

EXCISE SUPERINTENDENT.

5. The Deputy Commissioners of Excise are requested to ensure that the above instructions are complied with in letter and spirit They will be held personally responsible if any of the Excise Superintendents in their Division devite from the above instructions resulting in complaints at a later date. They should fix dates of meeting for each district so that the entire process is completed by 15th July, 1988 and see that the date of meeting is properly notified to the concerned Tappers Associations

6 Receipt of these instructions should be acknowledged forthwith

Sd/- MOHAN KANDA,
Commissioner of Excise.

OFFICE OF THE COMMISSIONER OF EXCISE,
ANDHRA PRADESH, HYDERABAD

CR No 24917/88/Ex/E1, Dated 11th July, 1988

Sri Mohan Kanda, I A S, Commissioner of Excise.

Sub —Excise — Prakasam District — Problems faced by the tappers — Reg

Ref —Representations from tappers of Prakasam district.

It has been alleged by the Tappers of Prakasam district that some members of the Executive Staff of Excise Department are demanding "Dasara Mamools' from the tappers of T C Ss /T F Ts

The Excise Superintendent, Prakasam is therefore directed to issue suitable instructions to all his subordinates immediately to desist from such practice. The Excise Superintendent should take stern action against the concerned in case any instance of demand of Dasara Mamools is brought to his notice

Receipt of this circular memo should be acknowledged.

Sd/- MOHAN KANDA,
Commissioner of Excise.

OFFICE OF THE COMMISSIONER OF EXCISE,
ANDHRA PRADESH, HYDERABAD

CR No. 25488/88/Ex/E1, Dated 20th July, 1988

Sri Mohan Kanda, I.A.S, Commissioner of Excise

Sub.—Excise — Amendment to rule 15 of Andhra Pradesh Excise (Tapping of Trees and Toddy Shops Special Conditions of Licences) Rules, 1969 — Orders — Issued.

Ref -G O Ms No 484, Revenue (T) Department, dated 1st July, 1988.

A copy of the G O. cited is herewith communicated to all Excise Superintendents and Deputy Commissioners of Excise for information and necessary action.

Sd/- K. KRISHNA REDDY
Assistant Secretary.

Copy of·

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Excise — Amendment to rule 15 of Andhra Pradesh Excise (Tapping of Trees and Toddy Shops Special Conditions of Licences) Rules 1969 — Orders — Issued.

G. O. Ms. No 484, Revenue (T) Department
Dated the 1st July, 1988

Read the following –

1. From the Commissioner of Excise, Cr No 6466/88/Ex/E1, dated 31st March, 1988

ORDER

The following Notification shall be published in the Extraordinary issue of Andhra Pradesh Gazette, dated 11th July, 1988

(By Order and in the Name of the Governor of Andhra Pradesh.)

MOHAN KANDA,
Ex Officio, Secretary to Government.

NOTIFICATION

In exercise of the powers conferred by Section 72 read with Sections 22 and 25 of the Andhra Pradesh Excise Act, 1968 (Andhra Pradesh Act 17 of 1968), the Governor of Andhra Pradesh hereby makes the following amendment, to the Andhra Pradesh Excise (Tapping of Trees and Toddy shops Special Conditions of Licences) Rules, 1969 issued in Memo. No. ER-3/69-2, Revenue, dated the 4th November, 1969 and published in issue No. 31 of Rules Supplement to Part-II, Extraordinary of Andhra Pradesh Gazette, dated the 7th November, 1969 as subsequently amended

AMENDMENT

In Sub rule (1) of rule 15 of the said rules, for the words "Deputy Commissioner of Excise", the words "Collector within the concerned District and Deputy Commissioner of Excise within the Division, subject to availability of trees", shall be substituted.

MOHAN KANDA,
Ex. Officio, Secretary to Government.

OFFICE OF THE COMMISSIONER OF EXCISE,
ANDHRA PRADESH, HYDERABAD

CR. No 12367/88/Ex/E1-I, Dated 22nd July, 1988

Sri Mohan Kanda, I A S, Commissioner of Excise

Sub —Excise — Marking of Excise Trees — Representation o T C Ss /T F Ts — Certain instructions — Issued

Ref —This office Cr No 8181/86/Ex/E1-II, dated 19th July, 1986

During the meetings held with the representatives of Toddy Tappers Associations on 3rd June, 1988, it was represented that in most of the cases marking of the trees is not being done in time even after payment of tree Tax and Tree Owners Rent and undue delay is being caused, and that the tappers are being penalised for none of their fault

Instructions have already been issued in reference cited that trees should be marked within ten days from the date of filing of challans of Tree Tax and receipts of Tree Owners Rent together with the application for issuing form T S 6 (Intimation slips) for marking of trees Non-compliance of these instructions is viewed seriously

All the Excise Superintendents are once again directed to take necessary action in the matter and issue suitable instructions to the Subordinate Officers concerned and ensure marking of trees accordingly and also see that tappers are not penalised Drastic action should be taken against the erring Tree Markers/Head Constables for not marking the trees in time even after completion of all formalities by the tappers Action should also be taken against the Excise S Is and C Is who are responsible to supervise the work of the Tree Markers/Head Constables.

The Excise Superintendents and the Assistant Excise Superintendents should supervise topes and scrutinise the Registers S No 6 (Marking of trees) in their tours

Suitable instructions should be issued to Circle Inspectors, Sub-Inspectors, Tree Markers/Head Constables in the matter

Receipt of this circular should be acknowledged

Sd/ MOHAN KANDA,
Commissioner of Excise.

OFFICE OF THE COMMISSIONER OF EXCISE,
ANDHRA PRADESH, HYDERABAD

Sri Mohan Kanda, I A S, Commissioner of Excise.

D O on CR No 12367/88/Ex/E1, dated 22nd July, 1988

Dear Sir

Sub —Excise — Financial Support — Loans to Toddy Tappers Co operative Societies and Licensees under Tree for Tapper Scheme, which are dealing with toddy business — Regarding.

As you are aware large number of toddy shops are being allotted to the Tappers under Toddy Tappers Co-operative Societies and Tree for Tapper Scheme Year after year in accordance with the Excise Policy of the Govern-

ment These Tappers Co-operative Societies are formed under the provisions of the Co-operative Act and Rules Excise Superintendents are empowered under Co-operative Act to act as functional Registrars in respect of the Toddy Co-operative Societies of the District

(2) During the meeting held recently with the representatives of the Tappers Associations it has been represented to provide financial support i e, loans to tappers under Toddy Tappers Co-operative Societies and Tree for Tapper Scheme, which are dealing with toddy business in the off season as consumption loans Recovery can be ensured by implementing that non-repayment will entail cancellation of the tapping licence given by this Department As far as members T C Ss are concerned the Co operative Banks and in respect of the others, the concerned & R R Banks should come forward in this regard

(3) I therefore request you to advise me with regard to the detailed procedure to be followed by the Toddy Tappers Co-operative Societies and the tappers under Tree for Tapper Schemes for securing financial assistance so as to enable me to issue suitable instructions to the Excise Superintendents Please also issue necessary instructions to all the Banks to advance loans to the T C Ss / T F Ts after getting all formalities completed A copy of the instructions issued to the Banks may also kindly be furnished to me together with the procedure for securing loans by the Societies and Tree for Tapper Schemes.

Yours Sincerely,

Sd/- MOHAN KANDA

OFFICE OF THE COMMISSIONER OF EXCISE
ANDHRA PRADESH, HYDERABAD

CR No 12367/88/Ex/E1, Dated 26th July, 1988

Sri Mohan Kanda, I A S, Commissioner of Excise

Sub —Excise — Licences under T F T. Scheme — Sale of Toddy by wife of the T F T licensee — Issue of Authorisation — Regarding

During the meeting held with the representatives of Toddy Tappers' Associations on 3rd June, 1988, it was represented that certain Excise Officials are insisting that the wife of the Licensee under T F T scheme should obtain Nowkarnama" for conducting sales on behalf of the husband

Insisting for a Nowkarnama by the wife of a tapper under T F T scheme may not be necessary in view of the proviso to sub rule (1) of rule 32 of Andhra Pradesh Excise Arrack & Toddy Licences (General Conditions) Rules, 1969

Further instructions have already been issued in clause (viii) of para 1 10 of Excise Policy for 1987-88 for issue of Authorisation Card along with the licence which enables the licensee under T F T scheme to get the toddy sold by any other person including his wife

The Excise Superintendents are therefore direct their subordinate officers not to insist the licensee under T F T scheme to obtain Nowkarnama in favour of his wife to conduct the sales of toddy on his behalf They should issue Authorisation Cards in respect of all T F T Licensees as per clause (viii) of para 1 10 of Excise Policy for 1987-88.

Suitable instructions issued to Circle Inspectors and Sub-Inspectors in the matter may be copied to this office.

Receipt of this circular should be acknowledged

Sd/- MOHAN KANDA,
Commissioner of Excise.

GOVERNMENT OF ANDHRA PRADESH

Letter Cr No 12367/88/Ex/E1-II, Dated 29th July, 1988

From
Sri Mohan Kanda, I A S
Commissioner of Excise,
Andhra Pradesh, Hyderabad.

To
The Principal Secretary
to Government,
Revenue Department,
Andhra Pradesh Hyderabad

Sir,

Sub -Excise — Translation of Excise Act & Rules — into Telugu Version — request — Regarding

I am to invite kind attention of the Government to the subject cited and to state that during the meeting with the representatives of Tappers Associations on 3rd June, 1988 under the Chairmanship of Hon'ble Minister for Excise it has been represented that Telugu Version of Excise Act and Rules may also be issued

I am therefore to request the Government kindly to address the translator to Government to get the Excise Act and Rules Translated into Telugu so as to enable for Publication of the Act and Rules in Telugu

Yours faithfully,
Sd/- V RAMCHANDRA REDDY
for Commissioner of Excise

**OFFICE OF THE COMMISSIONER OF EXCISE.**

**ANDHRA PRADESH, HYDERABAD**

CR No 12367/88/Ex/E1, Dated 29th July, 1988

Sri Mohan Kanda, I A S, Commissioner of Exciee.

Sub —Excise — Certain allegations against Sri Shyam Sunder Rao, Seetharamaiah, Excise Inspectors and Sri Hanumantharao, ,High Court, and C Is staff Chirala, Prakasam district — enquiry report called — for — Regarding.

During the meeting with the representatives of Tappers 5 Associations held on 3rd June, 1988 under the Chairmanship of Hon'ble Minister for Excise, the District Tappers Association, Prakasam, Chirala has levelled the following allegations

(a) Circle Inspector of Excise, Chirala is demanding Rs 3,000/- for new T F T licence and even the licences under T F T who have won in appeal are harrased and abused.

(b) Rs 15/- is being collected forcibly from the tappers by Circle Inspectors of Excise staff for marking a tree.

(c) Sarvasri Shyam Sunder Rao, Seetharamaiah, Excise Inspector of Chirala and Sri Hanumantha Rao, Head Constable are forcibly collecting Rs 150.00 for allowing tapping of toddy Trees

(d) Deccan Meals are being collected from TCS, TFT. members forcibly

The Deputy Commissioner of Excise, Guntur is therefore requested to investigate into the allegations levelled by the Tappers Association and send his report within a week positively as the file is to be circulated to the Hon'ble Minister

Sd/- V RAMCHANDRA REDDY,
Joint Secretary.

శ్రీ యన్. రాఘవరెడ్డి:—అసలు ప్రశ్నఏమిటంటే: (అ) 1988 ఏప్రిల్ మొదటి వారములో ఆంధ్రప్రదేశ్ కల్లు గీత కార్మిక సంఘం నుండి రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలకు సంబంధించి ఏదైనా మెమోరాండం ప్రభుత్వానికి అందినదా? (ఆ) అయినచో వారు విజ్ఞప్తి చేసిన సమస్యలేవి? అందుపై తీసుకున్న చర్య ఏమిటి? అని ప్రశ్న ఉంది. మంత్రిగారు సమస్యలు ఏమిటో చెప్పలేదు. పైగా మాకు ఎన్నో పేజీలతో ఒక ఇంగ్లీషు కాపీ సప్లయి చేశారు. తెలుగు అనేది ఈ శాసనసభకు గీత లేదు.

మిస్టర్ స్పీకర్ :— గవర్నమెంటు యివ్వాలి.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— యింత పెద్ద ఆన్సరు యింగ్లీషులో యిచ్చారు. మంత్రి గారికి తెలుగు తెలియదు కనుక తెలుగులో యివ్వలేకపోతున్నారు. మెమోరాండం కాపీ అడిగాము అది కూడా పెట్టలేదు. మెయిన్ డిమాండ్సు గురించి శాసనసభ పిటీషన్సు కమిటీకి సమర్పించాము. దీని గురించి పిటీషన్సు కమిటీ రిపోర్టు కూడా పెట్టింది. ఆ రిపోర్టులో గవర్నమెంటును కొన్ని విషయాలు కన్సిడరు చేయమని పెట్టారు. శాసనసభ పిటీషన్సు కమిటీ పెట్టిన రిపోర్టు వలన ప్రభుత్వానికి ఒక పైస కూడా నష్టము లేదు. లైసెన్సులు అని పెట్టారు. దాని వలన ప్రతి ఏడాది పోయి అక్కడ అబ్కారీ ఉద్యోగులకు లంచాలు యిచ్చి లైసెన్సులు తెచ్చుకోవాలి. ఈ సరదా ఏమిటి ప్రభుత్వానికి? నాకు అర్థం కాదు. రెండవది రిజర్వేషను సిస్టము తీసివేయలేదు. గత 30 ఏండ్లుగా ఆ చెట్లు నుంచి గీత గీసుకుంటున్న వారిని బ్లాకు మెయిలు చేసి యిబ్బందులు పెడుతున్నారు. వీరిని పొలిటికల్‌గా ఉపయోగించు కుంటున్నారు.పదే పదే ఈ విషయాన్ని తీసుకునే వస్తున్నాము. దీని మీద ఏమి నిర్ణయం చేయలేరా? ప్రభుత్వము నెంబరు వేయాలి. అట్లాగ నెంబరు వేయకుండా వీడిది బాధ్యత అని అంటారు. ఇట్లాంటి చిల్లర విషయాల మీద ప్రభుత్వము నిర్ణయం తీసుకోలేదు. తాళ్ల మీద కమ్మలు, ఆకులు నరికే వేస్తూ ఉంటే యాక్షను తీసుకోకపోతే ఎట్లాగు? వారు నష్టపోతున్నారు వీరి జీవితం వృధా అవుతున్నది. యింత చెప్పినా దీని మీద యాక్షను తీసుకోవడం లేదు. ముఖ్యమైనవి గాకుండా వాటికి, వీటికి తీసుకోవడం ఏమిటి? చెట్టు పైన నుండి పడిన వాడికి ఎక్స్‌గ్రేషియా పెంచమని అన్నాము. వృద్ధాప్య పెంచను గురించి 50 సంవత్సరాల తరువాత చెట్టు ఎక్కలేడు కాబట్టి వాడికి వృద్ధాప్యపు పింఛను యివ్వాలన్నాము. అదే విధంగా కేవలం కల్లు ఆదాయం నుంచి ఒక 10 శాతం వీరి సంక్షేమానికే కేటాయించమన్నాము. ఇంత ముఖ్యమైన వాటినన్నిటిని వదలి వేసి ఏవో చిల్లర, మల్లర చేసి వే . చేసినాము అంటే ఎలా?

Sri P Ashok Gajapathi Raju.—Sir as far as my understanding of the question goes, it is 'whether the Government have received any memorandum from Andhra Pradesh Kallu Geeta Karmika Sangham in April 1st week 1988 regarding the problems of the tappers in the State, and if so, the problems represented by them and the action taken thereon" They have represented

(Interruptions)

శ్రీ యస్. రాఘవరెడ్డి :— తెలుగులో యివ్వమనండి. తెలుగులో యివ్వక ఏదో ఇంగ్లీషులో ఇస్తే ఎలా?

Sri P Ashok Gajapathi Raju —Regarding the action taken, the copy of the instructions has been placed on the Table of the House Those that are not covered in them they are under the consideration of the Government

Mr Speaker —The objection raised by them is that it is a lengthy report and requires Telugu translation because your reply also is in English and naturally they expect it. Is it possible to immediately get the translation?

Sri P Ashok Gajapathi Raju —So far as the instructions are concerned they were issued in English If they want in Telugu, I do not mind translating them and give to them

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— జనానికి తెలియకుండా వుండాలని ఇంగ్లీషులో ఇస్తే ఎలా? తెలుగు తెలుగు అంటూ ఇంగ్లీషులో ఇస్తున్నారు.

Sri P Ashok Gajapathi Raju —If you want a copy in the Telugu, we have no objection

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— ఏ విషయం అయినా తెలుగులోనే జరగాలని సెక్రటేరియట్ లెవల్‌లో గవర్నమెంట్ నిర్ణయం తీసుకొంది, మరి ఎందుకు జి. ఓ లన్నీ ఇంగ్లీషులోనే జారీ చేస్తున్నారు.

Sri P Ashok Gajapathi Raju —Mr Raghava Reddy would have realised by now that they are not G Os Kindly look into them and see

Sri M Omkar —In the Excise Department itself there is a G O, Dated 29th July 1988 wherein instructions were issued that all rules should be translated into Telugu That is there but in practice whether it has been done?

Sri P Ashok Gajapathi Raju —It is in progress They are translating it The whole government administration is being translated into Telugu and everybody knows

Sri M Omkar —It is true The rules for public consumption, you are saying it is in Telugu but for Legislature purpose you are not issuing In fact all the G Os should have been translated long back and they should have been placed and this much of disturbances could have been avoided

(Interruption)

Sri P Ashok Gajapathi Raju —I can speak in Telugu but the only problem is if there is any slip of the tongue, the Hon Members will raise privilege and that is the problem

Sri M Omkar —It is not a personal issue Do not become so serious Kindly try to understand our problem If you translate in Telugu, it will be easier for all of us.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—పెద్దసమస్యల మీద పిటీషన్స్ కమిటీ రెకమెండేషన్లు కూడా ఇంతవరకు అమలు జరుప లేదు. మరి నేను చెప్పిన సీరియస్ సమస్యల మీద ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుందో దయి చేసి చెప్పాలి. తెలుగు కావాలని ఇంగ్లీషులో సంభాషించుకోవడం కూడా తమాషాగా వుంది.

మిస్టర్ స్పీకర్ :— ఇక ముందు తెలుగులో వచ్చేటందుకు ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—నేను అడిగిందేమంటె ఫలానా మెమొరాండంలో ఫలానా అవసరమైన విధానాల మీద, ముఖ్యమైన వాటి మీద నిర్ణయాలు తీసుకోలేదు. చిన్న వాటి మీద మాత్రమే తీసుకొన్నారు, ఎందుకు? తెలుగు అనేది కూడా ఒక భాగం చెప్పాను. అసలు కీలకమైన రిజర్వేషన్ సిస్టము కానీ, పర్పెట్యువల్ లైసెన్సు విషయం కానీ, చెట్టు మీద నుండి పడ్డ వాడికి ఎక్స్‌గ్రేషియా పెంచడం కానీ, ఈ నంబరింగ్ అనేది చేయకపోతే వాడికి జుల్మానా వేయకూడదని కాని, వృద్ధాప్య పెన్షన్ కానీ వీటి మీద అడుగుతున్నాను.

శ్రీ పి. అశోక గజపతి రాజు :— అధ్యక్షా, కల్లు గీత కార్మిక సంఘం 22 డిమాండ్లను తెలియచేయడం జరిగింది. దానిలో 9 డిమాండ్లు మనం అంగీకరించడం అయింది. కొన్ని డిమాండ్లు ఇతర సంఘాలు తీసుకోవడం జరిగింది. దాదాపు 14 డిమాండ్లు వున్నాయి. I also held a meeting with them on 3rd June, 19.. 9 demands have been accepted. Shall I read out demand wise, Sir?

Mr Speaker —No, not necessary You will have to answer his sp c supplementary Reservations are made and on account of that the ta... put to difficulty.

Sri P. Ashok Gajapathi Raju —What has happened there is, they are private lands and the trees are in private lands. If the trees are ava...e in Government lands, there is no such a thing as reservation. And in fact, there is no such thing as tax.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రైవేట్ ల్యాండ్‌లోని చెట్లు వేలం వేస్తున్నారు. లేకపోతే కౌలుకు ఇస్తున్నారు.

Sri P Ashok Gajapathi Raju —The Hon. Member does not permit me to answer How can I explain, Sir?

The trees are in private lands and it is between one private party and another We are trying to strike a right balance and we stick to it. We want to see that nobody can play foul on the reservations I think depriving the private owners of their right totally might be a bit harsh That is why we have not resorted to that action Then, he has raised about ex-gratia In 1977 for permanent disability and death it was Rs 2,000 and for temporary injuries which would stop a tapper from doing his work temporarily Rs 500 In 1983 for permanent incapacitation it was raised to Rs 5,000 and temporary to Rs 1,000 In 1985 it was raised to Rs 10,000 for permanent disability and Rs 2,000 for temporary disability. Some are asking for Rs 20,000 and some for Rs 25,000 They are under consideration of the Government With regard to continuity for tapping, the other day I submitted on the Floor of the Assembly that the Government

has in principle agreed to extend the period of licence for ... years Then, about the sanction of old age pension etc that they had requested, the Government in the Social Welfare Department has schemes and they are eligible for them Some of them are drawing We have no separate welfare schemes only for tapping community Then the other demand was that certain percentage of the revenue contributed by the toddy tappers and derived from the tappers and credited to the exchequer be earmarked only for them Sir, you are aware that all the revenues are of the Government and credited to the Consolidated fund This is the Budget Session and all the monies are spent as finally decided by this House

శ్రీ డి. చిన్న మల్లయ్య (ఇందుర్తి):— ఈ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలు ఒకటి, రెండు మంచివే అయినా ఎక్కువ నిర్ణయాలలో ఆ కార్మికులకు అనేక నష్టాలు జరిగేవి వున్నాయి. అందుకు గామ ప్రతి సంవత్సరం క్రొత్త పాలసీని రూపొందించే బదులు దీనికి ప్రత్యేకమైన సమగ్ర చట్టాన్ని తీసుకు వస్తే బాగుంటుంది. ఇప్పుడే రాఘవరెడ్డి గారు సెలవిచ్చినట్లు రిజర్వేషన్ పద్ధతిలో కానీ, పెన్షన్ కార్యక్రమంలో కానీ ఇంకా ఇతరత్రా ప్రత్యేకమైన కార్పొరేషను ఏర్పాటు చేసి ఆ కార్పొరేషన్ ద్వారా వారికి న్యాయం చేకూర్చాలని అన్ని సంఘాల వైపు నుంచి కోరడం జరిగింది. అది చేయకుండా ఇప్పుడు మొదళ్ల పన్ను పెంచడం, చెట్లకు పన్ను పెంచడం అనేది— మొదళ్ల పన్ను ఏదో పట్టేదారుకు ఇస్తున్నాము పట్టేదారుకు యిచ్చే దానిలో మాకేమీ అభ్యంతరం లేదు పట్టేదారుకు ఇస్తూ మరల ప్రభుత్వం అదనంగా 2 1/2 అదనంగా పెంచుతున్నది. గత సంవత్సరం 100 కి 5 శాతం పెంచుతామంటె మేమంతా, అన్ని సంఘాల వారు పోరాడితే అది గ్రామాల మీద తగ్గిస్తామని తిరిగి మరల ఈ రూపంలో పన్ను పెంచే పద్ధతి ఎంత వరకు సమంజసం. అన్ని సంఘాల వైపు వారితో సమావేశం ఏర్పాటు చేసి కార్మికులకు శ్రేయోభిలాషిగా వుండే చట్టాన్ని తీసుకరావడానికి ఈ ప్రభుత్వం ఏమయినా ఆలోచిస్తుందా? సొసైటీలను హెరాస్ చేసే పద్ధతిని మానుకొంటుందా?

శ్రీ పి. అశోక గజపతిరాజు .— 3–6–1988 వ తేదీన ఈ సంఘాలన్నిటితో ఒక మీటింగ్ పెట్టడం జరిగింది. వారు చాలా విషయాలు లేవదీసారు. అప్పుడు నేను కూడా వారితో ఏదయినా చట్టంలో సవరణలు కావాలన్నా You are welcome to suggest amendments We will definitely pursue it అని చెప్పడం జరిగింది. వారు ఏదన్నా అమెండ్‌మెంట్, రూల్స్‌లో సజెషన్స్ ఇస్తే త్వరలో పరిశీలించే దానికి ప్రభుత్వానికి ఏలాంటి అభ్యంతరం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(Interruption)

మిస్టర్ స్పీకర్ :— ఏమి మార్పులు కావాలవో సంఘాలను మొదట అడగనివ్వండి.

Sri P. Ashok Gajapathi Raju —Once they make a draft available to us, we will require some time to go through it and formulate our own mine. That part we have said on 3rd June, 1988 itself We did mention to all these tapper organisations which had come there With regard to taxes, it is part of life — we all pay taxes I do not think the Government can afford to give up taxes.

ఉ. 9–20

శ్రీ బి. హనుమంతు :— ప్రయివేట్ ల్యాండ్‌లో పట్టాదారుల వద్ద చెట్లు వుంటే, వారికి ఇచ్చేది ఈత చెట్టుకి రు. 8 తాడి చెట్టుకి రు. 10 అయితే నష్టమవు

తున్నారనీ వాటిని ఎక్కనీయకుండా చేస్తున్నారు. ఎప్పుడో రు. 8 అని రు. 10 అని రేటు నిర్ణయించారు. ఇప్పటి పరిస్థితులలో కనీసం ఆ రేట్లను రెట్టింపు చేయాలి, ఇక పెన్షన్లు, ఇళ్ళ సౌకర్యం కల్పించడంలో అందరికి సమానంగా ఇస్తామంటున్నారు. కానీ అట్లా ఇవ్వడం లేదు. గీతకార్మికులక్కానీ నేతకార్మికులకు కానీ ఇతర వృత్తుల వారికికానీ ఆ రకంగా సమానంగా ఇవ్వడం లేదు. ఎస్. సి. ఎస్. టి. లకు 25 శాతం అనీ 10 శాతం అని రిజర్వేషన్ పేరుతో ఇళ్లస్థలాలు, ఇళ్ళు కేటాయిస్తున్నారు. గ్రామాలలో అందరికి సమానంగా దొరకడం లేదు, పెన్షన్లు కూడా అందరికి సమానంగా దొరకడం లేదు.

Sri P. Ashok Gajapathi Raju.—What is there to answer, Sir? This government has stepped up the Housing programme and we are reaching out to all sections.

శ్రీ ఎం. రామకృష్ణారావు :— టేబుల్ మీద పెట్టిన రిపోర్టులో అన్నిటికి ఆర్డర్స్ పంపామని చెప్పారు. కానీ అవి ఎంతవరకూ ఇంప్లిమెంట్ అయినది లేదు, 28–7–1988న గుంటూరు, డిప్యూటీసూపరింటెండెంటును మామూళ్ల వసూలుపై విచారించమన్నారు. 3–6–1988 న ఏర్పాటు చేయబడిన సమావేశంలో దసరా మామూళ్ళ వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు చేశారు. ఇట్లా చేశారని వ్రాశారు కానీ విచారణ ఏమి జరిగిందో, డిప్యూటీ సూపరింటెండెంటు, గుంటూరు 29–7–1988 నాడు మొదలుకొని ఇంత వరకు ఏ రకమైన రిపోర్టు ఇచ్చారో, దాని మీద ఏమైనా చర్య తీసుకున్నారా లేదా వివరాలు చెప్పండి.

Sri P Ashok Gajapathi Raju —Unfortunately, dishonesty seems to have percolated rather deep in the Excise Department. We have given instructions that those proved to be dishonest, action will be taken according to the Service rules.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :— గీత కార్మికులకు వారు గీసిన కల్లు అమ్మకోడానికి లైసెన్సు ఇచ్చారు. ఎక్కడయినా అమ్ముతుంటె పోలీసులు వచ్చి వారి బావలు పగలగొడుతున్నారు. లైసెన్సు ఇచ్చిన తరువాత ఆ పని చేయడం ఏమిటి?

శ్రీ పి. అశోక గజపతి రాజు :— లైసెన్సు ప్రకారంగా అయినా ఒక స్థలం ఉంటుంది అమ్ముకోవడానికి. అక్కడే అమ్మాలి. ఇంకొక చోట అమ్మితే గొడవ వస్తుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— ఎన్నో రాయితీలు, సౌకర్యాలు కల్పించినా "గుర్రాన్ని గాడిదను ఒకే గాటకు కట్టడం" లో కల్లు గీత కార్మికులకు నష్టం జరుగుతోంది. బోగస్ సొసైటీల కోసం ప్రతి రోజూ చేసే మార్పులలో నిరక్షరాస్యులు ఎక్సైజు అధికారుల దమనకాండకు గురై, నష్టపోతున్నారు. ఉదాహరణకు రామచంద్రాపురం, తూర్పుగోదావరి జిల్లాలలో వారు ఒక మెమోరాండం ఇచ్చారు. రాంగ్ మార్కింగ్ చేస్తున్నారు అధికరులు. ఆ మార్కింగ్ వాళ్ళకు తెలియదంటె గోళ్ళాడ గొట్టి చెట్లుపైన రెంటల్స్ వసూలు చేశారు. ఎక్సైజు అధికారుల తప్పుకు కల్లు గీత కార్మికులు నష్టపోయే అవకాశం ఉంది. ఈ రకంగా జరగకుండా, సమగ్రంగా ఒక చట్టం తెచ్చి, కనీసం ఏ 10 సంవత్సరాల పాటో అమలులో ఉండేటట్లు ఏమైనా కార్యక్రమం తీసుకుంటారా?

శ్రీ పి. అశోక గజపతి రాజు :— స్పెసిఫిక్‌గా వారు చెప్పిన కేసు విషయంలో తప్పకుండా పరిశీలిస్తాము. సమగ్ర చట్టం తెచ్చే విషయంలో, ప్రస్తుత చట్టంలో చాలా సమస్యలున్నాయి కనుక సూచనలను ఆహ్వానించడం జరిగింది. సూచనల కోసం ఎదురు చూస్తున్నాము.

శ్రీమతి ఇ. సీతారామమ్మ :— వృత్తి పన్ను, చెట్టు పన్ను, అమ్మకం పన్ను అంటూ మూడు రకాలుగా కట్టించుకొంటున్నారు. మూడు రకాల పన్నులు కట్టలేక గీత కార్మికుడు ఇబ్బంది పడుతున్నారు కనుక సవరణ చేస్తారా?

శ్రీ పి. అశోక గజపతి రాజు :— అమ్మకం పన్ను అంటె సేల్స్ టాక్స్ అనే కదా? దాని సంగతి తెలియదు. Tree tax is there and they pay rental where the auctions are there TFTs, TFCs, they pay a type of rental.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) .— మంత్రి గారు సమాధానం చెబుతూ ఇద్దరు ప్రయివేటు వ్యక్తుల మధ్య జరిగే దానికి ప్రభుత్వం ఏమి చేస్తుందన్నారు. ప్రభుత్వం అక్షన్ వేసి డబ్బులు తీసుకుంటుంది? టాపర్‌ని ఆటంక పరిస్తే, బాధ్యత లేదంటె ఎట్లా? అటువంటప్పుడు అక్షన్ వేయడం ఎందుకు. డబ్బు ఎందుకు తీసుకుంటారు? అక్షన్ వేసి, డబ్బు తీసుకుంటున్నారు కనుక ఇద్దరు ప్రయివేటు వ్యక్తుల మధ్య గొడవపై బాధ్యత లేదంటె ఎట్లా? మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలి.

Sri P Ashok Gajapathi Raju —I did not catch it.

Mr. Speaker.—The question is, once you have collected rentals and all that, is it not the duty of the Government to see that private interference is stopped

Sri P. Ashok Gajapathi Raju —Mr. Raghava Reddy would have realised the rent As far as my information goes, last time the tax was fixed in 1968 and the rate of toddy has increased four to five times But we have just permitted 50% increase.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారు ఈ సమస్య ఇద్దరు ప్రయివేటు-వ్యక్తుల
ఉ 9–10 మధ్య సమస్య అని చెబుతున్నారు. ఎట్లా అవుతుంది ?

Mr. Speaker —Once you accept the tree owner as a private person, how are you entitled to collect the rental.

Sri Ashoka Gajapathi Raju —We are collecting taxes except the freshers
Sri N Raghava Reddy —You are also collecting the tree tax.
Sri P. Ashoka Gajapathi Raju —Yes

(Interruption)

శ్రీ జి. యాదగిరి రెడ్డి (రామన్నపేట) :— అధ్యక్షా, ఈ చెట్లు గల భూములలో గీతపనివారిపైన చాలానిర్బంధం చేస్తూ, రిజర్వేషన్ ఉన్నదానిని 'మైవ్యాజు', చేస్తున్నారు. చట్టం నుంచి మైవ్యాజు ని మినహాయిస్తారా? గీత-పని వారల జీవన భృతి కోసం ఈత, తాడిచెట్లను పెంచడానికి అవకాశం ఉందా ? చెట్ల మీద నుంచి పడి

అంగవైకల్యం చెందిన వారికి, ప్రాణాలు కోల్పోయిన వారికి ఎక్స్‌గ్రేషియా పొందడంలో ఆఫీసుల చుట్టూ సంవత్సరాలతరబడి తిరగవలసి వస్తుంది. కనుక అటువంటి వారికి కనీసం ఒకటి లేదా రెండు నెలలలో ఎక్స్‌గ్రేషియా ఇచ్చేలా చేస్తారా ?

Sri P Ashoka Gajapathi Raju —In fact we have given instructions that the ex-gratia should be disbursed within two months They have also been formulating things and we are reviewing it constantly

### పట్టణ మౌలిక సేవా పథకం

173—

9691— సర్వశ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం) ఎం కాశిరెడ్డి, ఎం రాజయ్య (అందోల్) :— పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక సంస్థలు ఏ నిష్పత్తిలో అభివృద్ధి కార్యక్రమాలను, పట్టణ మౌలిక సేవా పథకం క్రింద చేపట్టుచున్నారు ,

(ఆ) ఈ పథకం క్రింద యింతవరకు కేంద్ర., రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేసిన సొమ్మెంత ?

పురపాలక శాఖమంత్రి (శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి):—

(అ) యు. బి. ఎస్. కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో నిధులు సమకూర్చిన దామాషా ఈ క్రింది విధంగా ఉంది:

| | | |
|---|---|---|
| రాష్ట్ర ప్రభుత్వం | ... .. | 20 శాతం |
| కేంద్ర ప్రభుత్వం | ... . | 20 శాతం |
| స్థానిక సంస్థలు | . . | 20 శాతం |
| యూనిసెఫ్ | ... .. | 40 శాతం |

(ఆ)

| సంవత్సరం | రాష్ట్ర ప్రభుత్వం | కేంద్రప్రభుత్వం |
|---|---|---|
| 1986-87 | 0 55 లక్షలు | 5·60 లక్షలు |
| 1987-88 | 2·97 లక్షలు | 12 83 లక్షలు |

శ్రీ ఎం.కాశిరెడ్డి:— అర్బన్ బేసిక్ సర్వీస్ కార్యక్రమం క్రింద ఈ ఫండ్స్‌ని ఏ ఏ కార్యక్రమాలకు ఖర్చుచేస్తున్నారు? ఎన్ని మునిసిపాలిటీలకు ఈ నిధులు ఖర్చు చేస్తున్నారు? వివరాలు ఇస్తారా? డ్రెయినేజి, ఇతర సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారా? రాష్ట్రంలో గల అన్ని మునిసిపాలిటీలు కవర్ అవుతున్నాయా? డ్రెయినేజి ఫెసిలిటీస్ సరిగ్గా లేకపోతే డయేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్ వంటి వ్యాధులు వస్తాయి కనుక ఏ చర్యలు తీసుకొంటున్నారు? కవర్ కాని మునిసిపాలిటీలను కూడా కవర్ చేస్తారా?

శ్రీ బి. వి. మోహన్ రెడ్డి :— మురికివాడలలో నివసించేవారికి సామాజికంగా వైజ్ఞానికంగా, ఆర్థికంగా, విద్యావిషయకంగా పలు రంగాలలో మెరుగుపరచేందుకు గాను తీసుకున్న కార్యక్రమం ఇది ముఖ్యంగా స్త్రీ సంక్షేమానికి సంబంధించినది. వైద్య

సదుపాయాలను మెరుగుపరచడం, ఆరోగ్యపారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. ఈ పథకాన్ని 5 జిల్లాలలో 16 మునిసిపాలిటీలకు మాత్రమే వర్తింపచేయడం జరిగింది. ఇమ్యునైజేషన్ ముఖ్య కార్యక్రమంగా చేపట్టడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్): మంత్రిగారు తమ సమాధానంలో (ఎ) ప్రశ్నకు రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం, కేంద్రప్రభుత్వం 20 శాతం స్థానికసంస్థలు 20 శాతం యునిసెఫ్ 40 శాతం నిధులిస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం 1986–87లో రు0 55 లక్షలు మాత్రం ఖర్చు చేసిందని, కేంద్రం 5 60 లక్షల రూపాయలు ఇచ్చిందని అన్నారు. కేంద్రంతో సమానంగా రాష్ట్రం కూడా 20 శాతం మొత్తం ఇస్తున్నట్లు ముందు సమాధానంలో చెప్పారు కదా? 1986–87లో ఎందుకు తగ్గింది. ఏ ఏ జిల్లాలలో ఏ ఏ మునిసిపాలిటీలకు ఖర్చు ఎంత చేశారు? ఏ ఏ స్కీములున్నాయి? ముఖ్యంగా స్త్రీల సంక్షేమం అన్నారు కేంద్ర ప్రభుత్వం రు. 5·60 లక్షలు ఇవ్వగా, రు 0·55 లక్షలు మాత్రమే రాష్ట్రం ఇవ్వడంఅంటే స్త్రీల కార్యక్రమం పట్ల అశ్రద్ధ వహించడం కాదా ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి — 16 మునిసిపాటీలలో ఖర్చు చేశాము. కేంద్రం నుండి ఒక నిబంధన వచ్చింది. వెనుకబడిన జిల్లాలు, మునిసిపాలిటీలు అని క్రైటీరియా పెట్టారు. ఆ ప్రకారంగా అనంతపూర్‌లో అనంతపురం, దర్మవరం, తాడిపత్రి, కదిరి, రాయదుర్గ్ మునిసిపాలిటీలు, కడపలో కడప, ప్రొద్దుటూరు, మహబూబ్‌నగర్‌లో గద్వాల, వనపర్తి, నారాయణపేట మునిసిపాలిటీలు, నల్గొండలో, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, మిర్యాలగూడా మునిసిపాలిటీలు దీనిలో చేపట్టడం జరిగింది. 1986–87లో రు. 18 లక్షలు విడుదల చేశాము. యునిసేఫ్ నిధులతో కలిపి, రు. 10 లక్షల 14 వేలు అందులో ఖర్చయింది. 1978–88లో రు. 61 లక్షల 67 వేలు అయితే రు. 57 లక్షల 45 వేలు ఖర్చయింది. ఇది కంటిన్యుఎస్ ప్రోగ్రాం. 16 మునిసిపాలిటీల వివరాలు కావాలంటే తెప్పిస్తాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:— 1986–87లో రు. 0.55 లక్షలు మాత్రమే రాష్ట్రం ఖర్చు చేసిందన్నారు. కేంద్రం రు. 5.6 లక్షలు ఇచ్చిందన్నారు. 20 శాతం అంటే రు. 5. 6 లక్షలు ఇవ్వాలి కదా? ఎందుకు ఇవ్వలేదు.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి:— ప్రారంభంలో కొంత ఆలస్యం అయింది కనుక ఆలస్యంగా ఖర్చు చేశాము. స్కీము మొదలు కావడమే ఆలస్యం అయింది. ఆ రేషియో ప్రకారం చేశాము.

డా. ఎస్. చంద్రమౌళి (చీరాల) :— మేజర్ పోర్షన్ యునిసెఫ్ నుంచి వస్తున్నది. వారేమయినా ఫలానా కార్యక్రమాలు చేపట్టాలని గైడ్‌లైన్స్ ఇచ్చారా ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— వెనుకబడిన జిల్లాలు, మునిసిపాలిటీలు అన్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— నా ప్రశ్నకు జవాబు రాలేదు.

మిస్టర్ స్పీకర్: — కంటిన్యువస్ ప్రోగ్రాం అని చెప్పారు కదా ? ప్రారంభంలో కొంత ఆలస్యం అయిందని అన్నారు. మీరు కేంద్రం మీద కంటే రాష్ట్రం మీద ఎక్కువ సింపతీ చూపాలి. కేంద్రం వద్ద ఎంతో డబ్బు ఉంటుంది. ఇస్తారు.

శ్రీ ఎం బాగారెడ్డి (జహీరాబాద్):— మంత్రిగారు సమాధానంగా 40 శాతం యునిసెఫ్ నుంచి, 20 శాతం కేంద్రం, 20 శాతం రాష్ట్రం ఇవ్వాలని అన్నారు. 20 శాతం లోకల్ బాడీస్ అన్నారు. అంటే 80 శాతం లోకల్ బాడీస్‌కి సబ్సిడి,గ్రాంట్స్ రూపంలో వస్తున్నట్లు నేను భావిస్తున్నాను. అటువంటి డబ్బు 1986 87కి గాని, 1987–88కి గాని మొత్తం ఎంత వచ్చింది? యునిసెఫ్ నుంచి వచ్చే దాంతో అంతా కలిపి ఎంత ఖర్చు చేయగలగాము ? మిగతా డబ్బు గవర్నమెంటు వద్ద ఉందా ? మునిసిపాలిటీలో ఉందా ? ఎక్కడుంది ? మునిసిపాలిటీలో ఉంటే వారెందుకు ఖర్చు చేయలేదో ప్రభుత్వం పర్స్యూ చేయాలి కదా ? రాష్ట్రప్రభుత్వం వద్ద ఉంటే ఉ కేంద్రం ఇచ్చింది యునిసెఫ్ ఇచ్చింది మునిసిపాలిటీలకు ట్రాన్స్‌ఫర్ చేస్తారా ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి:— ఇది ప్రత్యేకమైన ఎకౌంటులో వుంటుంది. గతంలో దాదాపు 18 లక్షలు విడుదల అయింది. 1986–87లో 10 లక్షల 14వేల రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది, అలాగే 1987–88లో 61 లక్షల 67 వేల రూపాయలు విడుదలైతే రూ 57 లక్షల 40 వేలు ఖర్చుచేయుడం జరిగింది. ఇది కంటిన్యూస్ ప్రాసెస్. 20 పర్సెంట్ మేము రిలీజు చేస్తాము.

శ్రీ. ఎం బాగారెడ్డి:— ఇది మునిసిపాలిటీకి ఇవ్వవలసిన డబ్బు. ఇప్పుడు రిలీజు చేయడం కాదు ఇదివరకే రిలీజు చేయవలసివుండింది. ఎందుకు చేయలేదు ఎప్పటివరకుచేస్తారు?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి:— రిలీజు చేశాము, ఇది కంటిన్యూస్ ప్రాసెస్.

శ్రీ జి. నాగిరెడ్డి: — స్లమ్స్ ఏరియాలలో ఖర్చుపెట్టేందుకు డబ్బు ఇచ్చామని మంత్రిగారు అంటున్నారు. 1985–86లో ఏ ఏ మునిసిపాలిటీలకు ఎంత డబ్బు ఇచ్చారు. ఆ డబ్బును స్లమ్స్ ఏరియాలలో ఖర్చుపెట్టడం జరిగిందా లేదా? ఆ వివరాలు ఉన్నాయా ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి:— స్లమ్స్ ఏరియాలలో పారిశుద్ధ్యంకొరకు కొంత డబ్బు ఖర్చుపెడుతున్నామని చెప్పాను. కాని మెయిన్‌గా స్త్రీ, శిశు సంక్షేమం కొరకు ఈ డబ్బు ఖర్చు పెట్టడం జరిగిందని చెప్పడం జరిగింది.

శ్రీ జి. నాగిరెడ్డి:— మునిసిపాలిటీలలోని స్లమ్స్ ఏరియాలలో ఎంత డబ్బు ఖర్చు పెట్టారు. మిగతా కార్యక్రమాలకు ఎంత డబ్బు ఖర్చుపెట్టారో ఆ సమాచారం ఉందా ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి :— 1986 లో 327 బాలవాడీలు, 175 లిటరెసీ సెంటర్స్, 25 కమ్యూనిటీ హాల్స్, 96 బోరింగ్స్ ఏర్పాటు చేయుడం జరిగింది. 3135 కుట్టు శిక్షణా కేంద్రాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. స్లమ్స్ ఏరియాలలో వున్నటువంటి వారిని ఆర్థిక, శైజ్ఞానిక, విద్యా రంగాలలో మెరుగుపరచే కార్యక్రమాలకు ఈ డబ్బు ఖర్చు పెట్టడం జరిగింది.

శ్రీ జి. నాగిరెడ్డి :— ఒక్క రూపాయికూడా స్లమ్స్ ఏరియాలో ఖర్చు పెట్టలేదు.

శ్రీ యం. బాగారెడ్డి:— యునిసెఫ్ వారు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బు ఇస్తే రాష్ట్రప్రభుత్వం ఆ డబ్బును మునిసిపాలిటీలకు విడుదలచేయకుండా తనదగ్గర పెట్టుకోవడం చూస్తే సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్టుగా ఉంది. ఇది మంచిది కాదు

(అంతరాయము)

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి — ఇంత వరకు 16 మునిసిపాలిటీలలో ఎంత ఖర్చు పెట్టారు అంటే చెప్పాను. ఇప్పుడు ఎంత ఇచ్చారో చెప్పుతున్నాను. 1987–88లో రు. 15 లక్షలు కేంద్రం ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం రు. 15 లక్షలు రిలీజు చేసింది. 1986–87లో రు 5 లక్షల 60 వేలు ఇస్తే రు, 8 లక్షల 50 వేలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టింది

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్‌నగర్):— ఇది యునిసెఫ్ వారి డబ్బు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విశాఖ పట్టణం మునిసిపల్ కార్పొరేషన్‌గానీ, ఇవి మూడు అర్బన్ ఏరియా క్రిందకు వస్తాయి. ఈ డబ్బులోంచి కార్పొరేషన్లకు కేటాయించింది ఎంత? యూనిసెఫ్ క్రింద నడుస్తున్నబాల్‌వాడీలలో పనిచేస్తున్న టీచర్లు ఎక్కువగా ఆడవాళ్ళు వారికి జీతాలు సక్రమంగా ఇవ్వడంలేదు. ఒక్కొక్కసారి 4, 5 మాసాలు జీతాలులేకుండా ఉంటున్నారన్నది వాస్తవమేనా ? వారికి న్యాయం జరిగేటట్టు చూస్తారా ?

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి — మునిసిపల్ కార్పొరేషన్‌గురించి అడుగుతున్నారు. అది ప్రత్యేకమైన ప్రశ్న.

శ్రీ ఎ. నరేంద్ర:— ఈ డబ్బు అర్బన్ ఏరియాలకు కేటాయించబడింది, మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలు అర్బన్ ఏరియా క్రిందికి రావా ?

మిస్టర్ స్పీకర్:— బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌కు ప్రత్యేకంగా కేటాయించడం జరిగింది అన్నారు.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి:— ఈ స్కీమ్స్ కార్పొరేషన్స్‌లో అమలుచేయబడవు అని చెప్పాను.

శ్రీ ఎ. నరేంద్ర:— సరైన సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్:— ఈఫండ్సు బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్స్‌లోని బ్యాక్‌వర్డ్ ఏరియాలలో స్పెండు చేసేవి.

శ్రీ ఎ. నరేంద్ర.— బ్యాక్ వర్డ్ ఏరియాస్ కాకపోతే బాలవాడీస్ ఎట్లా నడుస్తున్నాయి ? వాళ్లకు యూనిసెఫ్‌నుంచి డబ్బు వస్తుందా లేదా ? వారు తప్పుదోవ పట్టించే పరిస్థితి వస్తుంది.

శ్రీ బి. వి. మోహన్‌రెడ్డి.— కార్పొరేషన్స్‌లోని బాలవాడీలు ఓ. డి. యం. కింద్రికి వస్తాయి,.

మిస్టర్ స్పీకర్:— 174 మరియు 175 నెంబర్ల ప్రశ్నలు సభ్యుల కోరిక పై పోస్ట్‌పోన్ చేయబడినాయి.

మూడు సంవత్సరాల కోర్సులో ఇంజనీరింగ్ కళాశాల

176

*9361 శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు 1) —సాంకేతిక విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.—

(అ) మూడు సంవత్సరాల కోర్సుతో ఒక ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించుటకై ప్రభుత్వమునకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా ?

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి

సాంకేతిక విద్యాశాఖమంత్రి (శ్రీ డి. సత్యనారాయణ):—

(అ) 1986–87 సంవత్సరము నుండి 10 ఇంజనీరింగ్ కాలేజీలలో 3 సంవత్సరముల ఇంజనీరింగు డిగ్రీ కోర్సులు మన రాష్ట్రములో నడపబడుచున్నవి.

(ఆ) ఈ మూడు సంవత్సరముల డిగ్రి కోర్సులు దిగువ సుదహరించిన కాలేజీలలో నడుపబడుచున్నవి.

1. శ్రీ వి. ఆర్. సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ, విజయవాడ.
2. చైతన్య భారతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదు.
3. ఎస్. ఆర్. కే. ఆర్. ఇంజనీరింగ్ కాలేజి, భీమవరం.
4. కె. ఎస్. ఆర్ ఎమ్. ఇంజనీరింగ్ కాలేజి, కడప
5. కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్లు
6. కె. ఎల్. కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్ వడ్డేశ్వరం.
7. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజి, బాపట్ల
8 ఎమ్.వి. ఎస్. ఆర్. ఇంజనీరింగ్ కాలేజి, హైదరాబాద్.
9. వాసవి ఇంజనీరింగ్ కాలేజి, హైదరాబాదు.
10. ఎస్. వి. హెచ్. ఇంజనీరింగు కాలేజి మచిలీపట్నం.

శ్రీ మహమ్మద్ జానీ:— అధ్యక్షా, గత రెండు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో వున్న పాలిటెక్నిక్ విద్యార్థులు సమ్మెచేయడం, దాదాపుగా పాలిటెక్నిక్స్ మూసివేయడం జరిగింది 1986 డిసెంబరులోనో లేక 1987 జనవరిలోనో విద్యార్థి సంఘాలతో ప్రభుత్వం ఒక ఒప్పందం కుదుర్చుకున్నట్లు నాకు జ్ఞాపకం. ప్రభుత్వం వారితో ఒప్పందానికి వచ్చి కొత్తగా 3 సంవత్సరాల కోర్సులు ప్రారంభిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది. అది నిజమేనా ? అయితే ఆ ఒప్పందాన్ని అమలుజరిపారా అన్న ఉద్దేశంతో ఈ ప్రశ్న వేయడం జరిగింది. మీరు 1986–87 విషయం చెప్పారు. అది కాదు. మూడు సంవత్సరాల కోర్సులను ప్రారంభించడానికి క్రొత్త ప్రతిపాదనలు ఏమిటి? విద్యార్థులు ప్రభుత్వంతో కుదుర్చుకొన్న ఒప్పందాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. సత్యనారాయణ:— స్టూడెంట్స్ స్ట్రయిక్ చేసినపుడు 3 సంవత్సరాల కోర్సుల ప్రభుత్వ కళశాలలు స్థాపించమని కోరారు: గౌరవ సభ్యులు అడిగింది 3 సంవత్సరాల కోర్సును గురించి,. ఇప్పటికే ఇది నిర్వహిస్తున్నాం. ఇక విద్యార్థుల కోరిక ఏదైతే వుందో అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ మహమ్మద్‌జానీ:— పాలిటెక్నిక్‌విద్యార్థుల యూనియన్లతో ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం ఒక ఎగ్రిమెంట్‌కు వచ్చింది. శాసన సభలోకూడా దానిపై చర్చ జరిగింది. ఎస్యూరెన్స్ ఇవ్వడంకూడా జరిగింది. దానిని మంత్రిగారు ఇపుడు ప స్తున్నామని అన్నారు. రెండు సంవత్సరాలనుంచి పరిశీలిస్తున్నారా ? మీారు పరిశీలించింది ఏమిటి ? ఎప్పుడు చర్య తీసుకొంటారు. ఆ అగ్రిమెంట్‌ను అమలుచేస్తారా ? చేయలేక పోతే ఎందుకు చేయలేరు?

శ్రీ డి. సత్యనారాయణ:— రెండు సంవత్సరాల క్రితం విద్యార్థులతో కుదిరిన అంగీకారం మూలంగానే 10 కళాశాలలో మూడు సంవత్సరాల కోర్సులను ప్రారంభించ డం జరిగింది. అది అమలుజరుగుతుంది. కానీ ఇటీవల 6 మాసాల క్రితం విద్యార్థులు ఒక మెమొరాండం ఇచ్చారు, అది పరిశీలనలో ఉందని మనవిచేస్తున్నాను.

9-30 శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి):— అధ్యక్షా, సమాధానం యిచ్చే విధానం ఏమిటి ? 3 సంవత్సరాల కోర్సును పాత కళాశాలల్లో ప్రారంభిస్తారా అని అడుగలేదు. క్రొత్తగా అటువంటివి ప్రారంభిస్తున్నారా అని అడిగితే, పాత వాటిలో ఇంతవరకు నడుస్తు న్నాయని చెబుతున్నారు. ఈ విధమైన సమాధానాలు ఈ సెషన్‌లో చాలా వచ్చాయి. తాము పూర్తి శ్రద్ధ తీసుకోకపోతే, ఈ విషయాల్లో జోక్యం చేసుకోకపోతే చాలా నష్టం జరుగుతుంది. సభా గౌరవం దెబ్బతినిపోతుంది. ఈ విధంగా సమాధానాలు చెప్పి తప్పించుకోకండి. అసలు ప్రశ్న చదివారా ?

శ్రీ డి. సత్యనారాయణ:— మూడేళ్ల కోర్సుతో ఇంజనీరింగ్ కళాశాలను ప్రారంభించే ప్రతిపాదన ఏదయినా వుందా అని అడిగారు.

మిస్టర్ స్పీకర్.— మా భాషలో, తెలంగాణా భాషలో ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను ఇంతవరకు స్టార్ట్ అయిన కాలేజస్ కాకుండా, ఇకముందు 3 సంవత్సరాల కోర్సు చేయ డానికి ఏదయినా ప్రతిపాదన వుందా ?

శ్రీ డి. సత్యనారాయణ:— అధ్యక్షా, పరిశీలిస్తానని చెప్పాను.

శ్రీ పి. వెంకటపతి:— తెలుగుభాషను అర్థం చేసుకోవడం అనే విషయం పరిశీలిస్తారా ?

శ్రీ డి. సత్యనారాయణ:— అధ్యక్షా, ప్రభుత్వానికి అవసరాన్ని బట్టి అవకా శాలను బట్టి పరిస్థితులను బట్టి స్టార్ట్ చేస్తుంది. అంతే తప్ప సభ్యుల కోరికను బట్టి ప్రారంభించాలంటే ఎట్లా ?

శ్రీ మహమ్మద్‌జానీ:— అధ్యక్షా, విద్యార్థుల అవసరాన్ని బట్టి చేయాలి.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:— జానీగారు నేను ప్రశ్న చదివాను.

శ్రీ మహమ్మద్ జానీ:— వారు ఇచ్చిన సమాధానం కూడా తీసుకొని చదివి చూడండి.

శ్రీ పి. వెంకటపతి.— అధ్యక్షా, ప్రశ్న చదివి సమాధానం వ్రాయాలి కదా.

మిస్టర్ స్పీకర్:— ప్రశ్న కూడా చదవడం జరిగింది. సమాధానం వినడం జరిగింది. రెండూ జరిగాయి. ఫర్దరుగా ఏమి చేయవలసింది చెప్పండి.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, కందిపప్పు వున్నాయా అని అడిగితే, శనగపప్పు ఉన్నాయని చెప్పినట్లు ఉంది.

శ్రీ డి. సత్యనారాయణ:— అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 3 సంవత్సరాల కోర్సును నడుపుతున్నాము. క్రొత్తగా స్టార్ట్ చేసే విషయంలో సభ్యులు అడిగినట్లు స్టార్ట్ చేయడం ఎట్లా కుదురుతుంది ? అవసరాన్నిబట్టి ఆర్థిక పరిస్థితిని బట్టి స్టార్ట్ చేస్తాము.

శ్రీ పి. వెంకటపతి:— అధ్యక్షా, ఇంతవరకు పాత కళాశాలల్లో 3 సంవత్సరాల కోర్సులు వున్నాయి. క్రొత్తగా కాలేజెస్ ప్రారంభిస్తారా అని అడుగుతున్నాము.

శ్రీ డి. సత్యనారాయణ — అధ్యక్షా, (ఎ) ప్రశ్నకు సమాధానం చెప్పాను. ప్రశ్న ఏమంటే మూడేళ్ల కోర్సుతో ఇంజనీరింగు కళాశాలను ప్రారంభించే ప్రతిపాదన ఏదయినా ప్రభుత్వం దగ్గర వున్నదా ? అనేది. సమాధానం: 1986–87 సంవత్సరం నుండి, 12 ఇంజనీరింగ్ కళాశాలల్లో 3 సంవత్సరాల ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సు మన రాష్ట్రంలో నడపబడుతున్నది. నడుపుతున్న కళాశాలల వివరాలు కూడా యిచ్చాము. తప్పు ఏమయినా వుందా, అధ్యక్షా.

శ్రీ పి. వెంకటపతి:— ప్రశ్న మూడేళ్ల కోర్సుతో ఇంజనీరింగు కళాశాలలను ప్రారంభించడం.నాకు తెలుగు వ్యాకరణం వచ్చు. ఇంజనీరింగు కళాశాలలను ప్రారంభించడం గురించి అడిగాను. ఇంజనీరింగు కళాశాలల్లో 3 సంవత్సరాల కోర్సు గురించి కాదు.

మిస్టర్ స్పీకర్:— 3 సంవత్సరాల కోర్సుతో డిగ్రీ కళాశాలలను (ఇంజనీరింగు) స్టార్ట్ చేసే ప్రతిపాదన ఏదయినా వుందా ?

శ్రీ డి. సత్యనారాయణ:— ఇంజనీరింగు కళాశాలల్లో 4 సంవత్సరాల కోర్సు వుంటుంది.

శ్రీ పి. వెంకటపతి.— అధ్యక్షా, దీన్ని తెలుగు అకాడమి వారికి రిఫర్ చేయించండి.

మిస్టర్ స్పీకర్ — సభ్యులు ఆన్సరు క్లియర్‌గా రాలేదని చెబుతున్నందున మంత్రిగారిని ఆన్సరును టేబుల్ మీద ప్లేస్ చేయవలసిందిగా కోరుతున్నాము.

మెదక్ మరియు కరీంనగర్ జిల్లాలలో బలహీనవర్గాల వారికి నిర్మించిన ఇండ్లు కూలిపోవుట

177—

*9776 — సర్వశ్రీ పి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), ఎ. నరేంద్ర యన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— గృహనిర్మాణ శాఖ మంత్రి గారుచేసి ఈ క్రింది విషయము లు తెలిపెదరా :

(అ) మెదక్, రామాయంపేట, చిన్న శంకరంపేట, కొల్చారం రెవిన్యూ మండలాలలోనూ, కరీంనగర్ జిల్లాలోని కొన్ని మండలాలలోనూ బలహీనవర్గాల వారికి గృహ నిర్మాణ సంస్థవారు నిర్మించిన ఇండ్లు ఒక సంవత్సరంలోగానే కూలిపోయిన విషయం వాస్తవమేనా :

(ఆ) ఐనచో, నిర్మాణంలో నాణ్యత యుండునట్లు చూచుటకు తీసుకున్న చర్య లేమి ?

గృహనిర్మాణ శాఖా మంత్రి (శ్రీ జి రాజేశం గౌడ్) :

(అ) మెదక్, రామాయంపేట, చిన్న శంకరంపేట, కొల్చారం రెవిన్యూ మండలాల్లో బలహీన వర్గాల గృహనిర్మాణ కార్యక్రమం క్రింద నిర్మించిన ఇళ్లు ఏవీ సంవత్సరం లోపల కూలిపోలేదు. కరీంనగరు జిల్లాలోని కొన్ని మండలాలలో కూడ ఇటువంటి సంఘటనలు ఏవీ జరగలేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

డాక్టర్ ఆర్ రవీంద్రనాద్ రెడ్డి (అలంపూర్) :— అధ్యక్షా, మంత్రిగారేమో నిముషానికి ఒక ఇల్లు కట్టిస్తాము అంటున్నారు కానీ క్షణానికి ఒక ఇల్లు కూలిపోతున్నది. వాస్తవానికి మంత్రిగారు ఇవి కూలిపోవడం లేదని చెబుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వారు కట్టిన ఇళ్ళు కూలడం లేదా? కాంగ్రెస్ — ఐ వారు కట్టించిన ఇళ్లు కూలడం లేదా? మొత్తం మీద ఇప్పటివరకు ఎన్ని కాలనీలు కూలిపోయాయి? వీటిని మరలా తిరిగి నిర్మాణం చేయడానికి నిధులు కేటాయించి పునః నిర్మాణం చేయడానికి చొరవ తీసు కుంటున్నారా?

మిస్టర్ స్పీకర్ :— మెదక్ జిల్లాను రిఫర్ చేస్తూ చెప్పడం జరిగింది.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు మెదక్ జిల్లాను గురించి యిచ్చింది తప్పుడు సమాచారం.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ విచిత్ర మైన సమాధానం యిచ్చారు; తాము గమనించే వుంటారు సభ కూడా గమనించి వుంటుంది. టెక్నికల్‌గా కరెక్టుగా వర్డ్ టు వర్డ్ ఆన్సర్ యిచ్చారు. అధ్యక్షా, మేము ప్రశ్న వేశాము. వారు ఎంతో కరెక్టుగా ఒక్కవర్డ్ కూడా మిస్ కాకుండా చెప్పారు. ఊళ్ల పేర్లను ఉదహరిస్తూ బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం క్రింద నిర్మించిన ఇళ్లు ఏవీ సంవత్సరం లోపల కూలిపోలేదు అని చెబుతున్నారు. అంటే ఆ సమాధానం ఏమిటి? సంవత్సరం లోపల కూలిపోలేదు అంటే, రెండవ సంవత్సరం, లేదా మూడవ సంవత్సరం కూలిపోయాయా? దీన్ని టెక్నికల్‌గా ఎందుకు తీసుకోవాలి. సంవత్సరం లోపల కూలి పోలేదంటే అర్థం ఏమిటి?

శ్రీ జి. రాజేశం గౌడ్ :— అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, ఎప్పుడు కూలిపోతాయి? ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా? మీ ప్రభుత్వం వచ్చాక కూలిపోయాయా? రెండు, మూడు సంవత్సరాల్లో ఎప్పుడు కూలిపోయాయి? మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ ఎ. రాజేశం గౌడ్ :— అధ్యక్షా, గౌరవ సభ్యులు క్షణానికి ఒక ఇల్లు కూలిపోతున్నది అన్నారు. క్షణానికి ఒక ఇల్లు కూలిపోవడం అనేది వాస్తవం కాదు, నిమిషానికి ఒక ఇల్లు కూలిపోతున్నది. నరేంద్రగారు అడిగిన ప్రశ్నకు సంబంధించి, 1983 లో మెదక్ జిల్లాలో కొన్ని ఇళ్లు వరదల సందర్భంగా కూలిపోయినమాట వాస్తవం. అవి సంవత్సరం లోపల కట్టిన ఇళ్లు కావు ఔరంగాబాదులో 43 ఇళ్లు, మెదక్ జిల్లాలోని కొల్చారం లో 70 ఇళ్లు, ఇంకా మెట్‌పల్లిలో 10 ఇళ్లు ఈ విధంగా కూలిపోవడం జరిగింది. అవి 1982 ప్రాంతంలో కట్టిన మట్టి ఇళ్లు. ఈనాడు వాటిని అనుమతించడం లేదు సిమెంట్ ఎంత క్వాంటిటీ వుండాలనేది, 9 ఇంచ్ వాల్ వుండాలని నిబంధనలు పెట్టి ఆ ప్రకారం కట్టడం జరుగుతోంది. కాబట్టి, ఇప్పుడు 1983 ఉ. 9-40
నుంచి కట్టినటువంటి ఇళ్లు ఏవి కూడా కూలిపోవడం లేదని గౌరవసభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

జమ్మికుంట మరియు హుజూరాబాద్ చెక్—పోస్టు వద్ద
వాణిజ్య పన్ను అధికార్లను మోసగించుట

178—

*9833 — సర్వశ్రీ శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్ నగర్), జి. నాగిరెడ్డి, కె. వెంకటరావు (మల్లేశ్వరం) పి వెంకటరత్నం (తిరువూరు), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి) :— వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కరీంనగర్ జిల్లాలో, ప్రత్యేకించి జమ్మికుంట మరియు హుజూరాబాదు ప్రాంతాలలోని మిల్లు యజమానులు ముఖ్యమైన ఎంట్రీలు లేకుండా రహదారి బిల్లుల డూప్లికేటు మరియు ట్రిప్లికేట్ ప్రతులను తయారు చేయుచూ పన్నులను ఎగవేసి నూనె, బియ్యం మొదలైనవాటిని రవాణా చేయుచూ వాణిజ్య పన్నుల చెక్—పోస్టు అధికారులను మోసం చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా:

(ఆ) సదరు పన్ను ఎగవేతదారులతో సంబంధిత వాణిజ్య పన్నుల అధికారులు చేతులు కలిపినట్లుగా ఫిర్యాదు లేవైనా ఉన్నాయా :

(ఇ) అయినచో, తీసుకొనదలచిన చర్య ఏమి?

వాణిజ్య పన్నుల శాఖ మంత్రి ( శ్రీ కె. కళా వెంకటరావు) :—

(అ) లేదండి. అయినప్పటికీ, వాణిజ్య పన్నుల శాఖ, అధికారులు, విజిలెన్సు అమలు శాఖ అధికారులు హుజూరాబాదు, జమ్మికుంటకు చెందిన బియ్యం, నూనె మిల్లర్లపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాలను కూడా తనిఖీ చేస్తున్నారు.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

ఎస్. సి. లకు భారత ప్రభుత్వంచే చక్రనిధి (రివాల్వింగ్ ఫండ్) ఏర్పాటు

179

*9721 — శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్) :— సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) దేశంలోని ఎస్. సి. ల సౌకర్యార్థమై 100 కోట్ల రూపాయల చక్ర నిధిని (రివాల్వింగ్ ఫండ్) ఏర్పాటు చేయుటకై భారత ప్రభుత్వం యోచించుచున్న విషయం రాష్ట్ర ప్రభుత్వానికి విదితమేనా :

(ఆ) అయినచో, సదరు పథకంలో రాష్ట్రాలకు కేటాయించిన పాత్ర ఏమి?

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :—

(అ) లేదండి

(ఆ) ఉత్పన్నంకాదు

శ్రీ ఎ. మాధవరెడ్డి :— మంత్రిగారి దగ్గర సమాధానం లేనట్లుగా ఉంది. అందుకే లేదండి ఉత్పన్నము కాదు అంటున్నారు. నిజముగా రివాల్వింగ్ ఫండ్ అనేది కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వాలు సరయిన పద్ధతిలో హరిజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారనే ఉద్దేశముతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేసి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని పార్లమెంటులో కూడా ఎనౌన్స్ చేయడం జరిగింది. ఇది పేపర్స్‌లో కూడా వచ్చింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించిందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఇన్ఫర్మేషన్ నా దగ్గర ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి ఇన్ఫర్మేషన్ రాలేదని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— పార్లమెంటులో స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. పేపర్స్‌లో చదివాము.

(సమాధానం లేదు)

నిజామాబాదు జిల్లాలో "ఖాలాస్ ఖిల్లా"

180—

*8228 — సర్వశ్రీ బి. పండరి (జుక్కల్), ఎం. వెంకటేశ్వరరావు (ఉచ్‌పల్లి) :— షెడ్యూల్డు తరగతుల సంక్షేమ, మరియు పర్యటన శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) నిజామాబాదు జిల్లాలో "ఖాలాస్ ఖిల్లా" అనే పురాతన భవనాలు ఉన్న విషయం వాస్తవమేనా :

(ఆ) ఆ ఖిల్లాయొక్క విలువైన ఆస్తి దుర్వినియోగం చేయబడుతున్న విషయం వాస్తవమేనా :

(ఇ) ఐనచో, దాని నివారణకు తీసుకున్న చర్య లేవి?

వెనుకబడిన తరగతుల సంక్షేమ, పర్యాటక శాఖ మంత్రి (డాక్టర్ అల్లాడి పి. రాజకుమార్) :—

(అ) అవునండి.
(ఆ) లేదండి అటువంటి సమాచారమేదీ ఈ శాఖ దృష్టికి రాలేదు.
(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ బి. పండరి :— ఇప్పుడు మంత్రిగారు లేదండి అని చెపుతున్నారు. ఎంం కంటే మంత్రిగారి దగ్గర సరయిన సమాధానం లేకుండా ఉంది. ఇది పురాతనమైన ఖిల్లా అక్కడ ఫిరంగులు అమ్ముకున్నారు. తరువాత అక్కడ 200 ఎకరాలను ప్రైవేట పట్టేదారు సాగు చేస్తున్నారు. మంత్రిగారు తప్పు సమాధానం ఇస్తే బాగుండదు. వా ఇంకొక సారి చెపితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ అల్లాడి పి. రాజకుమార్ :— నా దగ్గర సరయిన సమాచారం ఉంది. తప్పు సమాధానం నేను అందించలేదు. 1983లో పురావస్తు శాఖ ఆఫీసంలోకి ఈ కోట వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాని యొక్క సంరక్షణ దుర్వినియోగం జరగలేదని చెప్పి గౌరవసభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా 200 ఎకరాల భూమి అని చెపుతున్నారు. అది 200 ఎకరాల భూమి కాదు, 87 ఎకరాల భూమి – సర్వే నెంబర్స్ 186, 187, 188 189, 190 కిషన్ సింగ్ జగత్‌సింగ్ ల ఇద్దరు అక్కడ రాజుల కాలం నుంచి వారు ప్రొటెక్ట్ చేసు కుంటూ వస్తున్నారు కాబట్టి ఆ పట్టాలు వారికి ఇవ్వడం జరిగింది. ఇంకా ఏమైనా సమాచారం ఉంటే ప్రభుత్వ దృష్టికి వస్తే దాని మీద ఎంక్వయిరీ చేయడానికి ప్రభుత్వం వెనుకంజ వేయదని తమ ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్నలు — వ్రాతమూప సమాధానములు ముగిసినవి.

సభా కార్యక్రమము

శ్రీ ఎమ్. బాగారెడ్డి చిన్న ప్రివిలేజ్ మోషన్ — మన హోమ్స్ శాఖామాత్యుల గురించి ఒక నోటీసు ఇవ్వడం జరిగింది. దాని తమరు ఏమి చేశారు ?

Mr. Speaker:- I will See That will be released.

శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి (తాడిపత్రి) :— మేము ఒక 30·1 ఇచ్చాము.

Mr Speaker:- You come to my chamber, I will explain it I am not going to answer here I will consider and I am always open to it

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— ప్రజాస్వామికంగా ఎన్నికైన 19 మంది మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులను ఈ ప్రభుత్వం ఒక కలం పోటుతో రద్దు చేసిన పరిస్థితి ఉంది. దాని మీద నోటీసు ఇస్తే రిజెక్ట్ చేశారు. ఎందుకు చేశారు. ఎలా చేశారు. ఇది చాలా అత్యవసరమైన విషయం.

Mr. Speaker - You come to my chambers.

( interruption )

ఎందుకు చేశారంటే? Dono't worey, The Government will answer.

( interruption )

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— మంత్రిగారు రిప్లయి ఇవ్వవచ్చు కదా

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— ముఖ్యమంత్రిగారు ఉంటే బాగుంటుంది. ఈ సమస్య చాలా జటిలమైన సమస్య.

(Sri A Duggirala Dharma Rao) The suspension order is only temporary Several months ago the government passed a suspension order against the mandal president. There are no grounds for the suspension It is being continued

## స్వల్పకాలిక చర్చ

### రాయలసీమలోని నిత్యకరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) — అధ్యక్షా, మొన్న మనం ఈ విషయాన్ని గురించి మాట్లాడుకున్నప్పుడు — మీ చాంబర్స్‌లో మాట్లాడు కున్నప్పుడు మీరు దయతో రాయలసీమ సమస్యల గురించి అక్కడ ఉన్న వర్షాభావం పరిస్థితులను బట్టి, మిగిలిన విషయాల గురించి మాట్లాడడానికి ఈరోజు ఇచ్చిన అవకాశానికి మొట్టమొదట ధన్యవాదాలు తెలుపుకోవలసిన అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను గడచిన కొన్ని దశాబ్దాలుగా రాయలసీమ ఎప్పుడూ కరువుతో నిండి ఉన్న విషయం మీకు మళ్లీ చెప్పవలసిన పని లేదనుకుంటాను. ప్రతి సంవత్సరం ఎక్కడో ఒక చోట రాయలసీమ ప్రాంతములో కరువులేదని చెప్ప డానికి వీలులేని పరిస్థితి ఉంది. మామూలుగా రాష్ట్రములో చాలా చోట్ల 1500 నుంచి 2000 మిల్లిమీటర్ల వర్షపాతం ఉంటే రాయలసీమలో ఏ ఒక్క చోట 400, 500 మిల్లిమీటర్ల కన్నా ఎక్కువ వర్షపాతం రికార్డు అయిన పరిస్థితి గడచిన మూడు నాలుగు దశాబ్దాలుగా మాకు ఎక్కడా లేని విషయం మీకు ఈ సందర్భముగా గుర్తుచేస్తున్నాను ఈ విధమైన వర్షాభావ పరిస్థితులు అక్కడ ఉన్నాయి కాబట్టి కరువు నిలవందే వస్తోంది కాబట్టి స్వాతంత్ర్యం రాకముందే బ్రిటిష్ వారి పరిపాలనలోనే మెకంజీ గారు ఇంకా మొదలగు ఇంజనీర్స్ ఈ ప్రాంతానికి సరిపడే కొన్ని స్కీములు రూపొందించిన విషయం మీకు గుర్తుకు తెస్తున్నాను. మరి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, రాకముందు మనమందరం కంబైన్డ్ మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు -- ఈ ప్రాంతం కాదనుకోండి — రాయలసీమ ప్రాంతానికి అప్పుడు కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టు ఒకటి రూపొందించబడింది. శ్రీశైలం కంటే ఎగువన కృష్ణానది పైన ఆనకట్ట నిర్మించబడితే అక్కడి నుంచి రాయలసీమ ప్రాంతానికి, కంబైన్డ్ మద్రాసు స్టేట్‌లో ఉన్న చెంగల్పట్టు, మద్రాసు ప్రాంతా లకు కూడా నీటి సరఫరా విషయమై ఈ స్కీమ్ రూపొందించబడింది. అప్పుడు కూడా కొంతమంది కృష్ణా నీరు తెలుగు గడ్డ పైన ఉన్నప్పుడు ఇవి తెలుగు నీళ్ళు తెలుగు వారికే మేలు అయ్యేటట్లు వాడబడాలి కాని ఇది మద్రాసుకు, తమిళం మాట్లాడే వారికి, తమిళనాడు ప్రాంతాలకు తరలించుకుపోయే పరిస్థితి రాకూడదు అనే విషయంగా చాలా మంది ఆంధ్రులు ఆ రోజు పెద్దలందరూ ముందుకు వచ్చి

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అనేది కూడా ఒకటి రూపొందడానికి కూడా ఇది ఒక ముఖ్య కారణమని ఇక్కడ మీకు గుర్తుకు తెస్తున్నాను. ఆ రోజు కోస్తా ఆంధ్రకు సంబధించిన పెద్దలు మనకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలి. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వస్తే తప్ప కృష్ణా నీరు తెలుగువారం వాడుకొనే దానికి అవకాశం లేకుండా పోతుంది అనే విషయం అంటే ఆ రోజు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుకోండి. ఇట్టి ప్రతిపక్షంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ అనండి అంటూ పాడా అనే పాట పాడడం జరిగింది. రాయలసీమవాసులు కూడా మొత్తంపెద తెలుగు మాట్లాడే వారియొక్క ఇంటరెస్టుకు ఏమాత్రం భంగకరం కాకూడదనే ఉద్దేశంతో వారు త్యాగాలు చేసి ఆ రోజు కృష్ణా—పెన్నారు ప్రాజక్టు వద్దని చెప్పి రాయలసీమ ప్రాంతంలో పాటలు పాడారనే విషయాన్ని ఇక్కడ మీకు గుర్తు చేస్తున్నాను. ఏది ఏమయినా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం రావడమూ కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు ఉ. 9-50
కంటే ముందు 1955లో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు శంఖుస్థాపన ఆ నాటి ప్రధాని నెహ్రూ గారి చేతులతో జరిగింది, ముందు నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూపొందించ బడిందనే విషయం మనవి చేస్తున్నాను. ఒకవేళ నాగార్జునసాగర్ ప్రాజెక్టు కంటే ముందు కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు నిర్మించబడి ఉంటే, రాయలసీమ ప్రాంతం ఈనాడు కరువు పరిస్థితులలో ఉండి ఉండేది కాదు ఆ ప్రాజెక్టు ముందు వస్తే 75 శాతం వరకూ ఇర్రిగేట్ అయి ఎన్నో చోట్ల సస్యశ్యామలంగా ఉండేవి కానీ మిగిలిన తెలుగువారి కోసం రాయలసీమ వారు త్యాగాలు చేశారు. కృష్ణా—పెన్నార్ కంటే ముందు నాగార్జునసాగర్ వచ్చిందనే విషయం గమనించవలసిన అవసరం ఉంది. తరువాత అయినా రాయలసీమ వారి ఇబ్బందులు, కరువు పరిస్థితుల గురించి ఆలోచిస్తూ సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీశైలం వద్ద ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. ఆ ప్రాజెక్టును నిర్మించాలనే ప్రయత్నం చేస్తే, కర్నాటక, మహా రాష్ట్రాలలో గల అప్పటి తెలుగు వారు, ఆంధ్రలో కృష్ణా జలాలు ఎక్కువగా వాడుకుంటున్నారని కనుక క్రొత్తగా ఈ నదిపైన ప్రాజెక్టులను చేపట్టరాదని ఖచ్చితంగా అంటే, సంజీవరెడ్డిగారి అధ్వర్యంలో వున్న ప్రభుత్వం శ్రీశైలంను జలవిద్యుత్ ప్రాజెక్టుగా అయినా రూపొందించాలని ఖచ్చితంగా చెప్పడం జరిగింది. నీటిని వాడుకునే విషయంలో బచావత్ ట్రిబ్యునల్ ఫైనల్ జడ్జిమెంటు ఇచ్చిన తరువాతే వాడుకుంటామని, కనీసం జల విద్యుత్ ప్రాజెక్టుగా అయినా నిర్మించు కోడానికి అనుమతించాలని చెప్పి, కేంద్రాన్ని ఒప్పించడం జరిగింది. ఆ రకంగా జలవిద్యుత్ ప్రాజెక్టుకు అనుమతిని తెచ్చుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఏమయినప్పటికి కూడా, శ్రీశైలం ప్రాజెక్టు అప్పుడు ప్రారంభమయి 5, 6, సంవత్సరాల క్రితం పూర్తి అయింది. ఈ మధ్య 1976 లో అనుకుంటాను బచావత్ కమిషన్ వారు ఫైనల్ జడ్జిమెంటు ఇచ్చారు. రాయలసీమ ప్రాంతానికి తరలించుకొని పోవలసిన నీరు ఇప్పుడు తరలించుకోక పోతే తరువాత తరువాత ఎప్పటికి వీలు కాదని, రెండు వేల సంవత్సరం వరకూ కూడా కృష్ణా నదిలో గల మిగులు జలాలు అంతా కూడా వాడుకోవచ్చుని ఆంధ్రలో అంటూ ఖచ్చితంగా తీర్పులో చెప్పారు.

**రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి త్రాగడానికి నీటి సరఫరా గురించి.**

అంతే కాకుండా, బచావత్ కమిషన్ వారు అప్పుడు కృష్ణా నదిలో ఏ ఏ ప్రాజెక్టుల క్రింద ఎంతెంత నీరు వాడుకోవాలనుకుంటున్నారో, ఆ నీటిని రీ అలొకేట్ చేసుకొని, అవసరమైన మేరకు రాష్ట్ర ప్రయోజనాల కోసం కావలసిన విధంగా రీ అలొకేట్ చేసుకొని కూడా కరువు ప్రాంతాలకు నీరు తరలించుకోవచ్చని కూడా చెప్పడం జరిగింది. ఆ రోజున బచావత్ కమిషన్ ముందు ఆంధ్ర ప్రదేశ్ ఎడ్వకేట్లు, లాయర్లు వాదించిన విషయం కూడా గుర్తు చేస్తున్నాను. ఆ రోజు ఖచ్చితంగా 800 టి. ఎం. సి. నీరు రావడానికి ముఖ్య కారణం రాయలసీమ అవసరాల కోసం కృష్ణ నీటిని ఇంకా ఎక్కువగా ఇవ్వవలసిన అవసరం ఉందని ఖచ్చితంగా లాయర్లు ఆనాడు చెప్పడమే. 1976 నుంచి కూడా ఖచ్చితంగా రాయలసీమకు నీరు తీసుకుపోవాలనే ప్రయత్నాలు జరిగితే, శ్రీశైలం వద్ద పోతిరెడ్డిపాడు వద్ద హెడ్ రెగ్యులేటర్‌ను డిజైన్ చేసే కార్యక్రమం తీసుకోబడింది. ఈ హెడ్ రెగ్యులేటర్ కార్యక్రమం మొదలు పెట్టిన తరువాత శ్రీశైలం కుడి బ్రాంచి కాలువకు కేంద్ర ప్రభుత్వం కూడా 1982లో క్లియరెన్స్ యిచ్చింది క్లియరెన్స్ రాక ముందు కూడా నంద్యాలకి చెందిన సంజీవరెడ్డి అనే చిన్న రైతు నాయకుడు అంజయ్యగారి హయాంలో గోపి హోటల్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేశారు. అప్పుడు రాయలసీమ సభ్యులు మిగిలిన అందరు నాయకులు కూడా అంజయ్యగారితో ఒక మీటింగ్ ఏర్పాటు చేసుకున్నారు. శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ కాకుండా, ఎడమ బ్రాంచి కాలువ కూడా ఖచ్చితంగా ఇప్పించాలి దానికి కావలసిన నీటిని గోదావరి నుంచి కృష్ణకు వచ్చే నీటిలో కొంత భాగాన్ని కేటాయింపుకు అన్ ప్రిన్సిపుల్డ్ ఎగ్రిమెంట్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. కానీ అప్పటి వరకూ ఇంకా తెలియని విషయాలు తరువాత తరువాత తెలిపినవి మనవి చేస్తాను. కాకపోతే ఒక మాట వారనవచ్చును. ఈ రోజు ఎందుకు ఇంతగా గొంతులు చించుకొని మేడలు, మిద్దెలు ఎక్కి అరుస్తున్నారని అనవచ్చును. 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాయలసీమ అన్ని ప్రాంతాలకు సంబంధించిన కార్యక్రమాలు ఎందుకు పూర్తి చేసుకోలేక పోయారని అనవచ్చును రాయలసీమ సమస్యలు ఈ నాటికి సమస్యలుగా ఉండడానికి కారణం కాంగ్రెస్ పార్టీనా లేక నిన్న కాక మొన్న వచ్చిన టి.డి.పి. నా అని కూడా అనవచ్చును. ఈ ఈ కారణాల వల్ల ఈ ఈ పరిస్థితుల వల్ల రాయలసీమ చేసిన త్యాగాల వల్ల రాయలసీమకు మేలు జరగలేదు. అధికారంలో ఎవరున్నా, ఏపార్టీ అయినా సరే. ఏ ముఖ్య మంత్రులున్నా, ప్రతిపక్ష పార్టీలలో గల అందరూ కోస్తా ఆంధ్ర శాసన సభ్యులే ఎక్కువ. అక్కడ ఏ ప్రాజెక్టు కావాలి అన్నా కలసికట్టుగా ఉండే తత్వం ఉంది. వారి ప్రాంతానికి మేలు ఉందనుకుంటే, ఆ మేలు జరిపించుకునేట్లుగా, అన్ని పార్టీలకు చెందిన వారు కూటా తత్వాలను మరచిపోయి ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చి చేయించుకోవడానికి వెనుకంజ వేయరు. వారి సమస్యలను పరిష్కరించుకోగలరు. కానీ దురదృష్టం ఏమంటే రాయలసీమ వారికి ఆ కలసికట్టుతనం. ఆ సద్గుణాలు లేవు, మాలో మేము కొట్లాడుకోవడము వల్లనే ఈ ప్రాంతానికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను చేపట్టడానికి ఎప్పుడు కూడా ముందు చొరవ తీసుకోలేకపోయాము. అంతకంటే ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడినతనం. ఎప్పుడయినా ఏదయినా కార్యక్రమం చేయాలంటే, పని చేయించుకోవాలంటే, పైరవీలు చేయాలంటే నీలయ్యే అవకాశం లేదు. అందుకు డబ్బు లేని పరిస్థితులు దయనీయమైన పరిస్థితులు

చిల్లర తగాదాలు ఈ రాయలసీమను మరింత వెనుకవరిచింది. ఈ వెనుకబడిన తనం నిలబడే ఉంది. కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో రాయలసీమకు కావలసినంత మేలు జరగక పోవడానికి కారణాలలో, ఆ పాపంలో ఏదయినా భాగం ఉందనుకుంటే 1978 నుంచి 1982 వరకు నేను కూడా శాసన సభ్యుడినే. నాకు భాగం ఉంది. 5 సంవత్సరాలలో రెండు సంవత్సరాలు మంత్రిగా ఉన్నాను. ఆ పాపం నేను కూడా పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. నేనే కాదు రాయలసీమకు అన్ని విధాలా నష్టాలు, కష్టాలు ఇంకా ఉండటానికి కారణం ఎందరో ఉన్నారు. నేను ఒక్కడినే కాదు. ముత్తిరాజారావు గారు 30 సంవత్సరాలు పాపంలో భాగం పంచుకున్నారు. కృష్ణమూర్తి గారు 1978లో నాతో పాటు ఎం. ఎల్. ఎ. గా ఉన్నారు. 1983 వరకూ ఆయన అధికారంలో ఉన్నారు. నాతో రెండు సంవత్సరాలున్నారు. వారే కాక వారి తండ్రిగారు కూడా ఉన్నారు. వారికి 30 సంవత్సరాల భాగం ఉంది. వసంత నాగేశ్వర రావు గారికి కూడా 15 సంవత్సరాల భాగం ఉండవచ్చును. కరణం రామచంద్రరావు, మహేంద్రనాథ్ గారికి రెండు దశాబ్దాలకు తక్కువ కాని విధంగా భాగం పంచుకున్నారు. ఈ రోజు నేను వారి వారికి భాగం ఉందని తప్పు పట్టడం లేదు. చరిత్ర మాకు న్యాయం చేయలేదు. మా భాగం ఉంది అనడానికి వీలు లేదు. ఏ ఒక్కరిని తప్పు పట్టే అవసరం లేదు. ఆ తప్పులో అన్ని రకాల పార్టీలూ ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ ఉంది. కమ్యూనిస్టు పార్టీలో రాఘవరెడ్డి గారున్నారు. రాజేశ్వర రావుగారున్నారు. వారి రెండు పార్టీలు కంబైన్డ్‌గా ఉంది, వారి పార్టీకి కూడా సంబంధం ఉంది. నర్సిరెడ్డి గారు ఉ. 10-00
ఆరోజు కాంగ్రెసు పార్టీలోనే ఉన్నారు. వారికి సంపూర్ణమయిన సంబంధా లున్నాయి. నేను చెబుతున్నదేమంటే ఈ రోజు ఏ పార్టీకి సంబంధం? ఎవరిని నిందించాలి అనేది దయచేసి ఆలోచించవద్దు. 35 సంవత్సరాల కాంగ్రెసు పార్టీ పరిపాలనలో కాంగ్రెసు పార్టీవాళ్లకూ పూర్తిగా శ్రద్ధ లేదు. చూపించలేదు. కనీసం ప్రతిపక్షంగా ఉన్న కమ్యూనిస్టులూ సరయిన శ్రద్ధ చూపించలేదు. కాబట్టి ఈ రోజు పరిస్థితి ఇంత కటోరంగా ఉంది. అధ్యక్షా 1983 సంవత్సరంలో......

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్):— కేవలం రాయలసీమ వారే ముఖ్యమంత్రిగా ఉన్నారు అప్పుడు.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కారవాన్):— ఇప్పుడు కూడా రాయలసీమ నుంచి వచ్చిన వారే ముఖ్యమంత్రి, అధ్యక్షా.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి:— 1983 వ సంవత్సరంలో అంతవరకూ ఉద్యోగాలు చేసి పదవీ విరమణకు దగ్గరగా ఉన్న కొంతమంది అధికారులు మాకు కూడా కొంత ఫ్రీగా టైం దొరికింది 1983 లో అధికారం పోయిన తరువాత రాయలసీమ ప్రాంతానికి సంబంధించి ఇంకా కొన్ని మేళ్లు జరిగేదానికి అవకాశం ఉందని అధికారులు వచ్చి మాకు చెబితే పరిస్థితి ఏమిటీ అని అప్పుడప్పుడే పూర్తిగా రాయలసీమ ప్రాబ్లమ్స్ ఇంకా ఏ విధంగా ఉన్నాయి? ఇంకా ఏ విధంగా వాటిని సర్దుబాటు చేసుకోవచ్చు అనే ఒక అవగాహన, ఒక అభిప్రాయం చాలా మందికి అంతకు ముందు లేని విధంగా ఏర్పడింది.

ఈ విషయాలన్నీ మంత్రులుగా వున్నప్పుడు మాకు తెలియని విషయాలు, రాష్ట్రంలో ఉన్న పరిస్థితి మంత్రులుగా లేకపోయిన తరువాత ప్రతిపక్ష పార్టీలోకి వచ్చిన తరువాత ప్రతిపక్ష పార్టీగా అసెంబ్లీలో కూర్చోవడం మొదలు పెట్టిన తరువాత తెలిసిన విషయాలు మాకు ఇంకా ఎక్కువగా ఉన్నాయి, అని గర్వంగా నేను చెప్పదలుచుకొన్నాను ఈ రోజు అధికారంలో ఉన్నవాళ్లకు, క్రొత్తగా అధికారంలోకి వచ్చిన వాళ్లకు చాల తక్కువ తెలిసుండవచ్చు గానీ ఒకసారి ప్రతిపక్షంలో కూర్చున్నప్పుడు విషయ పరిజ్ఞానం ఇంకా ఎక్కువగా పెరుగుతుందన్న విషయం సవినయంగా మనవి చేయదలచుకొన్నాను మొత్తం రాష్ట్రంలో ఆంధ్ర ప్రదేశ్‌లో అన్ని రకాల నదులకు సంబంధించి 2746 శతకోటి ఘనపుటడుగుల నీరు ఉంది. సబ్ సాయిల్ వాటర్ ఇంకొక 1140 శ ఘ అడుగుల నీరు ఉంది. మొత్తం 3886 శ ఘ. అడుగుల నీళ్లు ఉన్నాయి. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోని సాగుదల క్రింద ఉన్న భూమి కేవలం 283 లక్షల ఎకరాలు. ఈ 3886 శ. ఘ. అడుగుల నీటిని సక్రమంగా వాడితే ఈ 283 లక్షల ఎకరాలలోని ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉంది. ఇందులో చాలా చోట్ల కనీసం 20, 30 శాతం వరి పండించుకొనేదానికి అవకాశం ఉంది. ఇందులో ఏమాత్రం ఏ ఒక్కరూ కాదనడానికి అవకాశం లేదు. మన రాష్ట్రం చాలా గొప్ప రాష్ట్రం. నీటి విషయంలో చాలా రకాల రీసోర్సెస్ ఉన్నాయి. ఇంత రీసోర్సెస్ ఉన్నప్పుడు వీటిని ప్రాపర్‌గా ఎక్స్‌ప్లాయిట్ చేసుకోగలమా, లేదా అన్న విషయం ఆలోచించవలసిన అవసరం ఎంతయినా ఉంది. రాయలసీమకు నీళ్లు అడుగుతున్నామంటే కోస్తా ఆంధ్ర ప్రాంతం సంబంధం అనో, లేక ఇంకో ప్రాజెక్టు క్రింద ఉన్నదనో, వాళ్లకు వస్తున్న నీళ్లలో ఏ ఒక్కరికి వారికి వస్తున్న నీళ్లల్లో ఏ ఒక్క చుక్క కూడా తగ్గించమని అడగం, వాళ్లకు ఇస్తున్న ప్రతి ఒక్క చుక్క ఏ విధంగా ఇస్తున్నారో అదే విధంగా ఇవ్వండి. కాని మాకు కూడా ఇవ్వడానికి ఈ విధంగా అవకాశాలున్నాయని టెక్నికల్‌గా రుజువు చేస్తున్నాము. ఈ విషయం గమనించండి. నీరు ఉంది. ఈ నీటిని సక్రమమైన పద్ధతిలో తీసుకు వచ్చి పూర్తిగా ఎండిపోతున్న ప్రతి సంవత్సరం కరువు తాండవి చూస్తున్న మా ప్రాంతానికి కూడా కనీసం కొన్ని నీళ్లు ఒక్క పైరే, దానికి కూడా పూర్తి నీళ్లు ఇవ్వమని అడగడం లేదు. ఎప్పుడయితే వర్షాభావం పరిస్థితి వస్తుందో, మామూలుగా మా దగ్గర జులైలో విత్తనం వేసుకొంటాము చేలు అంటారు, తోటలు, మాగాణి అనరు. చేలు అంటే పూర్తిగా వర్షం పైన ఆధారపడి దేవుడి కన్ను సరిగా తెరిస్తే, పట్టిగా పండే పైరులు, ఆ చేలల్లో, జూన్‌లో, జులై ఆఖరిలో ఎప్పుడో ఒకసారి విత్తనం వేసుకొంటే విత్తనం తరువాత ఎక్కువగా అంటే ఒక్క వర్షం పడితే—తరువాత ఒకటిన్నర మాసం అసలు వర్షము పడదు. ఈ లోపల ఖచ్చితంగా 80, 90 శాతం పైర్లు పూర్తిగా ఎండి పోతున్న పరిస్థితులు ప్రతి సంవత్సరం చూస్తూనే ఉన్నాము. కాబట్టి ఆ విధంగా ఎండిపోకుండా మాకు ఉన్న ఆరుతడి పైరు ఎప్పుడయినా ఎండిపోయే పరిస్థితులు వస్తాయో, ఎప్పుడయితే వర్షం సరిగా రాదో అప్పుడు మటుకు 1 లేక 2 లేక 3 తడులు నీళ్లు ఇవ్వమని అడుగుతున్నాము. దీనిని ప్రొటెక్టివ్ ఇరిగేషన్ అంటారు. కనీసం మా ప్రాంతానికున్న 75 లక్షల ఎకరాలకు 75 శాతం ఖచ్చితంగా ఇచ్చే ఏర్పాటు చేయించండి

రాయలసీమలోని నిత్య కరువు పీడిత
ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి
నీటి సరఫరా గురించి

ప్రతి సంవత్సరం లేదు అనకుండా ఇబ్బంది పడకుండా, కనీసం ఒక్క పైరు పండించే దానికి ఏర్పాటు చేయించండి. ఆ ఒక్క పైరుతో రెండు మామూలు భోజనాలు ప్రతిరోజూ, భోంచేసే పరిస్థితి కల్పించి, మనుష్యులను కరువు వాత పడకుండా, వలసపోయే ప్రమాదం నుంచి తప్పించమని, ఆకలి చావులనుంచి మనుష్యులను తప్పించమని సవినయంగా అడుగుతున్నాము. ఏ ఒక్క ప్రాంతానికి వ్యతిరేకం కాదు. ఏ ఒక్క ప్రాంతానికి ఇస్తున్న నీటిలో ఏ ఒక్క చుక్క కూడా తీసి మాకు ఇవ్వమని అడగడం లేదు. ఇప్పుడున్న నీటిలో ఈ విధంగా సేవ్ చేసుకొని కనీసం 370 క. ఘ. అడుగుల నీళ్లు శ్రీశైలం నుంచి మళ్లించుకోవడానికి, పేరలల్ హైలెవెల్ కెనాల్ ద్వారా తీసుకోవడానికి అవకాశాలున్నాయన్నది మేము సాంకేతికంగా రుజువు చేస్తున్నాము. మీ ముందు ఉంచుతున్నాము. గాలి కబుర్లు గాలిలో చెప్పడం లేదు. పోయిన వారం రెండు వారాలప్పుడు ముఖ్యమంత్రిగారు హైదరాబాదు నగరానికి మంచినీటి సమస్యపై కృష్ణా నది నుంచి నీళ్లు తెస్తామన్నారు. నాగార్జున సాగర్ నీళ్లు తెస్తామన్నారు. మాకు ఏదయినా అభ్యంతరం లేదు ఎక్కడి నుంచి తెచ్చినా. మేమన్నా చెప్పేది రాష్ట్రం యొక్క మామూలు పరిస్థితుల దృష్ట్యా, రాష్ట్రం యొక్క ఇంటరెస్టు దృష్ట్యా ఎక్కడయితే నీళ్లున్నాయో అక్కడి నుంచి నీళ్లు తెమ్మని అంటున్నాము. కృష్ణా నుంచి, గోదావరి నుంచి ఇంకా ఎక్కడి నుంచి తెచ్చినా మాకు అభ్యంతరం లేదు. మా బాధల్లా మీకు అధికారులు ఏ విధంగా రిపోర్టు ఇస్తున్నారో మాకయితే తెలియదు గానీ చాలా దురదృష్టకర పరిస్థితులేమంటే అధికారులలో 2, 3 రకాలు ఉన్నారు. ఒక వర్గం మంత్రి వర్గం లేకపోతే ముఖ్యమంత్రిగారి ఇష్టా ఇష్టాలతో వారు ఫలానా విధంగా పోవాలని చెప్పే వారి ఆలోచనా పరిధి ఉంది కాబట్టి ఆ పరిధి మేరకు వారు చేసే సూచనలు అన్ని ఖచ్చితంగా కావలసిన విధానంగా మలచుకోగలుగుతారు ఒక రకమయిన వర్గం ఇంకొక రకం వారు వారి ప్రాంతం యొక్క శ్రేయస్సు గురించి మరికే కార్యక్రమాలు ఆలోచించ గలుగుతారు కానీ మొత్తం రాష్ట్రం యొక్క ప్రయోజనాలు ఏమిటి? ఎందుకు అని ఆలోచించడం లేదని, సవినయంగా మనవి చేస్తున్నాను. అటువంటి అధికారుల చేతులలో ఈ సాంకేతికమయిన రిపోర్టు పడడం వల్లనే ఈరోజున మన ముఖ్యమంత్రిగారు కృష్ణా జలాలను హైదరాబాదు సిటీకి తెస్తామంటే దాని గురించి రిపోర్టులో చూసినప్పుడు నిజంగా నవ్వాలో ఏడవాలో తెలియలేదు. ఆ రిపోర్టులో అంటారూ, గోదావరి నదిలో సరయిన నీళ్లు లేవని. ఇచ్చంపల్లి జలాలు కొంతాపల్లి దగ్గరగానూ నీళ్లు లేవంట. దాదాపు 6000 శ. ఘ. అడుగుల నీళ్లు ఇచ్చంపల్లి పైన ఉన్న ప్రాణహిత దగ్గర నుంచి వచ్చే అవకాశం ఉందని ఇక్కడున్న ప్రతి ఒక్కరికీ తెలుసు ఇచ్చంపల్లి దగ్గర, గోదావరిలో నీళ్లు సక్రమంగా ఉంటాయన్న నమ్మకం లేదని చెప్పి ఆ రిపోర్టులో ఏమి వ్రాసారో అది ఏమయినా పూర్తిగా బయాస్డ్ రిపోర్టు అవునో, కాదో ఆలోచించమని మనవి చేస్తున్నాను. మేము అనేదేమంటే సిటీలో మంచి నీటి సమస్య వుంది కాబట్టి ఉ. 10–10
ఖచ్చితంగా నీరు వున్న దగ్గర నుంచి నీరు తీసుకరండని చెబుతున్నాము. మాకున్న సమాచారం ప్రకారం ఇచ్చంపల్లి దగ్గర నుంచి కానీ, కొంతాపల్లి దగ్గర నుంచి కానీ

హైదరాబాద్ నగరానికి నీరు తీసుకొనిరావడానికి ఇది చాలా అధికవ్యయంతో కూడుకున్నదని అంటారు. మరి కృష్ణ నుంచో, గోదావరి నుంచో మొత్తం ఒక 5, 6 స్థలాల నుంచి ఈ హైదరాబాద్ నగరానికి నీరు తీసుకొనిరావడానికి అవకాశం వుంది. మాకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి మేము దీనికి సంబంధించిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్లను వారిని, వీరిని అడిగిన దానిని బట్టి మేము ఇది రుజువు చేయదలచుకొన్నాము. లోయర్ మానేరు దగ్గరనుంచి ఒక్క వెయ్యి లీటర్ల నీరు హైదరాబాద్ నగరానికి సరఫరా చేయడానికి ఖరీదు రూపాయ 60 పైసలు అవుతుంది. అదే ఎల్లంపల్లి దగ్గర నుంచి తీసుకవస్తే 3 రూపాయల 36 పైసలు. కాంతాలపల్లి దగ్గర నుంచి తీసుకువస్తే రూ.3–69 పైసలు, శ్రీశైలం దగ్గర నుంచి తీసుకవస్తే 3 రూపాయల 83 పైసలు, నాగార్జునసాగర్ నుంచి తీసుకవస్తే 3 రూపాయల 92 పైసలు అవుతుంది. ఈ విధమైన రిపోర్టులు మా దగ్గర వుంటే, వారిదగ్గర ఇంకో రకమైన రిపోర్టులు వున్నాయంటే ఎలా? ఒకవేళ వారి రిపోర్టులు తప్పేమో? లేదా మాదగ్గర వున్న రిపోర్టులు తప్పేమో? అందుకే మేము అడిగేది అందరిని టెక్నికల్ పరిజ్ఞానం వున్న వాళ్లను మన సమక్షంలో కూర్చోబెట్టుకొని అందరం కలిసి ఆలోచిస్తే ఏది న్యాయమో, ఏది అన్యాయమో అర్థం అవుతుంది. కాబట్టి దయచేసి ఆ కార్యక్రమం చేయమని కోరుతున్నాను. పులిచింతల ప్రాజెక్టుకు మేము కడతామని అన్నారు. కట్టండి. మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు ఆ ప్రాజెక్టు కావలసిందే. ఎందుకంటే కృష్ణా డెల్టాకు కావలసిన విధంగా ఒక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నాగార్జున సాగర్ చాలటం లేదు కాబట్టి ఇంకో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అవసరం వుంది. ఏ విధంగా అయితే రెండు దశాబ్దాలుగా అక్కడ రెండు పైర్లు పండుతున్నాయో అదే విధంగా పండించుకోవలసిన అవసరం మాకు వుంది. మేమంతా మా ప్రాంతానికి కావలసిన కార్యక్రమాలు తీసుకొని, కావలసిన ప్రాజెక్టులు యివ్వమన్నాము. ప్రయారిటీ అనేది వస్తే ఎక్కడయితే కనీసం ఒక్క పైరు కూడా సక్రమంగా పండని ఏరియాకు ముందు నీరు ఇస్తారా, లేక రెండు పైర్లు ఇప్పటికే పండుతున్న ఏరియాను జాగ్రత్తగా ప్రొటెక్ట్ చేద్దామనే విషయం ఆలోచిస్తారా? ఇక్కడ ప్రతి సంవత్సరం కరువు తొంగిచూస్తోంది. మరి అలాంటి చోట్ల ముందు ప్రాజెక్టులు కట్టవలసిన అవసరం వుందా, లేదా? ప్రయారిటీని ఆలోచించమంటున్నాము తప్ప వారికి యివ్వవద్దని, వారి ప్రయోజనాలకు ఏ మాత్రం అడ్డు తగలడం లేదనే విషయం మనవిచేస్తున్నాము. మేము ముఖ్యమంత్రి గారికి వ్రాసిన వుత్తరంలో యివన్నీచెబుతూ ఖచ్చితంగా ఈ ప్రాజెక్టు కావాలని అడిగాము. ముఖ్యమంత్రిగా అంజయ్యగారు వున్నప్పుడు ఒక ఎక్స్పర్టు కమిటీ వేసి వున్నారు. ఆ కమిటీ రిపోర్టు కూడా ఇచ్చింది. ఆ రిపోర్టును దృష్టిలో పెట్టుకొనే మా కనీస కోర్కెలుగా ఇది అడుగుతున్నాము.

(1) Allocate an additional quantity of 370 TMC. of water to the drought affected areas of Rayalaseema from out of the total water resources of the State.

(2) Increase the capacity of the Pothireddipadu Head Regulator and the Srisailam main canal to 50,000 cusecs from the 30,000 cusecs

recommended by the Experts Committee and that of SRBC from 5,000 to 30,000 cusecs and execute the project works accordingly, and

(3) Implement the schemes already recommended by the Experts Committee in their report of July 1985 and the other Schemes listed

ఆ ఎక్స్‌పర్ట్స్ కమిటీ వాళ్ళు కూడా మాకు చేయవలసినంత న్యాయం చేయలేదనే విషయాన్ని ఇక్కడ మనవిచేస్తున్నాను. వారు కేవలం 90 శతకోటి ఘనపుటడుగుల నీరు ఇక్కడ ఇస్తే చాలంటున్నారు. దాని ప్రకారం పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్‌ను 30 వేల క్యూసెక్స్‌కు పెంచితే చాలు అంటున్నారు. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ విషయానికి వస్తే అక్కడ ప్రతి సంవత్సరంలో ఆరు నెలలు, ఏడు నెలల వరకు నీటి ప్రవహించేదానికి అవకాశం లేదు. కృష్ణానది ఎప్పుడయితే వరదల్లో వుంటుందో అప్పుడు మటుకే అంటే సంవత్సరంలో కేవలం 40, 45 రోజులు మాత్రమే నీరు ప్రవహించే అవకాశం వుంటుంది. మిగిలిన సమయాలలో అక్కడి నుండి నీరు ప్రవహించే దానికి అవకాశం లేదు. మరి అలాంటప్పుడు అక్కడ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ ద్వారా వచ్చే నీరే మొత్తం రాయలసీమ ప్రయోజనాలకు పోవాలంటే ఇదేమి న్యాయం? అది ఇంకా కొంచెము పెద్దదిగా చేసుకొంటే నష్టం ఏమిటి? ఆ పెద్దదిగా చేసుకొనే కార్యక్రమం ఇప్పుడు కాకపోతే మరెప్పుడూ చేసుకోలేము. 11 వేల క్యూసెక్స్ నుంచి 30 వేల క్యూసెక్స్ వరకు కెపాసిటీని పెంచమని ఎక్స్‌పర్ట్స్ కమిటీ అన్నదంటే 30 వేలంటే ఎంత? నాగార్జున సాగర్ రెండు కెనాల్స్ కలిపి వున్నంత కెపాసిటీ. నాగార్జున సాగర్ క్రింద 7, 8 మాసాలు నీరు ప్రవహిస్తూ వుంటే అక్కడ కెపాసిటీ 30 వేల క్యూసెక్స్ వుంటే మాకు మాత్రం కేవలం 1 1/2 మాసం ప్రవహించే నీళ్ళ కెపాసిటీకూడా అంతే పెట్టాలని ఎక్కడనా చట్టం వుందా? ఆ రెగ్యులేటర్‌ను పెద్దదిగా చేసుకొంటే అక్కడ నీరు ఎక్కువగా మనం స్టోర్ చేసుకొంటే తరువాత 3, 4 మాసాలు కనీసం ఒక్క పైరు అయినా పండించుకొనే అవకాశం వుంటుందని ఖచ్చితంగా చెబుతున్నాను. ఎక్స్‌పర్ట్స్ కమిటీ వారు చేసిన రెకమెండేషన్స్‌తో పాటు వారు కొన్ని స్కీములు రెకమెండ్ చేశారు.

(1) Extension of Srisailam Right Branch Canal beyond Gorakallu Reservoir tailing into the Reservoir below Gandikota, (2) Extension of canal from Mylavaram Reservoir to the proposed Papagni Reservoir (Tummaluru) and beyond upto Buggavanka, (3) Parallel high level canal from Tungabhadra Reservoir tailing into Bukkapatnam tank, (4) Scheme for K. C. Canal assistance (for providing water to Dharmavaram canal scheme in Anantapur district), (5) Scheme for assistance to Mylavaram Reservoir (for diversion of Tungabhadra water for irrigation in Anantapor district), (6) R. D. S. Canal, and (7) Scheme for upland area of Prakasam district (Giddalur Cumbum and Markapur areas) to be irrigated from Velugodu Reservoir.

ఇవి గాకుండా మేము అడుగుతున్న డిమాండ్స్—

1. High level canal from Chitravati Reservoir at Parnapalli by augmenting its capacity to provide irrigation facility for Anantapur and Cuddapah

districts, (2) Aspari-Devana Konda Reservoir on river Hundri in Kurnool district, (3) Construction of an anicut at Chagallu on Penna in Anantapur district.

ఇవన్నీ ఖచ్చితంగా మాకు కావాలి. ఇవి చేసినప్పుడే రాయలసీమ ప్రాంతంలోని 75 శాతం కల్టివేబుల్ ల్యాండ్‌కు కనీసం ఒక్క చోటైనా ప్రొటెక్టివ్ ఇరిగేషన్‌కు ఇవ్వడానికి అవకాశం వుంటుందని ముఖ్యమంత్రికి మేము లేటెస్ట్‌గా వ్రాసిన జాబుకు (అంటే ఇంతకు ముందు కూడా చాలా, చాలా జాబులు వ్రాసాము అనుకోండి) జవాబుగా వారు అధికారంలోకి వచ్చిన తరువాతనే తెలుగుగంగ కార్యక్రమం తీసుకొన్నాం అన్నారు. వారు వచ్చిన తరువాత అది పూర్తిగా రూపు దిద్దుకొన్నది అంతకు ముందు ఇన్‌వెస్టిగేషన్‌లో వున్నది. ఇంతకు ముందు అంజయ్యగారి టైంలో ఇన్‌ప్రిన్సిపుల్‌గా అగ్రిమెంట్ ఇచ్చి మొట్టమొదటి పరిశోధన, వివరమైన పరిశోధన తీసుకోమని చెప్పబడిన శ్రీశైలం కుడిగట్టుపైనవున్న ఎడమ బ్రాంచి కాలువకు మద్రాస్ నీటి సరఫరాతో కూడా కలిపి దీనికి తెలుగు గంగ ప్రాజెక్టు, అని నామకరణం చేశారు. 'మాకు ఏవిధమైన అభ్యంతరం లేదు. 'తెలుగుగంగ, అనే పెట్టండి. ఇంకా కాకపోతే దానికి ఇంకా మేము అడిగిన మిగతా ప్రాజెక్టులు కూడా ఇచ్చి నందమూరి వారి గంగ అని పెట్టండి. మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు.

Mr Speaker —Again you are Some how, I don't like it absolutely You have been going on certain lines నందమూరి ఏమిటండి ఇక్కడ పర్సనల్‌గా తెలుగు అనే గంగ. అంత మంచి పేరు పెట్టి వుంటే.

Dr Y S Rajasekhara Reddy —Please bear with me

Mr Speaker —Do you undermine Telugu or Ganga?

డాక్టర్ వై. ఎస్ రాజశేఖరరెడ్డి — మేము అడిగేదంతా మాకు నీరు కావాలనేది తప్ప వేరే వుద్దేశమేమి కాదు.

Mr Speaker —Here is an elected Government and you cannot go on attributing.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి — ఆరోపించడం కానేకాదు అధ్యక్షా, విషయం చెబుతున్నాను. వారు ఏ పేర్లు పెట్టినా మాకు అభ్యంతరం లేదు. ఇందులో తప్పేమిటో నాకు అర్థం కాలేదు.

మిస్టర్ స్పీకర్ — అది కాదండీ, 'తెలుగు గంగ, అని పేరు పెడితే సంతోషించాల్సింది పోయి నందమూరి పేరు పెట్టమనడం ఎంతవరకు సమంజసం

డాక్టర్ వై ఎస్. రాజశేఖరరెడ్డి — మీరు అనవసరంగా అపార్థం చేసుకొంటున్నారు. నేను అలాంటి అభిప్రాయంతో అనలేదు ఇంతకు ముందు వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు అనంతపురం జిల్లాలో ఒక ప్రాజెక్టు కట్టి వెంగళరావు సాగర్ అని నామకరణం చేశారు తప్పేమిటండి. దీనికి 'తెలుగు గంగ, అని నామకరణం చేయడంలో మేము ఏ విధమైన తప్పు పట్టడం లేదు. ఈ ప్రాజెక్ట్

మంచిదనే చేశారు. సంతోషమే అని అంటున్నాను. మీరు దయచేసి దాన్ని స్వార్థం చేసుకోవలసిన అవసరం ఏ మాత్రం లేదని మనవిచేస్తున్నాను. ఉ. 10–20
దురదృష్టవశాత్తు ఆంజయ్యగారి ప్రభుత్వం వున్నప్పుడు వారు తీసుకున్న నిర్ణయాలను వక్రీకరించి ఎస్యూర్డ్ వాటర్ లేకుండా ఎక్సెస్ వాటర్‌ను తీసుకుంటారు అని చెప్పడం వల్ల క్లియరెన్స్ రాకుండా పోయింది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్‌కు 1981 సంవత్సరంలో క్లియరెన్స్ వచ్చింది. 1981 లో క్లియరెన్స్ వచ్చినా దాన్నిగురించి ఇంతవరకూ ఏమీ చేయలేదు. కేవలం వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ గురించి ఆలోచిస్తున్నారు. వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ వచ్చేంతవరకూ తీసుకోకూడదు అని ఎక్కడా లేదు. కొంత కాకపోతే కొంత అయినా చేసుకోవలసిన అవసరం వుంది. ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు, బుగ్గవంక ప్రాజెక్టు తీసుకున్నారు. మంచిది, చాలా సంతోషం. సుంకేశులకు పునాదిరాయి వేశామన్నారు. దానితోపాటు మొదలైన స్కీమ్, ధవళేశ్వరం బ్యారేజీల పునర్నిర్మాణం పూర్తయింది. మీరు చేసే మంచి కార్యక్రమం పై మేము తప్పు పట్టటం లేదు, చేయడం లేదని మేము అనడం లేదు. కాని మాకు ఇంకా కొన్ని కావాలి అని అంటున్నాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్‌లెల్ హైలెవెల్ కెనాల్‌కు డిటైల్డ్ ఇన్‌వెస్టిగేషన్‌కు ఆర్డర్ చేశామన్నారు. నాలుగు సంవత్సరాలు అయినా ఇంతవరకూ ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును అయినా వేశారా అని అడుగుతున్నాను. అక్కడ బెంచీలు కాని, కుర్చీలు కాని లేవు. ఏదో మా కంటితుడుపుగా చేస్తున్నారు తప్ప చిత్తశుద్ధితో చేయడంలేదు. ప్రకాశం జిల్లాలోని అప్‌ల్యాండ్ ఏరియా అయిన గిద్దలూరు, కంభంలలో డిటెయిల్డ్ ఇన్వెస్టిగేషన్‌కు ఆర్డర్ చేశారు. కాని ఇంతవరకు స్టాఫ్ లేదు దయచేసి వాటి గురించి ఆలోచించండి, గమనించండి. మాకు జరుగుతున్న అన్యాయాన్ని గమనించి మా సమస్యలను పరిష్కరించటానికి చర్యలు తీసుకోండి, మా ప్రాంతంలో ప్రతి నాలుగు సంవత్సరాలకు మూడు సంవత్సరాలు కరువు వస్తున్నది, ఈ విధంగా ఎంతోకాలం బ్రతకలేము కనుక మా కష్టాలు గమనించి మా సమస్యలను పరిష్కరించండి అని కోరుతున్నాము. మనం విశాలాంధ్రను ఏర్పాటు చేసుకునేటప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడెక్కడ వెనుకబడిన ప్రాంతాలు వున్నాయో వాటికి ప్రత్యేకమయిన ఏర్పాట్లు చేసి, ప్రత్యేకమైన స్కీములు తయారు చేసి ముందుకు తీసుకువెళ్లాలని ఒక పెద్ద మనుష్యుల ఒప్పందం చేసుకున్నాము కాని దానిని ప్రక్కకు నెట్టివేసే పరిస్థితులు కొనసాగకూడదని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్ విషయం ఇలా వుంటే ఇక మిగిలిన విషయాలు ఎప్పాయింట్‌మెంట్స్ విషయంలో కాని, సర్వీసెస్ విషయంలోకాని, సర్వీస్ మేటర్స్ కాని చాలా అన్యాయాలు జరుగుతున్నాయి వాటి గురించి....

**మిస్టర్ స్పీకర్ :—** ఈ రోజు ఈ చర్చ వాటర్ ఎలోకేషన్ వరకే పరిమితమై వుంది కనుక అంతవరకే మాట్లాడండి.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఎస్ సర్. ఇప్పటికైనా ఇటువంటి కార్యక్రమాలు అమలు జరపకపోతే, రాయలసీమ వాసులలో వున్న నిర్లిప్తతను తొలగించకపోతే పరిస్థితులు మారగలవని మనవి చేస్తున్నాను ఇప్పటికే అక్కడి ప్రజలలో ఇంతకన్నా ఎక్కువ నష్టం ఏమీ జరుగుతుందన్న భావం వుంది. అది తొలగించకపోతే రాయలసీమ వాసులు సెకండరేట్ సిటిజన్స్‌గా బ్రతకటానికి సిద్ధంగా లేరని విశాలాంధ్ర ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి వస్తుంది కనుక అలా రాకుండా చూసే బాధ్యత ఈ ప్రభుత్వంపై వుందని మనవి చేస్తున్నాను మేము అడుగుతున్న ఈ కార్యక్రమాలన్నీ ఇప్పుడే వెంటనే చేపట్టాలని కూడా మేము కోరడం లేదు. ఒక టైంబౌండ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసుకోండి. అలా కాకుండా, ఈ సంవత్సరం ఈ ఈ కార్యక్రమాలు చేస్తాము, వచ్చే సంవత్సరం ఇవి చేస్తాము అని చెప్పనిదే, ఈ సభకు అలాంటి హామీ ఇవ్వకపోతే ఈ బడ్జెటు సమావేశం ముగిసేవరకూ మేము హంగర్ స్ట్రయికు చేసే కార్యక్రమం తీసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎమ్. వి. మైసూరారెడ్డి :— నాకు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. నేను కూడా పేరు ఇచ్చాను.

మిస్టర్ స్పీకర్ :— నోటీసులో 33 మంది పేర్లు ఇచ్చారు. రెండు గంటల వ్యవధిలో అందరకూ అవకాశం ఇవ్వాలంటే కష్టం.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— మా ప్రాంతం వారికి ఇద్దరు ముగ్గురికి ఇవ్వండి.

Mr Speaker —How much time do you take? I am not going to allow more than two hours.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి :— వారెవరికి అవకాశం ఇవ్వవద్దని మేము చెప్పడం లేదు. మా ప్రాంతము వారికి అవకాశం ఇవ్వండి. తెలుగుదేశం పార్టీలో కూడా రాయలసీమకు చెందిన సభ్యులు మాట్లాడతామంటే వారికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :—రెండు గంటలలో చర్చ పూర్తి కావాలి.అంతకు మించకూడదు. I will close the subject at 11-30

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషిరాబాద ) :— రాయలసీమ నీటి సమస్యపై తమరు 304 పై ఎలౌ చేశారు. తెలంగాణా గురించి మేము కూడా నోటీసు ఇచ్చాం.

Mr. Speaker —Already that is posted.

శ్రీ మహమద్ రజాబ్ అలీ (సుజాత నగర్) :— అధ్యక్షా, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడే సందర్భంలో కమ్యూనిష్టు పార్టీ నిర్వహించిన పాత్ర ఏమిటో అందరకూ తెలుసు. రాయలసీమ పట్ల వారికే కాదు, అందరకూ అభిమానం వుంది. ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగం అయిన ఆ ప్రాంత అభివృద్ధిని అందరం అకాంక్షించే వారమే కనుక అందరకూ అవకాశం ఇచ్చే విధంగా టైం ఎక్స్టెండ్ చేయండి.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, మాకు నీళ్ల సమస్య జటిలమై ఉ. 10-30
నటువంటి సమస్య, చరిత్రాత్మకమైనటువంటిది, కొంత టైం ఎక్కువ యివ్వాలని కోరుతున్నాను. దీనికి ఎవరు బాధ్యులు అనేది ప్రధానమైన ప్రశ్నగా కనబడుతున్నది. ఇక్కడ మా సంస్కృతి గురించి కొంత చెప్పవలసిన అవసరం వుంటుంది. ఎంత పేద వారయినా, వేళకు వస్తే అతిధికి భోజనం పెట్టడం మా సంస్కృతి.

మిస్టర్ స్పీకర్ :— మీ, మా అని కాదు, అది అందరి సంస్కృతి.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి :— ఎక్కడైనా అట్లా వుండవచ్చు. కాద నడం లేదు. కాని పేదవాడికి వున్నా లేకపోయినా వాడి యింట్లో కలిగింది అతిథికి పెట్టిన తరువాత అతనికి మర్యాద చేసిన తరువాత, వుంటే తాను తింటాడు లేకపోతే పస్తు పడుకోవడం మా సంస్కృతి. 1908 వ సంవత్సరంలో మెకంజి అనే వారు ఒక స్కీమును తయారు చేశారు. మా ప్రాంతానికి. ఆ స్కీము వచ్చి వుంటే రాజశేఖరరెడ్డి గారు చెప్పినట్లుగా ఎంతో బాగుండేవారము. కాని ఇతరుల మాదిరి స్వాతంత్ర్య పిపాసతో ఈ స్కీము గురించి ఆలోచించకుండా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం జరిగింది. పోనీలెండి—తరువాత, ఉమ్మడి మదరాసు రాష్ట్రానికి ముందు, ఆంధ్రులం అంతా ఒకటి కావాలని, ఆ కాలంలో ఒక ఒప్పందం కూడా చేసు కోవడం జరిగింది. ఆ రోజు కోరింది మా వారు శ్రీబాగ్ ఒడంబడిక—16-11-1937 నాడు ఒక ఒడంబడిక చేసుకున్నారు. అప్పుడు మా తరపున కోటిరెడ్డి, పప్పూరి రామాచార్యులు, కొండా వెంకటప్పయ్య పంతులు, సీతారామరెడ్డి, భోగరాజు పట్టాభి సీతారామయ్య, కల్లూరి సుబ్బారావుగార్లు—వీరందరూ కలిసి ఒక అగ్రిమెంటు చేసు కున్నారు—ఏమంటే—రాయలసీమ, నెల్లూరు జిల్లాల వారి ఆర్థికాభివృద్ధి కోస్తా జిల్లా లతో సరిసమానంగా కలుగు నిమిత్తమై పది ఏండ్ల వరకు అవసరమైతే అంతకంటే ఎక్కువకాలం నీటి పారుదల స్కీమ్సుకు ముఖ్యంగా తుంగభద్ర, కృష్ణా, పినాకిని నదుల నీటిని గురించి వాటికి పైన పేర్కొన్న జిల్లాల మేలు నిమిత్తమై ప్రాధాన్యత యివ్వవలె నని, మేజరు ప్రాజెక్టుల విషయంలో కూడ పది ఏండ్ల కాలం యీ జిల్లాల అభివృద్ధి కొరకు ప్రభుత్వ దృష్టి కేంద్రీకరించబడవలెనని, ఎప్పుడైన నదుల నీటి పంపకం విషయం వచ్చినప్పుడు, పైన పేర్కొనబడిన జిల్లాల అవసరం మొదట తీర్చవలెనని, యీ విధానం నేటి నుండి ప్రభుత్వం అమలుకు ప్రయత్నించవలెనని ఆ కమిటీ తీర్మా నించుకుంది. కాని అప్పుడు ఆంధ్ర రాష్ట్రం ఏర్పడకపోగా ఉమ్మడి మదరాసు రాష్ట్ర ములో కృష్ణా పెన్నారు పథకం యిస్తామన్నారు. వీరందరు కలిపి వుంటే—అంటే మాకు పథకం ఒకటే కాదు అవసరం, ఆ విధంగా లేకపోయినా, మేము తెలుగు వారంద రం కలసి పోవాలనుకున్నాము. తరువాత అయినా తెచ్చుకుంటామని యీ ప్రాంతంలో కలసిపోయేదానికి మా వారు శాక్రిఫైస్ చేశారు—కృష్ణా పెన్నారు పథకాన్ని— తరువాత మిగిలింది శ్రీబాగ్ ఒడంబడిక. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలో మేలు జరుగుతుందని ఆశించి, తెలంగాణా ప్రాంతంలో నైజాం నవాబు సంస్థానం క్రింద వున్న తెలుగువారంద రం ఐక్యం కావాలని జంటిల్‌మెన్ అగ్రిమెంట్ చేసుకున్నప్పుడు ఆ శ్రీబాగ్ ఒడంబడికను

శాక్రిఫైస్ చేశారు. ఈ విధంగా మా వారు ఎప్పటికప్పుడు యీ సమగ్ర సమైక్య విశాలాంధ్ర అంటే యీ దినం ఆంధ్రప్రదేశ్ అంటున్నాము. దాని కొరకు కృషి చేస్తూ వచ్చారు. ఈ సమస్య వల్ల ప్రాంతీయ విభేదాలను సృష్టిస్తున్నారని అంటు న్నారే ఆ పెద్దలకు చెప్పేది ఒకటి. మేము, తెలుగువారందరు ఒకటి అయ్యే దానికి యీ శాసన సభ పుట్టే దానికి ఎంతైనా త్యాగం చేశాం, మాకు రావలసిన నీటి గురించి త్యాగం చేశాం. మా వారందరికీ నీటి గురించి ఎంత తపన వుందో ఒకసారి ఆలోచించండి అని మనవి చేస్తున్నాను. కే. సి. పథకం వచ్చినప్పుడు కే. సి. ప్రాజెక్టు వద్దు అని చెప్పి—సోదరులు అరవ వారికి నీళ్ళు పోతాయని చెబితే—సిద్ధేశ్వరం ప్రాజెక్టు యిస్తామని చెబితే ఒప్పుకొని, మాకు వస్తున్న ప్రాజెక్టులు వద్దు అన్నాము. మాకు లేకపోయినా ఒకరికి పెట్టి సంతోషించేవారమని చెప్పేదానికి ఉదాహరణగా చెబు తున్నాను. అది మా సంస్కృతి. మాకు వచ్చే ప్రాజెక్టులను వద్దు అని కలిసిపోయి నాము. గళం, గళం అని కలిపాము. మిత్రులందరు కలసి ఒకటిగా వుండేట్లు చేశాం. చరిత్రలో మేము ఎప్పుడు కూడా నీటి గురించే కోరుతూ వుంటే మాకు మాత్రం శాక్రిఫైస్ చేసే అవసరం ఏర్పడిందిగాని న్యాయం కలగ లేదు. ఇప్పటికీ కోరుతున్నది నీరు మాత్రమే. ఇంతా చేస్తే మన ఆర్థిక మంత్రిగారు చెప్పారు—ముఖ్యమంత్రులు మీ వారే కదా అన్నారు, మంచిదే. మా రాయలసీమ ప్రాంతంలో పుట్టిన రత్నాలు సంజీవరెడ్డిగారు, సంజీవయ్యగారు, మేము కాదనడం లేదు. కాని ఆ దినం నాగా ర్జున సాగర్ ప్రాజెక్టు అయితేనేమి, వంశధార ప్రాజెక్టు అయితేనేమి, శ్రీశైలం ప్రాజె క్టు అయితేనేమి, పునాదులు వేసి దాదాపు 40 లక్షల ఎకరాలకు ఆ ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలు కల్పించడానికి అన్ని విధాల కృషి చేశారు. వారు ఏ రోజు కూడ, మేము సర్కారు దత్త పుత్రులం అని చెప్పలేదు. వారు, మా ప్రాంతంలో పుట్టినంద దుకు మేము గర్వపడుతున్నాము. ఈ ప్రాజెక్టులు అన్నీ కట్టి ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేశారు. ఈ దినం ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతం నుండి వచ్చిన వారు. మేలు చేయకూడదా అని ఎందుకు లేదు?

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, మైసూరారెడ్డిగారు మాట్లాడుతుంటే మాకు అభ్యంతరం ఏమీ లేదు. కాని వారు ఉపన్యాసం మొదలు పెట్టినప్పటి నుండి యిప్పటి వరకు, మేము, మా ప్రాంతం అని అంటుంటే ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ లేనట్లుగా అది వేరే ప్రాంతం అని భావించాలనే విధంగా మాట్లాడుతున్నారని అనిపిస్తు న్నది. రాయలసీమ ప్రాంత ప్రజలు అన్న అర్థం వుంటుంది, మేము, మా అనే పదాలు రాయలసీమను ఆంధ్రప్రదేశ్ నుండి విడదీసినట్లు కనబడుతున్నది. అది మంచి విధానం కాదు. రాయలసీమ ప్రాంతం అనమనండి, రాయలసీమ ప్రజలు అనమనండి.

మిస్టర్ స్పీకర్ :— దానికన్నా కూడా వెనుకబడిన ప్రాంతాలు, నీరు లేని ప్రాంతాలు అని అంటే యింకా బాగుంటుంది.

రాయలసీమలోని నిత్య కరువు పీడిత
ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి
నీటి సరఫరా గురించి.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి :— నా తల్లికి నా తండ్రికి పుట్టిన తరువాత వారి కొడుకును అని చెప్పకోకుండా ఎట్లా చెప్పకోవాలి? ఆ ప్రాంతంలో పుట్టిన నన్ను మా ప్రాంతం అనకుండా ఏమి అనమంటారు? ఆంధ్రప్రదేశ్ దాటి ఢిల్లీకి వెళ్లినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ అనకపోతే తప్పు. నేను పుట్టి పెరిగిన ప్రాంతం అది. ఇంత మంది శాక్రిఫైస్ చేసిన తరువాత యిప్పుడు ముఖ్యమంత్రి రామారావు గారు 27 లక్షల ఎకరాలకు సాగుదల కల్పించే నాగార్జునసాగరు కొరకు కృషి చేశారు. ఈ దినము ఆ సాగుదల, కృష్ణా డెల్టా ఆయకట్టు స్టెబిలైజేషనుకు పనికివచ్చే శ్రీశైలం రిజర్వాయరును కట్టారు. ఇంతవరకు ఒక చుక్క నీరు కూడా మాకు శ్రీశైలం నుండి రాలేదు. బ్యాలెన్సింగ్ రిజర్వాయరుగా పని చేస్తున్నది వారికి. రామారావుగారు నేను రాయలసీమ దత్తపుత్రుడను అని చెప్పకున్నారు. వారు చెప్పిందే చెబుతున్నాను. అటువంటివారు తెలుగు గంగ వరప్రసాదిని రాయలసీమకు అని చెప్పారు. తెలుగు గంగ మంజూరు చేశామని చెప్పారు. దాని చరిత్ర గురించి శ్రీ రాజశేఖరరెడ్డిగారు చెప్పారు మరల నేను ఆ చరిత్ర ఉ. 10-40
గురించి చెప్పదలచుకోలేదు. ఇది 3 లక్షల ఎకరాలకు సాగుదల కలిగిస్తుంది. అంతకు మించి లేదు. బుగ్గ వంక ప్రాజెక్టు కట్టామని అన్నారు, ఇదేమిటో నాకు అర్థం కావడం లేదు. అది మంచి నీటికి అవసరమయ్యేది, మా నీరును మాకు ఇచ్చేది. ఇది 10 కోట్ల రూపాయల మీడియం ఇరిగేషను ప్రాజెక్టు. అది పెద్దది అనుకొంటున్నారేమో? వరదరాజస్వామి గుడి ప్రాజెక్టు కట్టామని చెబుతున్నారు. శ్రీశైలం రిజర్వాయరు క్రింద మునిగి పోతూ ఉంటే కట్టుకున్నది. 4 వేల ఎకరాలు కె. సి. కెనాల్‌లో ఆయకట్టు ప్రాంతం-4 టిఎమ్‌సి లకు సరిపోయేంత ఆయకట్టు ప్రాంతం శ్రీశైలం రిజర్వాయరు క్రింద మునిగిపోతూ ఉంటే కట్టుకున్నది. ఒక టిఎమ్‌సి కి ఈక్వల్‌గా ఉండే ప్రాజెక్టు అది. కె. సి కెనాల్ దగ్గర సుంకేసుల ఆనకట్ట బ్యారేజి నిర్మాణం చేపడుతున్నామని చెబుతున్నారు ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం స్కీము అది. ఆ బ్యారేజికి రూ. 10 కోట్లు అవుతుంది. అది పెద్ద స్కీమా? అటువంటివి కడతామని చెబుతున్నారు. ఈనాడు తెలుగు గంగ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పర్మిషను ఇవ్వలేదని చెప్పారు కేవలం ఈ ప్రాజెక్టును వివాదాస్పదం చేయడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. దీనికి ముఖ్యమంత్రిగారు మాత్రమే బాధ్యత వహించవలసి ఉంటుందని చెబుతున్నాను. దీనికి మిగులు జలాలు కేటాయించారు. మిగులు జలాల గురించి వారే చెప్పారు. వారు ఇచ్చిన నోట్‌లో, వారి ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో, వారి అధికారులు తయారుచేసిన నోట్‌లో ఏమి ఉందని అంటే As per the Krishna waters dispute Tribunal Award the Andhra Pradesh State is entitled to utilise the surplus waters in Krishna upto 2,000 A D, over and above the allocated quantity of 800 T.M.C Ft without acquiring any right of such utilisation till the time of next review ఇది ఎట్లాగ ఉందంటే అశ్వద్ధామ హతః హతః కుంజరః అన్నట్లు ఉంది పిక్ అప్ ఎక్స్‌యిరింగు ఎనీ రైట్ అని బచావత్ ట్రిబ్యునల్‌లో చెప్పింది చెప్పకుం

ఈ సర్ప్లస్ వాటర్‌ను ఈ ప్రాజెక్టుకు కేటాయించడం వల్ల అంతర్రాష్ట్ర వివాదాలలో ఇరుక్కొని పోవడం జరిగింది. అధ్యక్షా, ఇక్కడ నేను ఒక విషయం మనవి చేస్తాను. ఒక తండ్రికి ముగ్గురు కొడుకులు ఉన్నారనుకోండి. వారికున్నటువంటి 3 లక్షల ఆస్తి అమ్మి వడ్డీకి ఇచ్చారు. గ్రామాలలో మనీ లెండింగు బిజినెస్ ఉంటుంది. ఆయనకు చనిపోతావని అనుమానం వచ్చింది. ఆయన బాకీలు వసూలు చేసుకొనడం మొదలు పెట్టాడు. 1 1/2 లక్షల రూపాయలు వసూలు అయింది. 1 1/2 లక్షల రూపాయలు బ్యాడ్ డెట్సుగా ఉన్నాయి. ఆయన చనిపోయాడు. అప్పటికి వసూలు అయింది 1 1/2 లక్షలు 1 1/2 లక్షలు ప్రొనోట్సు మీద ఉన్నాయి. ముగ్గురు కొడుకులు బీరువా తెరచి చూసారు. అక్కడ రూ. 1 1/2 లక్షలు నగదు, రూ. 1 1/2 లక్షలు ప్రొనోట్లు ఉన్నాయి ఆ రూ. 1 1/2 లక్షలు వసూలు కావు. అటువంటప్పుడు వారు ఏ విధంగా పంచుకుంటారో ఒకసారి మీరు చెప్పండి అధ్యక్షా. అది తెగితే ఇప్పుడు ఈ సమస్య కూడా తెగినట్లే. మీరు ఈ శాసన సభకు పెద్దలు. ముగ్గురు కొడుకులు చెరో రూ. 50 వేలు క్యాషు పంచుకుంటారు. చెరో రూ. 50 వేలు ప్రొనోట్లు పంచుకుంటారు. ఇక్కడ మిగులు జలాలు ప్రొనోట్లు, ఎస్యూర్డు వాటర్ నగదు. అందరికీ పంచాలే కాని కేవలం కరువు కాటకాలతో సతమతం అవుతున్న మాకు మాత్రం సర్ప్లస్ వాటర్ తీసుకొని, దీని విషయం మేము తేల్చాలి అనుకొంటున్నాము, ఈ విషయం తేల్చేవరకు మాకు సర్ప్లస్ వాటర్ మీద హక్కు ఉందో లేదోనని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. ఇది ఎవరికైనా పెట్టి ఉంటే బాగుండేదేమో. ఏ ప్రాంతానికి అయినా పంటలు బాగా పండేవారికి ఈ నీరు ఎలొకేట్ చేసి దాని మీద హక్కు వారు తేల్చుకుంటే బాగుంటుంది కాని కరువు కాటకాలలో ఉన్న మామీద పెట్టి ఈ నీటిని హక్కు అని చెప్పడం భావ్యంగా లేదు. 1980 వ సంవత్సరంలో శ్రీ అంజయ్యగారు ఎక్స్‌పర్ట్సు కమిటీ పెట్టారు. ఈ ఎక్స్‌పర్ట్సు కమిటీ 5 సంవత్సరాల తరువాత రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టు ఇచ్చి 3 సంవత్సరాలు అయినా ఇప్పటికీ ఏమి చేశారని అడుగుతున్నాను. మా ప్రాంతం డ్రౌట్ ప్రోన్ ఎఫెక్టెడ్ ఏరియా అని ఈ రాష్ట్ర ప్రభుత్వమే గుర్తించింది. గుర్తించినప్పుడు పాపులేషను పర్సెంటేజి తీసుకుంటే—కోస్తా ఆంధ్ర ఏరియాలో డ్రౌట్ ప్రోన్ ఏరియాలో 5,7_,594 పాపులేషను. డిస్ట్రిక్టు పాపులేషనుతో పర్సెంటేజి చూస్తే 2.4. రాయలసీమలో 56,24,610. వారి పర్సెంటేజి 58.4. తెలంగాణాలో 24,_4,971. వారి పర్సెంటేజి 11.9. ఈ ప్రాంతాన్ని మెరుగుపరచవలసిన అవసరం, ఈ ప్రాంత అవసరాలు తీర్చవలసిన అవసరం ఉంది. మాది డ్రౌట్ ప్రోన్ ఏరియా అని 58.4% ఉందని వారు ఒప్పుకున్నారు కనుక మా అవసరాలు తీర్చవలసిన అవసరం ఉంది. ఈ నీళ్లను ఏవార్డు ప్రకారం చేయడానికి వీలులేదని చెప్పారు ఏ రూల్‌లో. బచావత్ అవార్డులో ఉన్నటువంటి క్లాజు 15 చదివి వినిపిస్తాను.

Nothing in the order of this Tribunal shall impair the right, power or authority of any State to regulate within its boundary the use of water or to enjoy the benefit of waters within the State in a manner not inconsistent with the

Order of this Tribunal అంటే ఈ ట్రిబ్యునల్ ఎవార్డు ప్రకారం 2,246 టి ఎమ్‌సిల వాటరు ఎవైలబుల్‌గా ఉంది. గ్రౌండు వాటరు ఉంది, సర్‌ప్లస్ వాటరు ఉంది. వీటన్నింటి ప్రకారం The requirement of water for a single wet cro in the entire 70 per cent sown area. అంటే మన రాష్ట్రంలో సోన్ ఏరియా 113 లక్షల హెక్టార్ల భూమి ఉంది. ఈ 70% సోన్ ఏరియాకు ఇరిగేషను ఫెసిలిటీకి వాటర్ రిక్వయిర్‌మెంట్ typographical and technical aspects తీసుకున్నప్పుడు సింగిల్ వెట్‌కు నీరు ఇవ్వాలని అంటే 3,976 టిఎమ్‌సిలు అవసరం. మనకు లభ్యమవుతున్న వాటరు, గ్రౌండు వాటరు, సర్‌ప్లస్ వాటరు, రివర్ వాటరు కలిపి 4,826 టిఎమ్‌సిలు ఉంది. ఆ ప్రకారంగా తీసుకుంటే the sown area in Rayalaseema is 75 lakh acres On a pro-rata basis the water requirement for one dry irrigated crop for 70 per cent of the sown area of Rayalaseema will be 525 T M C For any single wet in 1/3rd sown area and irrigated dry in the balance 2/3rds area the water requirements will be 700 T M C The present utilisation in Rayalaseema area is about 255 T M C including the already grounded Srisailam Right Branch Canal and the Telugu Ganga ఇందులో ఒక్క ఎకరం కూడా పారలేదు. ఈ రైట్ బ్రాంచ్ కెనాల్ క్రింద అయితే నేమి తెలుగు గంగ క్రింద అయితేనేమి ఒక్క ఎకరం కూడా పారలేదు. సింగిల్ డ్రయి క్రాప్ పండించుకొనడానికి 375 టిఎమ్‌సిలు కావాలని అడిగాము. 1981లో రైట్ బ్రాంచి కెనాల్‌కు కేంద్రం క్లియరెన్సు ఇస్తే, 1986 కు పూర్తి చేయమని అంటే ప్రపంచ బ్యాంకుకు పంపించామని అంటున్నారు. మనకు ప్రపంచ బ్యాంకు లోను ఎంత వస్తున్నది? రూ. 180 కోట్లు వస్తున్నది. ఈ ప్రాజెక్టు కాస్టు దాదాపు 400 కోట్లు అవుతుంది. రూ. 180 కోట్లు పోతే మిగులు డబ్బు ఈ రైట్ బ్రాంచి కెనాల్‌కు ఈ ప్రభుత్వం ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. ఈ 5 సంవత్సరాలుగా ప్రపంచ బ్యాంకు పేరే చెప్పకుండా ఈ ప్రభుత్వం ఖర్చు చేయవలసిన వాటా ఈ ప్రాజెక్టు మీద ఖర్చు చేయకుండా ప్రపంచ బ్యాంకుకు ప్రపోజ చేశామని చెప్పడం ప్రజలను మభ్య పెట్టడం కాదా అని అడుగుతున్నాను. ఈ విశాలాంధ్ర కోసం చాలా కమిటీలు వేసారు. ఈ ప్రాంతంలో తినడానికి తిండి లేక పోయినా ఎంతో శ్రాక్రిఫై చేసారు. చరిత్ర తెలియకుండా వారందరూ మాట్లాడుతూ ఉండవచ్చు. ఇన్ని సంవత్సరాల మంచి ఏమి చేశారని చెప్పవచ్చు. 1908లో ఎ. టి. మెకంజి, 1927లో దత్త మండలాల ఇరిగేషను కమీషను, 1933లో పరమేశ్వర పిళ్ళై కమీషను, 1938లో ఫ్యామిన్ కోడ్ రివిజన్ కమిటి, 1939లో దత్త మండలాల ఇరిగేషను కమిటీ, 1937లో శ్రీబాగ్ ఒడంబడిక, 1941లో దత్త మండలాల ఆర్థికాభివృద్ధి బోర్డు, 1942లో తిరుమలయ్యగారి కమిటి, 1947లో డెవలప్‌మెంటు కమీషనర్ శ్రీ సి. వి. సుబ్బారావుగారి కమిటి, 1949లో రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు, 1951లో కృష్ణా—పెన్నారు బోర్డు, 1952లో శ్రీ వి. పి. భట్టాచార్య కమీషను, 1954లో డెవలప్‌మెంటు కమీషనరుగా శ్రీ వై. పిచ్చిరెడ్డి గారిని, 1953లో ఖోస్లా కమిటీని నియమించడం జరిగింది. కృష్ణా పెన్నారు పథకం వద్దు అన్నప్పుడు జవహర్‌లాల్ నెహ్రూగారు ఖోస్లా కమిటీ వేయడంతో ఖోస్లా

కమిటీ మూడంచెల ప్రాజెక్టు అని చెప్పడం వల్లనే నందికొండను ప్రథమ స్టేజిలో తీసుకున్నారు. శ్రీశైలం నుండి నీరు రావలసిన సిద్దేశ్వరాన్ని తీసుకోలేదని, మాకు అన్యాయం జరిగిందని చెబుతున్నాము. 1969లో రాయలసీమ ప్లానింగు బోర్డు ఒకటి వచ్చింది. అంతకు ముందు 1901 నుంచి 1903వ సంవత్సరం వరకు ఇండియన్ ఇరిగేషను కమీషను అని ఒక కమీషను వేసారు. అప్పుడు ధాత కరువు అని, డొక్కల కరువు అని చెప్పి ఎన్నో ఎంతో మంది దారుణమైన ఆకలి చావులు చచ్చిపోతే బ్రిటీషు వారు ఈ కమీషను వేసారు. ఆ కమీషను రిపోర్టులో వారు ఉటంకించింది మనవి చేస్తాను. 1876–78లో వచ్చిన కరువు అతి దారుణమైనది, ఆ కరువు వల్ల
ఉ. 10–50 నూటికి 30 మంది రాయలసీమలో మరణించారు. 19 వ శతాబ్దంలో ప్రతి 5 సంవత్సరాలకు ఒక సారి రాగా 20 వ శతాబ్దంలో కరువు ప్రతి 3 సంవత్సరాలకు వస్తున్నదని ఆ కమీషను రిపోర్టు ఇచ్చారు ఈ కమీషను రిపోర్టు బేస్ చేసుకుని ఎ. జి. మెకంజీ స్కీము తయారు చేశారు. స్వాతంత్ర్య పిపాసలో దీనిని మూలకు శాక్రిఫైస్ చేశాము. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనేది ఈనాటి సమస్య ఎన్నో కమిటీలు వేశారు ఎంతమంది నాయకులు పోయారు. మాకు కృష్ణ నుంచి ఒక చుక్క నీరు కూడా ఈ రోజుకు రాలేదు వారు ఆరు కోట్ల ప్రజానీకానికి ముఖ్యమంత్రి వారిని నీటి కోసం ఒక కోటి ప్రజానీకం తరపున నుంచి చేతులెత్తి ప్రార్థిస్తున్నాను అర్థిస్తున్నాను నీళ్ల కోసము ...

శ్రీ జె. సి. దివాకరరెడ్డి :— అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డిగారు, మైసూరారెడ్డి గారు చాలా వివరంగా చెప్పారు. నేను చెప్పవలసినది ఏమీ లేదు. మైసూరారెడ్డిగారు ఎంతో బాధ పడుతున్నారు అంటే—వారి ఆవేదనను అర్థం చేసుకోవాలి అని నేను మనవి చేసుకుంటున్నాను. వారు వాస్తవ పరిస్థితులను వారి ఆవేదన ద్వారా ముఖ్యముగా సభకు తెలియ చేసినారు. సమర్థవంతమైన ముఖ్యమంత్రిగా ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు యిటు రాయలసీమ వాసులకు అన్యాయం జరుగుతున్నదని తెలిసినా కోస్తా ఆంధ్ర ప్రజల సంక్షేమ దృష్ట్యా నాగార్జున సాగర్ ప్రారంభించారు. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు కోస్తావారు అయినా రాయలసీమ దత్త పుత్రులు. వారి ఉవ్వాకారం తిన్నవారు, అనంతపురం నుంచి వచ్చిన ముఖ్యమంత్రి గారు ...

**Mr. Speaker** :—Nagarjuna Sagar foundation was laid if I remember right, on the 5th December, 1955 much before the formation of Andhra Pradesh

శ్రీ యస్. రామిరెడ్డి :— ఆంధ్ర గవర్నమెంటు పడిపోయింది. కర్నూలులో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడుతుందనే భయంతో 1955 సంవత్సరంలో అప్పుడు ఎన్నికలు ఉన్న పరిస్థితులలో నాగార్జున సాగరు శంకుస్థాపన జరిగింది.

శ్రీ జె. సి దివాకరరెడ్డి :— సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగారో, డిప్యూటీ ముఖ్యమంత్రిగారో—అది అనవసరం—వారు కారకులు. ప్రస్తుతమున్న ముఖ్య మంత్రిగారు ఏమన్నారంటే కోస్తా ఆంధ్ర సోదరులను బుజ్జగించో మరే విధంగానో ...

కరువు ప్రాంతమైన రాయలసీమను కాపాడుకోవలసిన అవసరం ఉంది. సంధి కాలంలో వచ్చాము. 2000 సంవత్సరం నాటికి కృష్ణా వాటరును ఎంతవరకు తెచ్చుకోవచ్చునో అంతవరకు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. 12 సంవత్సరాలు లోగానే చేసుకోవాలి. పైన ఉన్న భగవంతుడు కూడా మరొక అవకాశం యివ్వలేరు. దయచేసి యికనైనా ఆలస్యం చేయకుండా ఆ కరువు ప్రాంతాన్ని రక్షించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన, ముఖ్యంగా ముఖ్యమంత్రి పైన ఉంది యిక ఏ మాత్రం నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు. మీాకు ఒక ఉదాహరణ చెబుతాను. ముఖ్యమంత్రి గారితో చెప్పినప్పుడు సర్వే చేయడానికి ఒక డివిజను యిచ్చారు జూరాల ప్రాజెక్టు గురించి, పులిచింతల ప్రాజెక్టు గురించి చెప్పారు. పులిచింతల గురించి సర్వే చేయించడం, ఎస్టిమేట్సు పంపించడం జరిగినది కాని యీనాటి వరకు మా అనంతపురంలో హై లెవల్ కెనాల్ గురించి డివిజను యిచ్చినా నామమాత్రం యింజనీరు ఉన్నాడు. యిప్పటివరకు సర్వే చేయడానికి ఏ మాత్రం కార్యక్రమాలు చేపట్టలేదు ఎప్పుడు చేపడతారు? భద్రా నీళ్లు, నేత్ర నీళ్లు తీసుకుని వస్తామని చెబుతున్నారు. ఆనాడు నిర్దుష్టముగా ఆవాళ సంజీవరెడ్డిగారితో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఆ ప్రాంతానికి నేత్ర నీళ్లు యిస్తామని చెప్పడం జరిగిందని నాకు తెలిసింది కృష్ణా నుంచి తుంగభద్రకు 50 టి యం సి వాటరు తెచ్చి హై లెవలు కెనాల్ ద్వారా నీళ్లు యివ్వవలసిన అవసరం ఉంది. రాయలసీమ వాసులను రక్షించాలని ఆ కార్యక్రమం చేయాలని నేను ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :— అధ్యక్షా, రాయలసీమను ప్రకృతి అన్యాయం చేసినది రాజకీయ నాయకులు అన్యాయం చేశారు. చరిత్ర అన్యాయం చేసింది. అది సత్యం. ప్రకృతి వరనామీారు యిచ్చినటువంటి స్టాటిస్టిక్స్ ప్రకారం చూసినట్లయితే కోస్తా రిజియన్‌లో ఏవరేజి రైన్‌ఫాల్ 1035 మిల్లీమీాటర్లు. తెలంగాణా ఏరియాలో 829 మిల్లీమీాటర్లు. రాయలసీమ ఏరియాలో 624 మిల్లీమీాటర్లు. ఇరిగేషను పైగు ఒకసారి ఆలోచించినట్లయితే రాయలసీమలో 113 లక్షల హెక్టార్లు టోటలు సోన్ ఏరియా ఉంటే 35 పర్సెంటు సోన్ ఏరియా ఇరిగేట్ అవుతుంది. యింకా 65 పర్సెంటు సాగు కావలసిన అవసరం ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా పరిగణలోనికి తీసుకోవాలి. ఈ స్టాటిస్టిక్స్ తీసుకున్నప్పుడు కెనాల్ ఇరిగేషను, టాంకు ఇరిగేషను అంత కలిపితే 38,031 హెక్టార్ల భూమి ఇరిగేట్ అవుతున్నది. రీజియనువైజు చూసినట్లయితే ఆంధ్ర ఏరియాలో 20,68,198 లక్షల హెక్టార్లు భూమి, తెలంగాణా ఏరియాలో 10,17,504 హెక్టార్ల భూమి, రాయలసీమ ప్రాంతంలో 4,52,329 హెక్టార్లు మాత్రమే ఇరిగేటు అవుతున్నది. అధ్యక్షా, మీాతో అంగీకరిస్తున్నాను.—మెదక్, మహబూబు నగరు జిల్లా, రంగారెడ్డి, అదిలాబాదు, విశాఖపట్నం జిల్లాలలో కూడా ఇరిగేషను పొటెన్షియల్ చాలా తక్కువగా ఉంది. శ్రీశైలం రైటు బాంకు కెనాలు గురించి 1977 సంవత్సరంలో శాంక్షను అయినది 220 కోట్లు రూపాయలు ఒరిజినలు ఎస్టిమేటు ఉంటే, 1985 మార్చి నాటికి అది 449 కోట్లు రూపాయలకు పెరగడం జరిగింది. 1988 నాటికి అది 600 కోట్లు రూపాయలు అవుతుంది.

యిప్పటివరకు ఖర్చు చేసినది చూస్తే 1985 మార్చి నాటికి 4 కోట్ల 67 లక్షల రూపాయలు ఖర్చు అయినది. ప్రతి సంవత్సరం రు. 14 కోట్లు, రూ. 15 కోట్లు ఈ విధంగా కేటాయించినట్లయితే ఈ ప్రాజెక్టు పూర్తి అవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది? దీనిని గుర్తించుకోవలసిన అవసరం ఉంది. కడప, కర్నూలు జిల్లాలకు యిది మెయిన్ ఇరిగేషను సోర్స్. కె. సి. కెనాలును పరిగణనలోనికి తీసుకుంటే గత నాలుగు సంవత్సరాలుగా రబీ క్రాప్‌కు వాటరు ఉండడం లేదు. కంటిన్యూస్‌గా ప్రాబ్లెము ఉంది. పుల్ ఆయకట్టు ఇరిగేట్ కావడం లేదు. అక్కడున్నటువంటి రైతులు బాధపడుతున్నారు. టైలుఎండ్ భూములకు నీరు అందడం లేదు. గాజులదిన్నె
మ. 11-40 ప్రాజెక్టు డిఫెక్టివ్ ప్రాజెక్టుగా ఉంది. పుల్ ప్రాజెక్టుగా వాటరు యివ్వలేక పోతున్నాము. ఇక ఆర్. డి. ఎస్. కెనాలు విషయం తీసుకొంటే దాని ద్వారా రావలసిన నీరు రావడం లేదు. ముఖ్యమంత్రిగారు ఎంతో ధైర్యంతో కర్నూలు జిల్లాలో రాఘవేంద్ర కెనాలును కూడా చేపడతామని చెప్పారు. దానికి వాటర్ ఎలొకేషను లేదు, ఫైనాన్షియలు ఎలాట్‌మెంట్ లేదు. ఏ విధంగా దానిని చేపడతారు? దానిని చేపట్టవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఇదంతా ఎందుకు చెపుతున్నానంటే అక్కడి రైతాంగం కనీసం ఒక పంటనైనా వేసుకొనడానికి ఈ ప్రాజెక్టులన్నీ త్వరితగతిని చేపట్టి ఆప్రాంతం అభివృద్ధికి తోడ్పడాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఒకప్పుడు రీజనలు డెవలప్‌మెంటుబోర్డు ఉండేది.

I request the Government to nominate Regional Planning Boards to look after the regions' interest, so that they can attend to the planning of the districts.

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :— అధ్యక్షా, ఈనాడు రాయలసీమ నీటి సమస్యపై రెండు గంటల చర్చకు అనుమతించడం సంతోషకరమైన విషయం. ఈ సమస్యపై మిత్రులు రాజశేఖర్‌రెడ్డిగారు, మైసూరారెడ్డిగారు, దివాకర్‌రెడ్డిగారు మొదలైనవారు మాట్లాడిన తరువాత ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారి హృదయం కదిలే వుంటుందని నేను అనుకొంటున్నాను. రాయలసీమ గురించి ప్రత్యేకంగా నేను చెప్పనక్కరలేదు. ఈ రోజు మిత్రులు రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి తమ బాధను వ్యక్తపరచినప్పుడు అందరూ చాలా నిశ్శబ్దంగా వినడం వల్ల దీనికి ఒక పరిష్కారం వస్తుందని నేను ఆశిస్తున్నాను. ఇక ప్రత్యేకంగా చిత్తూరు జిల్లా విషయం మీ అందరికీ తెలుసు, అది రాయలసీమలో ఒక భాగం. భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినప్పుడు చిత్తూరు జిల్లా మద్రాసు రాష్ట్రంలో చేరాలని మేము ఆశించాం. ఆనాడు అలా చేరినా బాగుండేది. కాని ఆనాటి పరిస్థితుల ప్రభావం వల్లనో లేక రాజకీయంగా తీసుకొన్న నిర్ణయాలవల్లో మేము ఆంధ్ర రాష్ట్రంలో చేరిపోవడం జరిగింది. చిత్తూరు జిల్లాలో పెద్ద ప్రాజెక్టులేమీ లేవు. మాకు కృష్ణా నదీ జలాలు వస్తాయని ఆశ చూపించారు. నీరు వస్తుందో రాదో మాకు తెలియదు కాని మొత్తం మీద ఇక్కడ టెక్నికలు రిపోర్టు ఇచ్చినప్పుడు దానిలో కొన్ని సూచనలు చేశారు.

రాజారావుగారు తాము వున్నప్పుడు ఒక సమావేశంలో చెప్పారు. శ్రీశైలం కుడికాలువ నుంచి బనగానపల్లి అవుకు వద్ద రిజర్వాయర్ వరకు నీరు వచ్చే పరిస్థితి ఉంది. అక్కడి నుంచి గండికోట వద్ద రిజర్వాయరు నిర్మించి, ముద్దనూరు, కడప, రాజంపేట, రేణిగుంట, పుత్తూరు, నగరి, నారాయణవనం ప్రాంతాలను సస్యశ్యామలం చేయవచ్చునని వారు చెప్పారు. అదే విధంగా అనంతపురం నుంచి హై లెవెలు కెనాలు కదిరికి వచ్చి కదిరి నుంచి చిత్తూరు జిల్లాలోని రాయచోటి, వాయల్పాడు, పుత్తూరు మొదలైన మెట్ట ప్రాంతాలను కూడా సస్యశ్యామలం చేయవచ్చునని టెక్నికలు కమిటీ రిపోర్టు ఇవ్వడం జరిగింది. దీని వల్ల మాకు వ్యవసాయానికి కూడా నీరు అందిస్తారన్న నమ్మకంతో మేము ఇంతవరకూ ఉన్నాం. ఇప్పుడు మేమంతా విూ అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాం. అందరూ ఎంతో నిశ్శబ్దంతో విన్నారు. మావాళ్ళు ఈ ప్రాంతానికి ఏ విధంగా నీరు అందివ్వవచ్చో టెక్నికలు రిపోర్టులను ఆధారంగా చేసుకొని వారికి ఉన్న సమాచారాన్ని బట్టి చక్కగా చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా వున్న ముద్దుకృష్ణమనాయుడుగారు కూడా ఒక పబ్లిక్ మీటింగులో కృష్ణా జలాలను చిత్తూరు జిల్లాలోని పుత్తూరు తదితర ప్రాంతాలకు వచ్చేట్టు చేస్తామని అన్నారు. కేబినెట్ అంటే కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ వుంటుంది కాబట్టి మంత్రిగారు అలా చెప్పారంటే ఆ ఆలోచన ముఖ్యమంత్రిగారి మనసులో కూడా వుండి వుంటుందనే మేము అనుకొంటున్నాము. కాబట్టి దీనికి ఒక పరిష్కార మార్గం కనిపెడితే బాగుంటుంది. ఈ పనులు చేపట్టి రాయలసీమ ప్రజాజీవానికి కనీసం అన్నం లభించేట్లు చేస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. ప్రతాపరెడ్డి (ఆళ్ళగడ్డ) :— అధ్యక్షా, నాకంటే ముందు మాట్లాడిన మిత్రులు అన్ని విషయాలు కూలంకషంగా వివరించారు. ముఖ్యంగా గత 40 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల విషయానికి వచ్చినప్పుడు ఆనాటి కాన్సెప్టే వేరుగా వుండేది. మనకు స్వాతంత్ర్యం వచ్చే నాటికి కనీసం తినడానికి తిండి లేని పరిస్థితులలో యావత్ భారతదేశమూ ఉండేది. ఆనాటి పరిస్థితులదృష్ట్యా పెద్ద ఎత్తున ఆహార ధాన్యాల ఉత్పత్తి అన్న కాన్సెప్టివ్ గ్రావిటీ ఫ్లోతో వెంటవెంటనే ప్రాజెక్టులన్నీ పూర్తిచేసినట్లయితే అధిక ఆహారోత్పత్తి జరుగుతుందనే అభిప్రాయంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు, తదితర ప్రాజెక్టులు చేపట్టబడ్డాయి. అయితే ఈనాడు కాన్సెప్ట్‌ను చేంజి చేసుకోవలసిన అవసరం ఏర్పడిందని మనవిచేస్తున్నాను. అందుకు కారణం ఏమిటంటే ఈనాడు మనం ఆహారధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా వుంటున్నాం, భారతదేశం మొత్తం మీద కూడా ఈనాడు ఆహార ధాన్యాల ఉత్పత్తి తగినంతగా ఉంది. అందువల్ల ఈనాడు వెనుకబడిన ప్రాంతాలను, కరువు ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని వాటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. గత 35 సంవత్సరాలుగా ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగింది, అయితే ఇప్పుడు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, కరువు ప్రాంతాల అభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టే అవకాశం మీ ప్రభుత్వానికి వచ్చింది. అందువల్ల ఇంతకు ముందు

ప్రభుత్వాలు ఈ పని ఎందుకు చేయలేదనే అభిప్రాయంతో కాకుండా ఇటువంటి కాన్సెప్ట్‌ను చేంజి చేసుకొని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఎంతయినా వుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా టెక్నికాలిటీస్‌లోకి వచ్చినప్పుడు సోన్ ఏరియా, ఎవైలెబుల్ వాటర్ ఈ రెండింటి విషయం తీసుకొంటే మనకు తగినంత నీరు ఉంది. రిసోర్సెస్ ఉన్నాయి. కాబట్టే 'విల్, అంటె చేయాలన్న ఉద్దేశమే ఉండాలి కాని చేయలేని పరిస్థితి మాత్రం లేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీని 50 వేల క్యూసెక్స్ కెపాసిటీకి పెంచాలన్న విషయంలో నేను మనవి చేసేది ఏమిటి అంటే టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ చెప్పిన ప్రకారం కృష్ణా నదిలో ఏవరేజి ఫ్లడ్ డేస్ 45 రోజులు మాత్రమే అయితే ఆ 45 రోజులూ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌లోకి వాటర్‌ను తీసుకొనే పరిస్థితి మాత్రం వుండదు. అందుకు కారణం ఏమిటి అంటే దాదాపు 30 రోజులు శ్రీశైలం రిజర్వాయరు, నాగార్జునసాగర్, కృష్ణా బరాజ్, రాబోయే కాలంలో జూరాల ప్రాజెక్టు మొదలైన వాటిని నింపిన తరువాతే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌లో 850 అడుగులకు మించి నీరు ఉంటేనే నీరు
ఉ. 11-10 తీసుకొనే అవకాశం వుంటుంది. కాబట్టి ఆ అవకాశం కేవలం 10, 15 రోజులకంటే మాత్రం ఉండదు, మరి అటువంటి పరిస్థితిలో కేవలం 11000 క్యూసెక్కుల నీరు పారితే రోజుకు ఒక టి. ఎం. సి. డ్రా చేసేటువంటి పరిస్థితే ఉంటుంది.కాబట్టి కనీసం ఈ పది రోజులు 15 రోజులు 10, 15 టి. ఎం. సి. ల కంటే నీరు డ్రా చేసే పరిస్థితి ఉండదు కాని ఈ వేళ మీాకు ఒక విషయం జ్ఞప్తికి తీసుకువస్తున్నాను. ఈ వేళ నిర్మాణము చేయదలచుకున్నటువంటి వెలుగోడు, బ్రహ్మంగారి మఠం, గోరుకల్లు ఔకు రిజర్వాయర్ల కెపాసిటి తీసుకున్న దాదాపు 50 టి. ఎం. సి ల నీరు వీటికే కావలసి వస్తుంది, మరి అటువంటి పరిస్థితులలో కనీసం 10, 15 టి. ఎం. సి. ల కంటే తీసుకోలేనటువంటి పరిస్థితులు ఉన్నటువంటి ఈ హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీని పెంచవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని మీాకు మనవి చేస్తున్నాను. అదే విధంగా ముఖ్యంగా ఈ కోరికలు అన్ని కోరుతున్నారు అంటే కనీసం ఒక రోజు లోనో ఒక సంవత్సరం లోనో పూర్తి చేస్తారని కాదు అధ్యక్షా, కనీసం వీటి మీాద ఒక అవగాహనకి వచ్చి దీన్ని ఒక కార్యక్రమ రూపమైన ఒక ప్లానుడు ప్రోగ్రాము తీసుకుంటే కనీసం ఈ 10, 15 సంవత్సరాలు, అంటే ఎందుకు చెబుతున్నాను అంటే 2000 ఎ. డి. తరువాత ఈ కృష్ణా వాటర్ మీాద మా ట్యాన్డేటటువంటి అవకాశం హక్కు కోల్పోయే ఐన్స్టరులో ఉన్నాము. ఈ అవకాశం కేవలం ఈ శాశ్వత మాత్రమే ఉంది కాబట్టి ఇప్పుడు వ్యాయం జరగక పోతే శాశ్వతంగా అన్యాయం జరిగేటువంటి పరిస్థితి ఏర్పడుతుంది కాబట్టి మీారు దయచేసి ఈ విషయాన్ని చాల మంచి మనస్సుతో దీనిని ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. ఎండను ఇచ్చే వచ్చిన వారికి మంచి నీళ్లు ఇచ్చేటువంటి పరిస్థితి ఉంటుంది.

రాయలసీమలోని విత్య కరువు పీడిత
ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి
**నీటి సరఫరా గురించి.**

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డి పల్లి):—అధ్యక్షా, చాలసంతోషం. కావలసినంత కాలాన్ని ఇచ్చారు చర్చకు. చర్చ చాల ప్రాముఖ్యమైనది అని గుర్తించి ఈ సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను ముఖ్యంగా రాయలసీమ చరిత్ర ఈదుర్భిక్ష ప్రాంతాల చరిత్ర చాల మందికి తెలిసే ఉంటుంది. దుర్భిక్ష ప్రాంతాలు అని కొన్ని పేరా మీాటర్స్ పెట్టుకుని మనం నిర్ధారణ చేసుకున్నాము. అవి తెలంగాణాలో కొన్ని ఉన్నాయి, రాయలసీమలో ఉన్నాయి ఇవి అన్ని 61 తాలుకాలలో దుర్భిక్ష ప్రాంతాలు అవి నిర్ధారణ చేశారు. అన్ని కోణాలనుంచి ఆలోచించి వర్షపాత ం నుంచి అక్కడ ఉండే పంటల పరిస్థితినుంచి వీటన్నిటిని బట్టి ఈ దుర్భిక్ష ప్రాంతాలు, వీటికి ఏమైనా ఉపశమనం కల్పించాలని ఇంతకు మునుపే నిర్ణయం చేశారు. ఈ 61 లో నాలుగు జిల్లాలలోనే 39 ఉన్నాయి. మిగతా 22 తాలుకాలు తెలంగాణాలో ఉన్నాయి అవే విషయం కూడా మీాకు అందరికి తెలిసే ఉంటుంది అందువల్ల మనం ముఖ్యంగా ఈ వాటర్‌ని గురించి ఆలోచించినప్పుడు కనీసం అక్కడ బ్రతుకుతెరువుకి ఏదైనా ఏర్పాటు చేయాలి అనే ఉద్దేశంతో ఈ దుర్భిక్ష ప్రాంతాల గురించి ఆలోచించాలి. అది ఎక్కడైనా సరే. అది రాయలసీమలో అయినా సరే తెలంగాణాలో అయినా సరే ఎక్కడ ఉన్న కూడా వీటికి అన్నిటికి కూడ మనం ప్రాధాన్యం ఇచ్చి అక్కడ కరువు కాటకాలనుంచి వారిని విముక్తి చేయాలని చెప్పి నేను మనవి చేస్తున్నాను అది ఎక్కడో ఒక జిల్లా అని పేరు చెప్పడమో, లేదా మా జిల్లా అని చెప్పినంత మాత్రాన ప్రాంతీయ తత్వాలను ఎవరూ కూడ రెచ్చ గొట్టడంలేదు. ఇది సమగ్రమైన రాష్ట్రం. ఈ సమగ్రతను సమైక్యతను కాపాడుకుంటూ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయవలసిన అగత్యం ఉంది. అందరూ ఈ విషయంతో ఏకీభవిస్తారు అనడంలో ఎవరికి సందేహం ఉండదు అయితే ఒక విషయం. నేను ఇక్కడ ఉండేటువంటి దుర్భిక్ష పరిస్థితిని గురించి మాట్లాడేప్పుడు 1,2 విషయాలను మీాతో ప్రస్తావిస్తాము. తరువాతసభకు సిఫార్సు చేసే దానికి. 1902లో అప్పుడు ఒకఇర్రిగేషన్ కమిషన్ అప్పాయింటు చేసినప్పుడు అప్పుడురాయలసీమలో ఉన్న దుర్భిక్షాన్ని గురించి వారు బాగా అధ్యయనం చేసినప్పుడు ఒక రెండు మాటలు చెప్పారు.

"These districts (Ceded) are more liable to severe visitation of droughts than other parts of Madras Presidency They were devastated by the famines of 1876-78 and since then they have suffered, some or all with more or less seveity from deficient rainfall in 1884, 1891, 1896 and 1900 or on an average once in every five years In 1876-78, the loss of life was apalling and the succeeding census showed decrease in the population to the extent of 20% in Bellary, Anantapur, Cuddapah and 26% in Kurnool The people from Kurnool and Cuddapah are still less than what they were thirty years ago The rainfall is not only capricious and uneven అవి చెప్పే ఆ దినాలలోనే ఇంత చరిత్ర ఉంది అన్న మాట. ఎంతో దారుణమైన చరిత్ర ఉంది-ఇంతకు ముందు చెప్పారు దాదాపు మూడింట ఒకవంతు జనం కూడా చనిపోవడం జరిగింది. అందుకే ఆనాడు ఇర్రిగేషన్ కమిషన్ గవర్నమెంటాఫ్ ఇండియా, బ్రిటిష్ వర్నమెంటు ఉండేప్పుడు వాళ్లకు మనస్సు కరిగింది. కరిగి వాళ్ల గవర్నమెంటాఫ్

ఇండియాకి ఈ రిపోర్ట్సు ఇచ్చి తక్షణమే ఈ మూడు నదులు కూడా అనుసంధానం చేసి కృష్ణ, తుంగభద్ర పెన్నా నదిని అనుసంధానం చేసి అక్కడ ఉండే దుర్భిక్ష ప్రాంతాన్ని అంతా రక్షించాలి అనే వారు కృషి చేయడం జరిగింది ఆనాడే. జరిగితే అనేకమంది ఈ విషయాలలోనికి పోయారు. మెకంజి దొరగారు పోయారు. ఆయన 20, 25 లక్షలకి అక్కడ ప్రొడక్టివ్ ఇర్రిగేషన్ కాకుండా ప్రొటెక్టివ్ ఇర్రిగేషన్ ఇవ్వ వచ్చును అని రిపోర్టు ఇచ్చారు. అనేక కారణాల వల్ల ఇవి అన్ని మూలపడుతూ వచ్చినాయి. మరి ఈ సెంచరీలో కూడా అనేక కరువులు వస్తూ ఉన్నాయని మీకందరికి తెలుసు. అన్నిటికంటే మరి దారుణం అయిన కరువు 1952 లో వచ్చింది. అది మీకందరికి తెలుసు. నెహ్రూ గారు వచ్చి ఆ ప్రాంతాలు అన్ని కూడా చూసి వెళ్లారు అప్పుడు గంజి కేంద్రాలు నిర్వహించడం ఆ గంజితో ప్రాణాలు నిలబెట్టుకోవడం ఆ గంజి కేంద్రాలలో బారులు తీరి ప్రజలు నిలబడి అటువంటి దృశ్యము చూస్తూ ఉంటే హృదయవిదారకంగా ఉండేదని మనవి చేస్తున్నాను. ఈ విధంగా ఈ కరువు ఈ పరిస్థితిలో మరి ఒక కరువు వస్తే అది తప్పించుకుని దాని నుంచి బయటపడేలోపు మరో కరువు వచ్చి మీద పడడం వల్ల అది కూడ విపరీతం అయి పోతుందని చెప్పి దుర్భిక్ష ప్రాంతాలకు అన్నిటికి నీళ్ళు ఇవ్వవలసిందే.

(ఇంటరప్షను)

అధ్యక్షా, రాయలసీమలో తెలంగాణాలో, ముఖ్యంగా మహబూబ్‌నగర్ నల్గొండ రంగా రెడ్డి జిల్లాలు ఈ 7 జిల్లాలలో అదే విధంగా ప్రకాశం జిల్లాలో కొన్ని ప్రాంతాలు, ఇవి దుర్భిక్ష ప్రాంతాలు అవి మీకందరికి తెలుసు. వీటిని రక్షించవలసిన బాధ్యత కూడా మాకు ఉంది. వీటికి అన్నిటికి కూడా కలిసి సుమారు 35 లక్షల ఎకరాలు కరువుకి గురి అవుతున్నాయి. వీటికి నీటి సరఫరా కలుగజేయాలి అందువల్లనే ఈ కార్యక్రమం చేపట్టాలని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా రాయలసీమలో ఈ మధ్యనే తీసుకున్న ప్రాజెక్టులు మీకందరికి తెలుసు, ఎంతో మందకొడిగా నడుస్తున్నాయి. తెలుగు గంగ అయినా ఏ ప్రాజెక్టు ఎత్తుకున్నా కూడా 20 సంవత్సరాలలో పూర్తి కాలేదు. నందికొండ గాని అదే విధంగా పెన్న పోచంపాడు గాని చాల బ్రహ్మాండమైన ప్రాజెక్టులు కట్టారు. సుమారు 40 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చారు. అదే విధంగా ఇప్పుడు ఈ దుర్భిక్ష ప్రాంతంలో ఉండే ప్రాజెక్టులను సత్వరమే చేపట్టి అవి కూడా తొందరగా ఒక దశాబ్దము లోపల పూర్తి చేసి దానికి సకల చర్యలు తీసుకోవలసిన అగత్యం ఉంది. నిజంగా ఇప్పుడు ఈ రైట్ కెనాల్ అనేది ఒకటి ఇచ్చారని, ముఖ్యమంత్రిగారు ప్రస్తావించారు. అది దానికి నీరు లేకుండా ఇచ్చారు. తల లేని మొండెముగా ఇచ్చారు. గోరకల్లు రిజర్వాయరు ఉంటే తప్ప అక్కడ కెనాలులో నీళ్ళు లేవు. మాచిపూడి, కె. సి. కెనాల్ పరిస్థితి చూసినప్పుడు, ఇక్కడ నీళ్ళు ఉండడం లేదు. మరి ఇప్పుడు గోదావరిలో .. టకోతకు వచ్చినప్పుడు ఇక్కడ వాట్లు వేసుకోవలసిన పరిస్థితి వచ్చింది. మీకు ఈ విషయం తెలుసునో లేదో. ఎందుకంటే నీళ్ళు ఉండడం లేదు. అక్కడ కూడా బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్టవలసిన అవసరం ఉంది. ఇవి అన్ని కాకుండా ఈ ముఖ్యమంత్రిగారు తెలుగు గంగ ఇస్తే రాయలసీమ అంతా సస్యశ్యామలము అవుతుంది

అని చెబుతున్నారు. అది మూడు లక్షల ఎకరాలకే అనే విషయం తెలియదు. 72 లక్షల ఎకరాలు సాగులో ఉంటే ఇప్పుడు బావులు క్రింద చెరువుల క్రింద లెక్క వే 15 లక్షలు, రాబోయే ఈ తెలుగు గంగ రైటు కెనాలు క్రింద ఒక ఐదు లక్షలు కున్నా, అది అంతా జేరి 20 లక్షలు ఎకరాలు కూడా లేదు మరి 72 ఎకరాలలో 52 లక్షల ఎకరాలు దుర్భిక్షానికి గురి అవుతోంది. ఇది ఏదో ఒక స్కీమ్ ఒక మూడు లక్షలుకు ఇచ్చినంత మాత్రాన రాయలసీమ అంతా సస్యశ్యామలం చే న్నాము, తెలుగు గంగ ఇచ్చినాము, అని చెప్పడం ప్రజంజసం కాదనిచెప్పి నేను చేస్తున్నాను. ఇపుడు రాయలసీమలో చాలా దుర్భిక్ష ప్రాంతాలు ఉన్నాయి. వాటిని ప్రాజెక్టులు చేయాలి. ఇదివరకు అనేకమంది రిటైరు అయిన ఇంజనీర్లు కె. ఎల్. రావు, శ్రీరాములు రెడ్డిగారు కొన్ని పథకాలు తయారుచేసి యిచ్చారు. దాని ప్రకారం రాష్ట్రం లో 4000 టి. ఎం. సి. నీరు ఉంటే మూడు కోట్ల ఎకరాలు సాగు అవుతున్నప్పుడు యీ నీరు లేని ప్రాంతాలకు కూడా నీరు లిఫ్టు ఇరిగేషన్ ద్వారా యితర ప్రాజెక్టులు కట్టడం ద్వారా యివ్వ వచ్చును. కాని మన రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బు లేదంటున్నారు. ఇతరదేశాలలో కాలిఫోర్నియా, అమెరికాలలో యీ లిఫ్టు ఇరిగేషన్ ద్వారా 1000 మీటర్ల వరకూ లిఫ్టుచేసి యిచ్చారు. కాని మనకంతా టోటల్‌గా చూసుకుంటే 1000 అడుగులు కూడా పంపుచేసి యివ్వవలసినవి ఉండవు. అయినా ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోలేకపోతున్నది. కాబట్టి మన ముఖ్యమంత్రిగారు యీ దుర్భిక్ష ప్రాంతాలకు నీరు అందించడానికి సమగ్రమైన చర్యలు తీసుకోవాలి. ముఖ్యమైన విషయాలను కూడా చెప్పడానికి టైము యివ్వనందుకు చింతిస్తున్నాను. 11-20

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు) :— గౌరవనీయులైన శాసనసభ్యులు యిక్కడ రాయలసీమ ప్రాంతం విషయంలో ఆవేదనతో మాట్లాడారు. వారితోపాటు నేను కూడా పాలు పంచుకుంటున్నాను. భౌగోళికంగా మా నెల్లూరు జిల్లా రాయలసీమకు టైలెండుగా ఉంది. ముఖ్యమంత్రిగారు పర్యటన చేసినపుడు ఉదయగిరిలోని కరువుగురించి సమావేశము ఏర్పాటు చేశారు. వారు అక్కడ దుర్భిక్ష ప్రాంతాలను స్వయంగా చూడడంజరిగింది. ప్రత్యేకంగాతూర్పుకనుమలకుతూర్పుగా ఉన్న మా ప్రాంతాలలో ఎక్కువగానీరు ప్రవహించే పరిస్థితిలేదు. ఆనాడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టుకట్టాలని ఇన్‌వెస్టిగేషన్ చేసారు. అదిలాభాలుచేసే రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా నందికొండ ప్రాజెక్టుకు ప్రాధాన్యత యిచ్చారు. ఆ విధంగా మా నెల్లూరు జిల్లా ప్రజలు నందికొండ ప్రాజెక్టు కట్టడానికి దోహదపడ్డారు. ఖోస్లా కమిటీ వారి రిపోర్టులో కృష్ణా నీరు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టిన తరువాత నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌ను పొడిగించి పెన్నానదిలో కలిపి తద్వారా వెనుకబడిన ప్రాంతాలయిన ఉదయగిరి, కనిగిరి, వింజమూరు ప్రాంతాలకు కాకుండా ఆత్మకూరు వరకూ కూడా కుడి కాలువను పొడిగించి దుర్భిక్ష ప్రాంతాలకు నీరు అందివ్వాలని ఉంది. అటువంటి పరిస్థితులలో కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు నెల్లూరు జిల్లాకు రాకపోవడమే కాకుండా నాగార్జున

స్వల్ప కాలిక చర్చ
రాయలసీమలోని నిత్య కరువు పీడిత
ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి
నీటి సరఫరా గురించి

సాగర్ రైట్ కెనాల్ నీరు కూడా రాకపోవడం చాల అన్యాయం. ఈనాడు నెల్లూరు జిల్లాలో ఆనాడు కాటన్ దొరగారు కట్టిన చిన్న చిన్న ఆనకట్టలు, రిజర్వాయర్లవల్ల సుమారుగా 2 లక్షల ఎకరాలు సాగు అవుతున్నది. కాని తూర్పు కనుమలకు తూర్పుగా ఉన్న యీ ఉదయగిరి, వెంకటగిరి, కాళహస్తి మొదలైన ప్రాంతాలు దుర్భిక్షంగా ఉండి వర్షాధారంమీద ఆధారపడి ఉన్నాయి. ఈనాడు తెలుగుగంగ ప్రాజెక్టు మన ప్రభుత్వం వారు చేపట్టారు. తద్వారా పెన్నానది పరీవాహక ప్రాంతంలో ఫ్లడ్ వాటర్‌ను వినియోగించు కొని కడలేరు దగ్గర ఒక రిజర్వాయరు నిర్మాణం చేసుకొని నీటిని స్టోరు చేసుకుంటే నెల్లూరుజిల్లాలోని మెట్ట ప్రాంతాలు అయిన గూడూరు, రాపూరు, వెంకటగిరి, సూళ్ళూరు పేటవరకూ నీరు యివ్వడానికి ప్రయత్నం జరిగింది. అది కొంత వరకూ మేలే. కాని ఉత్తర ప్రాంతం అయిన ఉదయగిరి, సీతారాంపురం, వింజమూరు, కనిగిరి, ఆత్మకూరు ప్రాంతాలకు నీరు అందే మార్గం లేదు. ఈ సందర్భంలో నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తెచ్చేది ఏమిటంటే తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన బ్రహ్మంగారి మఠంవద్ద రిజర్వాయరు కడుతున్నప్పుడు ఆ నీటిని సీతారాంపురం వద్ద కూడా రిజర్వాయరు ఏర్పాటు చేసి స్టోరుచేస్తే ఉదయగిరికి నీరువచ్చే అవకాశం ఉంది. కాబట్టి వెంటనే సీతారాంపురం వద్ద ఒక రిజర్వాయరును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తరువాత నెల్లూరు జిల్లాలో ఉపనదులు బొగ్గేరు, కండలేరు మొదలైనవి ఉన్నాయి వాటిద్వారా నెల్లూరు జిల్లాలో 20 టి ఎం సి. నీరు వృథాగా సముద్రంలోకి పోతున్నది. కాని మనం ఆ నీటిని స్టోరు చేసే అవకాశం ఉంది ఇప్పుడు కడలేరు రిజర్వాయరు నిర్మాణంలో ఉంది. అది పూర్తయితే ఆ నీటిని స్టోరు చేసుకొని దక్షిణ ప్రాంతాలలో మెట్ట భూములను సాగులోనికి తీసుకురావచ్చును. ఫ్లడ్ వాటర్‌ను ఆపుచేసి మెట్ట ప్రాంతాలను సాగులోకి తీసుకురావచ్చును. ఖోస్లా కమిటీవారు కృష్ణానది నీటిని నెల్లూరు జిల్లాకు యివ్వాలని సూచించారు. కాని కృష్ణానదిలో ఎక్కువ నీరు లేదు. కాని మనవారు మిగులు నీరు ఉందని అంటున్నారు. ఏదో థియరీ పెట్టుకొని మిగులు నీరు ఉందని అంటున్నారు కాని నిపుణులు మాత్రం కృష్ణానదిలో మిగులు నీరు లేదని అంటున్నారు. ఎట్లాగయినా రాయలసీమకు నీరు యివ్వాలంటే ఏకైక మార్గం గోదావరి జలాలు తీసుకు రావాలి. దానికి యీ ప్రభుత్వం ఆలోచనచేయాలి. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పోలవరం ప్రాజెక్టుకు మనం కూడ దోహదం చేయాలి. ఆ పథకం పూర్తి చేస్తే దుర్భిక్ష ప్రాంతాలకు నీరు యివ్వవచ్చును. తరువాత నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి యీ కడలేరు రిజర్వాయరు పనులు జరగడంలేదని చెప్పాను. అక్కడ రైతులకు యివ్వ వలసిన నష్టపరిహారం చెల్లించడంలేదు. గతవారం నుంచి రైతులు ఆఫీసులముందు ధరణా చేస్తున్నారు. అక్కడ కార్యక్రమాలు స్తంభించిపోయాయి. ఆఫీసర్లను అడిగితే మాదగ్గర డబ్బులేదని అంటున్నారు. కాని యిపుడు అలెగ్జాండర్‌గారు మద్రాసు గవర్నరుగా ఉండి అదృష్టవశాత్తు మహరాష్ట్ర గవర్నరుగా కూడా ఉన్నారు. వారు నెల్లూరు వచ్చి పదేపదే స్టేటుమెంటు యిస్తున్నారు. ఈ సంవత్సరం తెలుగుగంగకు తమిళనాడు నుంచి 30 కోట్ల రూపాయలు ఇస్తామంటున్నారు. ఆ 30 కోట్ల రూపాయలు

సరిపోదని మేము అడిగినపుడు కావాలంటే 200 కోట్ల రూపాయలైనా రాష్ట్ర ప్రభుత్వం అడిగితే యిస్తామని డబ్బు సమస్యలేదని అన్నారు. అక్కడ గవర్నరుగా ఆవిధంగా ప్రకటించినా మన ప్రభుత్వం ఆ డబ్బు రాబట్టడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఆ డబ్బు తీసుకొని తెలుగుగంగకు సంబంధించి కడలేరు రిజర్వాయరును పూర్తి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— వారు డబ్బు ఇస్తానంటే ఎవరు అడ్డువస్తున్నారు రెడ్డి గారూ ? ఉ. 11-30

శ్రీ జక్కా వెంకయ్య :— అధ్యక్షా, ఈ నదీ జలాల సమస్యలో కృష్ణానదీ జలాలను రాయలసీమకు తరలించి అక్కడి కరువు ప్రాంతాలను ఆదుకోవాలన్న తీర్మానంపై చర్చ జరుగుతున్నది. ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆంధ్రదేశంలో చెక్కుముక్కలుగా వున్న అన్ని ప్రాంతాలను ఒక్కటై ఆంధ్రజాతి సమైక్యమై ఆంధ్రప్రదేశం రాష్ట్రం ఏర్పడిన తరువాత చారిత్రిక అవశేషాలుగా మిగిలిపోయిన ప్రాంతాల అసమానతలు ఆంధ్ర జాతి సమైక్యతకు అడ్డువస్తున్నాయన్న విషయాన్ని అన్ని ప్రాంతాల ప్రజానాయకులు గుర్తించడం అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను. ఆనాడు బ్రిటిష్‌వారి హయాములో అక్కడక్కడా నాలుగురాళ్లు వేసి చిన్న చిన్న ఆనకట్టలు నిర్మించి కాలువల ద్వారా నీరుపారించి తక్కువ ఖర్చుతో భూముల్ని అభివృద్ధిచేశారు. అందువల్ల కృష్ణా, గోదావరి, పెన్నా, కావేరి, సుంకేసుల ఆనకట్టలు వచ్చాయి. ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టి డామ్‌లు నిర్మించకుండా ఆపిపెట్టారు కాబట్టే మనదేశంలో, ముఖ్యంగా ఆంధ్ర దేశంలోని తెలంగాణా ప్రాంతంగానీ, రాయలసీమ ప్రాంతంగానీ, దేశంలోని ఇతర ప్రాంతాలుగానీ వెనుకబడి పోవడానికి కారణం. అందువల్ల రాష్ట్రాలు వెనుకబడి వుండడం అన్నది బ్రిటిష్ వారి పరిపాలనయొక్క చారిత్రక అవశేషం అన్నది మొట్టమొదట అందరం గమనించవలసిన విషయం. ఇక కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు విషయానికి వస్తే దానిక్రింద రాయలసీమలోని 5 లక్షల ఎకరాలకు నీరుపారవలసివుండింది. అయితే బచావత్ అవార్డు ప్రకారం కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు కట్టివుంటే చాలావరకు ఆంధ్ర రాష్ట్రంలోని భూములు బీడు భూములుగానే వుండిపోవలసిన పరిస్థితి వుండేది. అందువల్ల ఆంధ్ర ప్రజానీకం కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టును ఆపివేసి నాగార్జునసాగర్‌ను కట్టమని చేసిన ఆందోళన చారిత్రకంగా కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో ఉపయోగపడింది, తెలంగాణాకు, ఆంధ్రకు, ఇటు రాయలసీమకు నీరు ఇవ్వడానికి అవకాశం కలిగి ఆంధ్ర రాష్ట్ర సమైక్యతకు ఎంతో దోహదపడిందన్న విషయం ఎవరూ మరచిపోని విషయమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇక్కడ ఇంకో ముఖ్యమైన విషయం. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వల్ల ఆంధ్రదేశంలోని వెనుకబడిన ప్రాంతాలకు నీరు పారుతున్నది కాబట్టే నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి, రాయలసీమకు నీళ్లు ఇచ్చేదానికి ఏమాత్రం పోటీ కాకూడదని మనవి చేస్తున్నాను. రెండవ విషయం ఏమిటి అంటే మొదట్లో శ్రీశైలం ప్రాజెక్టు స్టోరేజి రిజర్వాయర్గా, పవర్ జనరేషన్‌కు కేంద్రం అనుమతించింది. దాని క్రింద వ్యవసాయానికి సుమారు 93 టి. ఎం. సి. ల నీటిని వాడుకోవడానికి బచావత్ కమిషన్ అనుమతించింది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు క్రింద 811 టి ఎం సిలు

నీరు వాడుకోవలసిన సందర్భంలో ఇతర రాష్ట్రాలు పెట్టిన అడ్డంకులు, కేంద్రం అనుమతి అవార్డు ప్రకారం ప్రాజెక్టువారి కేటాయింపులు— ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని చూసి నప్పుడు ఇది ఇతర రాష్ట్రాలతో తగాదావచ్చేటటువంటి సమస్యగా పరిణమించింది. అలాగే రాష్ట్రంలో ప్రాంతీయభేదాలు తలెత్తడానికి కూడా దారితీసిందని చెప్పకతప్పదు. అందువల్ల కృష్ణా జలాలను రాయలసీమకుగాని, తెలంగాణాకుగాని, అదేవిధంగా నెల్లూరు జిల్లాకుగాని వాడుకొనే విషయం చాలా సున్నితమైన సమస్య అయిపోయింది. ఈ సున్నితమైన సమస్యనుగురించి వెనుకబడిన అన్ని ప్రాంతాలకు నీరు పారే ఉద్దేశంతో అన్ని పార్టీల నాయకులు సమన్వయంతో ఏక కంఠంతో మాట్లాడవలసిన సమయం ఆసన్నమైందని మేము అభిప్రాయపడుతున్నాము. రాయలసీమలో కరువు ప్రాంతాలు వున్న మాట వాస్తవమే. వాళ్లకు వున్న పర్సెంటేజ్ చూసినట్లయితే తక్కువ వున్న మాట కూడా వాస్తవమే. ఇప్పుడు మిత్రులు రాజశేఖర్‌రెడ్డిగారు, మైసూరారెడ్డిగారు తమ లెటర్‌లో చేసిన ప్రతిపాదనలు చదివాను. వారు సూచించిన ప్రాజెక్టులు, చేసిన ప్రతిపాదనలకు, అలాగే ఎక్స్‌పర్ట్ కమిటీ చేసిన సూచనలకు, రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన జరిపినటువంటి ప్రాజెక్టులకు పెద్ద తేడా ఏమీ కనిపించడంలేదు.

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి :— ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా మేము చేసిన ప్రతిపాదనే చేసినది.

శ్రీ జక్కా వెంకయ్య :— అందువల్లనే వాటి మధ్య పెద్ద తేడా ఏమీలేదని నేను పరిశీలించాక కనిపిస్తున్నది. అయితే ప్రాజెక్టులు కట్టడం, నీరు పొలాలకు పారించడం 30 సంవత్సరాలు ఆలస్యమైందని వారు చెప్పింది సభ అర్థంచేసుకోవలసి వుంది. ఆనాడు ప్రాజెక్టులు కట్టడంవల్లే ఆంధ్ర రాష్ట్రం వెనుకబడిపోయిందని నా అభిప్రాయం. నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకైతే డబ్బు పెట్టుబడి పెట్టాం కాని పొలాలకు నీరు పారడంలేదు. ఒక వంతు నాగార్జునసాగర్ క్రింద, శ్రీశైలం క్రింద రెండు వంతులు ఖాళీబీడుభూములు వున్నాయి, వాటికి నీరు పారడంలేదు. పెట్టుబడులైతే పెట్టాంకాని పొలాలకు నీరుపారని పరిస్థితి. ప్రాజెక్టుకు పెట్టుబడులు పెట్టి వాటివల్లఫలితం రాక ఒక రకమైన సంక్షోభంలో ఇరుక్కుపోయిన విషయం గుర్తించవలసి వుంది. పెండింగులో వున్న ప్రాజెక్టులు పూర్తిచేయడానికి సుమారు 10 వేల కోట్ల రూపాయలు అవసరం. ఈ డబ్బు ఎక్కడ అని ఎవరైనా ప్రశ్నిస్తే ఎక్కడ అని అందరం వెతుక్కొనే పరిస్థితి. మేజర్ ప్రాజెక్టులకు, తదితర అభివృద్ధి కార్యక్రమాలకు నేరుగా అప్పుతెచ్చుకొనే అవకాశం ఇవ్వాలని మన రాష్ట్ర ప్రభుత్వం 9వ ఫైనాన్సు కమిషన్‌ను కోరింది. అదే విధంగా వెస్టు బెంగాల్ ప్రభుత్వం కేరళ ప్రభుత్వంకూడా కోరాయి. అందుకు కేంద్రం అనుమతించినట్లయితే ప్రజల నుంచి నేరుగా సుమారు 500, 600 కోట్ల రూపాయల మేరకు అప్పుతెచ్చి ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టి త్వరితగతిని పూర్తిచేసినట్లయితే అది ఆంధ్ర రాష్ట్రఅభివృద్ధికి, సమైక్యతకు తోడ్పడుతుంది. ఆ రకంగా చేయవలసిన అవసరం ఉంది శ్రీరామసాగర్ ప్రాజెక్టు, రవి, బియాస్, సట్లెజ్ లింక్ కెనాల్సు కేంద్రం ఖర్చుతో కట్టారు లాగే. దామోదర్ వేలి ప్రాజెక్టు వెస్టు బెంగాల్‌లోని ఫరక్కా బ్యారేజీను

కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించారు. కాని మన నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాం సాగర్ మొదలైన ప్రాజెక్టులను మనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్లానింగ్ నిధులచే ఖర్చుపెట్టి కట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. ఉ. 11-40

అందువల్లనే ఒక రకంగా ఈ రోజు పెట్టిన పెట్టుబడి ఎక్కువ అయిపోయి, పెట్టిన వాటినుండి ఫలితం దొరక్క, ఆంధ్ర రాష్ట్రం చాలా వెనుకబడిపోయి, సంక్షోభ స్థితిలో వుంది. వీటి నుండి బయట పడడానికి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఒక మాష్టర్ ప్లాన్ అనండి, అత్యవసర కార్యక్రమం, ప్రణాళిక అనేది ఒకటి వేసుకోవడం అవసరం. ఆ విధంగా ఒక ప్రణాళికను వేసుకొని కేంద్రానికి మనం ప్రత్యేకించి సూచించేటువంటి ప్రాజెక్టులు అన్నీ త్వరగా అంటే ... పది సంవత్సరాలలో, ... ప్రణాళిక వేసుకొని, ఆ ప్రకారంగా పూర్తిచేయడం అనేది చాలా ... . ఈనాడు పులిచింతల ప్రాజెక్టును పూర్తి చేసి మిగులు నీటిని ... . పోలవరం నుండి కృష్ణా బ్యారేజికి మరల్చి, అక్కడి నుంచి రాయలసీమ ... ప్రాంతాలకు మరలించవచ్చు. వచ్చిన చిక్కల్లా ఏమిటంటే కృష్ణానదిలో అదనపు జలాలు రావలసి వుంటుంది. కృష్ణానది కొన్ని ప్రాంత రాష్ట్రంలలో వున్నందువల్ల అదనపు జలాలను వాడుకునే హక్కును బచావత్ అవార్డు కలిగించింది. ఈ విషయంలో మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు మన రాష్ట్ర ప్రభుత్వంతో తగాదా పడుతున్నాయి. కాకపోతే అదనంగా వాడుకునే నది జలాల విషయంలో యిప్పుడు ఒక ఎగ్రిమెంటుకు వస్తే ఒప్పుకుంటామని వారు అంటున్నారు. ఎందుకు ఆ విధంగా అంటున్నట్లు ? ఆ విధంగా అనడంవల్ల ఆంధ్ర ప్రజల ప్రయోజనాలకు నష్టం కలిగిస్తుందనేది మా అభిప్రాయం. అందువల్ల బచావత్ అవార్డ్ అనే దానికి ఒక శాంక్టిటి వుండాలి. తీర్పును అమలు చేసే విషయం లోను, తెలుగుగంగవిషయంలోను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మిషన్ యిచ్చి చేయవలసిన అవసరంవుంది. ఈ విషయంలో జాగు చేయడం అనేది ఆంధ్రరాష్ట్ర ప్రయోజనాలకు నష్ట కరమనేది మా అభిప్రాయం. కేంద్రప్రభుత్వం ఏదయినా సమస్య వచ్చినప్పుడు, రాష్ట్రాలను సమాచారం అడిగినప్పుడు రాష్ట్రాలు కావలసిన సమాచారాన్ని వెంటనే పంపించాలి. కేంద్రం అడిగిన వాటన్నింటికి సమాధానం పంపినట్లుగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది పంపించినప్పటికి, కేంద్రం ... పర్మిషన్ రాకుండా జాగు ఎందుకు జరుగుతున్నదనేది మాకు అర్థం కావడం లేదు. తెలుగుగంగ ప్రాజెక్టు అనేది ఒక రకంగా రాయలసీమకు ఎంతో ఉపయోగకరమైన ప్రాజెక్టు. క్రిష్ణా పెన్నార్ ప్రాజెక్టు నుండి ఊహించిన నీటి పారుదలలో అత్యధిక భాగం ఈ రోజు తెలుగుగంగ ప్రాజెక్టు నుండి పారుతుంది. తెలుగుగంగ ప్రాజెక్టు నుంచి గోరుకల్లు రిజర్వాయిర్ మైలవరం నుండి పాపాగ్ని దాకా ఎక్స్‌టెండ్ చేసుకుంటే, యించుమించు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు నుంచి ఆశించిన భూమికి నీటి పారుదల అయ్యే అవకాశం వుంది. తెలుగుగంగ ప్రాజెక్టు విషయంలో అన్ని పార్టీలవారు, ఆంధ్ర ప్రజలు, అందరూ త్వరగా పర్మిషన్ యివ్వవలసిందిగా కోరవలసిన అవరం వున్నది. జాప్యం ఏమాత్రం తగదనేది ముఖ్య విషయం. యింకొక కీలకమైన విషయం కూడా వున్నది. మనం గోదావరి నదికి కాని, కృష్ణానదికి గాని వరదల వచ్చినప్పుడు ... కనుక కరువు ఏర్పడినప్పుడు, కృష్ణానది పరివాహక ప్రాంతంలో వున్న బేసిన్స్‌లో వర్షం

తక్కువ అయినప్పుడు, పై తట్టు ప్రాంతంలో వచ్చిన నీటిని పై తట్టు ప్రాంతంవారు వాడుకుంటారు. ఆనాడు క్రింద వున్న మనకు నీరు రాదు. వెల్లువ వచ్చినప్పుడు, వారికి కేటాయించిన పరిమితికి మించి వచ్చిన జలాలను మాత్రం మనం వాడుకోవచ్చు. ఇది రెండువేల సంవత్సరాల వరకు సాధ్యం అవుతుంది. ఈయొక్క తీర ప్రాంతంలో కొవ వున్నాము కాబట్టి క్యారీ ఓవర్ కన్వెన్షన్ అనేది ఒక ఉపయోగకరమైన కన్వెన్షన్ అవుతుంది. గోదావరి నది మీద కాని, కృష్ణానది మీద కాని జలాశయాలను నిర్మించుకొని. అదనంగా వచ్చిన వెల్లువ నీటిని అందులో నిల్వ చేసుకొని 75 పర్సెంట్ డిపెండబిలిటీ మీద, ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒక సంవత్సరం నీటి కొరత వుంటుంది, కరువు వస్తుంది కనుక ఆ ప్రకారం క్యారీ వోవర్ కన్వెన్షన్ ద్వారా ఎద్దడి సంవత్సరాలకు సర్దు బాటు చేసుకోవచ్చు అందువల్ల యింకొక 400, 500 టి.యం.సి నీటిని తెలంగాణా, రాయలసీమలకు మరలించవచ్చు. అదే విధంగా గోదావరి నదీ జలాలను 80 టియంసి వరకు ప్రకాశం బ్యారేజికి మళ్లించుకునే అవకాశం వుంది. అగ్రిమెంట్ ప్రకారం ఆ అవకాశం వుంది. కానీ పోలవరం, యిచ్చంపల్లి రిజర్వాయర్స్ అయిన తరువాత ఆ క్యారీ వోవర్‌ను కృష్ణానదికి మరలించుకోవచ్చు అందువల్ల ఈనాడు క్యారీ వోవర్ కన్వెన్షన్ అనేది చాలా కీలకమైనది. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు క్యారీ వోవర్ కన్వెన్షన్ మీద ఆధారపడి ఆంధ్ర రాష్ట్రంలో మనం కట్టే బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్‌కు పర్మిషన్ యివ్వడం అవసరం. క్రొత్త కన్వెన్షన్ విధానాన్ని ఆంధ్రశాసనసభ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రజానీకం ముందుకు తీసుకుపోయి, వెల్లువనీటిని నిలువచేసుకొని అన్ని ప్రాంతాలకు డిస్ట్రిబ్యూట్ చేసుకోవడం అనే క్రొత్త విధానంతో మనంముందుకు నడవాలి. దీన్ని దేశంలో ఆమోదింపచేయాలి. ఆ విధంగా వెనుకబడిన రాయలసీమ, తెలంగాణా ఆంధ్ర రాష్ట్రంలో వుండేటటువంటి ఇతర ప్రాంతాలకు డిస్ట్రిబ్యూట్ చేయడాని అవకాశం వుంది.

అధ్యక్షా, మరో విషయం మనవి చేస్తాను. సమాజంలో వనరులు పెరిగే కొద్ది లిఫ్ట్ యిరిగేషన్ అయితేనేమి, మోడర్నైజేషన్ చేసుకొనిక్లీనీరు వృధా కాకుండా కాల్వలన కాంక్రీట్ చేయడమైతే నేమి, క్రాప్ ప్యాటర్న్ మార్చుకోవడం, బెటర్ వాటర్ మేనేజిమెంట్ మెథడ్స్ అమలు జరపడం అయితేనేమి, ఇవన్నీ ఒకరోజు, ప్రభుత్వ చట్టంతో వచ్చేవి కావు. దీనికి ప్రజలు ట్రైనింగ్ పొందాలి. అవసరాలను, పరిస్థితులన బట్టి రైతాంగం కూడా వీటికి ఒప్పుకోవలసిన పరిస్థితి వున్నది. గత రెండు సంవత్సరా కాలంలో, నీటికి కొరత ఏర్పడినప్పుడు 75 శాతం నీటితోనే కృష్ణా, గోదావరి జిల్లాలలో అంతకుముందు పండిన పంటకంటే 15 శాతం అదనంగా పంట పండించగలిగారు అనే వి యం మనం గమనంలో పెట్టుకోవాలి. అందుకని డెల్టా మోడర్నైజేషన్, మోడర్న్ వాటర్ మేనేజిమెంట్ మెథడ్స్ చాలా తీవ్రంగా అమలుజరుపవలసి వుంటుంది. దీనికి గొ బ్రాంచ్ ఒకటి ఓపెన్ చేసి మిగులు నీటిని వెనుకబడిన ప్రాంతాలకు మరలించడానికి అవి పార్టీల వారు, అందరూ ఈ సభలో చెబుతున్నారు. దీనికి కావలసిన ఏర్పాట్లు ఏ ప్రభుత్వ పరంగా జరగడం లేదు. ఇది నా అభిప్రాయం. ఈ విధంగా చేసేట్లయితే మ ఆంధ్ర రాష్ట్రంలో మనకున్న వనరులను బట్టి లిఫ్ట్ యిరిగేషన్‌ను చేపట్టవచ్చు. లిఫ్

యిరిగేషన్ అనేది నేడు చాలా ప్రాముఖ్యం వహిస్తోంది. ఆంధ్రదేశంలో వుండే కింది ప్రాంతాలకు, వెనుకబడిన ప్రాంతాలకు లక్షలాది ఎకరాలకు నీరు అందించడానికి దీని మూలంగా వీలు వుంటుంది. రాయలసీమలో 20 లక్షల ఎకరాలకు, తెలంగాణాలో మరో 30 లక్షల ఎకరాలకు అదనంగా నీటిని అందించవచ్చు, నెల్లూరు జిల్లాలో ఐదు, ఆరు లక్షల ఎకరాలకు నీటిని అందించవచ్చు. ఆంధ్ర రాష్ట్రం ఆ రకంగా ముందుకు పోవడానికి అన్ని అవకాశాలూ వున్నాయి. అందువల్ల ఈ నీటి వనరుల సమస్య ఆంధ్ర జాతి విచ్ఛిన్నతకు, దారి తీయకుండా, కలిసికట్టుగా పరిష్కరించుకోవలసి వున్నది. కేంద్రం త్వరగా పర్మిషన్ యివ్వాలి. 9వ ఫైనాన్స్ కమిషన్ ద్వారా అయినాసరే, లేదా మన రాష్ట్రం నేరుగా ప్రజల నుండి అప్పు తీసుకొని ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేయడానికి అవకాశం యివ్వాలి. క్యారీ వోవర్ కన్వెన్షన్‌ను సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ అంగీకరించాలి. అంగీకరించి, తద్వారా నిలువ నీటి నుండి 500 టియంసి అయినా రాయలసీమకు మరలించడానికి అవకాశం కల్పించాలి. ఈ అవకాశాన్ని అందరం వినియోగించుకోవాలి. ఇది ఆంధ్ర జాతి సమైక్యతగా వుండి సాధించుకుంటేనే సాధ్యమవుతుందని విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశం యిచ్చిన మీకు అభినందనలు తెలుపుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— అధ్యక్షా, రాయలసీమకు వ్యవసాయానికి నీరు సరఫరా చేయడం, మంచి నీరు సరఫరా చేయడం అనేది చాలా ప్రధానమైనటువంటి సమస్య. అనేక సందర్భాల్లో చర్చించాము. ఈనాడు కూడా చర్చించే అవకాశం దొరికినందుకు సంతోషంగా వుంది. రాయలసీమ యొక్క వెనుకబడిన తనాన్ని మళ్లీ మళ్లీ చర్విత చర్వణంగా చెప్పదలుచుకోలేదు. బహుశా మన రాష్ట్ర మొత్తంగానే, భారత దేశంలోనే ఈ ప్రాంతం, అందులోను అనంతపూర్ జిల్లా మన అందరి యొక్క ఆశక్తిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యొక్క దృష్టిని ఎంతో తీవ్రంగా ఆకర్షించాలో అంత తీవ్రంగా ఆకర్షించిందని, సమస్య తీవ్రత ఎంతగా వుందో నేను మరలా చెప్పనక్కరలేదు. అధ్యక్షా, ఒక దశకంలో కరువు ఒకటి రెండుసార్లు వస్తూ వుంటే, 1970 వ దశకంలో 6 కరువులు రాయలసీమలో వచ్చాయి 80 వ దశకం యింకా పూర్తి కాలేదు. 7 సంవత్సరాల్లో 6 కరువులు వచ్చాయి. బావులలో నీరు 250 నుండి 600 అడుగుల వరకు లోతుకుపోతున్నది. వ్యవసాయం పూర్తిగా దెబ్బ తినడమే కాకుండా, మంచినీటి కొరతే కాకుండా వచ్చే 2000 సంవత్సరం నాటికి రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లా పరిసర ప్రాంతాలు ఎడారిగా మారి పోతాయని శాస్త్రజ్ఞులు భయ పడుతున్నారు. ఇది మన జీవిత కాలంలోనే కనబడుతోంది. అత్యంత ప్రధానమైన సమస్యగా దీన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు భావించాలి. కేంద్రం విషయం ప్రత్యేకించి చెబుతున్నాను. ఎందుకంటే, ఇలాంటి బృహత్తర కార్యక్రమాలను తీసుకోవాలంటే, దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాదు కేంద్ర ప్రభుత్వం కూడా అంతకుమించి బాధ్యత వహించి, ఈ కార్యక్రమాన్ని చేపట్టే ప్రయోగం చేయాలి ఇప్పుడున్న రాజ్యాంగ నిబంధనల్లో, ఫైనాన్స్ కమిషన్ రూల్స్‌లో, మిగతా ఫైనాన్షియల్ డిస్ట్రిబ్యూషన్ వ్యవహారాలను బట్టి చూస్తే, యిప్పుడున్న పరిమితుల్లో ఈ సమస్యలు పరిష్కారం కావు. నీటిని పూర్తిగా ఉపయోగించి

సశ్యశ్యామలం చేయడం ఒక రాష్ట్రానికి ఒక దశాబ్దం కాదుకదా, శతాబ్దం గడిచినా సాధ్యం
కాదు. అందుకే నేను ప్రత్యేకించి, ఆధునికమైన దృక్పధాన్ని అనుసరించవలసిందిగా కోరు
తున్నాను. ప్రాజెక్టుల ద్వారా నీటిని ఒక బేసిన్ నుండి మరొక బేసిన్‌కు మరలించే అవకాశం
ఎత్తిపోతల పథకాల ప్రాధాన్యత, యివన్నీ సాధించడానికి రాష్ట్ర కేంద్ర సంబంధాల్లో
మార్పులు, అంతే కాకుండా ప్రపంచ వ్యాప్తమైన ఆర్థిక సంస్థలను ఆకర్షించడానికి చేయ
వలసిన ప్రత్యేక ప్రయత్నం, ఇలాంటి ప్రయత్నాలు చేస్తే ప్రభుత్వం ఆధునికమైన
సాంకేతిక, ఆర్థిక ఆలోచనా విధానాలను ప్రవేశపెడితే తప్ప ఈ రాష్ట్రంలో చర్చించు
ఉ. 11-50 కోవడమే తప్ప, సాధించుకోవడం సాధ్యం కాదని చెప్పి మనవి చేసుకుంటున్నాను.
అందుకొరకు మొట్టమొదట కనీసం రాయలసీమలో అనంతపురం జిల్లాను పూర్తిగా డెజర్ట్
ఎరాడికేషన్ ప్రోగ్రామ్ క్రింద కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని గతంలో తీర్మానించు
కొన్నారు, అనుకున్నారు. అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. కాని డెజర్ట్
ఎరాడికేషన్ ప్రోగ్రాము క్రింద కేంద్ర ప్రభుత్వమే అనంతపురం జిల్లాను చేపట్టాలని
ఈ శాసన సభ దానికి అవసరమైనటువంటి ఎన్ని ప్రయత్నాలు అయినా సరేను చేసి
తీరాలి అని ప్రకటించాలని మనవి చేస్తున్నాను. తక్షణమే కొన్ని కార్యక్రమాలు కేంద్ర
సహాయంతో చేపట్టడానికి అవకాశం ఉంటుంది. తెలుగు గంగ నిర్మాణం 1983లో
మొదలై. 1989లో పూర్తి చేస్తామని అనుకున్నాం. ఇక్కడ ఒక విషయం
మనవి చేయాలి. మా పార్టీ ఇదివరకే స్పష్టంగా వివరించడం జరిగింది. 1981లో
ఇదే శాసన సభలో ఆనాడు ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా
ఒక అవార్డు, ఒక అగ్రిమెంటు అనండి, సంతకాలు చేయడం, నేను కూడా మా పార్టీ
తరఫున చేయడం జరిగింది. అందులో రాయలసీమకు 29 టి. ఎం. సి. నీళ్లు కృష్ణా
జలాల నీళ్ళు మళ్లించడానికి, మన రాష్ట్రానికి కేటాయించిన నీటి నుంచి ఇవ్వాలనే
అభిప్రాయం ప్రకటించారు. వ్రాత పూర్వకంగా ఉంది, సంతకాలు చేయడం జరిగింది.
అదే కార్యక్రమాన్ని అనుసరించాలి తప్ప—రాయలసీమకు ఈ తెలుగు గంగ కీలకమైన
ప్రాజెక్టు చాలా అవసరం, దాని గురించి చర్చించనక్కరలేదు అటువంటి దానిని సాధ్యం
చేసుకోవాలంటే మన రాష్ట్ర ప్రభుత్వం మిగులు జలాలు, సర్‌ప్లస్ వాటర్ అనేటటు
వంటి పేరే ప్రతిపాదన పెట్టడం వల్ల ఈ ఆటంకాలు, ఇబ్బందులు కొన్ని మనం కొని
తెచ్చుకున్నాము అని చెప్పే బలమైన సందర్భం ఉంది వాస్తవంగా బుజావు
అవుతోంది. మిగులు జలాలు, అసలు జలాలు అనేది కేవలం కృత్రిమమైనది తప్ప,
కృత్రిమ భావన తప్ప, జలానిది తప్పు కాదు. ఈ జలాల వినియోగం గురించి
చక్కని పేరు ఉంటే, చక్కని ప్రయత్నాలు ఉంటే, అవసరమైన నిధులు ఉంటే ఈ
ఐదు లక్షల ఎకరాలే కాదు 15 లక్షలు, 20 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయగలిగే
టటువంటి అవకాశం ఉన్నది. అది మిగులు అనండి, అసలు అనండి. మనకు
రాజ్యాంగబద్ధముగా రాష్ట్ర ప్రభుత్వాలకు అవార్డు—వాటి పరిభాషలో మాట్లాడాలి
కాబట్టి వాటిని అధిగమించడానికి వీలు లేదు కాబట్టి మనము కొన్ని న్యాయమైన పద్ధతు
లతో తప్పనిసరిగా రాయలసీమకు 29 టి. ఎమ్. పి. నీళ్లు మన రాష్ట్రానికి కేటాయించిన

కృష్ణా జలాల్లోంచి ఇచ్చామనే అగ్రిమెంట్ ఉన్నది. దానిని ఈనాడు విస్మరించి, ప్రక్కకు పెట్టి అదనపు జలాలు, మిగులు జలాలు అనే పద్ధతిలో మాట్లాడడం వల్ల దీనిని అడ్డుకోడానికి, ఆటంకపరచడానికి ఉండే శక్తులకు పెద్ద అవకాశం దొరికింది. కర్నాటక వారే కాని, మహారాష్ట్ర వారే కాని లేకపోతే కేంద్ర ప్రభుత్వం కూడా అనేక ఆటంకాలు తెలియజేస్తూ అడుగడుగునా అడ్డంకులు వేస్తూ ఇప్పటివరకు కూడా ఇది శాంక్షన్ కాలేదంటే, కేంద్రం క్లియరెన్స్ ఇవ్వలేదంటే కేంద్రానిది ఏమాత్రం న్యాయం ఉందని నేను అనుకోవడం లేదు. నిర్హేతుకంగా, అనవసరంగా జాప్యం చేస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్నాము. తక్షణమే అవసరమైన చర్యలు తీసుకొని కేంద్ర ప్రభుత్వం అందరిని సంప్రదించి, వారిని పిలిచి సంతకాలు చేయించి అవసరమైన అగ్రిమెంట్స్ చేయించవచ్చు. కేంద్రం వారేమో సాచివేతగా ఉన్నారు. ఈ భారత దేశములో కర్నాటకేకాని, మహారాష్ట్ర కాని, ఆంధ్ర కాని పరస్పర అనుబంధంతో ఉన్న జలాలు, నదులు ఉన్నప్పుడు ఈ నదీ జలాలను వినియోగించుకోవడానికి అన్న దమ్ములుగా, స్నేహితులుగా చర్చించుకొని పరిష్కరించుకోవడములో తప్పేమీ లేదు. ఎందుకని మనం కర్నాటకతో చర్చకు సిద్ధం కావడం లేదు. మనం ఎందుకు చొరవ తీసుకొని వారిని ఆహ్వానించ కూడదు? ఎందుకు కేంద్రమునే ఆహ్వానించి ముగ్గురు ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రి కూర్చొని చర్చించుకొని సంతకాలు చేసుకోకూడదు? దానికి చొరవ తీసుకోక పోవడం అంటే మన రాష్ట్రం ఈ చర్చలను ప్రోత్సహించకుండా, లేక ఉన్నత స్థాయిలో చర్చలు కాకుండా అధికారుల స్థాయి చర్యలకు దిగజారడం వల్ల ఈ కర్నాటక ప్రభుత్వంతో, ఈ మహారాష్ట్ర ప్రభుత్వంతో మనం చేసుకోవలసిన ఒప్పందాలు ఆలస్యం అవుతున్నాయి. అనవసరమైన అనుమానాలకు దారి తీస్తున్నాయి, నష్టాలు కలుగజేస్తున్నాయి. కాబట్టి కేవలం కేంద్రాన్ని నిందించడమే కాదు, కేంద్రముతో పాటు మనము చొరవ తీసుకొని సమావేశం పిలిచి, పాల్గొని చర్చించి నట్లయితే తప్పని సరిగా సాధ్యమవుతుంది. మా అభిప్రాయంలో నదీ జలాలలో మనకు కేటాయించిన 29 టి. ఎమ్. సి. ద్వారానే రాయలసీమకు ఈ నీటిని కేటాయించి సమస్యను పరిష్కారం చేసుకోవచ్చు అని పునరుద్ఘాటించడం అవసరంగా భావిస్తున్నాము. ఇందులో ఏమీ సందేహము లేదు. అక్కడ మన రిజర్వాయర్ కట్టుకుంటాము, ద్వారా మ్యాయిన్ పెంచుకోవచ్చు, నదీ ప్రవాహాన్ని పెంచుకోవచ్చు. 20 వేల క్యూసెక్కులే కాదు, వారు చెప్పినట్లు 50 వేల క్యూసెక్కులు అనేది తూము పెంచినంత మాత్రాన కాదు. దానికి తగిన అగ్రిమెంట్స్ కావాలి, చర్చించుకోవాలి, నిర్ణయాలు తీసుకోవాలి. ఎట్టి పరిస్థితులలోను తలపెట్టినటువంటి కృష్ణా—పెన్నార్ ప్రాజెక్టు ద్వారా ఇంకా ఒక్క లక్ష ఎకరాలు ఎక్కువగా చేసుకోవచ్చు. అధ్యక్షా, మీకు తెలియును కాని —ఈనాడు వాటర్ మేనేజిమెంట్ విప్లవాత్మకమైన ఆలోచనకు గురయిపోయింది. వెనకటి లాగ నీటిని ప్రవహింప చేయడం కాదు, వెనకటిలా ఆలోచించినట్లయితే రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కూడా కట్టలేము. కాబట్టి సరిక్రొత్త ఆలోచన, ఒకో నీటి చుక్క కరిగించిన బంగారములా ఉన్న ఈ రోజులలో దానిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రాంతానికి లాభం తీసుకొని రావాలని అనుకోవడం జరుగుతోంది. కాబట్టి ఎక్కువ కంటే ఎక్కువ

18 ఆగష్టు, 1988

**స్వల్ప కాలిక చర్చ.**
**ప్రాంతాలకు నైద్యానికి, త్రాగడానికి**
**రాయలసీమలోని నిత్య కరువు వేదిత**
**నీటి సరఫరా గురించి.**

నీటిని ఉపయోగించి, ప్రతి చుక్కను కూడా సద్వినియోగం చేసి, బాగా పంటలు పండించి, బాగా అభివృద్ధి సాధించేటటువంటి ప్రయత్నంలో ఉన్నట్లయితే రాయలసీమకు కృష్ణా -పెన్నా ప్రాజెక్టు ద్వారా 5 లక్షల ఎకరాలే కాదు, 10 లక్షల ఎకరాల వరకు వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ ఈనాడు మిగులు జలాల మీమాంసలోకి పోకుండా సరయిన జలాలను కేటాయించి, జలాలలో మనము భాగస్వాములు కావాలనే పద్ధతిలో పరిష్కారం చేయాలని నేను ప్రత్యేకించి కోరుతున్నాను.

ఈ తెలుగు గంగలో కూడా వెలుగోడు రిజర్వాయర్, బ్రహ్మంగారి మఠం ఇవి కూడా అప్పుడు వీటితో పాటు ఏకకాలంలోనే నిర్మిస్తూపోతేనే రాయలసీమ ప్రాంతానికి తెలుగు గంగ ప్రయోజనం అవుతుంది, మనకు కూడా ఉపయోగంగా ఉంటుంది. అందుకొరకు వాటికి కూడా రిజర్వాయర్స్ చేపట్టాలని నేను కోరుతున్నాను. ఈ చర్చల ఆలస్యం కావడం వల్ల, చర్చలలో విలంబన జరగడం వల్ల, అనవసరమైన వాదోపవాదాలు చెలరేగడం వల్ల నాకు భయం ఏమిటి అంటే-మిత్రులు బాగారెడ్డిగారు చెపుతూ ఉంటారు, మిగతా మిత్రులు చెపుతూ ఉంటారు-కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఈ కాలయాపన జరిగిన కొద్దీ ఈ నీళ్లల్లో, మనకు రావలసిన నీళ్ళల్లో, కేటాయించబడ్డ నీళ్ళలో ఒక సంవత్సరంగా అనవసరమైన కొన్ని ఎత్తిపోతల పథకాలకు నీళ్ళను మళ్ళించుకొని తుదకు నీళ్ళు లేవని చెప్పడం జరుగుతూ వస్తోంది. ఈ కాలయాపన వల్ల మనకు నష్టానికి దారి తీస్తోంది. మరి ఆ ప్రభుత్వాలు మన నీళ్ళను ఉపయోగించి మనకు ఏమీ ప్రయోజనం లేకుండా చేసే అవకాశం ఉందని చెప్పి మనవి చేస్తున్నాను. దానికి ఉదాహరణ తుంగభద్ర హై లెవెల్ కెనాల్ నుండి 62 టి. ఎమ్. సి. నీటి ద్వారా నాలుగున్నర లక్షల ఎకరాలు సాగులోకి రావలసి వస్తే ఈనాడు రెండున్నర లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్ళు వస్తున్నాయి. ఎందుకు వస్తున్నాయి? మనకు రావలసిన మిగతా రెండున్నర లక్షల ఎకరాలకు నీరు లభ్యం కావడం లేదు పైన ఉపయోగించుకుంటూ అభ్యంతరాలు తెలుపవచ్చు. కొన్ని అభ్యంతరాలు తెలపడమే కాదు. అది సమస్యగా చేసి, కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వాల వారితో కూర్చొని చర్చించి మనకు నాలుగున్నర లక్షల ఎకరాలకు నీరు రావలసి ఉండగా ఎందుకు రావడం లేదో, వచ్చి తీరాలనే పద్ధతిలో ఆందోళన చేయవలసి ఉంది. ప్రభుత్వ లెవెల్లో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చర్చించాలని మనవి చేస్తున్నాను.

శ్రీశైలం కుడి కాలువ గురించి సరే, తెలుగు గంగకు అనేక ఆటంకాలు వచ్చాయి, కేంద్రం అనుమతి ఇవ్వలేదని విమర్శిస్తున్నారు. దానికి సంబంధించిన కార్యక్రమాలు మన చేపట్టాలని చెపుతున్నాను. కాని కుడి కాలువకు ఏమైంది? 1981లో సాంక్షన్ అయింది కదా! ఎంత డబ్బు ఖర్చు పెట్టారు, ఎంత ప్రయోజనం సాధించారు? ఇది అడ్వాన్స్ కాలేగామా! వనరుల కొరత ఉంది. వనరుల కొరత ఉన్నప్పటికీ కేంద్రం ఆమోదించి అనుమతి జరపండని చెప్పిన కుడి కాలువకు ఎంత ఖర్చు పెట్టడం జరిగింది, దానివల్ల సాధించవలసిన ఫలితాలు ఎందుకు సాధించలేదు? మంత్రిగారు 1992 నాటికి పూర్తి చేస్తామని వాగ్దానం చేశారు. ఎందుకు పూర్తి కావడం

లేదు, ఇంకా ఎప్పుడు పూర్తవుతుందని నేను ఈ సందర్భంగా మంత్రిగారిని అడ గలను కొన్నాను. మైలవరం రిజర్వాయరు కాలువను పొడిగించి దాని ముఖ్య కాలువను పూర్తి చేయాలి. రిజర్వాయర్‌లో నీళ్ళు లేవు. ఈ వేళలో, నిన్న నీళ్ళు వచ్చాయని తెలు స్తోంది. మైలవరం రిజర్వాయర్, ఇంకా కుడికాలువను పొడిగించి బైపాస్ కెనాల్ ద్వారా తుంగభద్ర నీళ్ళను అనంతపురంకు తీసుకొని పోయే ప్రయత్నం కూడా జరుగు తోంది. ఆ బైపాస్ కెనాల్‌ను నిర్మించి ఈ నీళ్ళను మైలవరం రిజర్వాయర్ ద్వారా సంపూర్ణంగా ఉపయోగించుకోవాలని చెప్పి మనవి చేస్తున్నాను. కృష్ణా జలాల్లో 10 టి. ఎమ్. సి. వరకు దీనికి ఉపయోగించి తుమ్మిలా ప్రాజెక్టు పూర్తి కావా లని ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలంటే ఈ ప్రాజెక్టు అవసరం ప్రభుత్వా మ.21-00
నికి తెలుసు, మంత్రిగారు ఒప్పుకున్నారు. సర్వేలు జరిగాయి, అంచనాలు జరిగాయి. ఇప్పటికీ దీనిపైన కార్యక్రమాలు ఏమీ చేపట్టలేదన్న విషయాన్ని మనవి చేస్తున్నాను. పెన్నా–అహోబిలం ప్రాజెక్టు నిర్మాణం, అనంతపూర్‌లో ధర్మవరం–యాడికి కాలువలు అన్నీ కూడా వున్నాయి. 10 టి. ఎమ్. నీరు తుంగభద్ర రిజర్వాయరు నుంచి హై లెవెల్ కెనాల్‌కు తీసుకొని అనుసంధిస్తే కర్ణాటక ప్రభుత్వంతో, తుంగభద్ర బోర్డుతో చర్చించి నీటిని మళ్ళించాలి. అది ముఖ్యం ప్రాజెక్టు. అంత ఎక్కువ డబ్బు అవసరం లేదు. వాటిని చేపట్టాలి. రాయలసీమకు ప్రాణప్రదమైనది పెన్నా–అహోబిలం కానీ, యాడికి–ధర్మవరం కాలువల పని పూర్తి కాకపోవడం చాలా బాధాకరం. అక్కడి ప్రజలు తీవ్రంగా ఆందోళన చేస్తున్నారు. వాటికి కేటాయింపులు చేయాలని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను. తుంగభద్ర హై లెవెల్ కెనాల్ స్కీము ఉంది. అనంతపూర్ దక్షిణ తాలూకాలకి దీనివల్ల చాలా ఉపయోగం ఉంటుంది. కర్ణాటకతో చర్చించి, సంప్రదించి దానిని కూడా సాధించాలి. ప్రధానంగా అటువంటి కార్యక్రమాలలో, ప్రోగ్రెస్ చూసినట్టు, కొద్దిగా కేటాయింపులు ఇచ్చి కార్యక్రమాలు చేపడితే, ప్రజలలో అనుమానాలు లేకుండా పోతాయి. ప్రత్యేకంగా ఈ విషయం చెబుతున్నాను. మీడియం ప్రాజెక్టులున్నాయి. చిత్రావతి నదిపై గల పార్నపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ చెయ్యేరు రిజర్వాయరు సంవత్సరాల క్రితం ప్రారం భోత్సవం చేశారు. కానీ ముందుకి నడవడం లేదు. మధ్యతరహా ప్రాజెక్టులే కాదు, చిన్నతరహావి కూడా ఉన్నాయి. పేలేరు, వెగిటికోన, గొట్టిమానుకోన వంటి చెరువులు కడప జిల్లాలో బ్రీచ్ ట్యాంక్స్‌గా ఉన్నాయి. వాటిని పూర్తి చేయలేకపోతు న్నారు. కె. సి. కెనాల్ బచావత్ అవార్డు ఫలితంగా బిగేరియన్ రివర్స్‌గా తయారవు తోంది. దానిలోకి శ్రీశైలం నీరు కృష్ణకు తరలించే కార్యక్రమం ప్రారంభించి, సాధ్యమయినంత త్వరగా పూర్తి చేయాలి. తిరుపతి మంచినీటి సమస్యకు కళ్యాణి రిజర్వాయరు నుంచి నీరు తీసుకునే పని సాగుతోంది కళ్యాణి రిజర్వాయరు క్రింద వేల ఎకరాల ఆయకట్టుదారులు ఉన్నారు. ఈ స్కీము వల్ల వారు నష్టపోతారు కనుక తెలుగుగంగ ద్వారా తిరుపతికి ఆల్టర్‌నేటివ్‌గా మంచినీరు ఇచ్చే విషయం ఆలోచించి, కళ్యాణి రిజర్వాయరు క్రింద గల ఆయకట్టుదారులకు నష్టం లేకుండా చేస్తే, ఆ ప్రాంత రైతులకు ఊరట కలుగుతుంది. విశ్వాసం ఉంటుంది. కృష్ణా బేసిన్,

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి.

గోదావరి జోన్, స్టేట్ గవర్నమెంట్ ఫండ్స్, సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ అని కాకుండా, ఒక విశ్వవ్యాప్తమైన సాంకేతిక నైపుణ్యత మనకు వచ్చిన సందర్భంలో ఆలోచిస్తున్నా కనుక కృష్ణలో నీరు తక్కువగా ఉంది. వాస్తవంగా నీరు ఉంటే ఉండవచ్చు. ఆనీ అంకెల ప్రకారం, చర్చల ప్రకారం నీరు తక్కువగా ఉంది. గోదావరిలో నీరు పుష్కలంగా ఉంది. అయితే ఎక్కడ తీసుకోవాలి, ఎక్కడ తీసుకోరాదని కూడా ఆలోచించాలి. తప్పకుండా గోదావరి జలాలను పోలవరం ద్వారా మళ్ళించి, కృష్ణకు మరలిస్తే, వాటి ద్వారా సాగు అయ్యే ఉపయోగపడుతుంది. అందులో సందేహము లేదు, కనుక దానిని త్వరగా చేయాలి. పోలవరం కావాలంటే కేవలం పోలవరం బ్రతకదు. దాని గురించిపై గోదావరిపై ఇచ్చంపల్లి హైడల్ ప్రాజెక్టు, ఇతరమైనవి సైమల్ టేనియస్‌గా ప్రారంభించండి. కాకపోతే పోలవరం ముందు తీసుకొని తరువాత ఇచ్చంపల్లిని ప్రారంభించండి గోదావరి నదికి కళ్ళెం వేయాలంటే ఈ రెండూ కూడా ప్రధానమైనవి.

తెలుగు గంగకు, సర్కారుకు నీరు ఇవ్వవచ్చును. ఆ మేరకు కృష్ణా జలాలను రాయలసీమకు మళ్ళించి, తప్పకుండా వారికి న్యాయం చేయాలి. నిజమైన జలాలు ఇవ్వాలి. అంతే కాని ఓవర్‌ఫ్లో వాటర్ అని భ్రమలో పెట్టి, పనికి రాని జలాలు ఇస్తే, గిస్తే అని అనకుండా రాయలసీమకు కృష్ణా జలాలు కేటాయింపులో నుంచి 29 టి. ఎమ్. సి. అంగీకరించారు కనుక జంటిల్‌మెన్ అగ్రిమెంట్‌లో ఉంది కనుక ఆ రకంగా ప్రభుత్వ విధానం అమలు జరిగితే అనుమానాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిలో వచ్చే బలహీనతలు రాకుండా ఉంటాయి. రాయలసీమను రతనాల సీమ చేయడం అట్టే పెట్టి కనీసం ఎడారిగా మాత్రం కాకుండా రక్షించి, మంచి నీటి సౌకర్యం, వ్యవసాయానికి సౌకర్యం కల్పిస్తే సహాయం చేసిన వారం అవుతాము. కనుక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం మీద ఆర్థిక వనరుల కోసం రు. 500 కోట్లో, 600 కోట్లో లేదా సంవత్సరానికి రు. 1000 కోట్లో ఇస్తామంటే కాదు. అంతర్జాతీయ రుణాలు ఎక్కడ నుంచి ఎట్లా తీసుకోవాలి అనే సమస్యలు లేవనెత్తి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, వారి ద్వారా అంతర్జాతీయ రుణాలు సమీకరించే ప్రయత్నం చేస్తే తప్ప మన రాష్ట్రంలో మన వనరులతో సమస్య పరిష్కారం కాదు. చర్చలు కేవలం వాగ్దానాలనే మిగులుస్తాయి. తుదకు అభిప్రాయ భేదాలు వచ్చి, ప్రాంతీయ తత్వం వచ్చి రాష్ట్ర సమగ్రతకు నష్టం వస్తుంది. దేశానికి అరిష్టం కనుక జాతీయ దృక్పథంతో, జాతీయ భావంతో, సమైక్యంగా, దేశ సమైక్యతను, రాష్ట్ర సమైక్యతను కాపాడుకుంటూ ప్రపంచంలో గల అపారమైన వనరుల నుండి సమకూర్చుకొని, రాష్ట్ర అభివృద్ధికి ప్రయత్నం చేయాలని, ముఖ్యమంత్రిగారు తమ వాగ్దానాలను అమలు చేయడానికి మరీ గట్టిగా కృషి చేయాలని కోరుతున్నాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి:—అధ్యక్షా, ఇంతవరకూ మాట్లాడిన రాయలసీమ స్నేహితులు రకాల మాటలు మాట్లాడారు. వాటర్ మేనేజ్‌మెంట్ సక్రమంగా జరగడం లేదన్న మాట స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్ ఫార్మ్ అయిన తర్వాత నుంచి కూడా కొనసాగుతుంది. మూడు ప్రాంతాలు కలిసి విశాలాంధ్రగా

పారం అయింది. అయితే ఒక సంస్కృతి, భాష, సెంటిమెంట్ అన్నీ కలిసి సమగ్రంగా డెవలప్ అయి అసమానతలు లేకుండా సమానంగా అభివృద్ధి చెందగలమనే ఆశతో కలిసిపోయాము. కానీ మనకు తేలింది ఏమంటే, 32 సంవత్సరాల తరువాత వెనుకబడిన ప్రాంతాలు వెనుకబడే ఉన్నాయి. అభివృద్ధి చెందిన ప్రాంతాలు ఇంకా అభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉన్నాయి. ఇది వాస్తవం. కొందరికి అజీర్తి బాధ అయితే మరికొందరు అర్ధాకలితో చివరకు ఆకలిచావులకు గురి అవు తున్నారు. ఈ విషయం స్వయంగా ముఖ్యమంత్రిగారికి, అందరికీ బాగా తెలుసు. రాయలసీమకు గానీ, రాయలసీమలో కొన్ని శతాబ్దాల నుంచి దేశ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కానీ, ఆంధ్రప్రదేశ్ ఫార్మ్ అయిన తరువాత కానీ కానీ ... వస్తూనే ఉంది. కానీ నీటి ఎలొకేషన్ మాత్రం సరిగ్గా లేదు. ... గైడ్‌లైన్స్ ఫిక్స్ చేసుకోవాలి. నది యొక్క కాచ్‌మెంట్ ఏరియా ఏ ప్రాంతంలో ఎక్కువ ఉంటే అక్కడ మొదటి ప్రిఫరెన్స్ ఇవ్వాలి. తరువాత కరువు ప్రాంతాలకు రెండవ ప్రిఫరెన్స్, వెనుకబడిన ప్రాంతాలకు మూడవ ప్రిఫరెన్స్‌గా నీరు ఎలొకేట్ చేయాలి. ఈ రకమైన గైడ్‌లైన్స్ మీద కాకుండా వాటిని ప్రక్కకు పెట్టి, ఎక్కడ ఇన్‌ఫ్లుయెన్స్ ఉందో అక్కడా, పొలిటికల్ లాబియింగ్ ఉన్నచోట నీరు తీసుకుపోవడం జరిగింది. ఒకవైపు ఒక పంటకు రెండు తడులకు నీరు లేని ప్రాంతాలు మరొకవైపు డ్రయినేజి వాటర్ సమస్య ఎక్కువయి ఆ నీరు ఏ విధంగా వదిలించుకోవాలనే బాధ ఉంది. ఈ పరిస్థితులే ఇంకా కొనసాగాలా? అసమానతలకు తావు కల్పించి వైషమ్యాలకు విఘాతం కలగాలా? తెలంగాణాలో కొన్ని జిల్లాలలో చాలా తీవ్రమైన అనావృష్టి జిల్లాలుగా డిక్లేర్ చేశారు. రాయలసీమలో నాలుగు జిల్లాలలో, తెలంగాణాలో మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలలో తీవ్రమైన కరువుకు గత ఆరు సంవత్సరాల నుంచి గురి అవుతున్నాయి.

అయితే ఈ నీటి ఎలొకేషన్‌లో మాత్రం కృష్ణాలో ఉన్న నీటిని సరిగా ఈ మూడు ... 12—1
ప్రాంతాలకు చేయడం లేదు. రాయలసీమ సోదరులు చెప్పినట్లు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా తెలంగాణా ప్రాంతానికి కూడా నీటి విషయంలో అన్యాయం జరిగిపోయింది. ఇంతకుముందు వారు అన్నట్లు కృష్ణా, పెన్నా రిజర్వాయర్ వచ్చి ఉంటే మొత్తం రాయలసీమలో ప్రతి సెంట్, ప్రతి ఇంచ్ ఇరిగేట్ అయి ఉండేది. సస్యశ్యామలం అయేది. అన్న వర్షన్ బాగుంది. అదే విధంగా ఇంటిగ్రేటెడ్ స్టేట్ కావడం, భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావడం వల్ల తెలంగాణా ప్రాంతం కూడా ఎంతో అన్యాయానికి గురి అయింది. ఒక విధంగా భాషా ప్రయుక్త రాష్ట్రం వల్ల మేలు జరిగినా, ఇరిగేషన్ విషయంలో నీటి విషయంలో ఎంతో అన్యాయం జరిగింది. నీటి విషయంలో ఆలోచన చేస్తే ఆంధ్ర ప్రాంతం తీసుకొంటే ఎక్కడయితే కృష్ణానది పరివాహక ప్రాంతం ఉందో క్యాచ్‌మెంట్ ఏరియా ఉన్నదో అటువంటి కోస్తా జిల్లాలలో ఇరిగేటెడ్ ఏరియా 20 లక్షల వరకూ ఉన్నది. తెలంగాణాలో 65 శాతం ఉన్న కృష్ణా క్యాచ్‌మెంట్ ఏరియాలో 10 లక్షలు మాత్రం ఉంది. హార్డ్‌కోర్ రాయలసీమ క్యాచ్

స్వల్ప కాలిక చర్చ:
రాయలసీమలోని నిత్య కరువు పీడిత
ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి
నీటి సరఫరా గురించి.

మెంట్ ఏరియా తక్కువ ఉన్నా 4 లక్షల పైచిలుకుమాత్రం ఉంది. ఎంత డిస్పారిటీ ఉన్నదో ఆలోచించాలి. ధవళేశ్వరం ఆనకట్ట గురించి మాట్లాడాలు. మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. గత సంవత్సరం బడ్జెటు కేటాయింపులు జరిగాయి. 10 శాతం తక్కువ చేయడం జరిగింది. ప్రతి ప్రాజెక్టులో కూడా 10 శాతం కట్‌చేశారు తగ్గించడం కూడా జరిగింది. కానీ ధవళేశ్వరం కానీ మిగతా దానిలో గానీ తగ్గించకుండా ఇంకా పెంచారు. రివైజ్డ్ ఎస్టిమేట్‌లో ఇంకా ఎక్కువ కనబడుతోంది. రాయలసీమ ప్రాంతం, తెలంగాణా ప్రాంతం రివైజ్డు ఎస్టిమేట్ తగ్గిపోయింది. అంటే 10 శాతం తగ్గించే బదులు అక్కడ పెంచి ఇక్కడ మాత్రం తగ్గించడం జరిగింది. ఈ వివక్షత ఎందుకు ? అదే విధంగా వెనుకబడిన ప్రాంతాలకు, కరువు ప్రాంతాలకు ఉన్న ఈ సమస్య భవిష్యత్తులో జరగకుండా చూడాలి. ఇంతకుముందు బోర్డులుండేవి. తెలంగాణా డెవలప్‌మెంట్ బోర్డు, రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు, ఆంధ్ర డెవలప్‌మెంట్ బోర్డు ఈ విధంగా బోర్డులుండేవి. ఇప్పుడు ఆఫ్‌షోర్ డెవలప్‌మెంట్ బోర్డు అవి ఒకటే వచ్చింది. కాబట్టి ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయించడానికి, భవిష్యత్తులో అసమానతలు జరగకుండా చూడటానికి ఒక బోర్డు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. ఈ బోర్డు ఏర్పాటు చేసి తద్వారా ఇటువంటి అసమానతలు జరగకుండా ఏర్పాటు చేసి సక్రమంగా జరిగేలా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఎంతయినా ఉంది.

మేజర్ ప్రాజెక్టు విషయంలో చూస్తే కర్ణాటక, మహారాష్ట్రలో వారికి ఎంతో ప్రాధాన్యతనిస్తున్నారు. అంటే చిన్న చిన్న వాగుల మీద కూడా ఆనకట్టలు కట్టుకొని, పిక్‌అప్ చేసుకొని 50, 100, 150 ఎకరాలను కూడా సాగుబడి చేసుకొంటున్నారు. మనం బిగ్‌వే పోకుండా చిన్న చిన్న వాగులు మనకు ఎన్నో వున్నాయి. తెలంగాణా ప్రాంతంగాని, రాయలసీమ ప్రాంతంలో గాని ఎన్నో చిన్న వాగులున్నాయి. వాటన్నిటి మీద వాగులు కట్టుకొని 100 ఎకరాలకు అయినా సాగుబడి చేయడానికి ప్రయత్నం చేయాలి. ఆ విధంగా చేస్తే ఎంతో అభివృద్ధి చెందుతుంది. సమగ్ర ఆలోచన చేయవలసిందిగా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రాంతీయ అసమానతలకు ప్రాంతీయ విద్వేషాలకు తావు లేకుండా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. [illegible] క్వశ్చన్ టు మై ఆర్. డి. ఎస్. ఇప్పుడు ఇందులో ఆర్. డి. ఎస్. [illegible] చెప్పడం జరిగింది. ఆర్. డి. ఎస్. కెనాల్ ద్వారా కర్నూలు [illegible] నీటి సరఫరా జరుగుతోంది. ఒక ఆరు గ్రామాలకు నీటి సరఫరా [illegible] కూడా ఎప్పుడయినా మంత్రిగారు ఇంజనీర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి [illegible] చేసి వాటికి పంపించడం జరుగుతోంది. 87 వేల ఎకరాలు కమాండ్ ఏరియా తీసుకురావలసింది 50 వేల దగ్గర ఆగిపోయింది. కనుక ఇటువంటి చోట్ల [illegible] డెవలప్‌మెంట్ లేకపోయిందో, కమాండ్ ఏరియా తగ్గిపోయింది. [illegible] లిఫ్ట్ ఇరిగేషన్ చేయండి. ఇప్పుడు సుంకేశుల బ్యారేజి [illegible] రైట్. కెనాల్ కడుతున్నారు. అదే విధంగా లెఫ్ట్ కెనాల్ తీసి ఈ ప్రాంతాన్ని ఎందుకు అభివృద్ధి చేయరు ? లిఫ్ట్ ఇరిగేషన్‌కు గాని, లెఫ్ట్ కెనాల్‌కు గాని

శ్రద్ధ వహిస్తే, వెనుకబడ్డ ప్రాంతాలను ముందుకు తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ నాగుని నరసింహా రెడ్డి:— అధ్యక్షా, రాయలసీమకు నీటి సమస్య గురించి అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమే. దానిలో డిస్ప్యూట్ లేదు. ఇన్ని సంవత్సరాల నుంచి అన్ని వనరులు పెట్టుకొని ఈ సమస్యను పరిష్కారం చేయలేకపోవడం గత ప్రభుత్వంలో ఉంది ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం వనరులకు ఇబ్బంది ఉన్నప్పుడు చేయలేకపోవడం విషయం వాస్తవం కూడా. ఆ మాట నేనంటే మీరు మిత్ర పక్షం కాబట్టి అలా అంటారని అంటారు కానీ ఇప్పుడు ఫైనాన్షియల్‌గా క్రైసిస్ వున్నది. మనకు అన్ని వనరులు ఇప్పుడు చేకూర్చుకొనే పరిస్థితి లేదు. మరి ఇప్పుడే అది కావాలని చెప్పే తీవ్రత కూడా ఎక్కువ అవుతుంది. ఆ సోదరులు అడగడంలో తప్పు లేదు. ఏ ప్రాంతంలో సమస్య వచ్చినా — తెలంగాణా ప్రాంతం చాలా వెనుకబడ్డ తనం ఉంది. ఎన్నో సమస్యలున్నాయి. ఇప్పుడు మాట్లాడితే ఏర్పాటు తనం వస్తుందన్న భీతిలో మేమందరం కూడా సర్దుబాటు చేసుకొని ఉంటున్నాము. నిజంగా సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌గా ఉండడం వల్లనే మన అందరికి సుఖం ఉందని — తెలంగాణా, ఆంధ్ర ప్రత్యేక ఉద్యమాల తరువాత ప్రజలు అర్థం చేసుకొన్నారు. చాలా నష్టపోయారు. ప్రత్యేక ఆంధ్ర, ప్రత్యేక తెలంగాణాలో చాలా మంది ప్రాణాలు, ఆస్తులు పోయాయి ఎన్నో నష్టాలకు గురయ్యారు. ఇప్పుడు కూడా ఆ ప్రాంతీయ విభేదాలు రాకుండా కోస్టల్ డిస్ట్రిక్ట్స్‌లో కూడా వెనుకబడ్డ ప్రాంతాలున్నాయి. గుంటూరు జిల్లా అప్పర్ హేండ్స్ ప్రాంతాలను కూడా తీసుకోవాలి. ఇక్కడ తెలంగాణా, రాయలసీమ వెనుకబడ్డ ప్రాంతాలను తీసుకొని అక్కడ ఉన్నటువంటి శాసన సభ్యుల ద్వారా ముఖ్య మంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగారు ప్రతిపక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఈ డిఫరెన్స్ దూరం చేసేదానికి, నీటిని అభివృద్ధి చేయడానికి, ప్రత్యేక మయిన కేటాయింపులు సాధ్యం అవుతుందా అన్నదానికి చర్చ చేసి పరిష్కారం చేసుకుంటే బాగుంటుం దని మేము మాపార్టీ తరఫున అభిప్రాయపడుతున్నాము. నిజంగా రాయలసీమ ప్రాంతానికి వెళితే చాలా గందరగోళ పరిస్థితి అక్కడ వుంది నీటిసమస్య చాలా తీవ్రంగాఉంది. రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రాయలసీమ ప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికి సేమ్ పోలిక ఉంది. ఆ ప్రాంతం పోయి చూస్తే రాళ్ళ రప్పలూ ఉన్నాయి. ఇక్కడ కొన్ని కొన్ని వస్తువున్నాయి ఏది ఏమయినప్పటికి ఈ సమయంలో వెనుకబడ్డ ప్రాంతాల సమస్య గురించి పరిష్కారం చెయ్యవలసిన అవసరం ఉంది. ఒక పద్ధతిలో ఆలోచించితే తప్ప ఇక్కడ రాయలసీమకు గాని, అక్కడ తెలంగాణా ప్రాంతానికి గాని ప్రాంతీయ విభేదాలు లేవు — శాసన సభ్యులు ఘర్షణ పడి మేము ధర్నా చేస్తాము అంటే మీరు ఈ రోజు చేస్తారు. రేపు మేము చేస్తాము. ఎల్లుండి కోస్తా వెనుకబడ్డ ప్రాంతాల వారు చేస్తారు. రోజుకు ఒకళ్ళు ఇలా ధర్నా చేస్తారు. పవిత్రమయిన శాసనసభను మనం అపవిత్రం చేయకుండా వీలయినంత వరకూ చర్చల ద్వారా సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేసుకోవాలి. మేము మొదటి నుంచి ముఖ్యమంత్రిగారికి చెబుతూ

వచ్చాను. అవసరం అయితే వాటర్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులు శాంక్షన్ చేయడంలో చాలా వివక్షత చూపిస్తోంది పక్షపాతం చూపిస్తుంది, కాబట్టి కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాటం చేయమనిచెప్పి కోరాను. ఇప్పటికయినా సమయం దాటిపోలేదు. అన్ని పక్షాలు మీ వెంట ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వానికి ప్రొటెస్ట్‌గా అవసరమయితే రాష్ట్రంలో ఒకనాడు బంద్ చేద్దాం. పోరాటం చేద్దాం. ఊరేగింపులు చేద్దాం, మీరు నాయకత్వం వహించండి. ప్రైం మినిస్టరుగారిని నిలదీసి అడుగుదాం. గత 30 సంవత్సరాల నుంచి ఈ ఆంధ్ర రాష్ట్రానికి కాంగ్రెసు పరిపాలించినప్పటికి కూడా రాజకీయంగా అన్యాయం చేసుకొంటూ వచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలు మద్రాసు, మహారాష్ట్ర, కర్నాటకలో అక్కడున్న పొలిటికల్ నాయకులు చాలా సాధించుకొన్నారు. కేంద్రప్రభుత్వం మీద వత్తిడి చేసి. ఇందులో మన రాష్ట్రం వెనుకబడి ఉంది కనుక ఇప్పుడు ఆ క్రెడిట్ మీరు తీసుకోండి. కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి చేయండి. ప్రతిపక్షాలన్నీ సహకరిస్తాయి. వెనుకబడ్డ ప్రాంతాలన్నిటిని సమైక్యం చేసి, ఆ ప్రాంతాలన్నిటిని అభివృద్ధి చేసే, కృషి జరగాలంటే కోస్తా, రాయలసీమ, తెలంగాణా విడదీసి ఈ యొక్క వనరులు సాధ్యం చేసుకొనే పరిస్థితి లేదు కాబట్టి క్షుణ్ణంగా, సీరియస్‌గా ఆలోచించండి. అవసరం అయితే అఖిల పక్షసమావేశం ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగారు ఏర్పాటు చేసి ఇందులో రాయలసీమ తెలంగాణాకు సంబంధించిన సోదర ఎం. ఎల్. ఏ. లను స్పెషల్‌గా సమావేశానికి పిలిచి ఈ విషయాల మీద క్షుణ్ణంగా చర్చించుకొని ఏదయినా పరిష్కార మార్గం ఆలోచిస్తే బాగుంటుందని మా పార్టీ అభిప్రాయ పడుతోందని మనవి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

మ. 12-20 శ్రీ ఎం. ఓంకార్:— అధ్యక్షా, వాస్తవ విషయాలు కొన్ని, అందులోను మా బాధలు చెప్పుకోవడానికి అవకాశం యివ్వాలి.

మిస్టర్ స్పీకర్:— మీ బాధలు చెప్పుకోవడానికి యిది సమయం కాదు. వేల్యుబుల్ సజెషన్స్ ఏమయినావుంటే యివ్వండి.

శ్రీ యం. ఓంకార్:— అధ్యక్షా, నా స్వంతవిషయం ఏమీ కాదు. ఇప్పుడు ప్రధానమయినటువంటి విషయం, రాయలసీమ ఎంతో వెనుకబడి వుంది. అనంతపురం లాంటి జిల్లాలు ఎడారిగా మారిపోయే ప్రమాదం వుంది. తరచుగా కరువులకు రాయలసీమ ప్రాంతం సిరి అవుతూ వున్నది. అన్నదాంట్లో ఎవరికి ఏమి భేదాభిప్రాయం లేదు వుండకూడదు. అదే విధంగా హైదరాబాదు రాజధానిగా వున్నటువంటి ఈ ప్రదేశం నుండి బస్సు ఎక్కి కర్నూల్ పోయినా, విజయవాడ రోడ్డులో పోయినా, వరంగల్ రోడ్డుకు వెళ్లినా, కరీంనగర్ రోడ్డుకు వెళ్లినా, లేదా బొంబాయి రోడ్డుకు వెళ్లినా గోదావరి, కృష్ణ నీరు ప్రవహించే కొద్ది ప్రాంతాలలో తప్ప మిగతా ప్రాంతాలలో రాయలసీమ స్థితికి తక్కువ కాని దుస్థితి వున్నది. ఇది ఆంధ్రప్రదేశ్. 1945లో ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అనే బేదం వుంచకుండా తెలుగుజాతి అంతా ఒకటిగా వుండాలని, ఆ విధంగా ఉద్యమాలు నిర్మించిన వారిలో ఒక

చిన్న వ్యక్తిగా నేను కూడా వున్నాను. ఈనాడు మిత్రులు కాంగ్రెస్ పక్షం నుండి మాట్లాడారు. వారు మాట్లాడిన మాటకు మేము మాట్లాడిన మాటలకన్నా ఎక్కువ విలువ ఉంది. కేంద్రంలో వారు పరిపాలనసాగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతి పక్షంగా వున్నారు. రేపు ఏదయినా బల బలాలు తారుమారు అయితే యిక్కడి వారు అక్కడ, అక్కడి వారు యిక్కడ అయ్యే పొజిషన్‌లో వున్నవారు కనుక, వీరి మాటలకు సహజంగా చాలా విలువ వుంటుంది. అటువంటి పరిస్థితిలో మిత్రులు రాజశేఖర రెడ్డి గారు, మైసూరారెడ్డి గారు వారి బాధను వ్యక్తం చేశారు. అంతవరకు ఎవరికి ఏమీ అభ్యంతరం లేదు. కానీ నర్మగర్భంగా, ఎవరికి అర్థం కాని రీతిలో ఒక టైమ్ బాంబును మాత్రం బైట వదలిపెట్టారు. చాలా ప్రమాదకరం అయినటువంటిది. మా రాయలసీమ వారం అవసరమైతే వేరు అయిపోతాం. విశాలాంధ్రను ముక్కలు చేస్తాము అనేటటువంటి ప్రమాదమైన ధ్వని కూడా అందులో వున్నదో విషయం చెప్పడానికి బాధపడుతున్నాను. అయితే ఈ సందర్భంలో యింకొక విషయం గుర్తు చేయవలసి వస్తుంది. విశాలాంధ్ర ఏర్పాటు కాకముందు విశాలాంధ్ర వద్దని వ్యతిరేకించిన వారు కాంగ్రెస్‌లో ఒక సెక్షన్‌వారే. ఆంధ్ర ఏర్పడిన తరువాత ప్రత్యేక తెలంగాణా కావాలన్న వారూ ప్రత్యేక ఆంధ్ర కావాలన్న వారూ వీరే. ఆ విధంగా తెలుగుజాతి సమైక్యతకు చిచ్చు పెట్టిన ఘనత, చరిత్ర కాంగ్రెస్‌కే వుంది. మరొకసారి ఆ పని చేయకండి. కేంద్రంలో వున్న నాయకులు రోజూ జాతిసమైక్యతను గురించి చెబుతున్నారు. ఇక్కడ మీరు చేస్తున్న పని ఏమిటి? ఎటుపోతున్నదో ఆలోచించుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమకు నీటి వనరుల విషయానికి వస్తే.....

డాక్టర్ యం. వి. మైసూరారెడ్డి:— అధ్యక్షా, రాయలసీమకు నీరే వద్దనా ఈయన చెప్పేది. అధ్యక్షా, మేము శాక్రిఫైస్ చేశాము. విశాలాంధ్ర కోసం శాక్రిఫైస్ చేశామని చెప్పాము. వారు ఏమి మాట్లాడుతున్నారో మాకు అర్థం కావడం లేదు.

మిస్టర్ స్పీకర్:— మీరు మాట్లాడినప్పుడు వారు సైలెంట్‌గా విన్నారు. మీరూ వినండి. కొంత పేషన్స్ వుండడం చాలా అవసరం.

శ్రీ యం. ఓంకార్ — అధ్యక్షా, ఇప్పుడు ప్రధాన సమస్య ఏమిటంటే. వెనుకబడ్డ, ప్రాంతాలకు నీరు యిచ్చే సమస్య. శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు గారు ఒక విషయం చెప్పారు. 1981 లో ఒప్పందం జరుగనట్లు వారు చెప్పారు. ఆ సమావేశంలో నేను కూడా వున్నాను. ఆ రోజున కేవలం రాయలసీమ ఒకటే కాదు. తెలంగాణా విషయం కూడా చర్చకు వచ్చింది. సంజీవరెడ్డి అనే రాయలసీమకు సంబంధించిన వ్యక్తి హంగర్ స్ట్రైక్ చేస్తున్న సందర్భంలో జరిగింది. గోదావరి నీరు కృష్ణకు తరలించడం దాని మీద ఆధారపడి 29 టి. యం. సి. నీరు రాయలసీమకు యిచ్చే ఒప్పందం జరిగిన మాట వాస్తవం. ఆ ఎలొకేటెడ్ వాటర్ అనేది గోదావరి నీటిని కృష్ణకు మరల్చే దానిమీద ఆధారపడి వుంది. ఇక్కడ మొట్టమొదటి విషయం ఏమిటంటే, నది జలాల

వివాదం మరియు 1954–55 కు పూర్వం నుండి వస్తూవున్న వివాదం. అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాన్ని పరిష్కరించడానికి కృష్ణ, గోదావరి నీటికోసం 1969 ఏప్రిల్ 10 వ తారీకునాడు బచావత్ కమీషను ఏర్పాటు చేశారు. 10 సంవత్సరాలకు పైగా ఆండ్ నవ జరిగింది ఇన్ని ఏళ్లు పట్టిన కమీషన్ ఏది లేదు. కమీషన్ వేసిన తరువాత 1976 లో అవార్డు వచ్చింది రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాన్ని పరిష్కరించడానికి ఇన్ని సంవత్సరాలు పట్టాయి? క్రిందికి వెడితే మీదకు, మీదకు వెడితే క్రిందకు, కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి పెట్టి కేంద్ర ప్రభుత్వం ఆనాడు కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వాలు వున్నప్పుడు కూడా ఆ విధంగా రాష్ట్రాల మధ్య తంపులు, తగాదాలు పెట్టి నానా రకాలుగా అభాసుపాలు చేశారు. ఐపోయింది. ఈ రోజు పరిస్థితి ఏమిటంటే ఉన్న ప్రాజెక్టులను కట్టుకోవడానికి టెక్నికల్ శాంక్షన్ విషయంలో అనేక రకాల యిబ్బందులు కలిగిస్తున్నారు. ఒక విషయం మనవి చేస్తాను. బచావత్ కమీషన్ రిపోర్టులో చూస్తే చాలా ఘోరంగా నీరు వుండగా, ప్రాజెక్టులను కట్టుకోవడానికి వీలు లేదనే నిబంధన పెడతారా మన ఇంజనీర్స్ మీరు మహారాష్ట్ర, కర్ణాటకకు యివ్వవలసిన నీరు పోను, మాకు 2,800 టియంసి నీరు దొరుకుతుంది. కనుక యివ్వండని అంటే, అట్లా కాకుండా 800 టియంసి చేశారు. ఆ తరువాత రీజనరేషన్ 11 టియంసి గోదావరి నీరు అన్ని కలిపి 856 టియంసి వరకు చేశారు. ఆ తరువాత వాదన ప్రకారం, వరద నీటిని వాడుకోండని అన్నారు ఈ విషయంలో ఒక ప్రత్యేక రహస్య సమావేశాన్ని స్పీకర్ గారి సమక్షంలో ఏర్పాటు చేశారు. ఉన్న సంగతి, రాష్ట్ర పరిస్థితిని చెప్పండని ఇంజనీర్స్‌ను మీరు అడిగారు. వారు ఉన్న విషయం చెప్పారు. అయినా సరే, ఎట్లా చూసినా ప్రతి సంవత్సరం 300 టిఎంసి ఘనపుటడుగుల నీరు సముద్రంలో కలిసిపోతున్నది అదనపు నీరు చాలా విలువైనది, అని వారు మనకు చెప్పారు. కామ్రేడ్ రాజేశ్వరరావు గారు చెప్పినట్లుగా అందులో సీటు వచ్చిన తరువాత ఎస్యూర్డ్ నీరు ఎంత, అన్‌ఎస్యూర్డ్ నీరు ఎంత అనేది వ్రాసి వుండాలి పోర్టు వున్న తరువాత, నీరు ఎక్కడ అవసరం అంటే అక్కడ వాడుకుంటాము. దురదృష్టం ఏమిటంటే రహస్య మీటింగ్‌లో వారు చెప్పిన విషయాలు రహస్యంగా వుంచకుండా బైట పెట్టాము. రహస్య మీటింగ్‌కు పిలిచినప్పుడు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ముందు మన యింజనీర్స్ మాట్లాడిన విషయాలు, బచావత్ కమీషన్ ముందు మన ఇంజనీర్స్ మాట్లాడిన విషయాలు ఎవరైనా చెబుతారా? ఏది ఏమైనప్పటికి బాధాకరం అయిన విషయం ఏమిటంటే, దీనికంతటికి మొత్తం తొంబదిశాతం పాళ్లు కాంగ్రెస్ వారే బాధ్యులు, ఆనాడు నెహ్రూ గారు అన్నట్లుగా ఇది మనకు బ్రిటిష్‌పాలన నుండి అవశేషంగా వచ్చింది. కాంగ్రెస్ వారు పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల ప్రయోజనాలు తప్ప వారికి రాష్ట్రం, దేశం, వెనుకబడిన ప్రాంతాలను సమాన స్థాయికి తీసుకురావడం, ప్రజల సంక్షేమం అనేది వారి బుర్రలోనే లేదు. అందువల్లనే ఈనాడు ప్రాంతీయ అసమానతలు కొనసాగుతున్నాయి. వెనుకబడిన ప్రాంతాలు వెనుకబడే వుంటున్నాయని చెప్పడానికి విచారిస్తున్నాను.

మ. 12-30

ఇలాంటి పరిస్థితులలో ఇప్పుడే తాడో పేడో తేల్చాలని అంటున్నారు. మొన్ననే ఇరిగేషన్ డిమాండుపై చర్చలు జరుపుకున్నాము. మా పార్టీ తరుపున దాపరికం లేకుండా కొన్ని విషయాలు చెప్పాము. మన రాష్ట్రంలోని భారీ ప్రాజెక్టులకు గాని, మధ్య తరహా, చిన్న తరహా ప్రాజెక్టులకు గాని అండర్ గ్రౌండ్ వాటర్‌కు, కాల్వలకు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లకు, థర్మల్, హైడ్రో ప్రాజెక్టులకు 20 వేల కోట్లు ఖర్చు అవుతుంది. ఈ 20 వేల కోట్లు ఒక్కసారి తేలేము. సంవత్సరానికి వేయి కోట్లు ఖర్చు పెడితే 20 సంవత్సరాలలో పూర్తి అవుతాయి. కేంద్రం మనకు అంత డబ్బు ఇచ్చే పరిస్థితిలో లేదు. ఇతర దేశాలనుండి వచ్చే పరిస్థితి లేదు. ఈ రాష్ట్రంలోని ప్రజలపై ప్రకృతి విపత్తు పన్ను వేస్తే దానివల్ల ఏడాదికి వేయి కోట్లు వసూలు చేస్తే 20 సంవత్సరాలలో మనం అన్నిటిని పూర్తి చేసుకోవచ్చునని మేము చెప్పాము. మనకు నీరు పుష్కలంగా వుంది, భూమి వుంది, కష్టపడటానికి ప్రజలు వున్నారు కాని డబ్బు లేక పనులు చేయలేకపోతున్నాము. ఇటువంటి పరిస్థితి నిమిషాలమీద పరిష్కారం కావాలంటే కాదు. తాడో పేడో ఈ రోజే తేలాలంటే తేలదు. ఈ బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల రెండింటిపై వుంది. ఈ రెండు ప్రభుత్వాలూ ఈ ప్రాంతల అభివృద్ధికి పూనుకోవలసివుంది. ఈ రోజు కర్ణాటక ప్రభుత్వం 700 టి. ఎమ్. సి. వాటర్‌లో 450 టి. ఎమ్. సి. కంటే ఎక్కువ వాడుకుంటున్న సమాచారం ఏమీ లేదు. మూడింట ఒక వంతు కంటే ఎక్కువ వాడుకొనే స్థితిలో వారు లేరు. వారికంటే మన పరిస్థితే మెరుగ్గా వుంది. తుంగభద్ర నది మీద అనధికారికంగా మీడియమ్ ప్రాజెక్టులు కట్టుకొని లిఫ్ట్ ఇరిగేషన్ చేస్తున్నారు. దానిని నేను బలపర్చడం లేదు. కాని మనకు నీరు పుష్కలంగా వుంది. వున్న నీటిని వాడుకోటానికి అదనంగా ప్రాజెక్టులు కట్టడానికి ప్రయత్నించండి నీరు వుంది, అవకాశాలు వున్నాయి, డబ్బు ఎక్కడ్నుంచి తీసుకు వస్తారో ఆ వివరాలు స్పష్టంగా మాకు తెల్పండి. నేను అన్ని ప్రాంతాల ప్రజలకు, ఎమ్. ఎల్. ఏ లకు విజ్ఞప్తి చేస్తున్నాను. రాయలసీమ, తెలంగాణా, ఆంధ్ర, సర్కార్ అనే భావంతో మాట్లాడితే అది రాష్ట్ర విచ్ఛిత్తికి దారితీస్తుంది కనుక అటువంటి మాటలు తీసుకురాకండి. కేంద్రంలో అధికారంలో కాంగ్రెస్ వుంటే ఇక్కడ అది ప్రతిపక్షంగా వుంది. పంతాలకు, పట్టింపులకు, పోకుండా అవసరమైతే ఒక ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి దీనికొక సొల్యూషన్ కనుక్కోవడం అవసరమని తెలియచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

Sri Mohd Vizarat Rasool Khan (Asifnagar) —Mr Speaker, Sir, after a long, long time, the Chief Minister has agreed to sort out the water problem of Hyderabad city by getting the water from Krishna He has even said that the first phase, at a cost of Rs 200 crores would be taken up during this year We were happy on that day at least the Chief Minister has agreed, but we have got some doubt as to whether it will be implemented or not. The suggestions of Rayalaseema people should be noted because they are really facing the problem and it is the duty of the State Government to consider them Number of districts in the Telangana region also are very badly effected by drought. I request the Hon. Chief Minister to consider all these aspects and to implement whatever he has said taking care of

Rayalaseema. The people of Hyderabad will be happy if the State Government takes some decision, whether it is from Krishna or Godavari The Chief Minister wanted to get it from Krishna, but the Rayalaseema people are saying that there is not enough water in Krishna The Government should consider all these aspects, take a decision which they think would be better, whether it is from Krishna or Godavari, and implement it

శ్రీ ఎమ్. బాగారెడ్డి:— అధ్యక్షా, నేను ఈ సమస్యపై డిటెయిల్డ్‌గా చెప్పే అవసరం లేదు. ఇంతకుముందు మాట్లాడిన గౌరవసభ్యులు చాలా డిటెయిల్డ్‌గా మాట్లాడారు, నేను కొన్ని సూచనలు మాత్రం చేయదలచుకున్నాను. మన సమాజంలో హరిజన, గిరిజనులు, వీకర్ సెక్షన్స్‌వారు వున్నారు. కొన్ని హిస్టారికల్ రీజన్స్ వల్ల వారు విద్యా విషయంలోగాని, సాంఘికంగా కాని, ఆర్థికంగా కాని చాలా వెనుకబడి వున్నారు, రాష్ట్రప్రభుత్వాలు కాని కేంద్ర ప్రభుత్వం కాని వారిని పైకి తీసుకురావడానికి ఎన్నో ఏర్పాట్లు చేస్తున్నది. ఫైనాన్షియల్ అసిస్టెన్స్ మాత్రమే కాకుండా పదవులలో ఉద్యోగాలలో, విద్యలో రిజర్వేషన్స్ కల్పించి వారిని ప్రోత్సహిస్తున్నది. అదే విధంగా కొన్ని ప్రాంతాలు కూడా హిస్టారికల్ రీజన్స్ వల్ల వెనుకబడివున్నాయి. ముఖ్యంగా మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం. వ్యవసాయానికి నీరు కావాలి. కానీ నీరు లేనందు వల్లనే కొన్ని ప్రాంతాలు డ్రాట్‌ప్రోన్ ఏరియాలుగా డిక్లేర్ చేయబడ్డాయి. అటువంటి చోట్ల కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించవలసిన అవసరం వుంది. మన పెద్దలను మనం దూషించవలసిన అవసరం లేదు. వారికి మనం ఋణపడి వున్నాము. మన మొట్టమొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుగారు కాని, సంజీవరెడ్డి గారు గాని, బ్రహ్మానందరెడ్డిగారు గాని వంశధార, నాగార్జునసాగర్, శ్రీశైలం, పోచంపాడు వంటి ప్రాజెక్టులు కట్టించారు. ఇది ఎవరం మర్చిపోకూడదు. ప్రభుత్వాలు శాశ్వతాలు కావు, గతంలో వారు ఏమీ చేయలేదని అంటే మన తరువాత వచ్చేవారు కూడా మమ్మల్ని అదే మాట అంటారేమోనని ఆలోచించుకోవాలి. వ్యవసాయం అంటే
మ. 12-40 కేవలం వర్షాల మీదనే ఆధారపడిన ప్రాంతాలు మన రాష్ట్రంలో ఎన్నో వున్నాయి. రాంభూపాల్‌చౌదరిగారు వివరంగా చెప్పారు. ముఖ్యంగా రాయలసీమలో, అనంతపురం జిల్లాలో గాని మిగతా జిల్లాలలో గాని, మహబూబ్‌నగరం, రంగారెడ్డి, మెదక్ జిల్లాలలో గాని రామ్‌భూపాల్‌చౌదరి గారు చెప్పినట్లుగా, కొన్ని జిల్లాలలో వర్షపాతం వున్నందు వల్ల ఖరీఫ్ పంటలు పండించుకునే పరిస్థితి వుంది. కొన్ని ప్రాంతాలలో రెండు మూడు సంవత్సరాల నుండి వరుసగా డ్రాట్ రావడం జరుగుతున్నది. అయితే, పాత ప్రభుత్వాలు ఏమీ చేయలేదు అని ఎవరైనా అంటే, ఈనాడు వ్యవసాయ శాఖకు గాని ఇరిగేషన్‌శాఖకుగాని ఫైనాన్స్ శాఖకుగాని మంత్రులుగా వున్నవారు, మా అదృష్టం అనుకోండి, తెలుగు దేశము పార్టీ వచ్చినపుడు—వారు కూడ—కాంగ్రెస్‌లో వున్న వారే. ఏమైనా తిడితే అందులో సగము వారు పంచుకోవలసి వుంటుంది. అందుకని వీరు, వారు అని మనము నిందించుకోవడం కాదు. మనకు కావలసింది ఏమిటి? రాయలసీమకు ఎస్యూర్డ్ వాటరు సప్లయి కావాలని కోరుకుంటున్నారు. అది న్యాయమైనటువంటి కోరిక, ఫ్లడ్స్ వచ్చినపుడు మూడు

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి.

నాలుగు ఏండ్లకు ఒకసారి యిస్తాము, ఫ్లెడ్స్ రానపుడు నీరు లేదంటే, హైలెవల్ కెనాల్స్ త్రవ్వి ఖర్చు పెట్టిన యిన్వెస్ట్‌మెంట్ వేస్ట్ అవుతుంది. చాలా ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేయడం, వాగ్దానాలు చేయడం సమంజసమా? ఎట్లా వాడుకోవాలో విషయం చూస్తే యిరిగేషను మీద ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది, ఇరిగేషనుకు టాప్ ప్రయారిటీ యివ్వవలసిన అవసరం వుంది. ఇక్కడ పర్‌ఫార్మెన్స్ బడ్జెటు చూస్తే రు 512 కోట్లు యిరిగేషను కొరకు పెడితే, దానిలో సగ కూడ ఖర్చు పెట్టకపోతే నిజంగా యిరిగేషనుకు టాప్ ప్రయారిటీ యిస్తున్నామా అని పిస్తుంది. అసలు ఎకనమిక్‌గా వాటరును ఎట్లా వాడుకోవాలనేది ముఖ్యం. ఎవైలబల్ రిసోర్స్—గోదావరి నుండి కృష్ణ నుండి నీరు తీసుకురావడం, వున్న నీరుమ ఎకనమిక్‌గా బ్యాక్‌వర్డ్, డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియాలకు ప్రయారిటీ యిచ్చి ఏ విధంగా యుటిలైజేషను చేసుకోవాలనేది ముఖ్యమైనటువంటి సమస్య, ప్రభుత్వ దృష్టికి ఒక విషయం తెస్తున్నాము. మిత్రులు ఓంకారు గారు మాట్లాడుతూ కర్నాటక వారు 400 టి యం సి మాత్రము వాడుకొంటున్నారు అని చెప్పారు. 400 కాదు, 700 వాడుకున్న మనకు అభ్యంతరం లేదు, కాని వారు ఏ విధంగా వాడుతున్నారనే విషయం మాత్రం ప్లానింగు కమీషనుకు గాని, వాటర్ పవర్ కమీషనుకు గాని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు గాని యిన్ఫర్మేషను లేనందువల్ల ఎకౌంట్‌లోకి రాకుండా వాడుతున్నారు. దాని వల్ల మనకు నష్టం జరుగుతుందని మనవి చేస్తున్నాను. రాజేశ్వర రావు గారు చెప్పారు. యిచ్చంపల్లి ప్రాజెక్టు కట్టి గోదావరి నుండి (పోలవరం నుండి) డైవర్ట్ చేయాలి అని, ముఖ్యమైన విషయం—యిది డిలే చేయకుండా తొందరగా చేయాలి. కేంద్ర ప్రభుత్వం మీదికి యుద్ధానికి పోవాలన్నా అభ్యంతరం లేదు. కాని కేంద్రప్రభుత్వము మన ముఖ్యమంత్రిగారిని కర్నాటక, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో సమావేశానికి పిలిస్తే వెళ్లకపోతే ఎట్లా? ముద్దాయి చుస్తే, గవాయి సుస్త్ అయిపోతుంది. ఒక్క మాట చెబుతు న్నాను. ఈ రాష్ట్రాభివృద్ధి విషయంలో కాంగ్రెస్ పార్టీకి తక్కువ కోరిక వుందనుకుంటే పొరపాటు అని మనవి చేస్తున్నాను. ఏమైనా సమస్యలు వుంటే అందరము కలిసికట్టుగా పరిష్కారము చేసుకుందామని ముఖ్యమంత్రిగారు యీ సభలో అనేక సార్లు చెప్పడం జరిగింది. మీరు, మేము రిప్రజెంటుచేద్దాము. సమస్యలు వుంటే తీర్చుకుందాము. ఎందుకు ఆగి వున్నవని నేను ప్లానింగు కమీషను మెంబర్సును గవర్నమెంటు ఆఫ్ యిండియాను ఎన్నోసార్లు నేను అక్కడికి పోయినప్పుడు యీ ప్రాజెక్టుల విషయములో అడిగితే వావద్ద రిపోర్ట్సు వున్నవి—రాష్ట్రప్రభుత్వం నుండి యిది రాలేదు, అది రాలేదు అని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అపోజిషను పార్టీన్ వారిని పిలిచి యీ సమస్య యిట్లా వుంది అని తెలిపివుంటే అక్కడకూడ పోయి ప్రయత్నం చేయడానికి వీలుం టుంది. ముఖ్యమైనటువంటి విషయం— ఈ వాడు ఏ విధంగా అయితే ఎస్. సి. ఎస్. టి లకు ప్రిఫరెన్సు యిచ్చి ఎన్నో అవకాశాలు కలుగజేసి వారిని సమాజములో వున్నటువంటి వేరే వర్గాల వారితోపాటుగా పైకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామో, అదేవిధంగా యీ వెనుకబడిన ప్రాంతాలకు నీటికి నోచుకోనటువంటి ప్రాంతాలకు, బ్యాక్‌వర్డ్ డ్రాట్ ప్రోన్ ఏరియాస్‌కు ప్రయారిటీ యివ్వాలని అందుకుగాను యిరిగేషనుకు ఎక్కువ ఎలోకేషన్స్ యివ్వాలని కోరుతున్నాను. అసలు ఎలాట్ చేసింది ఎందుకు ఖర్చు పెట్టడం

లేదు? పెండింగ్ అయిన ప్రాజెక్టులు లేవా? ఎన్నో ప్రాజెక్టులు వున్నవి. ఎందుకు ఖర్చు పెట్టడం లేదు? శాంక్షను అయిన టెండర్లు కాల్ ఫర్ చేసినవి డబ్బు లేదు గాబట్టి ఆపండి అని చెప్పిన ఉదంతాలు వున్నవి. అటువంటి విషయం వచ్చినప్పుడు రాష్ట్రములో వెనుకబడిన ప్రాంతాలకు యీ లిమిటెడ్ సోర్సెస్ నుండి అయినా ప్రయారిటి యివ్వాలి, వాటికి ప్రయారిటీ ఫిక్స్ చేయాలని మనవి చేస్తున్నాను.

భారీతరహా, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కె. ఇ కృష్ణమూర్తి):- అధ్యక్షా, తమ ద్వారా యీ సభకు, యీ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలుపతలచు కున్నది ఏమంటే, మా ప్రభుత్వానికి ఏ ప్రాంతం పైన దురభిమానం గాని ప్రత్యేక అభిమానం గాని లేదని మొట్టమొదట తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమైక్యత ద్వారా సమగ్రాభివృద్ధికి మేము కట్టుబడి వున్నాము. అందుకే కరువు పీడిత ప్రాంతాలు అయినటువంటి రాయలసీమకు, వర్షాభావముతో ఊసరివెల్లి వారలుగా తయారైన తెలంగాణాకు, ఎగువ కోస్తా ప్రాంతాలకు అంతో ఇంతో సాగునీటి వసతి కల్పించాలని యీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఈ విధానానికి కట్టుబడి తెలుగుగంగ ప్రాజెక్టుగాని, ఇటు తెలంగాణాలో శ్రీశైలం ఎడమ కాలువ కాని, అలాగే కోస్తా ప్రాంతాలలో వంశధార స్టేజి II తీసుకోవాలని, త్వరగా సంపూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించిన విషయం తమందరికి తెలుసు. టైం అండ్ ఎగైన్ మా ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. ఇరిగేషను సెక్టారుకు యీ రాష్ట్ర బడ్జెట్‌లో టాప్ ప్రయారిటి యివ్వబోతున్నామని యిస్తున్నామని పదే పదే చెబుతున్నారు. ఈ విధానానికి కట్టుబడే బడ్జెటు మనం తయారుచేసుకున్నాము అన్ని సెక్టార్ల కంటే యిరిగేషను సెక్టారుకు టాప్ ప్రయారిటీ యివ్వడం జరిగింది. మాట్లాడిన వక్తలందరు చెప్పారు. హిస్టారిక్, యాక్సిడెంట్ వల్ల లేకపోతే బాగారెడ్డిగారు చెప్పినట్లుగా బ్రిటిష్‌వారి రాజ్యములో ఏర్పడినటువంటి అసమానతలను We have inherited those imbalances. మా ప్రభుత్వం ఆ అసమానతలను సరిచేయాలని ప్రయత్నం చేస్తున్నది. దానిలో భాగంగానే యింతకు ముందు నేను చెప్పిన ప్రాజెక్టులు తీసుకోవడం జరిగింది. అయితే తెలుగు గంగ ప్రాజెక్టు గురించి వారు చెప్పారు. ఇది కేవలం ఎస్యూర్డు వాటరు సప్లయి గాకుండా సర్‌ప్లస్ వాటరుతో ముడిపెట్టి యీ రోజు డిలే కావడానికి మా ప్రభుత్వం కారణం అని కొంత మంది చెప్పారు. నేను అడుగుతున్నాను. ఈ రోజు రాయలసీమ సభ్యులు గాని మిగతా వారుగాని అనేక ప్రాజెక్టులు మాకు కావాలని ముఖ్యమంత్రిగారికి లెటర్సు వ్రాశారు, వారు వ్రాసిన లెటర్సులో సర్‌ప్లస్ వాటరు నుండే ఆ ప్రాజెక్టులు కావాలని అడిగారు. మనం తెలుగు గంగతోనే మూసుకొని కూర్చో లేదు. శ్రీశైలం ఎడమ కాలువ తీసుకోవాలి, మైలవరం ఎక్స్టెన్షన్ కావాలి, తుమ్మలూరు రిజర్వాయరు కట్టాలి. ఇవి అన్ని సర్‌ప్లస్ వాటరుతో తీసుకురావాలి. అందుకని సర్‌ప్లస్ వాటరు థియరీ తీసివేయ కూడదని మనవి చేస్తున్నాను. ఈ రోజు తెలుగు గంగ కొరకే కాదు. యింకా 300 టి యం సి సర్‌ప్లస్ వాటరు వాడుకునే అవకాశం మన రాష్ట్రం కల్పించుకోవాలి. దానికి తెలుగుగంగ ప్రాజెక్టుకు వారు క్లియరెన్సు యిస్తే ఆ ప్రతిపాదిక మీద మిగతా వాటిని

చేపట్టి వెనుకబడిన ప్రాంతాలకు నీరు ఇవ్వగల శక్తి గురించి ఆర్భాటం చేయడం జరుగుతుంది. ఎస్ ఆర్ బి సి గురించి వారు చెప్పడం జరిగింది. 81 నుండి ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టుకు ఏ మాత్రం ఖర్చు పెట్టలేదని వారు చెప్పారు. ఈ ప్రాజెక్టుకు 1981లో క్లియరెన్సు వచ్చినా 1983 వరకు అప్పటి ప్రభుత్వం కేవలం పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ గేట్‌కు రూ. 5 కోట్లు ఖర్చుపెడితే 1983 నుంచి ఈనాటివరకు రు 63 కోట్ల 83 లక్షల రు.లు మా ప్రభుత్వం ఖర్చు పెట్టింది. అయితే 16 మాసాలు ప్రపంచ బ్యాంకు ఇబ్బందులవల్ల సరైనటువంటి పని అక్కడ జరగలేదని మా ప్రభుత్వం ఒప్పుకున్నది. ఈ రోజున కృష్ణా పెన్నారు ప్రాజెక్టు వచ్చిఉంటే రాయలసీమలో ఈ బాధలు ఉండేవి కావని వారు చెప్పారు. ఎ. 11-50
కృష్ణా పెన్నారు ప్రాజెక్టు క్రింద ఆ రోజులలో రికమెండు చేసింది కేవలం 4. 19 లక్షల ఎకరాలు ఈనాడు మేము తెలుగు గంగ క్రింద శ్రీశైలం కుడి కాలువ క్రింద లేకపోతే మైలవరం ఎక్స్టెన్షన్ క్రింద దానికన్నా ఎక్కువ తీసుకోవడం జరుగుతున్నది. ఆ రోజులలో కృష్ణా పెన్నారు వచ్చి ఉంటె అని వారు అన్నారు. ఈనాడు మేము దానికన్నా ఇంకా ఎక్కువ ఇరిగేషను ఇవ్వదలచుకున్నాము. అదేకాకుండా మా ప్రభుత్వం ఎస్‌కేవ్ చానల్‌ను సకాలంలో పూర్తిచేసి ఈ రోజున రాయలసీమ ప్రాంతానికి ఎక్కడైనా ఇబ్బంది వస్తే ఈ ఎస్ కేవ్ చానల్‌ద్వారా నీళ్లు సరఫరా చేయగల శక్తిని కూడా మేము తయారుచేసామని మనవిచేస్తున్నాను. లోగడ ప్రారంభించినటువంటి సోమశిల జూరాల ఏలేరు ప్రాజెక్టులవంటి ప్రాజెక్టులకు మా ప్రభుత్వం వచ్చిన తరువాత యాక్సిలరేట్‌చేసి ఎక్కువ నిధులు కేటాయించి వీలైనంతవరకు అన్ని ప్రాంతాలను ముందుకు తీసుకొని వెళ్లాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టులు సత్వరంగా పూర్తిచేయమని టైమ్ బౌండు ప్రోగ్రాం పెట్టి డేట్స్ చెప్పడం జరిగింది. నేను ప్రాంతీయంగా మాట్లాడడం లేదు. ఇక్కడ డిబేట్ వచ్చింది కనుక చర్చించకతప్పదు. గత ప్రభుత్వాలు రాయలసీమ ప్రాంతానికి తప్పిదాలు చేసాయని వారే ఒప్పుకుంటున్నారు. మా ప్రభుత్వం మాత్రం ఆ తప్పిదాలు చేయలేదు. గతంలో చేయనటువంటి సుంకేసుల బ్యారేజికి మేము ప్రతిపాదన చేసాము. ఈనాడు అలగనూరు బ్యాలెన్సింగు రిజర్వాయరుకు డిటెయిల్డు సర్వే కార్యక్రమం పూర్తి అయింది. వారు సూచించినటువంటి అనేక ప్రాజెక్టులు ఈనాడు ఇన్వెస్టిగేషను అయి తయారుగా ఉన్నాయి రాయలసీమలో ఇంతవరకు మేజర్ ప్రాజెక్టుల క్రింద కేవలం 8 లక్షల ఎకరాలకే నీరు ఇవ్వగలిగితే ఇపుడు మేము ప్రతిపాదించిన వాటిలో కూడా అంతేనీరు ఇవ్వడానికి మేము తయారుగా ఉన్నామని మనవిచేస్తున్నాను. Total surface water potential in the State at 75% dependability is about 2,746 TMC అని చెప్పి మేము చెప్పడం వారు చెప్పడం కూడా జరిగింది. దీని వివరణ గోదావరి రివరు 1495 టి ఎమ్ సి. కృష్ణా రివరు 811 టి యమ్ సి పెన్నా రివరు 98 టి యం సి అదర్ ఇంటర్‌స్టేట్ రివర్సు 101 టి ఎమ్ సి టోటల్ ఫ్రం ఇంటర్‌స్టేట్ రివర్సు 2505 టి ఎమ్ సి. అదర్ 28 రివర్సు విత్ ఇన్ ది స్టేట్ 241 టి ఎమ్ సి. టోటల్ 2,746 టి ఎమ్ సి. దీనిలో 811 టి ఎమ్ సి కృష్ణా రివరునుంచి వచ్చేది 1978 నాటికి పూర్తిగా కమిట్‌మెంటు ఇవ్వడం జరిగింది.

అందుకోవను ఈ సభలో ఆ విషయం గురించి డిస్కస్ చేయదలచుకోలేదు. 1980 లో జూరాల ప్రాజెక్టుకు మిగులు ఉన్నటువంటి 17 టి ఎమ్ సి అలాట్ చేయడం జరిగింది. అంటే మనకు ఎలాట్ అయినటువంటి 2060 టి ఎమ్ సి లో, 811 టి ఎమ్ సిలో ఒక ప్రాజెక్టునుంచి ఇంకొక ప్రాజెక్టుకు తీయలేని పరిస్థితి ఉంది. మనం కొన్ని అవార్డులపైన కట్టుబడి ఉన్నాము కనుక దాని ప్రకారం పొరుగు రాష్ట్రంలో అన్ని వాడుకొనటం జరిగింది. గోదావరిలో దాదాపు 761 టి ఎమ్ సి మిగిలి ఉంది. ఆ 761 టి ఎమ్ సి 26 స్కీములకు ఈరోజున కన్‌టెంప్లేట్ చేయడం జరిగింది. 26 స్కీమ్సులో ఎస్ ఆర్ ఎస్ పి ఫేజు 2, ఇచ్చంపల్లి పోలవరం–ఇవన్ని ఇమిడి ఉన్నాయి. గోదావరిలో కూడా ఈ రోజున మనకు ఇచ్చినటువంటి కేటాయింపుల ప్రకారం ఏమీ మిగలలేదు. గోదావరి డైవర్షన్ 80 టి ఎమ్ సిలే ఉంది. ఆ 80 టి ఎమ్ సిల గోదావరి డైవర్షనులో 45 టి ఎమ్ సిలు మన ఆంధ్రప్రదేశ్ వాటా బచావత్ ట్రిబ్యునలు అవార్డు యిచ్చినప్పుడు దానిలో ఒక క్లాజు పెట్టడం జరిగింది. ఏనాడైతే గోదావరి డైవర్షను ప్రపోజలు పెడతారో ఆ రోజే కృష్ణా బేసిన్‌లో 35 టి ఎమ్ సి వాడుకొనడానికి కర్నాటక మహారాష్ట్రలకు ఏ అభ్యంతరం మేము పెట్టకూడదని వుంది. ఈనాడు మేము గోదావరి డైవర్షన్ ప్రపోజలుపెడితే వెంటనే 35 టి యం సి లు వారు ఎక్కడ కట్ చేస్తారో, మనకు ఏ ప్రాంతంలో ఇబ్బంది కలుగుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితులలో గోదావరి డైవర్షను ఉంది. ఇంతకు ముందు అంజయ్యగారి ప్రభుత్వంలో ఎక్స్‌పర్ట్సు కమిటి పని చేసింది. 6 సార్లు మీట్ అయ్యారు. 6 సార్లు మీట్ అయి చివరకు జూరాల ప్రాజెక్టుకు 17 టి ఎమ్ సిలు సంపాదించారు. దాని తరువాత పెద్దగా ఎలోకేషను ఏమీ జరగలేదు. కాని మేము వచ్చిన తరువాత 1983లో మళ్లీ ఈ కమిటి రీకాన్‌స్టిట్యూట్‌చేసి మీరు సముద్రంలోకి మిగులు జలాలు ఎంత పోతున్నాయో చెప్పండని చెప్పినపుడు 19 సంవత్సరాల లెక్క తీసుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల లెక్కలు తీసి వారు చెప్పడం జరిగింది. 300 టి ఎమ్ సి మిగులు జలాలు ఉన్నాయని వారు చెప్పడం జరిగింది. ఎక్స్‌పర్ట్సు కమిటి రెకమెండేషన్సులో దాదాపు 150 టి ఎమ్ సి రాయలసీమకే కేటాయించారు. రాయలసీమకు 150 టి ఎమ్ సిలు ఇవ్వాలని వారు సూచించారు. ఆంధ్రకు 35 టి ఎమ్ సి, తెలంగాణాకు 90 టి ఎమ్ సిలు చేసారు. ఎక్స్‌పర్ట్సు కమిటీవారు చేసిన సూచనలు ఈ రోజున ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని చీఫ్‌మినిస్టరుగారి లెటరు ద్వారా వారికి తెలియజేయడం జరిగింది. వారు Irrigated area in the State compared to various regions చెప్పారు. స్టేట్ యావరేజి 42./· ఉంది. దీనిలో 67./· కోస్తల్ ఆంధ్ర అనుకోండి. 32./· తెలంగాణా, 26./· రాయలసీమలో ఉంది. ఈ ఇన్‌బ్యాలెన్‌సెస్ ఏవిధంగా ఏర్పడ్డాయో ఇంతకుముందే చెప్పాను. కాటన్ మహాశయుడు కాని ప్రకాశం బ్యారేజి కట్టించిన మహాశయుడు గాని ఆ రోజులలో ఆ ప్రాజెక్టులు అక్కడ కట్టించారు. ఇక్కడ కట్టవద్దని ఎవరూ చెప్పలేదు. వారు కట్టిన తరువాత గత 35 సంవత్సరాలలో ఏ క్రొత్త ప్రాజెక్టు వచ్చిందంటే–నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చింది. అది తెలంగాణా ఆంధ్ర

ప్రాంతాలకు 2 లక్షల ఎకరాలకు కొంచెము అటు ఇటు సమానంగా ఇస్తున్నది. ఇక్కడ ఎస్. ఆర్. ఎస్. పి వచ్చింది. హిస్టారికల్ యాక్సిడెంటువల్ల అసమానతలు ఏర్పడ్డాయి ఇప్పుడు వీరారు సజెస్టు చేస్తున్న యుటిలైజేషన్ ఆఫ్ వాటర్ చేరని ప్రదేశానికి నీరు ఇమ్మని అడుగుతున్నారు. We welcome it నిజంగా న్ని ఏరియాలకు ఇవ్వాలనే ప్రభుత్వం కూడా ఆలోచన చేస్తున్నది. ఇదే ఆలోచన కేంద్ర ప్రభుత్వం కూడా చేస్తున్నది. గంగా—కావేరి లింకు అనే ప్రతిపాదన లేట్ డాక్టర్ కె. ఎల్. రావుగారు ఇచ్చారు. ఇది నిన్న పేపరు స్టేట్‌మెంటు ప్రకారం Historically the utilisation or water from the available river beds of the State and within the basin to reach distant corners and insurmountable areas. The Ganga — Cauvery link proposed by Dr K L Rao was found to be technically feasible but economically impracticable A Garland canal పెంట్లలు గవర్నమెంటు వారు యిచ్చారు. అటువంటిది మమ్మల్ని కూడా ఒక రోజులోను, యింకొక రోజులోను చేయాలి అని అంటే ఫైనాన్సియల్ డిఫికల్టీస్ ఉంటాయి. ఆ ఇబ్బందులు ఉంటాయి. వీరారు యిప్పుడే చేస్తున్నారా అనే నిలబెట్టే దోరణి మాత్రం మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను. గార్లెండ్ కెనాల్ దస్తూరిగారు ప్రతిపాదించినది మూల పడినది. కృష్ణా—పెన్నారు వచ్చి వుంటే—శ్రీరాంపాదసాగర్ ప్రాజెక్టు వచ్చి ఉంటే-నిజాం తెలంగాణా ఏరియాలలో 22 లక్షల ఎకరాలు పాగు అయ్యేవి అంటే— యిది రిసోర్సెస్ గురించి ఆలోచించవలసిన విషయం లిమిటెడ్ అనేది తెలుసుకోవాలి. ఆ ప్రాజెక్టు కనుక కట్టి ఉన్నట్లయితే వరంగల్‌కు నీరు తెచ్చి అక్కడ నుంచి హైదరాబాదుకు తీసుకువి వచ్చి, అక్కడ నుంచి షాద్ నగర్‌కు తీసుకువి పోయి, అక్కడ నుంచి మహబూబ్ నగర్‌కు ప్రయాణించి, అక్కడ నుంచి కర్నూలు, కర్నూలు నుంచి పత్తికొండ, మదనపల్లి అక్కడ నుంచి తరుణి దాకా తీసుకువి పోతే దీనివి తెలుగు తల్లి తీపి పాల తరంగ తోరణం అని పేరు పెట్టుకోవచ్చు. కావి డబ్బు ఏది? వనరుల్ల పరిమితి గురించి ఆలోచించ వలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ ముఖ్యమంత్రి గారు రాక ముందు ప్రాజెక్టు గురించి ఆలోచించారా? 1974 సంవత్సరంలో రాయలసీమకు డ్రింకింగ్ వాటరు గురించి సూత్రప్రాయంగా వీరారు ఎంటరు అయ్యారు. అప్పుడు వున్న కాంగ్రెసు ప్రభుత్వము మద్రాసు నగరానికి 15 టి యం. సి. వాటరు యివ్వడానికి అంగీకరించారు. ఈ రోజున చెబుతున్నారు—హైదరాబాదుకు మూడున్నర టి యం. సి వాటరు నీరు కావాలంటే లేదని చెబుతున్నారు 1974లో 15 టి యం సి. వాటరు యివ్వడానికి ఒప్పుకున్నారు మూడున్నర టి. యం. సి. వాటరుకు ఎందుకు అభ్యంతరం పెడుతున్నారు? డాక్టర్ వై యస్. రాజశేఖరరెడ్డిగారు మాట్లాడారు కనుక అందుకు చెప్పాను. సునిశితమైన విషయం రూలు 304లో యిచ్చారు. మ. 1–00

1. 370 T M C Ft of water to the drought affected areas of Rayalaseema from out of the total resources of the State వారి ఉద్దేశము గోదావరి డైవర్షను కావచ్చు, అది సాధ్యము కాదని భావిస్తున్నాను.

2. Increase the capacity of Pothireddypadu Head Regulator from 30,000 to 50,000 Cusecs as recommended by the Expert Committee. This involves inter-State problem.

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి

3. వారికి కావలసినటువంటి ప్రాజెక్ట్సు గురించి వారు యిచ్చారు. ఆల్‌రెడీ ముఖ్య మంత్రి గారు లెటరు ద్వారా తెలియచేయడం జరిగింది. రాయలసీమలో కరువు కాటకాలు వచ్చినప్పుడు మన ముఖ్యమంత్రిగారు అప్పుడు ఎటుడుగా ఉంటే రాయలసీమ ప్రజల గురించి జోలి పట్టుకుని వీధి వీధికి తిరిగే సంగతి మరచి పోయారా? చేసి తీరుతామని సాధించి తీరుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :—ఈ సంవత్సరము ఏమి చేయబోతు న్నారు వచ్చే సంవత్సరము ఏమి చేయబోతున్నారు. అనవసరపు డిబేట్ చేయకండి మీకు వున్న లిమిటెడ్ రిసోర్సెస్‌ను బట్టి మీరు తీసుకున్న నిర్ణయం ఏమిటో చెబితే ఈ చర్చ వలన ఉపయోగం ఉంటుంది

మిస్టర్ స్పీకర్ :— లిమిటెడ్ లోపల మాట్లాడాలంటే దీని యొక్క స్కోప్ ఏంబిగ్యుటీ ఎంత ఉంటుందో మీకు తెలుసు. మాకు తెలుసు. డిమాండ్సు వాటి మీద సెక్షన్ వుంటుంది....

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— తెలుగు గంగ ప్రాజెక్టు కొరకు తొందరగా అనుమతి సాధించాలంటే కేంద్ర ప్రభుత్వం కోరినట్లుగా—మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశాన్ని పాల్గొని దీని విషయం చర్చించి సామరస్య భావంతో తొందరగా ఆమోదం పొందడానికి ప్రయత్నం చేస్తారా?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—అధ్యక్షా, గౌరవనీయులైన సభ్యులు చేసిన సూచనలు అన్నీ కూడా సహృదయంతో—వారు చేసిన సూచనలకు మేము ఏమీ అభ్యంతరం పెట్టడం లేదు. మంచి సలహాలుగా వాటిని గుర్తించవలసిన విషయం. ప్రత్యేకమైన ప్రాంతీయ ద్వేషం, ప్రాంతీయ భావం లేకుండా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటు వంటి మెరకబట్టిన ప్రాంతాలు, ఆరుదల ప్రాంతాలు కనటువంటి భూములను సస్యశ్యా మలంగా మాగాణిగా అందించేందుకు సాధించేందుకు మంచినీరు లవసరమని మనం అందరం భావించాలని మనవి చేస్తున్నాను పలువురు ఉన్నారు. యిదివరకే పూర్తిగా గుర్తించినటువంటి విషయం. మూడు రాష్ట్రాలు అంగీకరించాయి. 2060 టి. ఎం. సి కృష్ణ నీరు బచావత్ వార్డు ప్రకారం వాటరు డిస్ట్రిబ్యూషను విష యంలో దానిని ప్రాతిపదికగా తీసుకుని 700 టి. ఎమ్. సి వాటరు కర్నాటక రాష్ట్రా నికి, 560 టి. ఎమ్. సి. వాటరు మహారాష్ట్ర రాష్ట్రానికి 800 టి. ఎమ్. సి వాటరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వాడుకోవాలని తీర్పు యివ్వడం జరిగింది.

మ. 1-10 ఇది వరకు ప్రభుత్వం వున్నప్పుడే 24 సెంటీమీటర్సుగా ఏ విధంగా మూడు ప్రాంతాల వారికి నీరు సంభవం చేయాలన్న విషయం ఆలోచించే రాయలసీమకు 122.70 టి. ఎమ్. సి. ల నీరు ఆ తరువాత కోస్తాల్ ఆంధ్రాకు 377.41 టి. ఎమ్. సి. ల నీరు తెలంగాణాకు 246.83 టి. ఎమ్. సి. ల నీరు అనగా మొత్తం 800 టి. ఎమ్. సి. ల నీరు ఆనాడు కేటాయించడం జరిగింది. ఉన్న నీరంతా ఇచ్చిన తరువాత ఇంకా మాకు అష్యూర్డ్ వాటర్ అనడంలో అర్థం లేదని కూడా ఈ సంవత్స

మంగా తమ ద్వారా నేను మనవి చేస్తున్నాను. బచావత్ కమీషన్ వారు ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 75 శాతం నీటిని కర్నాటక రాష్ట్రం వారు, మహారాష్ట్ర వారు వారి వంతు వారు వాడుకొని తరువాత మిగిలింది వదిలి పెడతారు కాబట్టి కరువు కాటకాలు కానీ, ప్రకృతి విలయాలు కాని వచ్చినప్పుడు దెబ్బతినేది ఆంధ్ర ప్రదేశ్ కాబట్టి 2000 సంవత్సరాల వరకు కూడా మిగులు నీరు ఉన్నది ఏమయినా వుంటే ఆ జలాలు వృధాగా సముద్రంలోకి పోకుండా వాటిని పూర్తిగా వినియోగించుకొనే అవకాశం, అధికారం కూడా ఆంధ్రప్రదేశ్‌కు వున్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాము. 300,320 టి. ఎమ్. సి. ల నీరు వృధాగా సముద్రంలోకి పోతున్నాయి దానిని నివారించడానికి విజయవాడ బ్యారేజి దగ్గర వున్న రెగ్యులేటరు కానీ, మరొకటి కానీ ఏకాభిప్రాయంగా సూచించేది, అప్పటి వరకు లేనిది తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ఆవిర్భావం కావడం జరిగిందని వారికి నేను మనవి చేస్తున్నాను. పెద్దలు బాగారెడ్డిగారు ఏమీ అభివృద్ధి జరగలేదనేది మంచిది కాదు. అభివృద్ధి జరగలేదని మేము అనడం లేదే. అభివృద్ధి జరిగిందని మేము ఒప్పుకుంటున్నాము. జరిగింది, జరగలేదనడం కాదు. ఇంక జరగవలసింది ఎంత అనేది ఈనాడు మనం అందరం ఆలోచించుకొంటున్నాము. కాబట్టి ఇంక ఎంత జరగాలనేదే తెలుగుదేశం ప్రభుత్వం ఆనాడు ఆలోచించింది మనకు 320 టి. ఎమ్. సి. ల నీరు వృధాగా సముద్రంలోకి పోతూ వుంటే దానిని పూరికనే వదిలి పెట్టడమేనా లేకపోతే మెట్టబారి బీడు భూములుగా వున్న రాయలసీమ, తెలంగాణా ప్రాంతాల వారికి ఏ మాత్రం అయినా మనం సహాయం చేయడానికి వీలు వున్నదా? మనకు ఆ కమీషన్ వారు అధికారం ఇచ్చారే. దానిని ఏ విధంగా వాడుకొందాము, స్వప్రయోజనం కోసం అనే భావంతోనే ఈ రెండు పద్దతులు శ్రీశైలం ఎడమ కాలువ కానీ, అదే విధంగా ఈనాడు తెలుగుగంగ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందని మనవి చేస్తున్నాను. తెలుగు గంగ నుండి 29 టి ఎమ్ సి. ల నీటితోను, శ్రీశైలం ఎడమ కాలువ నుండి 29 టి. ఎమ్.సి. ల నీటితోను మెట్ట ప్రాంతాలుగా, బీడుబడ్డ ప్రాంతాలుగా, వెనుకబడ్డ ప్రాంతాలుగా, దరిద్ర, దుర్భిక్ష ప్రాంతాలుగా వున్న నల్గొండ జిల్లా వారందరికి కూడా అవకాశం కల్పించడం జరిగింది. సమభావంతో, సమమైన పంపిణీ విధానంతో ఎక్కడెక్కడ ఏ విధంగా మెరక ప్రాంతాలు వున్నవో వాటిని వుద్ధరించాలనేదే భావన. ఎవరికయితే ఎక్కడెక్కడ గుప్పెడు నీరు లేదో వారికి యివ్వాలనే భావం అని మనవి చేస్తున్నాను. మరి ఇదివరకు తెలుగు గంగ సంగతి ప్రస్తావించారు. ఆ విషయంలో కూడా నేను తెలుగు దేశ ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధిని వారి ముందు తెలియజేస్తున్నాను. ఇది వరకు కేవలం మద్రాసుకు మంచి నీరు ఇచ్చే పథకం క్రిందే 17 టి. ఎం. సి. ల నీరు యివ్వడానికి తెలుగు గంగ ఏర్పాటు అయింది తప్ప అసలు రాయలసీమ విషయం కానీ, రాయలసీమలో గొంతు ఎండి మాడే వారి విషయం కానీ ఆనాడు ఎండిపోయిన బీడు గడ్డల విషయం కానీ ఏ మాత్రం ఆలోచించలేదని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తెలుగుదేశం పూర్తిగా వచ్చింది కేవలం ప్రక్కన వున్న తమిళ సోదరులకు నీరు యివ్వడం మంచిది. కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ కలిసి 3,5 టి. ఎమ్. సి. ల నీరు ఇవ్వడం ధర్మమన్న భావంతో

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి.

మానవ హృదయంతో తమిళ సోదరులకు నీరు యిస్తున్నాము. కానీ ఈ మధ్యలో వున్న మన వారి సంగతి ఏమిటి? తనకు మాలిన ధర్మం ఏమిటి? తనకు అవకాశం వున్నప్పుడు అటువంటి అవసరం వచ్చినప్పుడు పూర్తిగా తన ప్రయోజనాలను కూడా సాధించుకొని ప్రక్కవారి ప్రయోజనాలను చూడడం కూడా మంచిదన్న భావంతో దానిని మంచి నీటి వ్యవస్థగానే గాకుండా, 2 లక్షల 75 వేల ఎకరాల రాయలసీమ భూమిని సాగుచేసే ప్రాజెక్టుగా కూడా తీర్చి దిద్దడం జరిగిందని ఈ సందర్భంగా మా సేవ విషయం వారికి మనవి చేస్తున్నాను. అందుకే చిన్నముక్కపల్లి వద్ద ఆఫ్ టేక్ నిర్మించడం కూడా జరిగింది. ఎందుకంటే ఇదివరకు బచావత్ వారిచ్చిన అవార్డులో ఆఫ్ టేక్ పాయింట్ తరువాత ఏది కూడా వ్యవసాయానికి వాడకూడదన్నారు. చిన్నముక్కపల్లి తరువాత మద్రాస్‌వారికి యిచ్చారే ఆ నీటిలో ఏ విధమైన వ్యవసాయానికి సంబంధించినవి చేర్చకుండా చిన్నముక్కపల్లి లోపల పూర్తిగా 2 లక్షల 75 వేల ఎకరాలకు కూడా ఈ సౌకర్యం కల్పించడం జరిగిందని వారికి నేను మనవి చేస్తున్నాను. అందుకే నేను చెప్పాను. సోదరులు రాజశేఖరరెడ్డిగారు చెప్పినప్పుడు అస్యూర్డ్ వాటర్ కావాలంటే, ఆ మాటే ప్రక్కవారు అంటే ఏమి సమాధానం చెప్పాలో వారే ఆలోచించాలి. ఈనాడు నల్గొండ జిల్లా వారు కూడా, తెలంగాణా వారు కూడా వచ్చి మాకు కూడా అస్యూర్డ్ వాటర్ కావాలంటే, ఎక్కడ ఉంది అస్యూర్డ్ వాటర్? మనకున్న 800 టి. ఎం సి. ల నీరును అడ్జస్ట్ చేసుకోవడం జరిగింది. ఇక మిగులు నీటిని మనం వాడుకోవలసిందే తప్ప దీనిలో ఎస్యూర్డ్ వాటర్, ఎస్యూర్డ్ వాటర్ అని పట్టుబట్టడంలో అర్థం లేదని వారికి మనవి చేస్తున్నాను. ఈనాడు రూ. 800 కోట్లు, 1200 కోట్లు, 900 కోట్లతో నిర్మించుకొన్నామంటే కేవలం వాటిని వృధా చేసుకోడానికి కాదు. ఇంకా మనం చాలా ఆధునీకరణతో కూడిన సిద్ధాంతాలు అవలంబించాలి. వాటర్ మేనేజిమెంట్, ఎవాపరేషన్ తగ్గించుకోవాలి. అదే విధంగా విద్యుదీకరణ కూడా పెట్టుకోవాలి. ఇవన్నీ కలిసినట్లయితే మన యొక్క నీటి వాడకంలోనే పొదుపు చేసుకొని మనం వాడుకోవచ్చును. ఈనాడు 300 టి. ఎం. సి. ల పైన నీరు వృధాగా పోతుందన్నారు కాబట్టి ఏ విధంగా చూసినప్పటికీ రెండు వేల సంవత్సరాల తరువాత మనకు రావలసిన వాటాలున్నాయి. అధికారాలు వున్నాయి. కాబట్టి మనం ఈనాడు వున్న ప్రతి చుక్క నీటిని సస్యశ్యామలంగా చేసుకోడానికి అవకాశం వుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. బడ్జెట్ సంగతి ప్రస్తావన వచ్చినప్పుడు ఎంత బడ్జెట్ పెట్టారు, ఎంత ఖర్చు చేశారని అన్నారు. ఖర్చు చేయడం కొంచెం తగ్గవచ్చు. తప్పేముంది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— మేము మూడే పాయింట్లు అడిగాము సార్.

మిస్టర్ స్పీకర్ :— ఆయనను కంప్లీట్ చేయనివ్వండి.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— కొంచెము ఓపిక పట్టండి. క్లారిఫికేషన్ టైం ఇస్తే సరిపోతేదు.

మిస్టర్ స్పీకర్ :— ఓపిక వుండబట్టే రెండు గంటలు ఇచ్చిన సమస్యావిని నాలుగు గంటలు చేశారు. ఇంక ఏమి ఓపిక వుంటుంది. ఏదో మాట్లాడడం అనేది తప్పితే రీజన్స్ ఉండవు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— సమస్య మాది. సభను బలె బాగా జరుపుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఇది మీ సమస్య కాదండి. స్టేట్ సమస్య ఇది. స్టేట్ సమస్య కాబట్టి నాలుగు గంటల సమయం ఇచ్చాను. ఇంకా ఎంత సమయం ఇస్తాను. ఎక్కువగా మాట్లాడవద్దు. నోరు పారేసుకోవద్దు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— నేను ఏమీ నోరు పారేసుకోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ :— మీకు మాట్లాడే సభ్యతే తెలియదు. ఇర్రెలెవెంట్‌గా నువ్వు, నువ్వు ఏమిటి. దయచేసి కూర్చోండి.

This type of interruption is irrelevant. Do not loose your tongue

Dr M V Mysoora Reddy —I did not loose my tongue

కామెంట్ ఏమీ చేసే దానికి

మిస్టర్ స్పీకర్ :— మధ్య, మధ్యన ఇంటరప్ట్ చేయవద్దంటే కూర్చోవాలి Every time this is happening Unnecessarily he is irritating the Speaker. Please sit down నాలుగు గంటల సమయం ఇచ్చినా కాని ఏమిటి ఇది ఏమీ మర్యాద లేకుండా మాట్లాడడం ఏమిటి. When I say sit down, please sit down.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— మరి నేను వూరకనే కూర్చోవాలా ఏమీ మాట్లాడవద్దా?

మిస్టర్ స్పీకర్ :— నువ్వు వూరక వుండక చేసేదేముంది. ఏమీ చేయలేవు. దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఇది వరకు బడ్జెట్‌లో కేటాయించింది ఎంత, ఖర్చు పెట్టింది ఎంతని ప్రశ్నించారు. తక్కువే కావచ్చు. నిన్నటికి, ఈవాళటికి, ఈవాళటికి రేపటికి భేదముండవచ్చు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పరిశీలించి కార్యక్రమాలు చేయవలసిందే తప్ప కేవలం మాట ఇచ్చామని మనుషుల నెత్తినెక్కి తొక్కే టటువంటి రాక్షసత్వంతో కూడిన ప్రభుత్వం కాదని మనవి చేస్తున్నాను. కరువులు, కాటకాలు వస్తున్నాయి. ప్రజల దగ్గర నుండి ఆశించిన పన్నులు రావడం లేదు. మరి అలా రానప్పుడు తగ్గించుకోవడం మనకు అవసరంగానే భావిస్తున్నది ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చిత్త శుద్ధిని ఈవాడు గౌరవసభ్యులు శంకించ నక్కరలేదనడానికి నిదర్శనంగా వ్యవసాయానికి కేటాయింపులు పెరిగాయో లేదో ఒక్కసారి దయచేసి గౌరవ సభ్యులు అందరు కూడా తెలుసుకోవాలని మనవి చేస్తున్నాను. 1979–80 సంవత్సరంలో 160 కోట్ల రూపాయలు, 1980–81వ సంవత్సరంలో

153 కోట్ల రూపాయలు, 1981–82వ సంవత్సరంలో 153 కోట్లరూపాయలు, 1982–83వ సంవత్సరంలో 152 కోట్ల రూపాయలు, 1983–84వ సంవత్సరంలో 172 కోట్ల రూపాయలు అయితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 1984–85 వ సంవత్సరంలో 235 కోట్ల రూపాయలు, 1985–86 వ సంవత్సరంలో 250 కోట్ల రూపాయలు, 1986–87వ సంవత్సరంలో 306 కోట్ల రూపాయలు, 1987–88 వ సంవత్సరంలో 257 కోట్ల రూపాయలు మరి ఈ సంవత్సరం 300 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా దీని కోసం వినియోగించడం
మ. 1–20 జరుగుతుందని వారికి మనవి చేస్తున్నాను. వ్యవసాయానికి ప్రభుత్వం చెప్పినట్లుగా, రైతులకు హామీ ఇచ్చినట్లుగా అభివృద్ధిని కోరి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి, దారిద్ర్యాన్ని దూరముగా పోగొట్టాలి ఈనాడు అన్నదాతగా ఉన్నటువంటి వ్యవసాయానికి ప్రభుత్వం కూడా పరిరక్షణ ఇవ్వాలి అనే భావనతోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షను)

అధ్యక్షా, ఇది వరకు అసలు బడ్జెట్టే మొత్తం సుమారు 775 కోట్లు రూపాయలు అయితే ఈనాడు 1250 కోట్ల రూపాయలకు పెంచి, రంగాలకు అన్నిటికి కూడా కేటాయింపులు చేస్తే ఇది అభివృద్ధి కాదు అంటే నేను చెప్పేది ఏమీ లేదని తమ ద్వారా మనవి చేస్తున్నాను. కాబట్టి ఈనాడు ఇది అతి సునిశితమైనటువంటి సమస్య. ప్రజల యొక్క అభిమానంతో ఈనాడు ఆంధ్ర రాష్ట్రము విశాలాంధ్ర రాష్ట్రంగా మారి భిన్నత్వాన్ని మరచిపోయి అందరి కలయికతో ఈనాడు ఏకత్వంలో ఉంటున్నప్పుడు ఈ సమస్యలు పరిష్కరించడానికి పూర్తిగా మనలోనే మనం ప్రయత్నించాలి. ఎవరైతే వెనుకబడి వున్నారో, ఎవరైతే మెట్ట ప్రాంతాలుగా బాధలో ఉంటున్నారో, అటువంటి వారికి మనం అందరం ప్రతినిధులము అనుకోవాలి తప్ప కేవలం ఒక ప్రాంతం వారుగా ఎవరూ కూడా మాట్లాడడం సరికాదని నా అభిమతమని మీ ద్వారా వారికి సవినయంగా మనవి చేస్తున్నాను. పూర్తిగా మన ఆలోచనలు, ఊహలు మన భావాలు అన్నీ కూడా వెనుకబడిన ప్రాంతాలపై ఉన్నాయి. వాటిని ఉద్ధరించడంలో సరి అయిన విధానం ఆచరించడానికి ప్రతి ఒక్కరికి జాతీయ భావము అవసరమని ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వము నిష్కల్మషంగా నిర్భయంగా చెప్పింది, గంగ నీళ్ళని తీసుకు రావాలి కావేరి నదిలో కలపాలి. పూర్తిగా దేశాన్ని సస్యశ్యామలము చేయాలి అని. 1983వ సంవత్సరంలో శ్రీమతి ఇందిరా గాంధీగారి దగ్గరకు నేను వెళ్ళినప్పుడు వారికి నేను సవినయంగా మనవి చేశాను. అమ్మా, ఈ పెద్ద ప్రాజెక్టులు మా వల్ల కాదు, రాష్ట్రాల వల్ల అది సంభవం అవుతుంది అనుకోవడం మంచిది కాదు, దయచేసి ఇది ఈనాడు నీటి సమస్య, ప్రతి వారికి సంబంధించిన సమస్య, ఆహారం ప్రతి భారతీయుడికి సంబంధించిన సమస్య, కాబట్టి పూర్తిగా మీరు జాతీయ ప్రాజెక్టుల క్రింద తీసుకోవాలి అని వారిని కోరడం జరిగింది. మరి ఈనాడు నర్మదావేలి ప్రాజెక్టు తీసుకున్నారు. జాతీయ ప్రాజెక్టు క్రింద, భాక్రానంగల్ ప్రాజెక్టు తీసుకున్నారు. అదే విధంగా పంజాబు హరియానా కాలువ కూడా

ఈనాడు బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం ప్రతిపిస్తోంది. అటువంటి బాధ్యత ఈనాడు ఈ జల వరఫరాను ఎందుకు తీసుకోవడం లేదు అని నాకు వచ్చిన అనుమానంగా మీకు నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా. వంశధార విషయం చెప్పారు మీరు. ఒరిస్సా ముఖ్యమంత్రిగారితో నేను అంగీకారం కుదుర్చుకొన్నాను. 106 ఎకరాలు సబ్ మెర్షన్‌కి నేను ఒప్పుకున్నాను. ఆయన ఒప్పుకున్నారు మరి ఎందుకు దానికి క్లియరెన్సు రాలేదు? క్లియరెన్సు రాకపోతే నేను మొన్న ఒక మీటింగుకి వెళ్ళినప్పుడు ఒరిస్సా ముఖ్యమంత్రిగారిని అడిగాను ఏమండి ఏమిటి మన సంగతి ఏమైంది అని అంటే, మీరు ఒప్పుకున్నారు కదా అని, నేను ఒప్పుకున్నాను కదా ఒప్పుడే చెప్పాను అంటే ఆయన చెయ్యి పుచ్చుకుని నన్ను ప్రధానమంత్రిగారి దగ్గరికి తీసుకు వెళ్ళి అయ్యా మీరు ఎందుకు ఆలస్యము చేస్తున్నారు, ఆయన ఒప్పుకున్నాడు 106 ఎకరాలు మునిగిపోవడానికి, నేను ఒప్పుకున్నాను 106తో సరిపెట్టుకోడానికి అయినప్పుడు మధ్యలో ఆలస్యము ఏమిటి అని అడిగితే ఆయన ఇంగ్లీషులో అడిగారు, 'ఈజిట్ ఓ.కె. ఎస్ సర్ ఐ ఏక్సెప్టెడ్ అని ఆయన చెప్పారు వెంటనే వారు చెప్పింది—డన్—మాట కూడా గుర్తు చేస్తున్నాను. ఈ మాట కూడ అన్నారు ఆయన—డన్ డన్ అని అన్న తరువాత ఇప్పటికి సుమారు ఆరు నెలలు పైన గడిచింది. మరి ఈ డన్‌కి అర్థము నాకు అర్థము కావడం లేదు కాబట్టి గౌరవనీయులైన తమకు ఉన్నది ఉన్నట్లుగా నేను చెప్పాను. ఎవరి మీదా మాకు అపార్థం లేదు ఎవరిని దూషించవలసిన అవసరం అంతకంటే లేదు కాబట్టి ఇది ఒక అనుభవంగా తెలుగుదేశం ప్రభుత్వానికి ఈ ఐదు సంవత్సరాలలో సంభవించినట్టి అనుభవంగా మాత్రము మనవి చేస్తున్నాను. పూర్తిగా మన రాష్ట్రము సమన్వైనటు వంటి సక్రమమైనటువంటి జల వనరుల వినియోగానికి అభివృద్ధికి నిష్పక్షపాతంగా ఈనాడు అందరి ఓట్లు ఇస్తే వచ్చింది గాని తెలుగుదేశం ప్రభుత్వం, ఏ ఒక్క ప్రాంతం వారో ఇస్తే కాదు, కాబట్టి ఈనాడు ఆరు కోట్ల ప్రజానీకానికి ఏ పార్టీ వారు అయినా సరే ప్రజా సంక్షేమం కోసం వచ్చినటు వంటి ప్రభుత్వంగా ప్రజా ప్రభుత్వంగా ఆరు కోట్ల ప్రజానీకానికి కూడా ఎవరికి ఏ అన్యాయము కూడా జరగదని నేను సవినయంగా మీ అందరికి మనవి చేస్తున్నాను నాకు ఇచ్చిన అవకాశానికి మరొకసారి కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత కేవలం కొన్ని క్లారిఫికేషన్స్ అడగవలసిన అవసరం మాకు ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ నర్మదా వేలీ ప్రాజెక్టు నేషనల్ ప్రాజెక్టుగా తీసుకున్నారు కేంద్ర ప్రభుత్వం అని అన్నారు. అధ్యక్షా, మాకు తెలిసినంతవరకు నర్మదా వేలీ ప్రాజెక్టు నేషనల్ ప్రాజెక్టుగా తీసుకోబడలేదు. అటు గుజరాత్ ప్రభుత్వము మధ్య ప్రదేశ్ ప్రభుత్వము ఎవరికి వారు చేసుకుంటున్నారు. రెండవది ఇరిగేషన్ బడ్జెట్ విషయంగా 1982 వరకు 150 కోట్లు 200 కోట్లు లోపే ఉంటే 1984 నుంచి ఆయనగారు ముఖ్యమంత్రి అయిన తరువాత 200 పైన కోట్లుగా ఖర్చుపెడుతున్నాము అని అంటున్నారు. కరెక్టే. పది సంవత్సరాల క్రితము రూపాయి వాల్యు ఇప్పుడు ఉన్న దాంట్లో సగము ఉన్నది. దీని వల్ల పెర

గుతూ ఉన్నది వాస్తవమే. కాని పర్సంటేజి ఆఫ్ ఎలోకేషన్ టు ఇరిగేషన్ ఇన్ ది ఓవర్ ఆల్ ప్లాన్ బడ్జెట్‌లో ఎంత అన్న విషయం ఆయన కన్‌వీనియంట్‌గా మరచి పోయారు. 1983లో వీరు అధికారానికి వచ్చిన తరువాత, ప్రయారిటీస్ మరచి పోయినందువల్లనే ఇంతకు ముందు లాంటి ప్రయారిటీస్ ఉంచకపోవడం వల్లనే గడచిన రెండు మూడు సంవత్సరాలుగా రాష్ట్రం అన్ని విధాలుగా కూడా దెబ్బ తినడం, పవర్ షార్టేజి కూడ ఫేస్ చేయడం కూడా చూస్తున్నాము. మూడవది తెలుగు గంగ ముఖ్యమంత్రి గారు ఈ గవర్నమెంటు వచ్చిన తరువాతనే కన్‌సీవ్ చేయడం అనేది జరిగింది అని అన్నారు. అంతకు ముందు ఇది కేవలం మద్రాసు వాటర్ సప్లయి స్కీము ఒకటే అని చెప్పి కూడా అన్నారు ఆయన. మరి ఆ విధంగా అయినప్పుడు మిగిలిన అపోజిషన్ పార్టీస్ వారందరము కూడా ఇక్కడ ఉన్నాము. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇన్ ప్రిన్సిపుల్ ఎగ్రిమెంటు కూడా అయిన లెఫ్ట్ బ్రాంచి కెనాల్ ఆఫ్ రైట్ బ్యాంకు శ్రీశైలము కుడి గట్టు పైనవున్న లెఫ్ట్ బ్రాంచి కెనాలుకు ఇన్ ప్రిన్సిపుల్ ఎగ్రిమెంటు ఇవ్వడమే కాకుండా 19 టి. ఎం. సి ఎస్యూర్డ్ వాటర్ కూడా ఎలోకేట్ చేయడం జరిగింది. ఆ విషయం ముఖ్యమంత్రిగారు కన్‌వీనియంటుగా మరచి పోయారు. దీనిని గురించి ఏమైనా క్లారిఫై చేయగలరా?

శ్రీ ఎన్. టి. రామారావు :-- అటువంటిది ఏమైనా ఉంటే ఎందుకు చేయ లేక పోయారు, ఆ నిర్ణయం ఎందుకు రికార్డు పూర్వకంగా కాలేదు?

మిస్టర్ స్పీకర్ :— ఎగ్రిమెంటు రీచ్ అయితే అది ఎందుకు రికార్డు కాలేదు?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అది రికార్డు అయింది. అది ఎక్కడైనా పోగొట్టి ఉంటారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఒక వేళ కాంటెంప్లేటు చేసి ఉంటే ఇరిగేషన్ కొరకు ఎందుకు గ్రవుండు పైన పెట్టలేదు?

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి .— ఈ రోజు అటుపోయినందుకు అబద్దాలు ఆడవద్దు. సత్యదూరమైన మాటలు మాట్లాడవద్దు. ఆ మీట్‌లో తమరు కూడా ఉన్నారు.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— అయితే ఆలస్యం ఎందుకు జరిగింది. ఎక్స్‌ప్లెయిన్ చేయండి.

(ఇంటరప్షను)

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఎక్స్‌పర్టు కమిటీ వాళ్ళు 150 టి. ఎం. సి. సర్‌ప్లస్ వాటర్ ఉంది. మొత్తం ఉన్న 300 టి. ఎం. సి. ల సర్‌ప్లస్ వాటరులో 150 టి. ఎం. సి. వాటర్ రాయలసీమకు ఎక్స్‌పర్టు కమిటీ వాళ్ళు ఎలోకేట్ చేయడానికి రికమెండ్ చేశాము అన్నారు. 1985లో రికమెండేషనులు ఉంటే ఇచ్చి

ఉంటే ఇంతవరకు దీనిని గురించి ఏ విధమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు ఖచ్చితంగా మేము అడుగుతున్న ప్రాజెక్టులు ఏ విధంగా పులిచింతల ఈ రోజు ఏమైన్ను చేశారో ఏ విధంగా హైదరాబాదు నగరానికి వాటర్ సప్లయి ఏమైన్ను చేశారో అదే విధంగా మేము అడుగుతున్న 11 ప్రాజెక్టులు కూడా అమలు చేసి టైంబౌండు ప్రోగ్రాం ప్రకారం నిర్వహిస్తాము అని అది ఏర్పాటు చేస్తాము అని చెప్పి ఖచ్చితంగా మాట్లాడ గలుగుతారా? తరువాత కృష్ణా పెన్నారు ప్రాజెక్టులో ఆ రోజు కాంటెంప్లేట్ చేసిన రాయలసీమకి 4.9 లక్షల ఎకరాలకు నీళ్ళు అనే అన్నారు. మేము కాదని అనడం లేదు అసలు ఒకసారి నీళ్ళు అనేది రావడం జరిగితే అక్కడ నుంచి ఎక్స్టెన్షన్సు జరిగి ఉండేవి. 25 సంవత్సరాలు 30 సంవత్సరాలు క్రితము 4.9 లక్షల ఎకరాలు అంటే దాదాపు 5 లక్షల ఎకరాలు రాయలసీమ ఆ రోజు ఇర్రిగేట్ అయి ఉంటే ఆ 5 లక్షల ఎకరాలు ఈ రోజు 50 లక్షల ఎకరాలకు ఎక్స్టెండు అయి ఉండేది. ఆ రోజు కాంటెంప్లేట్ చేసిన ప్రాజెక్టు ఉపయోగపడి పెరిగిపోయిండి. మరి దీనిని గురించి దయచేసి ఏదు సరి అయిన క్లారిఫికేషన్సు ఇవ్వకపోతే We will be constrained to take our course of action

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి — అధ్యక్షా, కృష్ణా నదిలో ఉన్న 800 టి.ఎం.సి. లు అయిపోయినాయి ఇంకో చోట ఉన్న అన్ని టి. ఎం. సి. లు అయిపోయి నాయి. మిగులు జలాలను మాత్రమే వాడుకోవాలి అనేది అని చెప్పి ముఖ్యమంత్రిగారు చెప్పారు. దీనికి ఈ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన నోటులో డెవలప్మెంట్ ఆఫ్ ఇర్రిగేషన్ ఇన్ డ్రౌట్ ఏరియా ఇన్ కృష్ణా పెన్నార్ బేసిన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే నోటులో "According to Krishna Water Dispute Tribunal Award, the State of Andhra Pradesh is permitter to utilise the waters of Krishna river flowing down into the territory without acquiring any right over and above the allocated quantity of 800 TMC ఇది ఎగ్జిస్టింగ్ కారీ ఓవర్ సిస్టమ్స్ ప్రకారం కె సి కెనాల్ ద్వారా నీరు వాడుకోవాలని చెప్పారు. అట్లాగే పేజీ 16లో వారు యిచ్చిన నోటులో చెప్పినది ఏమిటంటే It is desirable to adopt modernisation techniques in all major projects and take up lining of the canal systems to save water and utilise the same in needy areas The other possibilities to save water is to reduce the intensity of irrigation or re adjut the existing cropping pattern from high utilisation to lower utilisation crops under the existing or under construction schemes. The possibility of changing the cropping pattern with more I D. crops so as to save water for the needy areas has to be examined without totally affecting the already developed economy by enacting a legislation making penal offence any unauthorised utilisation of water and violation of cropping pattern In all these measures, the resistance of ... ..." యిట్లాగు చెబుతూ నీరు సేవ్ చేస్తామన్నారు. అలాగే

మ. 1-30

కాకుండా గోదావరి నీరు డైవర్షన్ గురించి నేను ఏమి చెప్పలేదు. రైట్ కెనాల్ తెలుగు గంగ విషయంలో నేను ఏమీ చెప్పలేదు అన్నారు. దానికి కారణం అవి ఇంటర్ స్టేటు డిస్ప్యూట్సులో ఉన్నాయన్నారు. కాని యిపుడు ప్రభుత్వం అసెంబ్లీలో ఎనౌన్స్ చేసిన స్కీములు కాని యిపుడు పేపర్లలో ప్రకటనల ద్వారా గాని ఎన్ని స్కీములు ప్రకటిస్తారు చేస్తున్నారు. యీనాడు పాయింటులో ఏమి చెప్పారంటే ఈ స్కీములన్నీ కూడా ప్రిలిమినరీ ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామన్నారు. తర్వాత 6 స్కీములను ఎక్స్పర్టు కమిటీ వారు రికమెండ్ చేసినవి కూడా ఎప్పుడు మొదలు పెడతారో చెప్పలేదు. We have listed six schemes recommended by the Expert Committee The very purpose of constituting the Expert Committee was to explore and investigate the scheme ఊరికే ఇన్వెస్టిగేషన్ చేయడమే కాని కమిటీ ఎక్స్పర్టు కమిటీ యిచ్చిన రిపోర్టు మీద మూడు సంవత్సరాలు దాటినా పని ఏమీ జరగలేదు. 6 కోట్ల జనాభాలో మేము రాయలసీమకు చెందిన వారం ఒక కోటి మందిమి ఎన్నో ప్రాజెక్టుల కోసం రాయలసీమ స్వంతం ప్రాజెక్టులు సాక్రిఫైజ్ చేశాము కాబట్టి యీనాడు మౌలికమైన ఆలోచన చేసి రూల్సును ప్రక్కకు పెట్టి ఈ డ్రౌటు ప్రోన్ ఏరియాలకు నీరు అందివ్వాలని కోరుతున్నాను. వెనుకబడిన ప్రాంతాలు అంటే మహబూబ్‌నగర్ కూడా రావచ్చును. మా ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి గోదావరి నీరు డైవర్షన్ కాని యింకే విధంగానైనా నీరు తేవాలని చెప్పాను. కాని వాటికి సమాధానం చెప్పడం లేదు ఇపుడు తెలుగు గంగ ప్రాజెక్టు తెస్తామని అంటున్నారు ఇపుడు కాదు 1901 సంవత్సరం నుంచి కూడా యీ విధంగా చెబుతూ వస్తున్నారు కాని ఎలాంటి ఒరగడం లేదు, ఇపుడు ఖచ్చితంగా యీ స్కీములు చేపడతామని ఎస్యూరెన్సు యిస్తే తప్పు We are forced to take up.... అందుకు మమ్ములను క్షమించాలని కోరుతున్నాను. మాకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :- వాస్తవానికి నేను యీ యిస్యూ మీద ఏమీ అడ్డి పలుకుకోలేదు. కాని ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతున్నపుడు శ్రీశైలం ప్రాజెక్టులో నీరు ఎక్కడ ఉంది అని అన్నారు దాని మీద నేను మాట్లాడవలసి వస్తున్నది. బహుశా ముఖ్యమంత్రిగారు ఏమోషనులో ఆ విషయంలో అన్నారని అనుకుంటున్నాను. వారు యిప్పటికైనా కరెక్టు చేసుకుంటే బాగుంటుంది. లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌లో నీరు ఎక్కడ ఉందని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఆ విధంగా శ్రీశైలంలో సర్‌ప్లస్ వాటర్ ఎక్కడ ఉంది అనడం అది ఇన్‌కరెక్టు స్టేట్‌మెంటు ఎందుకంటే నాగార్జునసాగర్ లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌లో 19 టి. ఎం. సి డెఫిసిట్ ఉన్నదనేది ప్రతి ముఖ్యమంత్రి ఒప్పుకున్నదే. ఇదే శాసనసభ వేదికమీద వారు ఒప్పుకున్నారు. అటువంటి పరిస్థితులలో యీనాడు ముఖ్యమంత్రిగారు నీరు ఎక్కడ ఉంది అంటే it leads to very serious consequences They have given an assurance to the people of Telangana that 19 TMC of water deficit will be compensated and that 19 TMC has to be given under Srisailam Left Bank Canal.

అందువల్ల ముఖ్యమంత్రిగారు యిప్పుడైనా దాని కరెక్టు చేసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. పి. దివాకరరెడ్డి — ముఖ్యమంత్రిగారు హిందూపూర్ నుంచి టూర్ అయినపుడు అక్కడ మీటింగులో ఏమి చెప్పారంటే మీ ప్రాంతానికి ఇంకో హై లెవెల్ కెనాల్ అవసరం ఉంది, దానికొరకు ఒక సర్వే డివిజన్ వేస్తామని 3 1/2 సంవత్సరాల క్రితం చెప్పారు, ఈ లోపల కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదించి తుంగభద్రనుంచి, సేద్య నీరు తెస్తామన్నారు. అటువంటి పరిస్థితులలో మన ప్రధానమంత్రిగారు ... ఆరు నెలల క్రితం మన ముఖ్యమంత్రిగారు ప్రాజెక్టుల విషయం అడిగినపుడు 'ధన్' ... అన్నారంటే యిక్కడ సభ్యులు పగలబడి నవ్వారు మరి 3 1/2 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీ విషయం ... చేసినారు? అంతేకాదు అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు రావడానికి హై లెవెల్ పేర్లర్ కెనాల్ ఎప్పటిలోపల మొదలు పెడతారు? అవన్నీ ఖచ్చితంగా ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పిహెచ్. రాజేశ్వరరావు :— శ్రీశైలం ఎడమగట్టు కాలవ విషయంలో యిపుడు మైసూరారెడ్డిగారు చెప్పారు. నాగార్జునసాగర్‌కు సంబంధించిన నీరు అక్కడికి మళ్లించాలని ఎగ్రిమెంటులోనె ఉంది కాబట్టి దానిని ఎస్యూర్డ్ వాటర్‌గా తీసుకోవాలి. అంతేకాని నాగార్జునసాగర్‌లో సర్‌ప్లస్‌వాటర్ ఎక్కడ ఉందని అనకూడదు. అది సరి చేయాలి. ఇపుడు మన ముఖ్యమంత్రిగారు కూడా ప్రధానమంత్రితోనూ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి, కర్ణాటక ముఖ్యమంత్రులతో కూర్చొని నదీజలాల విషయంలో ఒక నిర్ణయానికి రావాలి. అంతేగాని మీటింగ్‌కు రానని అనకూడదు. కాబట్టి దీనిని పరిష్కారం చేసి రాష్ట్రంలోని ప్రాజెక్టుల పని తొందరగా జరిగేలా చూస్తారా?

శ్రీ ఆర్. రాజగోపాల్‌రెడ్డి :— ఇపుడు 50,000 క్యూసెక్కులుగాని, 75,000 క్యూసెక్కుల నీటిని గాని రాయలసీమకు పంపించేదీ కొట్టిపారేసారు 20 రోజుల క్రితం వరద నీరు వచ్చినపుడు 4 లక్షల క్యూసెక్కుల నిరు కృష్ణానదిలోనిది సముద్రంలోనికి పోయింది. అట్లాగ జరగకుండా ఒక లక్ష క్యూసెక్కులైనా కుందూనాలికి పంపిస్తే నష్టం ఏమి వస్తుంది? దీనికి ఇంటర్‌స్టేటు ఎగ్రిమెంట్సుకు సంబంధం ఏమిటి? సముద్రం పాలు నీరు పోయేకన్నా రాయలసీమ ప్రాంతానికి కృష్ణావాటర్ పంపించడం మంచిది. నెల్లూరు జిల్లావారు అడిగినట్లు అక్కడ సోమశిల ప్రాజెక్టుకు కూడా ఆ నీరు అందు తుంది. అందువల్ల యిది ఇంటర్‌స్టేటు ప్రాబ్లమ్ అనకూడదు. ఇక రెండవది రైట్ కెనాల్ అనేది ఉంది. గోరకల్లు రిజర్వాయరు లేకుండా అది ఉపయోగం లేదని అందరికి మ. 1–40
తెలుసు. అందువల్ల తల లేకుండా మొండాన్ని ఇస్తే ప్రయోజనం ఏమిటి? ఇక పులిచింతల ప్రాజెక్టును కట్టకూడదని మేము అనడం లేదు. ఎప్పటికైనా అది కట్టవలసిందే. కాని గోరకల్లు రిజర్వాయరు ముఖ్యమైంది, కాబట్టి దానికి ప్రాధాన్యత ఇచ్చి ఫలానా సమయంలోగా దానిని నిర్మిస్తామని చెపుతారా? అదేవిధంగా ముఖ్యమంత్రిగారు అనేక దఫాలు కడపకు వచ్చినప్పుడు రైట్ కెనాలును పొడిగించి 2, 3 లక్షల ఎకరాలకు నీరు అందజేస్తామని వాగ్దానం చేశారు. 3 సంవత్సరాల క్రితం వాగ్దానం

చేస్తే దానికొరకై ప్రాధమిక చర్యలు ఏమితీసుకొన్నారు? కుడి కాలువను గండికోట వరకు తెచ్చి అక్కడ రిజర్వాయరు నిర్మించి అక్కడినుంచి బుగ్గవాగుకు తేవలసిన అగత్యం ఉంది. ఈ రిజర్వాయరును కడతామని ఎందుకు ప్రకటించరు? వాటికి ప్రాధమిక చర్యలు ఎందుకు తీసుకోరు? అన్ని ఇన్వెస్టిగేషన్స్ అయిపోయాయికదా? పులిచింతల ప్రాజెక్టుకు రెండు బాలెన్సింగ్ రిజర్వాయర్లు వున్నాయి, శ్రీశైలం ఉంది, నాగార్జున సాగర్ వుంది. దానికి ఇప్పుడు తొందర ఏమిటి? అందువల్ల ప్రాధాన్యత ఇవ్వవలసిన వాటికి ప్రాధాన్యత ఇవ్వకుండా దీనికి తొందర ఏమిటో అర్థం కావడంలేదు. తక్షణం గండికోట మరియు గోరకల్లు రిజర్వాయర్లను, చేపట్టాలి. అంతేకాకుండా కె. సి. కెనాల్ విషయం తీసుకొంటే ఇప్పటికీ అక్కడ నాట్లువేసుకొనే పరిస్థితి లేదు. సెప్టెంబరులో గోదావరి క్రింద నాట్లు వేస్తుంటే కె. సి. కెనాల్ క్రింద ఆ అవకాశం లేదు. మొన్నమాత్రం నీళ్ళు వచ్చాయి, ఇప్పుడు నార్లువేసు కొన్నారు. కాబట్టి కుందుపైన ఒక బేలన్సింగ్ రిజర్వాయరును కట్టి కె. సి. కెనాల్‌ను ఎందుకు రక్షించకూడదు? శ్రీశైలం రిజర్వాయరు నుంచి నీళ్ళు ఇస్తా మన్నారు. కాని పవర్ అనే పేరుతో ఇప్పటి లెవెల్ మెయింటెయిన్ చేయకుండా నీటిని క్రిందికి తీసుకుపోతున్నారు. ఈ కుందు వాలీలో 3 రిజర్వాయర్లను కూడా ఇప్పుడు ప్రకటించవలసిన అగత్యంలేదా అని అడుగుతున్నాను.

శ్రీ జి. ప్రతాప్‌రెడ్డి :— స్పీకర్ సర్, ఇరిగేషన్ శాఖామాత్యులు తమ్మలూరువరకు ఎస్. ఆర్. బి. సి. ఎక్స్‌టెన్షన్ విషయంకూడా పరిశీలనలో వుందని చెప్పారు. దీనిని చేపట్టే విషయం తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎస్. ఆర్. బి. సి. కెనాల్‌ను వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో నిర్మించడం జరుగుతుంది అన్నారు, టెండర్స్‌కూడా పిలిచారు. ఈ పరిస్థితులలో ఒకసారి కాలువను త్రవ్విన తరువాత లైనింగ్ పని కూడా చేయడం జరుగుతుంది. లైనింగ్ చేశాక దీని ఎక్స్‌టెన్షన్ ఏ విధంగా జరుపుతారన్నది కూడా పెద్ద సమస్య, కాబట్టి కాలువను త్రవ్వేటప్పుడే వెడల్పుగా త్రవ్వవలసిన అవసరం ఉంది. దీని విషయమై క్లియర్‌గా క్లారిఫికేషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— అధ్యక్షా, సభలో ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు బాగానే సమాధానం చెపుతుంటారు. కాని టెక్నికల్ కమిటీలో కొన్ని స్కీమ్స్ ఉన్నాయి. తరువాత కొన్ని స్కీమ్స్ గురించి ఉత్తరం ద్వారా తెలియజేశాము. అవన్నీ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నాయని ఇరిగేషన్ మంత్రిగారు చెప్పారు. రాయలసీమ ప్రాంతం లో ఎన్ని బాధలు వున్నాయో తమకు తెలుసు. కాబట్టి ఈ సమస్యలకు ఒక సొల్యూషన్‌గా అక్కడి స్కీమ్స్ అన్నింటిని ఒక నిర్ణీత సమయంలోగా పూర్తిచేసేందుకు—అంటే ఒక టైం బౌండ్ ప్రోగ్రాం తీసుకొంటామని ముఖ్యమంత్రిగారు సభలో హామీ ఇస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు — అధ్యక్షా, గౌరవ సభ్యులు గోరకల్లు రిజర్వాయరు పూర్తి కావాలని అన్నారు. నాన్—బ్యాంక్ ఫండ్స్ నుంచి ఆ ప్రాజెక్టును నిర్మించాలని ఏర్పాటుచేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. అదేవిధంగా అలగనూరు రిజర్వాయరును కూడా కట్టించాలన్న నిర్ణయం ప్రభుత్వం తీసుకొన్నదని మనవిచేస్తున్నాను. ఈ విషయాలలో మంత్రులందరూ కూర్చుని నిర్ణయంతీసుకొంటే మంచిదని గౌరవసభ్యులు రాజేశ్వరరావుగారు చెప్పారు. అది మంచిది కాదని నా అభిప్రాయంకాదు. అయితే ఇదివరలో సుప్రీంకోర్టు జడ్జి వంటి బచావత్‌గారితో ట్రిబ్యునల్‌ను ఏర్పాటుచేశారు. ఆయన భారత ప్రభుత్వపరంగా ఇన్వెస్టిగేట్ చేసి, అన్ని వివరాలు తెలుసుకొని రికమండేషన్స్ చేయడం జరిగింది. ఒక పార్టీ అధికారంలో వున్నప్పుడు ఆ పార్టీ ప్రభుత్వం ఒక కమీషను ఏర్పాటుచేసి దానికి సర్వాధికారాలు ఇచ్చి రిపోర్టు ఇవ్వమని చెప్పారు. కమీషన్ రిపోర్టు ఇచ్చినమీదట ఆ న్యాయపరమైన నిర్ణయాలను అనులుచేయడం ప్రభుత్వ విధానం దానికి మన అంగీకారం తెలపాలి. అలాకాకుండా మళ్లీ తిరిగి మాట్లాడి మొదటికి రావడమంటే మనం ఎక్కడికి వెడుతున్నామని అడుగుతున్నాను. బచావత్ ట్రిబ్యునల్ ఏర్పాటుచేయడం అనేది అర్థంలేకుండా పోతుంది. కాబట్టి దానిని అమలుచేయడం భారత ప్రభుత్వం బాధ్యత. మూడు రాష్ట్రాలు సమన్వయంగా అంగీకరించాయి, ట్రిబ్యునల్ రిపోర్టు ఇచ్చింది, అలాంటప్పుడు దానిని అమలుచేయడం వారి బాధ్యతకాని మళ్లీ మూడు రాష్ట్రాల మంత్రులు సమావేశమై మళ్లి మొదటి నుంచి ఆలోచించాలనడం సబబుకాదు. కాబట్టి ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలని నేను కోరుకుంటున్నాను.

(అంతరాయము)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— కృష్ణా జలాల పంపిణీ విషయం పునరాలోచించాలనే ఉద్దేశం కానేకాదు. బచావత్ నిర్ణయం శిరోధార్యం. కాని దానియొక్క అప్లికేషన్‌లో అనవసరమైన చిలువలు, పలువలు పుట్టిస్తున్నారు. ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చిస్తే సమరస భావంలో అర్థంచేసుకోవచ్చునేది నా మనవి. దానిలో తప్పు ఏమిటి?

శ్రీ ఎన్. టి. రామారావు :—బచావత్ ఎవార్డు ప్రకారం న్యాయం నిర్ణయించండి అంటున్నాం కానీ పూర్తిగా కొత్త నిర్ణయం చేయాలని మేము కోరడంలేదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇకపోతే గౌరవ సభ్యులకు మనవిచేసేది ఈనాడు సంక్షేమ కార్యక్రమాల వల్ల రాష్ట్రంపై భారం పడుతోంది, వ్యవసాయాభివృద్ధి కుంటుపడుతోంది అన్నారు. ఏనాడో వచ్చే ప్రాజెక్టులగురించి లొట్టలువేసుకొంటూ కూర్చోవడంకంటే ఈనాడు అర్థాకలితో అలమటిస్తున్న పేదకుటుంబాలను పోషించడం ప్రజా ప్రభుత్వ ధర్మంగా భావించాలని మనవిచేస్తున్నాను. ఈనాడు పేదవాడు నిలువ నీడ లేకుండా, సరైన తిండిలేకుండా బాధపడకుండా, కరువువచ్చినా, వరద వచ్చినా వారు బాధలకు గురికాకుండా ఎన్ని ఇబ్బందులు ఎదురైనాసరే, కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచుతున్నాసరే, పేదవారికి ఇబ్బందిలేకుండా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అమలుచేయడం జరుగుతోందని మనవిచేస్తున్నాను.

(కాంగ్రెస్ —ఐ సభ్యులనుంచి అంతరాయము)

గౌరవ సభ్యుడు — రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి, దీనికి సంబంధం ఏమిటి?

శ్రీ ఎన్. టి. రామారావు :— రాష్ట్రాభివృద్ధి ముఖ్యమే, పేదరికం నిర్మూలన కూడా ముఖ్యమే. ఈనాడు ప్రజా ప్రతినిధులుగా మనల్ని ఎన్నుకొన్న ప్రజల్ని పేదరికం నుంచి విముక్తిచేయాలి. అది ప్రభుత్వ ఆదర్శ విధానం.

(శ్రీ ఎ. నరేంద్ర, తదితర గౌరవ సభ్యులనుంచి అంతరాయము)

శ్రీ ఎ. నరేంద్ర .— రెండురూపాయలకు కిలో బియ్యంగురించి కాదు, నీళ్ళు లేవన్నారు, దానిగురించి చెప్పండి.

శ్రీ ఎన్. టి. రామారావు — పాత కమిట్‌మెంట్స్‌ను పూర్తిగా గౌరవించడం జరుగుతుందని తమద్వారా మనవిచేస్తున్నాను. ఈనాడు 320 టి. ఎం. సి. ల నీళ్ళు ఉన్నాయని తేలింది. ఈనాడు శ్రీశైలం ఎడమకాలువ క్రింద, తెలుగుగంగ క్రింద ఆ నీటిని పూర్తిగా వాడుకొని ఆ జిల్లాలను సస్యశ్యామలం చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. దీనిని ఎంతకాలంలో నిర్మించడానికి అవకాశం వుంటుందని అడిగారు, సకాలంలో పూర్తిచేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి, కాబట్టి సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయటం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— శ్రీశైలం ఎడమ కాలువ విషయం సమగ్రంగా చెప్పాలి.

మిస్టర్ స్పీకర్ :— చెప్పారు కదా ప్రీవియస్ కమిట్‌మెంట్ వుంది, దానిలో వెనక్కు పోయేదిలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు — నేను గౌరవిస్తాను,

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :— అధ్యక్షా, సక్రమమైన పద్ధతిలో ఏ విధమైన జవాబూ రావడంలేదుకాబట్టి మేము తప్పనిసరై ఈ హవుస్‌లో నిరాహార దీక్ష చేయవలసి వస్తుంది కాబట్టి మేము ఈ హవుస్‌లో నిరాహారదీక్ష చేస్తున్నామని చెప్తున్నాను.

ఈ సందర్భంలో రాయలసీమకుచెందిన ఈ క్రింది కాంగ్రెస్—ఐ శాసన సభ్యులు 'వెల్. లో కూర్చుని నిరాహారదీక్షను ప్రారంభించారు.

1. డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి
2. డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి
3. శ్రీ ఆర్. చెంగారెడ్డి
4. శ్రీ జె. సి. దివాకర్‌రెడ్డి
5. శ్రీ టి. చెంచురెడ్డి
6. శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి
7. శ్రీ యం. వాగిరెడ్డి

8. శ్రీ జి. ప్రతాప్‌రెడ్డి
9. శ్రీ ఐ. రాంభూపాల్ చౌదరి
10. శ్రీ ఆర్. రామయ్య
11. శ్రీ హాలికుంటప్ప
12. డాక్టర్ జి. కుతూహలమ్మ

Mr Speaker — The House is adjourned to meet at 4 O clock (The House then adjourned at 1 50 p m till 4 00 p m.)

సభ సాయంత్రము 4—00 గంటలకు తిరిగి సమావేశమైనది

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## స్వల్పకాలిక చర్చ ।

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి,
త్రాగడానికి నీటి సరఫరా గురించి.

(వెల్‌లో 12 మంది రాయలసీమ గౌరవ సభ్యుల నిరాహారదీక్ష
ప్రారంభమైనది. )

మిస్టరు స్పీకర్ :— మిత్రులంతా యిక్కడ కూర్చున్నారు ఏమిటి?

శ్రీ కె బాపిరాజు — అధ్యక్షా, వారు మీకు ఏమీ హార్మ్ చేయకుండా వారి ఆవేదనను చెప్పుకుంటున్నారు.

Mr Speaker — I request them to resume their seats I feel bad about it

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :— అసెంబ్లీ మీద గాని తమ మీద గాని వారికి ఏమి బాధ లేదు. వారి ప్రాంతానికి సంబంధించిన బాధలను డెమొక్రటిక్ వే లో చెప్పుకుంటున్నారు. ప్రభుత్వానికి ఎంత చెప్పుకున్నా స్పందించలేదని వారి ఆవేదనను యీ రకంగా ఎక్స్‌ప్రెస్ చేసుకుంటున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్) — బాపిరాజు గారికి తెలుసు, యిది సక్రమమైనటువంటి పని కాదని, లేకపోతే వారు కూడ అక్కడ కూర్చునే వారే — సపోర్టు చేయడం కూడ బాగుండదని వారికి తెలుసు

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి — అంటే బాపిరాజు గారిని కూడ అక్కడ కూర్చోమని వారు చెబుతున్నారా?

Mr Speaker — Anyway, now that the House is not in order I am going to adjourn the House. I request them to resume their seats and I adjourn the House for 15 minutes

(The House then adjourned at 4.10 P M )

సభ సాయంకాలము 4–44 గం. లకు తిరిగి సమావేశమైనది.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## స్వల్పకాలిక చర్చ :

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి.

('వెల్' లో 12 మంది రాయలసీమ సభ్యుల నిరాహారదీక్ష ప్రారంభమైనది.)

Mr. Speaker — Now, I request once again the hon'ble Members that they may resume their seats. There are several ways of agitating and getting their demands fulfilled under democratic procedures, rules and regulations and we cannot make this august House other than what Constitution provides for. So, I once again request them to resume their seats because I have to conduct the House, I have to proceed with the business of the House. I do not like using any methods which will not be appreciated by any democratic procedure.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, సహచరులు గౌరవ శాసన సభ్యులు రాయలసీమ ప్రాంతము నుండి వచ్చిన వారు ప్రత్యేకంగా కొన్ని ప్రాజక్టుల గురించి ఈ సభ దృష్టిని ఆకర్షించడానికి ప్రభుత్వం పైన తమ చేతనైనంత ఒత్తిడి చేయడానికి ఉదయం జరిగిన చర్చలలో వారి అభిప్రాయాలు తెలియ చేయడం జరిగింది. మధ్యాహ్నం అంతా కూడా భోజనం లేకుండా వారు ఇక్కడ ఒక రకంగా సత్యాగ్రహం చేయడం ఇది అపూర్వమైన సంఘటన. శాసన సభ ప్రాంగణములో నే, బయట కాకుండా శాసన సభ వెల్‌లో కూడా తమ దీక్షను వెలిబుచ్చడం జరిగింది. నేను పరిశీలించినంతవరకు, అధ్యక్షా, ఇప్పుడు కూడా మీ చాంబర్‌లో మాట్లాడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు కాని, నీటిపారుదల శాఖ మంత్రిగారు కాని అసలు నీటిపారుదలే కాదు అన్ని సమస్యల గురించి, ప్రభుత్వ వైఫల్యాల గురించి, ప్రత్యేక ప్రాంతాలను బట్టి అనేకమందికి అనేక సమస్యలు ఉన్నాయి. ఈ సందర్భములో చేశాము, చేస్తున్నాము—ఎవరెవరు ఏమి చేస్తున్నారో తమరు చూస్తున్నారు. కాబట్టి గవర్నమెంటు పైన గవర్నమెంటు వైఫల్యాల పైన గట్టిగా చర్చించడానికి చేతనైనటువంటి ప్రజాస్వామికమైన హక్కులు ఉపయోగించుకుంటూ ఉన్నాము. గౌరవ సభ్యులు రాయలసీమ ప్రాంతము నుంచి ప్రాజక్టులను కూడా అలాగే చూస్తున్నారు. వారు వెలిబుచ్చిన కోర్కెలు. తరువాత 4,5 కోర్కెలు—అన్నీ కలుపుకుంటే 10,11 కోర్కెలు నాకు తెలిసినంతవరకు—ఒకటో అరో వేరే ఉండవచ్చు—వాటిపై ప్రభుత్వం అనేక సందర్భాలలో సూత్రప్రాయంగా అంగీకరించి, కొన్ని అమలు జరుపుతామని వాగ్దానాలు చేసి సర్వే, ఎస్టిమేట్సు కొన్నిటికి జరిగాయి, కొన్ని సర్వే కావలసి ఉన్నాయి. డబ్బుల కేటాయింపులు ,వికాల

పరిమితిలో పూర్తి చేస్తారని—నా అభిప్రాయం, మా పార్టీ అభిప్రాయాలు చాలా మంది మిత్రుల అభిప్రాయాలు—ఈ ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కాలపరిమితిలో ఫలానా కార్యక్రమాన్ని చేపడతామని, లేక చేసి చూపిస్తామని చెప్పగలిగే స్థితిలో రాజకీయంగా లేని పరిస్థితి, ఆర్థికంగా లేని పరిస్థితి కావచ్చు. ఇప్పుడు వారు వెలిబుచ్చుతున్న తీవ్రమైన ఆందోళన మొత్తం రాష్ట్రాన్ని ఆకర్షించింది. వారి పట్ల చాలా మందికి, అన్ని పక్షాలకు కూడా సంపూర్ణమైన సానుభూతి ఉంది. తరతమ భేదాలు కొద్దిగా ఉండవచ్చు కాని ప్రధానంగా వారి యొక్క డిమాండ్స్ చాలా న్యాయసమ్మతమైనవని శాసనసభ కూడా బలపరుస్తుందని నేను అనుకుంటున్నాను. అలాంటప్పుడు ముఖ్య మంత్రిగారు గాని, ఇరిగేషన్ మంత్రిగారు కాని వారితో ప్రత్యేకించి కూర్చొని ఒకటి రెండు గంటలు కాదు, రెండు మూడు పర్యాయములు కూర్చొని వారు వెలిబుచ్చిన 11 ప్రాజక్టులు—చిన్నవి కావి పెద్దవి కాని, వాటిని స్థూలంగా చర్చించి అందులో ఏవి ఎప్పుడు సాధ్యమవుతాయి, వేటికి ఎస్టిమేట్సు తయారు చేయాలి, డివిజన్స్ ఎప్పటికి ఏర్పాటు చేయాలి అనేంతవరకు కూడా ప్రభుత్వం వారు రాయలసీమ వెనుకబడినతనాన్ని దృష్టిలో పెట్టుకొని చాలా ఉదారంగా రాయలసీమ యొక్క వెనుకబడినతనాన్ని వారి ఆందోళనను గురించి ఒక పూట చర్చించి—రెండు మూడు సార్లు చర్చించి—వారికి జనరల్‌గా సంతృప్తి కలిగే విధంగా పరిష్కారం చేయాలి. అందుకని వారు టైమ్ బౌండ్ ప్రోగ్రాము పెట్టి, అంకెలు చెప్పి డబ్బులు కేటాయించే పద్ధతిలో కావాలని నేను కోరడం లేదు. అయితే వారు సూత్రప్రాయంగా ఒప్పుకున్నవి, సర్వే చేసినవి, చేయవలసినవి ఉన్నాయి కాబట్టి వాటి పైన ఇంకా సవ్యంగా, మైక్రో లెవెల్లో చర్చించి అందులో అవసరమైన వాటికి సవరణలు తీసుకొని ఆ విధంగా పరిష్కరించి వారితో సంతృప్తికరమైన నిర్ణయానికి రావాలి. అందుకు ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రిగార్లను మీరు ఆదేశించి—అవసరం ఉన్నప్పుడు మీరయినా చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దీనిని అంగీకరించి పా. 4–50
దయచేసి మన శాసన సభ చరిత్రలో ఇటువంటి తీవ్రమైన పద్ధతులు ఎన్నడూ జరుగ లేదు. ఇటువంటిది రావలసినటువంటి పరిస్థితి మా అందరికి కూడా దురదృష్ట కరంగా ఉంటుంది. రెండవది మీరంతా కూడా ప్రజాస్వామ్య వాదులే కదా. ఎన్నటికైనా, ఎప్పుడైనా ప్రజాస్వామ్య పద్ధతులలో చర్చించి పరిష్కరిస్తాము గాని—శాసన సభకి ఉండే పరిమితులు మీకు తెలియవని కాదు, శాసన సభ ఒక విధంగా, విస్తృతమైనటువంటిది. ఎగ్జిక్యూటివ్ పట్ల దాని యొక్క స్వంత అభిప్రాయం లేనిది శాసన సభ. స్పీకరుగారే గాని, స్పీకరుగారి సిబ్బందిగాని ఈ ప్రాంగణము గాని ఈ పని చెయ్యండి అని ప్రభుత్వాన్ని శాసించే అధికారం ప్రత్యేకించి లేదు. ఎగ్జిక్యూటివ్ సర్వాధికారి. కాబట్టి ఎగ్జిక్యూటివ్‌తో మీరు చర్చించడానికి మరింత బాధ్యత గల సమయాన్ని తీవ్రమైన చర్చలకు అవకాశం కల్పిస్తున్నారు కాబట్టి కల్పించినట్లయితే స్పీకరుగారి ఆదేశాల ప్రకారం గౌరవ ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్ మంత్రిగారు ఈ సభ్యులతో కూర్చొని 1,2 పర్యాయాలు చర్చించి ఒక సమాధానానికి ఒక అవగాహనకి వచ్చే పద్ధతులలో పోవడం అంగీకరించినట్లయితే తప్పకుండా మన

మిత్రులు రాయలసీమ ప్రాంత శాసన సభ్యులు తాము ఇంతవరకు చేసిన ఆందోళనము జనం గుర్తించారు కాబట్టి అన్ని పక్షాలు కూడా గుర్తించి వాటిని బలపరిచే పద్ధతులు ఉన్నాయి కాబట్టి వారు కనుక ఇది ఒప్పుకున్నట్లయితే మీరు కూడ ఒప్పుకోవాలి. శాసన సభ్యులు తమ యొక్క నిరసన దీక్షను ఉపసంహరించుకోవాలి. శాసన సభ కార్యక్రమాలు గౌరవంగా పొందా తనంతో కొనసాగించడానికి తోడ్పడాలని నేను మరొసారి వారిని మరొకసారి ప్రార్థిస్తూ ఉన్నాను. ఇంతకు మించి ఒత్తిడి తేవ డానికి జనాన్ని తీసుకుని వందలు కాదు లక్షల మంది జనాలను తీసుకుని ఆందోళన చేసి పోరాటం చేసి ప్రభుత్వాలను మార్చే వరకు ఉద్యమాలను నిర్మించే శక్తి సామర్థ్యాలు సంతరించుకోవాలి. అటువంటి బలము వచ్చినప్పుడే రాష్ట్రాలు, రాజ్యాలు, రాజకీయాలు మారిపోతాయి కాబట్టి ఆ దృష్టిని అటునుంచి ఇటు మళ్ళించి శాసన సభ ప్రాంగణంలోనే అవసరానికంటే మించిన ఉద్యమాన్ని నిర్వహించడం మీకు మాకు మన సాంప్రదాయానికి మంచిది కూడ కాదు కాబట్టి దయచేసి నన్ను అపార్థము చేసు కోకుండా మనసార చెబుతున్నటువంటి అప్పీలును దృష్టిలో పెట్టుకొని మీరు ఉపసంహ రించుకోవాలి ప్రభుత్వం వారు అటువంటి విశ్వాసము కల్పిస్తే మీరు ఉపసంహరించు కోవాలి అని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ :— ఒకటి రాజేశ్వరరావుగారూ, ఇప్పుడు ప్రభుత్వం వారు ఏది ఆలోచించడం కానివ్వండి, మీ డిమాండు కానివ్వండి. నాకు కూడా అనవసరమే. ఎందుకంటే, I cannot compel the government to make a statement Rayalaseema has to be served It requires lot of consideration Coastal Andhra men also have that feeling. But whether this August House can be used for this purpose, for agitation? Firstly, the House must come into order, so that I can take necessary steps. First, my friends should take their seats

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, మన రూల్సులో ఇటువంటి ధర్నా చేయాలి అని లేదు. గౌరవనీయ శాసన సభ్యులకు అందరికి తెలుసు. కాని అసాధారణ కారణాలు ఉన్నప్పుడే ఇటువంటి సంఘటనలు జరిగినట్లు నిదర్శనలు ఉన్నాయి. క్లుప్తముగా చెప్పాలి అంటే ఈ సమస్య తీరాలి అంటే ఏదో ఒక వయా మీడియా మార్గం తేవలసినటువంటి సందర్భంలో మేమందరము కూడా తమతో కోపరేట్ చేయవలసి ఉంటుంది. ఈ హౌసుని ఆర్డరులోనికి తేవడానికి కండక్టు చేయడానికి ఈ ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ ఏదైతే ఇచ్చినారో దాని రిప్లయిలో ఒక ఐదు స్కీములు ప్రెలిమినరీ ఇన్‌వెస్టిగేషన్ అయి ఉన్నాయని పేజి 3లో చూపించబడ్డాయి. ఇందులో నుంచి కనీసం ఒక 2, 3 ఈ సంవత్సరం ఫైనాన్షియల్ ఇయర్‌లో స్టార్ట్ చేస్తాము, ప్రయత్నం చేస్తాము అని ఇరిగేషన్ మినిష్టరుగారు హామీ ఇస్తే ఒక మార్గం బయలు దేరే అవకాశం ఉంది. ఇటువంటి సమయాలలో మనం పట్టుదలతో మొండిగా ఉండడానికి బదులు, రాజ్యం ఏలే వారికి ఉదారత్వం ఎక్కువ ఉండవలసి వస్తుంది, సహనం ఎక్కువ ఉండవలసి వస్తుంది. కాన్ఫిడెన్సులోకి తీసుకోడానికి

ప్రయత్నం జరపవలసి వస్తుంది. కనుక ఇరిగేషన్ మినిస్టరుగారు ఈ సబ్జక్టు పైన అన్ని తెలిసిన వారు, మీరు సోబర్ లెజిస్లేటర్ అని సోబర్ మంత్రులు ఒకరని మేము అనుకుంటాము, యోచించి మీరు ఏవైతే, ప్రెలిమినరీ ఇన్వెస్టిగేషన్ జరిగినవి, ప్రెలిమినరీ ఇన్వెస్టిగేషన్ వర్క్ ప్రారంభించడానికే జరుగుతుంది కదా, మీ ఫైనాన్షియల్ స్ట్రింజెన్సీ ఉన్న ఎంతవరకు ఈ సంవత్సరం 1988–89లో మీరు స్టార్టు చేయగలుగుతారు, నెక్స్టు ఫైనాన్షియల్ ఇయర్లో ఏమి స్టార్టు చేయగలుగుతారు కనీసం ఈ ఐదు ప్రాజెక్టులలో ఏ కొన్ని అయినా, చెబితే బాగుంటుంది దీనికి ఒక మార్గం బయట పడుతుంది. ఈ వేళ రూల్సుకి వ్యతిరేకంగా కూడా వారు కూర్చున్నారు, కూర్చోవాలి అని ప్రోత్సహించే వారిలో నేను కాను కాని ఇటువంటి వాయిదాలు విని విని విసుగు చెందినాము మేము అని వారు అంటున్నారు. కనీసం ఐదు స్కీములలో— — —

మిస్టర్ స్పీకర్ :— రామచంద్రారెడ్డిగారూ, ఒకటే పాయింటు Whether this is proper way of protesting against the demands which are not being met With utmost responsibility, I have requested them. I have given them 4½ hours time I am having all sympathies to their problems, whether they are in Telangana, or Rayalaseema, or Circars, they are all one and the same. What is that I have to do now? అది చెప్పండి నాకు. అంతవరకే ఎందుకంటే I have my own responsibility I will not allow any regional politics to encourage or crop up Immediately, what I have to do, you suggest me, to restore order in the House Government may agree or may not agree for a phased programme I cannot sit here as a spectator. I am bound to bring order in the House.

Sri P. Ramachandra Reddy —We arre rule-minded. The procedures are there, the customs and conventions are there. But, what I request the Minister is, rather, what I appeal to the Hon. Minister is to give a statement in regard to time bound programme of the works There are some works for which already preliminary investigations were done. Let him announce that when they will be started. I only request and appeal the Hon. Irrigation Minister to solve this problem.

(Interruption)

Mr. Speaker —When the House is not in order, what is that the Hon Minister speak? Hon Members are here I am not happy to remove them. I am not hurry They are Hon Members, elected Members. I do not want to deal in a different manner I have given yet another hour. How long can I wait? If you ask for another hour, I will give.

Sri P. Ramachandra Reddy·—You are so kind to pursuade them, Sir, to resume their seats But, I am appealing the Hon. Minister.

(Interruption)

కొంచెమన్న కనికరము ఉంటే ఇందులో రెండు అయినా ఒప్పుకోవాలి. మీరు ప్రెలిమినరి ఇన్వెస్టిగేషను ఏదైతే చేసినారో అది ఏదో ఉద్దేశంతో చేసినారు కదా. చిత్త

శుద్ధి ఉంది కదా, అందులో ఈ ప్రాజెక్టులు ఇప్పుడే స్టార్టు చేస్తాము అని చెప్పి
ప్రోగ్రాము చెప్పినట్లయితే ఈ సమస్య అయిపోతుంది. ఉన్న బిజినెస్ చేసుకోవచ్చు

Mr. Speaker —I think that no further time would be allowed to lapsed. I have given sufficient time. I once again request the Ho Members to please resume their seats If there are any problems, I can allo some time later in future I will certainly sympathetically consider.

(Interruption)

శ్రీ కె బాపిరాజు:— రామచంద్రారెడ్డిగారు పెద్దలు మాట్లాడినప్పుడు త ద్వారా మాట్లాడినారు అంటే తమరిని సమాధానం చెప్పమని కాదు. తమద్వా వారిని అడిగారు. తమరి సమాధానము మేము ఆశించలేదు. తమరు చాల ఓపిక ఎన్నో రకాలుగా ఓపికపట్టారు. సంతోషం మీ ద్వారా మేము ప్రభుత్వాన్ని అడు తున్నప్పుడు వారి రియాక్షన్ ఏమిటి? వారందరు చాల రిలాక్సింగుగా కూర్చోవడ తప్ప వారికి ఏ రకమైన స్పందన లేకపోవడం చాల విచారకరం

శ్రీ కె. ఇ.కృష్ణమూర్తి:— మేము డిసిప్లిన్‌గల లెజిస్లేటర్సుము. స్పీక నుంచి మాకు ఆదేశం రావాలి. మీ లాగా కాదు

శ్రీ కె. బాపిరాజు:— ఇక్కడ మేము ఇన్‌డిసిప్లిన్ కాదు. వారు ఇదివర ఎన్నోరకాల వాగ్దానాలు ఇచ్చినా అమలులోకి రాలేదు అనే వీరి బాధ. ఇప్పుడ తీరుట్టుగా చెప్పామన్న రాలేదనే వారి బాధ. డిసిప్లిన్, ఇన్‌డిసిప్లిన్ లోకి వెళ్లకుం ఏదో కష్టసుఖాలు చెప్పడానికే మేము ఎలెక్టయినాము కాని, దౌర్జన్యం చేయడాని
సా. 5-00 రాలేదు. ఎన్నిక అయిన తరువాత అప్పోజిషనులో వున్నా తమకు కావలసిన వివరా అడగటానికి ఎంత ప్రయత్నించినా, మీ ద్వారా ఎన్నిసార్లు కోరినా తమకు సమాధాన రానప్పుడు ఇక్కడ కూర్చోవడం మంచిదా కాదా అనేది కూడా మనం ఆలోచించాలి ఇటువంటిది ఎప్పుడూ జరగలేదని రాజేశ్వరావుగారు చెప్పారు. వారి గుండె మీద చేయ వేసుకొని చెప్పమనండి, మా వారిని నేను వెనక్కు రమ్మంటాను. తామెప్పుడూ ఇల చేయలేదు కాంగ్రెసువారు ఇన్‌డిసిప్లెయిన్డ్‌గా వున్నారని వారు ధైర్యంగా చెప్పగలి మావాళ్ల చేత నేను విత్‌డ్రా చేయిస్తాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— బాపిరాజుగారు చక్కని విషయం సమయాని చెప్పారు. చాలెంజింగ్ చెప్పారు. నేను అంగీకరిస్తున్నాను. ఈ శాసనసభలో ప్రతిపక్షం తరపున మందరయ్యగారు, మేము స్వయంగా ఆందోళన చేసిన సందర్భా వున్నాయి. పోడియం వరకూ వెళ్లి సెక్రటరిగారి టేబుల్ దగ్గర కూర్చుని ఆందోళ చేసిన సందర్భాలు వున్నాయి. కాని దానికి అంతం కూడా వుంది. అది మర్చిపోకూడ కాని స్పీకర్‌గారు నేమ్ చేసి, బైటకు పంపించేంతవరకూ అంతదూరం పోకూడదు. సోదరులు బయట నషన్ అవుతున్నారు, భోజనం లేకుండా వున్నారు. ఎన్ని రోజులైన ఇలా కూర్చుంటామని అంటున్నారు. నాకు వారిపట్ల సానుభూతి తప్ప దురభిప్రాయ లేదు. కాని ఇక్కడ శాసనసభా కార్యక్రమాలు నిర్వహింపబడాలి. మన సభ నియ

నిబంధనలకు, రాజ్యాంగానికి లోబడి స్పీకర్‌గారు కార్యక్రమాలను నిర్వహించవలసివుంది. కాని ఇంతవరకూ అధ్యక్షులు బయటకు పంపించే వరకూ పరిస్థితులు వెళ్లలేదు. అలా జరగకుండా వుండాలి. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ప్రభుత్వం మీద ఆందోళన చేయాలి కాని స్పీకరుగారిపై కాదు. ప్రభుత్వం మీద ఆందోళన చేయటానికి అనేక మార్గాలు వున్నాయి. అనేక పద్ధతులు వున్నాయి. మీ వద్ద ఎన్నో ఆయుధాలు వున్నాయి. వాటిని దగ్గర పెట్టుకోండి, రిజర్వ్ చేసుకోండి, ఉపయోగించుకోండి, స్పీకరుగారి అనుమతితో మంత్రిగారు స్టేట్‌మెంటు ఇస్తే సంతోషమే. కాని వారు ఇప్పుడు ఇవ్వకపోయినా ఫరవాలేదు. మీ అంతట మీరే నిర్ణయం తీసుకుంటే మీ వ్యక్తిత్వానికి, మీ నినాదానికి, మీ కార్యక్రమానికి విలువ వుంటుంది. దయచేసి తిరిగి ఆలోచించి మీరు దీనిని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

Sri P. Ramachandra Reddy —Sir, I appeal to the Minister for Irrigation through you, whether the Minister want to say any thing in view of the requests made by me and by my colleague Sri Ch Rajeswara Rao Whether the Hon Minister is coming forward to say any thing? Or whether the Speaker would give a suggestion to that effect or a direction to that effect?

(Interruption)

Mr Speaker.—It is a last resort. It pains me that inspite of my request, my colleagues my friends and Hon Members are not resuming their seat So, I am now naming them. Sri M V Mysoora Reddy, Dr. Y S Rajasekhara Reddy, Sri B Chenga Reddy ....

(Interruption)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— స్పీకరుగారు నేమ్ చేసే పరిస్థితి వచ్చి వారిని బయటకు పంపడం అంటే అది మాకు కూడా సంతోషకరమైన విషయం కాదు. ఈ రోజు మా పార్టీలో వున్న రాయలసీమ ప్రాంతానికి చెందిన శాసనసభ్యులందరూ కూడా మొట్టమొదటే మనవిచేశారు. మా ప్రాంత ప్రజల కోర్కెలు ఇలా వున్నాయి, మాకు ఇంతకాలమూ అన్యాయం జరిగింది, 13 స్కీములు చేపడతామనే హామీ ఇస్తే చాలు, ఈ సంవత్సరమే తీసుకోవాలని మేము కోరము, ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ ప్రకారం పది సంవత్సరాలో 20 సంవత్సరాలో ఆ టైమ్‌లో చేస్తాము, ఈ సంవత్సరం ఇంత డబ్బు ఖర్చు పెడతామనే హామీ ఇస్తే చాలు అని వారు చెబుతున్నారు. ఇందులో అన్‌పార్లమెంటరీ ఏమీ లేదు. విదిన్ ది రూల్స్ వారు చెప్పారు. Who is there in Government is a different matter. Functioning of the Government is a continuous process Now, the Government must announce the time bound programme తమ ప్రాంతానికి సంబంధించిన విషయాలు హైలైట్ చేయటానికి శాసనసభ ఒక వేదిక కాకపోతే ఇంకెక్కడ చెప్పాలి? ఇక్కడ హైలైట్ చేయటానికి ఈ సభను వారు ఉపయోగించుకోవాలన్నప్పుడు తమరు ఉదయం సమయం ఇచ్చారు. ఒక గంట కాదు, రెండు గంటలు కాదు, ఎంతో దయతో నాలుగు గంటల సమయం ఇచ్చారు, ముఖ్యమంత్రిగారు సమాధానం ఇస్తూ 13 స్కీములలో 5 స్కీములకు ఇన్వెస్టిగేషన్ అయినదని చెప్పారు. మిగిలిన వాటి గురించి ఏమీ చెప్పలేదు.

Let him say that "these are the difficulties", looking to the situation carefully ఏ ఇబ్బందుల వల్ల చేయలేదో ఏది వారు క్లియర్‌గా చెప్పలేదు. వారు కోరేది స్పెసిఫిక్ ఎష్యూరెన్సు ఇస్తే చాలు. మంత్రిగారు ఇప్పటికైనా Let him respect the wishes of the Hon Members Let him respect the sentiments of the Members and the sentiments of the Region

Mr Speaker —I need not reiterate that you are more experiened Unless the House is in order, even the Minister cannot say any thing

Sri D K. Samarasimha Reddy —I am Sorry, Sir

Mr Speaker —Not only they should resume their seats, they should resume the proper seats allotted to them

(Interruption)

Sri T Chenhu Reddy, Sri V Rambhupal Chowdary, Dr G Kuthuhalamma, Sri G Pratap Reddy, Sri G Nagi Reddy, Sri K Ram Bhupal Reddy, Sri Rayapati Ramayya, Sri J C Divakara Reddy and Sri Hali Kuntappa

(Interruption)

Sri D K Samarasimha Reddy —Do not go to that stage of naming them, Sir .

(Interruption)

సా. 5-10 సభ్యులు వచ్చి తమ యొక్క అభిప్రాయాలను చెప్పడానికి అవకాశాన్ని యివ్వవలసిందిగా సభలో అడిగితే, స్పీకరు గారు అనుమతిస్తే, చెప్పిన తరువాత కూడా దానికి తగు ప్రతిస్పందన ప్రభుత్వము నుండి లేకపోతే తమ నిరసను తెలుపుతూ నిశ్శబ్దంగా సభలో కూర్చున్నప్పుడు, సభ ఆర్డరులో లేదని అంటే ఎట్లా? కాస్త క్లైటు ...

**Mr. Speaker** —Not only they should resume their seats but they should also resume their seats proper.

(interruption)

Sri. D K. Samarasimha Reddy:- Do not name them, sir.

(Interruptions)

శ్రీ పి. నర్సిరెడ్డి:— అధ్యక్షా, ఒక విషయం మీద్వారా గౌరవ సభ్యులకు ప్రభుత్వానికి ప్రార్థన చేసేది ఏమిటంటే, ప్రజా సమస్యల గురించి, ప్రజల యొక్క ఇబ్బందులను గురించి, తాను సభద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం తప్పు కాదు. ఆ విధంగా వారు ప్రయత్నము చేశారు. మొన్న చేశారు. మీరు దానియొక్క ప్రాముఖ్యతను గమనించి, ఈరోజు అవకాశమిచ్చారు. దాదాపు 4 గంటలు డిస్కషన్ జరిగింది. ముఖ్య మంత్రి గారు, మంత్రి గారు అందరు ఇక్కడ పక్షము నుండి గౌరవ సభ్యులువేసిన ప్రశ్నకు జవాబు చెప్పారు. గౌరవ సభ్యులకు తృప్తి కలగలేదు. అందువల్ల, ఇంకా రాయలసీమ ప్రజల సమస్యల గురించి ప్రభుత్వము ఎలా అవలంభించాలో అది అవలంభించలేదని గౌరవ సభ్యులు అనుకొంటున్నారు. అందువల్ల, వారు

రాయలసీమలోని నిత్య కరువు పీడిత
ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి
నీటి సరఫరా గురించి.

నిరసనను తెలుపుతున్నారు. అది సరియైనదా కాదా అనే, దాన్ని గురించి నేను పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎందుకంటే వారు తోటి సభ్యులు 'వారందరు, మనము కలిసి మెలిసి ఈ సభను చాలా హుందాగా, గౌరవంగా నడిపించుకోవలసిన బాధ్యత అందరి మీద వుంది. వారు సేవ్ చేయడం గొప్ప విషయం కాదు. మీరు పెద్దలు మీకు అంతా తెలుసు. ఆ సిచ్యుయేషన్ రాకుండా, నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే, మనము ప్రజా ప్రతినిధులుగా ఈ ప్రాబ్లెమ్స్‌ను ఎక్కడయితే హైలైట్ చేయాలో ప్రభుత్వ దృష్టికి తేవాలో, ఎంతవరకు వత్తిడి చేయాలో అంతవరకు వాళ్ళు విజయవంతంగా చేశారు. చాలా జాగ్రత్తగా చేశారు. చాలా మర్యాదగా చేశారు. మీ సమస్యలో మాకు కూడా పూర్తిగా సానుభూతి వుంది. ఎందుకంటే, మాది కూడా వెనుకబడిన ప్రాంతానికి సంబంధించినది. మాకూ ఇవే సమస్యలున్నాయి. ఈ సమస్యలు ఎప్పుడో ఒకసారి పరిష్కరించుకోవడం తప్పదు. ఇంతకంటే గొప్పగా వేరే కలిగింది ఏమీ లేదు. ప్రభుత్వానికి మన సమస్యలు చెప్పాము. వారు ఏవిధంగా అర్థము చేసుకొన్నారో, ఏవిధంగా పరిష్కారము చేస్తారో అనేటటువంటి విషయం చెప్పారు. అది ప్రెస్‌ద్వారా ప్రజలందరికి తెలుస్తాయి. ప్రభుత్వము ఏవిధంగా స్పందించింది, వారు ఏవిధంగా హైలైట్ చేశారో తెలిసింది. మన ప్రజా ప్రతినిధుల కర్తవ్యం ఇంతకంటే వేరే వుంటుందని నేను అనుకోను. నేను కోరేది ఏమిటంటే, దీన్ని ఆర్డరులోకి తీసుకొని వస్తే, మరొకసారి ప్రభుత్వాన్ని అడగడానికి వీలుంటుంది. 'అయ్యా, మీరు ఏమైనా స్పందించారా?' అని ప్రశ్నించవచ్చు. వారు అప్పుడు వారి సమాధానము చెబుతారు. మేమందరం కూడా అడుగుతాము. మీరు ఆదేశించినట్లుగా మీరు చెప్పినట్లుగా, వారు, వారి స్థానాలను ఆక్రమిస్తే, హుందాతనంగా వుంటుంది. మనం మరొకసారి అడగడానికి వీలుంటుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— హౌస్ ఆర్డరులో వుండడం, వారు, వారి యొక్క సీట్లలోకి వెళ్ళడం జరుగవలెను అని తమరు అభిప్రాయపడడంలో మాకు ఏమి బేదాభిప్రాయం లేదు. యూ ఆర్ కరెక్ట్. కొన్ని సమయాలలో, ప్రభుత్వములో వున్నవారు ముందుకు వచ్చి ఒక ప్రాబ్లం సాల్వ్ చేయడానికి వారేమీ అడగడం లేదు. టైం బౌండ్ ప్రోగ్రాం అంటే సెప్టెంబరులోనో, ఆగస్టులోనే ఇది చేయండని వాళ్ళు అడగడం లేదు. మీ కార్యక్రమం ఏమిటి? ఏట్లా ఈ 13 ప్రాజెక్టులను చేయగలుగుతున్నారు అని అడిగారు ఇదంతా మా మిత్రులు ఇక్కడ కూర్చొని వుండే, ఒక సెంటెన్సు చెప్పారు. ఈ విషయంలో టైం బౌండ్ ప్రోగ్రాం ఏమిటని అడిగినప్పుడు, మీరు చెప్పివుంటే అప్పుడే అంతా అయిపోయి వుండేది. ముఖ్య మంత్రిగారు కూడా వుండిరి అప్పుడు. తాము దయతో—సేవ్ చేసే అధికారం వుంది రూల్సు ప్రకారం మీకా హక్కు రైట్ వుంది. కాని ఒక్కొక్కసారి కొంచెము స్ట్రిక్ట్‌గా రూలుపైన నడవకుండా, వయా మీడియా పద్ధతిలో ఇది ఎట్లా చేయదలచుకొన్నారు అని అంటే, అందుకు మినిస్టరు గారు లేచి చెప్పడంలో దోషం ఏమీలేదు. మినిస్టరు గారు చెప్పదలచుకున్నారా అని తమరు ఒక మాట అంటే, ఇది ముందుకు జరిగిపోతుంది.

Mr. Speaker:—I am not giving to have negotiations with the Government on this now. When the House comes into order, I will direct them to speak whatever they want. Either they should act under rules and under the Constitution or I must keep out of the House

(Interruption)

Sri P. Ramachandra Reddy:—No Sir. Do not take any extreme step.

(Interruption)

Mr Speaker:—If you want to say any thing, you can say I am asking you to suggest some thing to get the House into order Enough time has been given. If once my tongue slips, people may mis-understand I am very cautious in my approach. Before I naming them, I have requested them I am requesting you .. .

(Interruption)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అంత ఎక్స్ట్రీమ్ స్టెప్‌కు ఎందుకు పోతారు అధ్యక్షా.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ మాట్లాడినప్పుడు నాకు కలిగిన అభిప్రాయం ఏమిటంటే, ఒక విధంగా వారు పెట్టిన కొన్ని కోరికలు చారిత్రికంగా రాయలసీమ వెనుకబడింది. చారిత్రికంగా అన్యాయానికి గురైంది అని వారే చెప్పారు. చారిత్రికంగా వంద ఏండ్ల నుండి జరుగుతున్న సమస్య ఇది. ఇప్పటికిప్పుడు పరిష్కారము కావాలనే పద్ధతి మాత్రం ఏవిధంగానూ సమర్థనీయంగా లేదు. మా ప్రాంతానికి న్యాయం చేయండని చెప్పడంలో అర్థం వుంది గాని, మేము న్యాయం చేయమని అడిగాము. ఇదివరలో సమావేశము జరిపితే ఏమి ఫలితం కలుగలేదు అని అన్నారు. అసలే రాలేదని అనడానికి ఆస్కారము లేదు. కొంత ఫలితం వచ్చినట్లు మనకు కనిపిస్తున్నది. ఎందుకంటే అటు తెలుగు గంగ ప్రారంభించడం గాని, అటు రైట్ కెనాల్‌కు కొంత కేటాయించడం గాని, అట్లాగే మిగతా ప్రాజెక్టులు చేపట్టడం గాని దానితోపాటుగా ఈ ఐదు ప్రాజెక్టులు వాటి సర్వే చేసి, దాన్ని ఒక స్కీముగా ఫార్ములేట్ చేయడం గాని ఇవన్ని చూస్తే, కొంత పని జరిగిందని తెలుస్తున్నది. మొత్తం మీద ఏమీ జరగలేదని చెప్పడానికి వీలు లేదు. ఈ మొత్తం జరగని కాలంలో మాట్లాడకుండా వుండి ఒక దేశాన్ని ఏలే పార్టీగా వుండి, దేశానికి దారిచూపే మార్గమని చెబుతూ వున్నటువంటి స్థితి మాత్రం ఏ రూపంలోనూ ఇది సమర్థించ తగిందిగా కనిపించడం లేదు. ఎందుకంటే, ఇదివరకు జరగలేదే అని బాపిరాజు గారు అంటున్నారు, ఇదివరకు జరిగిన సందర్భాలను కూడా వారిని దృష్టిలో పెట్టుకొమ్మని అడుగుతున్నాము. అది ఏమిటంటే, ఒక ఫ్యాక్టరీని ఓపెన్ చేయమని బి. జె. పి. సభ్యులు ఇక్కడనే చేశారు. దాన్ని కూడా ఎవరూ సమర్థించలేదు. అది కూడా క్లోజ్ అయిన ఫ్యాక్టరీని ఓపెన్ చేయమని. ప్రభుత్వము తలచుకుంటే ఒక రోజులో ఓపెన్ చేస్తుంది. కానీ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులకే రు. 10 వేల కోట్లు కావాలెను. వీరు ఎంత కాలానికి ఈ ప్రాజెక్టులను కట్టగలుగుతారని మనం అందరం విమర్శ

ఇర్రిగేషన్ డిమాండు సందర్భంలో అడిగాము. ఇక్కడ గౌరవ సభలో కూర్చున్న సభ్యులు పెట్టిన ప్రతిపాదనలు చూసినప్పుడు, వారు చెబుతున్నది ఏమిటంటే, కృష్ణా, గోదావరి లోని మొత్తం నీరు లెక్క కట్టి, మొత్తం ఆంధ్ర దేశములో అండర్‌గ్రవుండ్ వాటర్ ఎంత వస్తుందో లెక్క కట్టి, ఆ మొత్తం నీటిలో రాయలసీమ జనాభాను బట్టి వారికి రావలసిన వాటాను లెక్కకట్టి, అది అంతా ఇస్తే ఇచ్చినట్లు, లేకపోతే మేము ఈ పద్ధతిలో కూర్చుంటామని చెప్పే పద్ధతి, ఇది పరిష్కరించే పద్ధతేనా అని అడుగుతున్నాను? ఇప్పుడు సాధ్యమవుతుందా? అని అంటున్నాను. ఇది రాజకీయంగా చేసే పనితప్ప, ఏవిధంగానూ ఆ ప్రాంతానికి న్యాయం కలుగజేసే పద్ధతి కాదని మా అభిప్రాయము ఇది కేవలం రాజకీయాన్ని ఆయుధంగా ఉపయోగించుకొని సభను ఆటంక పరుస్తున్నారు తప్ప, సమస్యను పరిష్కరించడానికి చేస్తున్నారని మా పార్టీ భావించడం లేదని నేను చెప్పదలచుకొన్నాను.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు — అధ్యక్షా, ఇందాక, నేను కూడా మాట్లాడే టప్పుడు, సభ ఆర్డరులో లేని సంధర్భములోనే, తమరి అనుమతితో మాట్లాడాను. ఇదే పద్ధతిన ఇరిగేషన్ మంత్రిగారు కూడా వారిని తమరు మాట్లాడడానికి ఆదేశిస్తే, దానికనుగుణంగా వారొక అవకాశము తీసుకొని ఒక క్షణము వారి యొక్క అభిప్రాయాన్ని వినిపిస్తే, ఆ తరువాత కార్యక్రమానికి మేము అడ్డు రాదలచుకోలేదు. మీరనవచ్చు ఆర్డరులో లేనప్పుడు నేను ఎలా అడగాలి అని అనవచ్చు. ఇపుడు అడ్డుపడి ఏవిధంగా అడుగుతున్నామో, అలాగే వారికొక అవకాశమిస్తే, వారొక స్టేట్‌మెంట్ ఇస్తే, ఆ తరువాత మిత్రులు ఏమయినా పునరాలోచన చేస్తారు.

మిస్టర్ స్పీకర్ :— నేను ఎవరినీ ఆపడం లేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — మీ చల్లని చూపును వారివైపు వేయండి.

మిస్టర్ స్పీకర్ :— నేను ఎప్పటినుండో చూస్తూనే వున్నాను. అందరిని చూస్తున్నాను. సా. 5-20

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు.— అధ్యక్షా, ఇరిగేషన్ మంత్రిగారు వారు మీ వైపు చూడడం లేదా? లేక మీరు వారి వైపు చూడడం లేదా? ఒక్కసారి ఇద్దరూ చూచుకోండి.

వ్యవసాయ శాఖామంత్రి ( శ్రీ వసంత నాగేశ్వర రావు ) :— స్పీకర్ సర్, తమరు ఆదేశించిన ప్రకారం. .

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు — అధ్యక్షా, ఇటీజ్ ఏ సీరియస్ మ్యాటర్, ఏదో పెద్ద నవ్వుల కొరకు కాదు. వుయ్ ఆర్ ఎట్ ఏ సీరియస్ సిట్యుయేషన్. ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు ప్రతి క్షణాన్ని వారు చూస్తున్నారు. దయచేసి నీటిపారుదల మంత్రిగారు ఒక్కసారి గళం విప్పి ఈ విషయంలో తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను.

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి.

శ్రీ ఎ. నరేంద్ర:— అధ్యక్షా, ఈ గౌరవనీయ సభలో అనేక సమస్యలు అనేక [illegible]వాదాలు, అభిప్రాయ భేదాలు [illegible]డడం సహజమే. ఈరోజు ఉదయం మొత్తం [illegible]మావేశంలో రా[illegible]లసీమ ప్రజల యొక్క కన్నీటి గాథలను వారి హృదయంలో [illegible]న్నటువంటి బాధలను యావత్ భా[illegible]త దేశా[illegible]కి తెలిపేట్లు ఈ రోజు చర్చ కొనసాగడం [illegible]గింది. అయితే ప్రొటెస్టు చేయ[illegible] వరకూ [illegible] అనుకోని నిర్ణయం తీసుకోవడం [illegible] తొందర పాటు అయినప్పటికి .

మిస్టర్ స్పీకర్:— లేదు లేదు [illegible]రెడీ ఇట్ వాజ్ ఇంటిమేటెడ్. స్పీచ్‌లో చెప్పడం కూడా జరిగింది. మా[illegible] లైన్ [illegible]టింది కాబట్టి వుయ్ ఆర్ గోయింగు టు ప్రొటెస్టు అనిచెప్ప[illegible]ం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర:— అంటే వారు కోరినటువంటి విషయం 13 ప్రాజెక్టుల [illegible]యంలో . . . .

మిస్టర్ స్పీకర్:— మీరు సబ్జక్టు మాట్లాడకండి.

శ్రీ ఎ. నరేంద్ర:— నేను సబ్జెక్టులోకి [illegible]పోవడం లేదు.

మిస్టర్ స్పీకర్ - [illegible] యామ్ సారీ. ఐ విల్ నాట్ . . నాకు ఒక్కటి చెప్పండి. సభను ఎట్లా నడిపించాలన్నది చెప్పండి కానీ I do not require any other suggestion

(Interruption)

శ్రీ ఎ. నరేంద్ర: నే విషయంలోకి వస్తున్నాను. నేను తొందర పడడం లేదు. సబ్జెక్టులోకి పోవడం లేదు. వారు తీసుకొన్న నిర్ణయం ఏదయితే ప్రొటెస్టు చేయాలని ఈరోజు నిరవధిక నిరాహారదీక్ష చేస్తామని కూర్చున్నారు. ఒక సందర్భంలో [illegible]కే కడుపులతో ఉన్న వాళ్ళ బాధను చూడలేక, మేము భరించలేక మేము కూడా మా పార్టీ తరఫున [illegible]దే సభలో కూర్చోవడం జరిగింది. అయినా అందరి అభిప్రాయా[illegible] [illegible]రకు అందరి వారికుల సంఘీభావంతో మీ సహకారంతో ఈరోజు సమస్య పరిష్కారం కాకపోయినా మా బాధను ఈ సభ ద్వారా యావత్ ప్రజానీకానికి, కార్మిక లోకానికి [illegible] పోమన్న తృప్తితో ఇప్పుడు మళ్లీ వచ్చి మా సీట్లలో కూర్చున్నాము ఆ విషయం [illegible] కా పరిష్కారం కాలేదు. అనేక సమస్యలు ఉత్పన్నం కావచ్చు. అన్నిటికి ఇక్కడే [illegible]ష్కారాలు జరగాలంటే జరగవు. అందుచేత తోటి సహచరులతో, మిత్రులతో [illegible]లుస్తున్నాను. [illegible]రు చేసినటువంటిది యావత్ భారత ప్రజానీకానికి తెలియబడింది. [illegible] ఇంకా మొండి పట్టుదలతో కూర్చోకుండా వచ్చి వాళ్ల సీట్లలో కూర్చోవాలి. [illegible]బిలను అడుగడానికి ఇంకా [illegible]. మార్గాలు ఉన్నాయి. కావలసిన పోరాటం ద్వారా [illegible] ఆ ప్రజలకు ఇబ్బందులను తొలగించడానికి అవకాశం ఉంటుందని వారిలో నేను [illegible] చేస్తున్నాను. వారు సభను ఆర్డర్‌లోకి తీసుకురావడం కోసం వారు ఇక్కడికి [illegible] కూర్చోవాలని వారు కూర్చున్న తరువాత మంత్రిగారు కూడా స్పష్టమయిన [illegible]యంతో ఈ సభలోనే ఇక్కడే ప్రకటన చేయడానికి పూనుకోవాలని నేను కోరుతున్నాను.

రాయలసీమలోని నిత్య కరువు పీడిత ప్రాంతాలకు సేద్యానికి, త్రాగడానికి నీటి సరఫరా గురించి

శ్రీ వసంత నాగేశ్వర రావు:— అధ్యక్షా, మహాశయా, తమరు చెప్పినట్లుగానే.

(అంతరాయం)

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:— అధ్యక్షా, లెజిస్లేచర్ అఫైర్స్ మినిస్టరు గారికి తీర్మానం మూవ్ చేయడంలో ఇంత తొందర ఎందుకో మాకు అర్థం కావడం లేదు.

శ్రీ వసంత నాగేశ్వర రావు:— లేదు లేదు నేను తొందర పడడం లేదు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:— న్యాయ సమ్మతంగా తమ నిర్ణయం తెలియజేస్తున్న సభ్యులను బయటకు పంపాలని అంత తొందరగా ఉంటే చేసుకో వచ్చును ప్రజాస్వామ్య సంప్రదాయాలకు అనుగుణంగా నడుస్తున్న సభ్యులను . .

శ్రీ వసంత నాగేశ్వర రావు.— నేను తొందర పడడం లేదు. తొందర పడ్డానో ఏమి చేసానో ఇప్పటివరకూ తెలుస్తూనే ఉంది.

మిస్టర్ స్పీకర్.— మూవ్ ది రిజల్యూషన్.

శ్రీ వసంత నాగేశ్వర రావు.— అధ్యక్ష మహాశయా, తమరు ఏ పేర్లయితె చెప్పినారో . .

శ్రీ పి. రామచంద్రా రెడ్డి.— సర్, సర్, మాకు ఒక ప్రాబ్లెమ్ ఉంది. మార్షల్స్‌ను, పోలీసులను చూస్తే భయపడే గుండె వీక్ ఉన్నవాళ్లం. అటువంటి పీస్ చూస్తే మా గుండె ఆగిపోయి ఇక్కడే మేము చచ్చిపోయే ప్రమాదం ఉంది కనుక అటువంటి ప్రమాదం తప్పించవలసి ఉంది. దయచేసి తమరు ఒకసారి ఇరిగేషన్ మంత్రి గారితో స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

Mr. Speaker —No No

(Interruption)

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:— ఇక్కడ మేము చచ్చిపోతే ఎట్లా? నాది రాయలసీమ కూడా కాదు. మార్టీర్‌ను కాదు.

Mr. Speaker.—Unless the House is in order, I cannot ask the Minister.

(Interruption)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— సర్ 50 మంది వచ్చి నిలబడితే పోయినసారి కూడా హౌవున్‌లో దర్నాం పెట్టి వెళ్లిపోయాను. మినిస్టరు గారితో.. .

(అంతరాయం)

శ్రీ వసంత నాగేశ్వర రావు:— అధ్యక్షా, తమరు చెప్పిన డాక్టర్. ఎం. వి. మైసూరా రెడ్డి, డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి, టి. వెంకురెడ్డి, ఆర్. చెంగారెడ్డి, హంలికుంటప్ప, జె. సి. దివాకర్ రెడ్డి, జి. ప్రతాపరెడ్డి, కె. రామ్‌భూపాల్ రెడ్డి వి. రామ్‌భూపాల్ చౌదరి, ఆర్. రామయ్య, యం. నాగిరెడ్డి, డాక్టర్ జి. కుతూహలమ్మ

గార్లను ఈసారి ఈ శాసనసభ సమావేశాల నుండి సస్పెండ్ చేయడం కోసం ఈ సభవారి అనుమతి కోసం నేను ప్రవేశ పెడుతున్నాను.

**Mr. Speaker:**—Motion moved.

Sri P Ramachandra Reddy·—There is a way out, Sir Let the Minister for Irrigation give some statement. Afterall, we are asking for a time-bound programme.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— అధ్యక్షా, గౌరవ సభ్యులతో మేము చేసిన అపీల్ కూడా ఏ మాత్రం ప్రయోజనం కనబడడం లేదు. ఆఖరుసారిగా గౌరవ మంత్రి గారు కూడా సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. వారి వైపు ఒకసారి చూస్తే వారు నిలబడి స్టేట్‌మెంట్ చేస్తారు. వారు కూడా రాయలసీమ వాస్తవ్యులు. వారేదో చెబుతామనుకొంటున్నారు.

మిస్టర్ స్పీకర్:— నేను 10 నిమిషాలనుంచి చూస్తున్నాను.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి: — అధ్యక్షా, ఒకసారి మీరు చెప్పారు. హవుస్ ఆర్డర్‌లో లేదని. నేను దానిని పాటిస్తాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— మేము ఆర్డర్ లేకుండా మాట్లాడామా ?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి:— నాకు తెలియదు. మీరు రిక్వెస్టుచేస్తే నేను చెబుతాను.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— 'హవుస్ ఆర్డర్‌లో' అంటే ఏమిటి? తమరు కూర్చొమ్మంటే, మేము మాట్లాడుతుంటే సభ ఆర్డర్‌లో ఉన్నట్లా ? లేనట్లా ? మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వదలచుకొంటే......

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తారా, లేదా అనేది ఇటీజ్ ఎంటైర్లీ డిఫరెంట్.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:— మీ గురించి కాదు. మీరు చాలా ఇబ్బందులలో ఉన్నారని మాకు కూడా తెలుసు.

మిస్టర్ స్పీకర్:— ఇబ్బంది అంటే ఏమీ లేదు. మానసిక బాధ తప్ప, ఇబ్బంది ఏముంది ? అయ్యో నా మిత్రులకు బాధ కలుగుతోంది అన్నది తప్ప నాకు కానీ .. I know how to do my job

(Interruption)

Sri Ch. Rajeswara Rao :— Emotionally, you are very bad. ఇవ్వాళ బాగోలేదు పరిస్థితి. మీరు చూడలేరు కూడా. మంచిది కాదు. మీ అభిప్రాయాన్ని, మీ పరిస్థితిని చూస్తే మాకు కూడా చాలా బాధగానే ఉంది. కానీ ఏమీ చేయలేము. We are all bound by rules.

(Interruption)

Mr Speaker —Inspite of the Resolution move, I want them to resume their seats Let them resume their seats first That is my condition

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— లేదు గవర్నమెంటు వారు ఒక స్టేటుమెంట్ ఇవ్వాలని.

Mr Speaker —Let them resume their seats first. ఆపని కనుక మేము చేయలేకపోతే రేపటినుంచి మేము ఈ సభను కండక్టు చేయలేము. You ask your friends to resume their seats first.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అది కండిషన్ పెట్టమని చెప్పడం లేదు. Let us avoid the unholy situation.

Mr Speaker —To avoid the unholy situation, I am giving sufficient time I am not in hurry Let them resume their seats

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— మాలాగే మంత్రిగారు కూడా అపీల్ చేయవచ్చు కదా ?

మిస్టర్ స్పీకర్:— కాబట్టి..

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— కాబట్టి ఏమయింది ?

మిస్టర్ స్పీకర్.— మీ అపీల్ ఇక్కడ కూడా ఎఫెక్టు కావడం లేదు. మీ అపీల్ అక్కడ కూడా ఎఫెక్టు కావడం లేదు. కాబట్టి మీరు నాకేదన్నా దారి చూపించండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:— మేము అపీల్ చేయవచ్చు గానీ, అధికార పక్షం వారు చేయకూడదా ? తప్పు ఏముంది ? వారు కూడా వారి పరిస్థితులు ఏమిటి ? పరిమితులు ఏమిటి చెప్పమనండి నాకు అభ్యంతరం లేదు. వారిని అంగీకరించమని చెప్పడం లేదు. వారి పరిమితి ఏమిటో చెప్పమనండి.

(Interruption)

Mr. Speaker —First the House should be in order.

(Interruption)

Am I not correct?

Sri P Ramachandra Reddy·—You are perfectly correct and you are within the limits, Sir What I request you is that let the Minister read the resolution with some modification టెక్నికల్ దాని మీద నిలబడ్డారు. మంత్రిగారు హవుస్ ఆర్డర్‌లో లేదు అన్నారు. మరి ఆయన తీర్మానం చదివారు. హవుస్ ఆర్డర్లో లేనప్పుడు ప్రక్కనున్న మంత్రిగారు తీర్మానం ఎట్లా చదివారు ? మరి హవుస్ ఆర్డర్‌లోకి వచ్చిన తరువాత తీర్మానం చదవవలసింది. అధ్యక్షా, ఏదైనా ఒక మార్గం చూడాలి. వారు అలా మొండిగా వుంటే బాగా లేదు. పోలీసులు, మార్షల్స్ ద్వారా బయటకు తీస్తూ వుంటే .... సా. 5–30

మిస్టర్ స్పీకరు — నేను మంత్రిగారిని అడడం లేదు వారు ఇష్టం వచ్చి నట్లు స్టేటమెంటు యివ్వవచ్చు. He is at liberty to do it

Sri Ch Rajeswar Rao —We are requesting him to do it

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి —అధ్యక్షా, హౌవుసులో వున్నటువంటి లెజిస్లేటర్సు డెమాక్రసీకు ఎప్పుడూ స్పీకరుగారు సస్టైన్ వుండాలి. ఈ రోజు పరిస్థితి ఎట్లా ఏర్పడిందంటే స్పీకరుగారు డైలమాలో వున్నారు, కాబట్టి మేము కూడా—మీరు ఏవీమా లనుకోకూడదు— మీకు సహాయం చేయడానికి యీ రోజు మేము తయారుగా ఉన్నాము

(Interruption)

Mr Speaker —I don't require anybody's sympathies You take your own stand నాకు ఏమీ సహాయం అవసరం లేదు.

Sri K E Krishna Murthy —Let the Hon Members sit in their seats Definitely I will make a statement ఆ స్టేట్ మెంటు వారికి సంతృప్తికరంగా వుంటుందో లేదో తెలియదు గాని ముందు వారు సీట్లలో కూర్చుంటే నేను స్టేటుమెంటు యిస్తాను.

Sri Ch Rajeshwar Rao —Mr Speaker, Sir, again I am very sorry. నేను మొదటే మనవి చేశాను—గౌరవనీయ మంత్రిగారు వారి కోరికలు అన్నీ తీరుస్తారని, తీర్చే అవకాశం వుందని మాకు నమ్మకం లేదు అలాంటి కోరికలు కోరడం కూడా అంత సాధ్యం కాకపోవచ్చు .

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి — ఎగ్జాక్ట్లీ రేపు ప్రొద్దున చౌహాన్ గారు వచ్చి దిండి ప్రాజెక్టుకు మూడు గేట్లు కట్టించండి లేక పోతే మీ వద్ద వచ్చి కూర్చుంటాను అంటే లేక పోతే సమరసింహారెడ్డి గారు వచ్చి నెట్టంపాడు రిజర్వాయరు కావాలని అదే యిబ్బంది పెడితే ఎట్లా అవుతుంది ? దయచేసి వారిని కూర్చోబెట్టండి నేను స్టేటుమెంటు యిస్తాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు — దానికి అభ్యంతరం చెబుతున్నాను. చౌహాన్ గారు గాని రాజేశ్వర రావు గాని ఏ డిమాండు పైన ఏ రకమైనటువంటి ఏ పరిమితులలో ఆందోళన చేయాలనేది, మేము బాధ్యతతో నిర్వహించుకుంటాము . మంత్రిగారిని యిరకాటములో పెట్టడం కాదు వుయ్ విల్ నాట్ డు దట్. మేము చేయదలచుకున్న దేదో చేస్తాము అధికార పార్టీవారు కూడ రాజకీయంగా ఆలోచించకుండా ప్రాజెక్టుల సమస్య గాబట్టి, రాయలసీమ ప్రజల సమస్య కాబట్టి ఉదారంగా జాగ్రత్తగా వారు ఒక స్టేటుమెంటు యిచ్చి అపీల్ చేస్తే వారికే హుందాతనంగా వుంటుంది. మేమందరము కూడా బలపరుస్తాం. వారు హవుస్ ఆర్డరులోకి వస్తే అంటున్నారు. మేమంతా మాట్లాడడం లేదా ? ఆర్డరులో లేదా ? అందుకని సమస్యలు పరిష్కరించే ధోరణి

గాకుండా సహాయ నిరాకరణ వైఖరి అవలంబించడం మంచిదిగాదు. ప్రభుత్వం యొక్క యీ సహాయ నిరాకరణ వైఖరికి నిరసనగా మేము వాకౌటు చేస్తున్నాము.

(సి పి ఐ గౌ. సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.)

శ్రీ వసంత నాగేశ్వర రావు.— అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రానికి రావలసినటువంటి పోలవరం, తెలుగు గంగ ప్రాజెక్టులు రాలేదని లోకసభలో వున్న తెలుగుదేశము పార్టీ యం పి. లు అక్కడి స్పీకరు గారి వద్దకు వెళ్లి వెల్ దగ్గర కూర్చుంటామంటె అక్కడ పర్మిట్ చేస్తారో ? అది సబబా ?

మిస్టర్ స్పీకర్ — కంపేర్ చేయకండి.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి — అధ్యక్షా, ఈ విధంగా ఏ మాత్రము కనికరం లేకుండా మేము ఒక మార్గం చూపిస్తే కూడ వినకుండా రూల్సు, రెగ్యులేషన్సు అని మొండి పట్టుదలతో వారు వున్నందుకు, దానికి నిరసనగా మేమందరం వాకౌట్ చేస్తున్నాం

(శ్రీ పి రామచంద్రారెడ్డిగారితో పాటు మిగతా కాంగ్రెస్ [ఐ] సభ్యులు సభ నుండి వాకౌటు చేశారు.)

శ్రీ బి. బాల్‌రెడ్డి — అధ్యక్షా, చరిత్రను సృష్టిస్తున్నారు .

మిస్టర్ స్పీకర్ .— బాల్‌రెడ్డిగారు, మీరు ఏది మాట్లాడినా సక్రమంగా మాట్లాడరు కదండి నేను చరిత్రను సృష్టిస్తున్నానా ? ఏమిటి మాట్లాడుతున్నారు ఒక పద్ధతిగా మాట్లాడాలి.

శ్రీ బి. బాల్‌రెడ్డి.— పద్ధతిగానే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్.— రూల్సు ఏమైనా తెలుసా ? రూల్సు చదువుకున్నారా ?

శ్రీ బి. బాల్‌రెడ్డి — రూల్సు తెలిసే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ — మూర్ఖోచ్ఛవయ్యా, రూల్సు తెలుసట .కూర్చోవయ్యా, నేను అంటున్నాం. Sit down I will also name you Don't worry about it

శ్రీ ఎ. నరేంద్ర.— నో సర్. అదేమిటి ?

మిస్టర్ స్పీకర్ — ఆయన మాట్లాడే పద్ధతి ఏమిటి ? చరిత్రను సృష్టిస్తున్నానట. ఆయనకు ఒక రూలు కూడ తెలియదు.

శ్రీ బాల్‌రెడ్డి — తెలుసు గాబట్టే మాట్లాడుతున్నాను.

మిస్టర్ స్పీకర్ .— ఏమి రూల్సు తెలుసు ?

శ్రీ బాల్‌రెడ్డి .— అన్ని రూల్సు తెలుసు, మీకు తెలిసినవన్ని మాకు తెలుసు.

మిస్టర్ స్పీకర్:— నరేంద్ర గారు, I don't like this sort of behaviour and attitude మీరు రెస్క్యూకు రావడం లేదు. Please chastise your Member.

శ్రీ ఎ. నరేంద్ర :— ఆల్రెడీ ఆయన శాంతపడి కూర్చున్నాడు. ...

మిస్టర్ స్పీకర్:— ఇది పబ్లిక్ ప్లాటుఫార్మ్ కాదు. ఒక రోజు అయినా రూల్సు చదువుకోకపోతే ఎట్లా ? హవుస్‌లో ఎట్లా ప్రవర్తించాలి, హవుస్‌ను ఎట్లా గౌరవించాలి, స్పీకరుని ఎట్లా గౌరవించాలి, యివి అన్ని రూల్సు అండ్ రెగ్యులేషన్సు వున్నవి. ప్రతి మెంబరుకు తెలియాలి. చరిత్రను సృష్టిస్తున్నానట, సభను ఆర్డరులో పెట్టడం చరిత్రను సృష్టించడమా ? ఏమిటి అది ?

శ్రీ ఎ. నరేంద్ర.— జరిగింది నిజంగా ఒక విధంగా అందరికి బాధ కలిగిన విషయం ఆయన శాంతబడి కూర్చున్నాడు. పోతే యీ వాతావరణములో కొంత మందిని బయటకు గెంటివేయడానికి రిజల్యూషను పాసు చేయాలని శాసనసభ వ్యవహారాల మంత్రిగారు ప్రవేశపెడుతున్నారు. ఇలాంటిది అసెంబ్లీలో ఎన్నడు జరుగనటువంటిది. ఆ సాంప్రదాయం సృష్టించకుండా వుండాలంటే 15 నిమిషాలు సభను ఎడ్జర్న్ చేసి యింకొకసారి అవకాశం యివ్వండి. తరువాత నిర్ణయం తీసుకోండి. సభలో అందరు వాకౌట్ చేసి వెళ్లిపోయారు.

(ఇంటరప్షన్)

ఆగండి, మీరు ఎందుకు తొందర పడుతున్నారు ? అంటే సభ్యులను గెంటివేయడమే ప్రధానం అనుకుంటే సరైన సాంప్రదాయం కాదు.

శ్రీ వసంత నాగేశ్వర రావు.— అధ్యక్షా, రూలు 300, సబ్ రూలు (2) క్రింద తమరు చెప్పినట్లుగా ఆ 12 మందిని . .

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:— పాయింటు ఆఫ్ ఆర్డరు సర్. రూలు 300 సబ్‌రూలు (2) క్రింద మీరు చెప్పిన మోషన్ మూవ్ చేయడమంటే . Did you ask him to move it?

(ఇంటరప్షన్)

శ్రీ వసంత నాగేశ్వర రావు·— అధ్యక్షా, తమరు నేమ్ చేసినటువంటి పేర్లుగలవారు రాబోయే శాసనసభ కాలములో వారిని యీ సభనుండి సస్పెండు చేయడానికి ప్రభుత్వ పక్షాన నేను ప్రతిపాదిస్తున్నాను.

రూలు 300, (2) ప్రకారము—సభాపతిచే ఆ విధముగా ఒక సభ్యుడు అవిధేయుడుగా పేర్కొనబడినచో, ప్రతిపాదనను చేసిన మీదట, వెంటనే ఆ సభ్యుడిని (ఆయన) పేరు చెప్పి ఆ సమావేశ శేష కాలమునకు మించకుండా సభోద్యోగము నుండి సస్పెండు చేయవలెనను ప్రశ్నను ఓటుకు పెట్టవలెను.

(ఇంటరప్షన్)

Sri D K Samarasimha Reddy —May I read it for the convenience of the Chair? According to Rule 300 (2) If a member is so named by the Speaker వివారు నేమ్ చేశారు It does not say that the motion must be moved at the instance of the Speaker.

(ఇంటరప్షన్)

Sir, it is necessary to read Rule 299 and Rule 300 together here Rule 299 says that the Speaker may direct any member whose conduct is, in his opinion, grossly disorderly to withdraw immediately from the House, and any member so ordered to withdraw shall do so forthwith and shall absent himself during the remainder of the day's sitting According to Rule 300 (1), the Speaker, if he deems it necessary, name a Member who disregards the authority of the Chair or abuses the rules of the House by persistently and wilfully obstructing the business thereof. Firstly there should be direction and secondly naming Sub-Rule (2) says that if a member is so named by the Speaker the Speaker shall on a motion being made Motion must be made voluntarily from that side, whereas the Legislature Minister said that on your instructions he has done it He has no authority to do it

శ్రీ వసంత నాగేశ్వర రావు — అధ్యక్షా, ఇప్పుడు మరల చెబుతున్నాను. స్పీకరుగారిచే చదవబడిన 12 మంది శాసనసభ్యులను ఈ శాసనసభ సమావేశాలలో రాబోయే కాలంలో ఈ సభనుంచి సస్పెండు చేయవలసిందిగా ప్రభుత్వం తరపున నేను ప్రతిపాదిస్తున్నాను.

Sri D K Samarasimha Reddy —Can I take that the first resolution is withdrawn?

శ్రీ వసంత నాగేశ్వర రావు — నేను మొదట చెప్పింది అదే, ఇప్పుడు చెప్పింది అదే. ఇంకొకసారి చెప్పబోయేది అదే.

Sri D K Samarasimha Reddy —First resolution is contrary to the Rules. It should be withdrawn.

Mr. Speaker:—I am satisfied that he has moved the resolution. I am not సా. 5–40
enforcing it Again I am requesting them to resume their seats. I am very much satisfied that he has complied with the rule position. Hair splitting does not do

سری ابراھیم بن عبداللہ مسقطی — جناب اسپیکر صاحب آپ میٹنگ کو ۱۰ منٹ کیلئے ملتوی کردیجئے ہم لوگ ہمارے ساتھیوں کو سمجھالیںگے -

سری اسپیکر - ۱۰ منٹ نہیں ڈیڑھ گھنٹہ کا وقت دینے کیلئے تیار ہوں -

شری ابراھیم بن عبداللہ مسقطی - ہم سمجھائینگے -

شری اسپیکر - ایک مرتبہ ریزولیشن پاس ہونے کے بعد

Sri D K Samarasimha Reddy —It cannot be taken back unless a consensus develops

(Interruption)

Mr Speaker —Mr. Secretary, call the Marshals.

(Interruption from Congress-I benches)

Sri D K Samarasimha Reddy —Sir, my point of order is very simple. Let not the marshals be called There cannot be two resolutions surviving on the floor of this House.

Mr Speaker —There is only one resolution.

Sri D K Samarasimha Reddy —The first resolution is illegal and is contrary to the Rules

శ్రీ వసంత నాగేశ్వరరావు .— నేను చేసిన ప్రతిపాదన ఒకటే.

Mr Speaker —I am satisfied with the resolution I am giving the ruling. I am satisfied with the resolution moved by the Hon Minister for Parliamentary Affairs

Sri D K Samarasimha Reddy —Should we take that the resolution has been moved at the instance of the Speaker?

Mr Speaker —You are not going to gain anything by arguing with me

(At this stage about 25 to 30 Marshals entered the House through the entrance behind the Hon'ble Speaker and surrounded the Hon'ble Members squatting on the floor of the House)

Sri D K Samarasimha Reddy —He has said it It has gone on record Call the tape Tape itself will speak Let the Marshals get out of the House. We are requesting the Hon'ble Speaker Marshals have no business to come in

Sri P Ramachandra Reddy —There is no need of such a large number మీగారు లేని చరిత్ర ఎందుకు సృష్టిస్తారు? ఇంటినుంచి మార్షల్సు ఎందుకు? మార్షలు అంటే మీగా ప్రక్కన నిలబడ్డానికి కాని, పోలీసు వారిని తీసుకొని వచ్చి మార్షల్సు చేయడం సమంజసం కాదు. ఇది మీగా గౌరవానికి భంగం ఈ హవుసు గౌరవానికి భంగం. మీగా ప్రక్కనున్న మార్షలు వెళ్ళి ఆ సభ్యుల ప్రక్కన నిలబడితే చాలు, ఇంతమంది పోలీసు వాళ్ళను ఎక్కడా తీసుకొనిరారు. మీగారు ఈ హవుసులో క్రొత్త సాంప్రదాయం చేయబోకండి. ఇది న్యాయం కాదు. మీగారు దయ చేసి అటువంటివి చేయకండి. ఇంత పెద్ద ఫోర్సు అక్కర లేదు.

Mr Speaker —That is why I said that I will not allow anybody to be hurt

(Shouts of "No, No" by some Congress-I Hon'ble Members protesting against the entry of Marshals)

Sri P Ramachandra Reddy —It is not good

Mr Speaker —They will not touch anybody

శ్రీ పి. రామచంద్రా రెడ్డి .— వారు లోపలకు రావడం తప్పు. మీ మార్షలు ఎ నిలబడమనండి చాలు.

Mr Speaker —I am withdrawing

(Then all the Marshals, except one, withdraw from the House)

Mr Speaker —Whatever I have felt I have done it When the Hon'ble Members said, I have withdrawn They said they don't require, alright

శ్రీ పి రామచంద్రారెడ్డి —మే ... మంచి సాంప్రదాయం కోసం చెబుతున్నాను మీ ప్రక్కన ఉన్న మార్షల్‌ను గౌరవనీయులైన సభ్యుల ప్రక్కకు పోయి నిలబడమనండి. వారు మేము పోము అని అంటే మీరు వేరే స్టెప్ తీసుకోండి. పోలీసు వారిని తీసుకొని వచ్చి మా మీద నిలబెట్టడమనేది మంచి సాంప్రదాయం కాదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఈ మధ్య ఇటువంటి పరిస్థితి తమిళనాడు అసెంబ్లీలో వచ్చింది. అది మంచి పద్ధతి కాదు. అది వద్దు అని తమకు సవినయంగా మనవి చేస్తున్నాను.

Mr Speaker —I don't require any advice He is the regular paid Marshal He is under employment of the Assembly

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— 35 సంవత్సరాలలో ఎప్పుడూ మార్షల్ అవసరం పడలేదు. ఎవరు మార్షలో తెలియదు. మీ ప్రక్కన నుంచున్నాయన మార్షల్ అనుకున్నాము ఇన్నాళ్ళు.

Mr Speaker —He is Dubash, not Marshal

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— అది మాకు తెలియదు. డెఫినిషనులో మేము చూసుకోలేదు. స్పీకరు నేమ్ చేసారు, బైటకు పోతారా అవి వారిని ఉడగమనండి.

Sri D K Samarasimha Reddy —Sir, I would like you to recapitulate your memory as to what happened in 1968 మీతో మాకు ఎటువంటి కన్‌ఫ్రంటేషను లేదు. మీ స్థానాన్ని మేము గౌరవిస్తాము, స్పీకరు గారు అంటే మాకు ఎంతో గౌరవం ఉంది. 1968 లో ఏమి జరిగిందో తమరు ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. తెలంగాణా ఉద్యమ సందర్భంలో సభలో ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు చర్య తీసుకున్నటువంటి వ్యక్తులు ఏమై పోయారో మీరు ఒకసారి ఆలోచించండి. ఆ పరిస్థితులు రానివ్వ వద్దు. **Let wiser counsels prevail even now Let us not use Marshals to remove our own Hon. Members.**

Mr Speaker —What is the alternative left to me?

Sri D K Samarasimha Reddy —Let us have a dialogue Let the Minister make a statement.

Mr Speaker —We have had sufficient dialogues.

Sri D. K Samarasimha Reddy —Let him make a statement

Mr Speaker.—What will you do if you are in my position? Why the Speaker is placed here? It is to see that the House is in order and to exercise the powers vested in him. . .

Sri D. K Samarasimha Reddy —As well as to protect the rights of the Members.

శ్రీ కె. వి.నారాయణ రావు (సిరిపూర్) :– శ్రీ సమరసింహారెడ్డి గారు చెప్పింది రికార్డు నుంచి తొలగించాలి.

Sri D. K. Samarasimha Reddy:—What is that unparliamentary?

శ్రీ కె. వి. నారాయణ రావు :— మమ్మలను నాశనం అయిపోతారని అన్నారు.

Mr. Speaker.—There is no record being maintained when the House is not in order.

Sri P Ramachandra Reddy —The Hon. Minister can avoid this ugly scene if he comes forward to give a statement He is not going to lose anything We are asking a programme as to how you are going to do 13 projects Unnecessarily he should not stand on technicalities దయ చేసి చీఫ్ మినిస్టరు గారిని పిలవండి. ఆయనను మేము అయినా ఒప్పించుకుంటాము. టెక్నికాలిటీస్ మీద నిలబడి ఈ హౌసును చరిత్రలో లేని సంగటనకు గురి చేయడం ధర్మం కాదు. మంత్రి గారు అయినా స్టేట్‌మెంటు ఇవ్వండి లేకపోతే చీఫ్ మినిస్టరు గారిని అయినా పిలవండి. వారితో చెప్పించుకోగలుగుతాము.

మిస్టర్ స్పీకర్ :— నేను చాలా ఓపిక పట్టాను. You have been trying to refresh my memory I need not go back to 1964 or 1972 Recently, in Patna Assembly 62 Opposition Members were removed physically and also in Tamil Nadu I am not doing that job

Sri D K Samarasimha Reddy —Sir, I confine myself to the proceedings in this House

Mr Speaker.—I have been establishing good conventions here.

Sri D K Samarasimha Reddy.—Already 50 people came inside

Mr Speaker —One Marshal is there. I am requesting him to see that they go out of the House as per the Resolution.

**(Interruption)**

Mr Speaker —Let them obey the Orders of the Speaker first and then I will consider I have been considering Is it a pleasure for me to see that they are outside the House? But, conditions .

Sri D K Samarasimha Reddy —There is no pleasure for them too to sit there ప్రొద్దున కాఫీ తాగి వచ్చారు. వారికి భోజనము లేదు. వారు తిండి తిప్పలు లేకుండా అట్లాగ కూర్చోవడం మాకు మాత్రము సంతోషమా? సా. 5-50

శ్రీ కె. బాపిరాజు .- తమ ద్వారా మంత్రి గారికి మరల విజ్ఞప్తి చేస్తున్నాను. దీని మీద వారిని ప్రకటన చేయమనండి. తమరు ఆదేశాలు యిస్తే పాటించుతున్నాం అధ్యక్షా. దీనికి సరియైన సమాధానం చెప్పాలి.

Mr Speaker —You will be assisting me and you will be helping me in this House Otherwise, there is no fun I am doing a serious business and the Constitution has vested in me certain rights I have to conduct the House You are all elected representatives. Already we have lost two hours Do you think that I am wasting the time? I have been persuading and I am using my own restraint attitude

Sri K Bapiraju —It is not only your time, but all of our time వారు వేరు, మేము వేరు. అంతదాకా దిగుబడి పోవద్దు. అందరం కలిసి పోదాం.

Mr Speaker —Under these circumstances you cannot expect me ...

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:- మినిష్టరు గారిని చెప్పమనండి. యస్ ఆర్ బిసి కెనాల్ ఇన్వెస్టిగేషను అయినదని చెప్పారు. ... . .మినిష్టరు గారిని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :- నేను ఒత్తిడి చేస్తే చెప్పాను అని రేపు ఆయన అనడానికా? నేను చెప్పదలచుకోలేదు. వారే చిత్తశుద్ధిగా ముందుకు రావాలి. నేను కంపెల్ చేయ దలచుకోలేదు.

శ్రీ కె. బాపిరాజు :— వారు భావము యిచ్చారు. మీరు దానికి రూలింగు యిచ్చారు. యిక వారి దయ ఎట్లాగు ఉంటుంది?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :- మినిష్టరు గారి దయ పైన ఆధారపడి ఉంది. మీ ఆదేశాలు ప్రకారం నడుచుకుంటున్నాము. మీరు ఆదేశాలు యిచ్చారు. రూల్సు అండ్ రెగ్యులేషన్సు పాటించుతున్నాము. స్పీకరును ధిక్కరించి పోవడం లేదు. యిటువంటివి జరుగకుండా చూడవలసిన బాధ్యత వారి పైన కూడా ఉంది. పవురుషానికి పట్టుదలకు పోతున్నారు. యిట్లాగు పట్టుదలలకు పోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

Mr Speaker —Under the compelling circumstances what do you want me to do now? Tell me On his request I will also ask the Martials to withdraw from the House. I have given sufficient time Now, the question is not Government's adamancy or anybody's adamancy The question is how to run the House smoothly.

Sri A Dharma Rao —The Government also should co-operated They are adamant and not co-operating

శ్రీ ఎ. నరేంద్ర :— స్పీకరు గారు చాలా సహృదయులు. పైకి కటినంగా కనిపిస్తారు కాని మెత్తని హృదయం కలవారు. వారిని అందరి రిక్వెస్ట్ మీద వాపసు చేశారు. అందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మంత్రిగారు ప్రభుత్వం తరఫున నుంచి ఈ శాసన సభలో ప్రకటన చేయాలని మనవి చేస్తున్నాను. వారిని కన్విన్స్ చేయడానికి మాకు 15 నిముషాలు యివ్వండి. కాబట్టి సభను ఎడ్జర్న్ చేయండి.

మిస్టర్ స్పీకర్ — 20 మినిట్స్ తీసుకోండి. కూర్చుంటారు. ప్రయత్నాలు చేయండి. సభ నడవడం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర — ఎడ్జర్న్ చేయండి సభను.

మిస్టర్ స్పీకర్ — రిజల్యూషను మూవ్ చేసిన తరువాత ఎట్లాగు చేస్తాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి.— అధ్యక్షా, తమ ద్వారా చీఫ్ విఫ్ గారికి మనవి చేస్తున్నాను ముఖ్యమంత్రి గారిని పిలిపించండి. వారు మా అభిప్రాయంతో అంగీకరిస్తే దీనికి సొల్యూషను వస్తుంది. మా విజ్ఞప్తిని చీఫ్ విఫ్ గారు వినమనండి. ముఖ్యమంత్రి గారు యిక్కడకు వచ్చి కాదంటే అప్పుడు మనం నిర్ణయం చేసుకోవచ్చు. ముఖ్యమంత్రి గారిని పిలిపించడం చీఫ్ విప్ గారి డ్యూటీ అది.

మిస్టర్ స్పీకర్:— ముందు హౌస్ రన్ కావాలి. రన్ అయిన తరువాత దీని మీద క్షుణ్ణంగా చర్చించుకోవచ్చు. అన్ని విషయాలు డిస్కస్ చేయవచ్చు. వయా మీడియా చెప్పండి. రిజల్యూషను పాసు చేసిన తరువాత దానికి మనం కట్టుబడి ఉండాలి. How to retrace or anything. I am here to do that If you are adament then things have to be taken seriously

శ్రీ కె. బాపిరాజు:— మేము ఎడమెంట్‌గా ఉన్నామా?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి.— అంతమంది మార్షల్స్ అక్కరలేదు. ఒక మార్షల్ వచ్చి ప్రక్కన నిలబడితే చాలు. వారే వెళ్లిపోతారు. ఇది బీహారు కాదు.

Mr Speaker —There were days when one Police Constable used to be on duty the entire villagers used to be shivering Those days have gone now. The Speaker's orders have to be carried Whether the Martials are 200 or 100 it is immaterial Here, the Speaker's orders are to be carried Whether I employ ten people or fifty people it does not matter Only the ultimate result is the orders are to be carried Let the order be carried If the orders are not carried I am not going to withdraw to my Chambers

శ్రీ ఎ. నరేంద్ర — 15 నిమిషాలు ఎడ్జర్న్ చేయండి. మీరు డిస్క్రిషన్ ఉపయోగించి అనేక విషయాలలో చేశారు. టెక్నికాలిటీస్‌లోకి పోకండి.

మిస్టర్ స్పీకర్ :— 15 నిమిషాలు కాదు, 20 నిమిషాలు తీసుకోండి. సభ ఎడ్జర్న్ చేయవలసిన అవసరం లేదు.

శ్రీ ఎ. నరేంద్ర:— సభ ఎడ్జర్న్ కాకుండా ఎట్లాగండి? రిజల్యూషను మూవ్ అయిందో లేదో కూడ తెలియదు.

Mr Speaker —You must help me None is helping me in discharging my duties

శ్రీ డి కె. సమరసింహారెడ్డి:— హౌస్ ఆర్డరులో ఉందా? Members, in a democratic manner, are expressing their sentiments

మిస్టర్ స్పీకరు:— చిత్ అంటే చిత్ పట్ అంటే పట్ అని మీరు ఏది అంటే అది నేను ఒప్పుకోవాలా?

Sri D K Samarasimha Reddy —I am sorry Sir I do not say that

Mr Speaker —For two hours I have been persuading I am not in a hurry What else you require? రెండు గంటలు అయినది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మార్షల్స్‌ను పిలవ వద్దని చెప్పాను. యిక మీ నిర్ణయం.

మిస్టర్ స్పీకర్ :— 10 మంది 20 మంది వద్దు అంటే సరేనని మీ రిక్వెస్ట్‌తో ఒప్పుకున్నాను. There are hundred instances where Members simply withdraw from the House on the directions of the Speaker That means there is a resistance

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి — రిజల్యూషను ఏమి చదివారో, మేము ఎవరము వినలేదు రెండు రిజల్యూషన్సు మూవ్ చేశారు. ఎవరూ వినలేదు....

Mr Speaker —Already, resolution is moved At this stage there is no alternative except to carry out those resolutions You have requested me I have started withdrawing the Marshals Even if you do not require one Marshal I will ask him to withdraw from the House You take the steps సా. 6—00
necessary to come to my rescue and assist me in conducting the House See that the Members go out.

(ఇంటరప్షన్)

శ్రీ ఎ. నరేంద్ర :— హౌస్ ఆర్డరులో లేనప్పుడు, అనేక సందర్భాలలో తమరే పది నిముషాలో, పదిహేను నిముషాలో హౌస్‌ను అడ్జర్న్ చేసే వారు. ఈ మధ్య కాలంలో సమస్య పరిష్కారమయ్యేది. అందువల్ల హౌస్‌ను ఆర్డరులో తీసుకొని రావడానికి నేను ఈ సూచన చేస్తున్నాను. దీనివల్ల హౌస్ ఆర్డరుకు వస్తుంది. పది నిముషాలు హౌస్‌కు అడ్జర్న్ చేయండి.

మిస్టర్ స్పీకర్ :— అడ్జర్న్ చేయడం నవ్వులాటవుతుంది. ఇప్పటికీ ట్రైం స్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:— సాంప్రదాయం కాకూడదని మిమ్మల్ని రిక్వెస్టు చేస్తు న్నాను. 15 నిముషాలు అడ్జర్న్ చేయండి.

మిస్టర్ స్పీకర్:— 40 నిముషాలనుండి ప్రయత్నిస్తూనే వున్నాను. 15 నిముషాలు ఎపుడో అయిపోయింది.

శ్రీ ఎ. నరేంద్ర.— అధ్యక్షా, మరల సూచిస్తున్నాను 15 నిముషాలు అడ్జర్న్ చేయండి. సమస్య పరిష్కారమవుతుంది.

మిస్టర్ స్పీకర్:— ఐ కాంట్ స్టాపిట్

శ్రీ వసంత నాగేశ్వరరావు:— రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లుగా అందరు మార్షల్స్ ఎందుకు? వెనక్కి పంపించండి. ఒకరుంటే చాలు అని చెబితే, తమరు అందరు మార్షల్స్‌ను వెనక్కి పంపారు, మరి అప్పటికే వారు .

శ్రీ ఎ. నరేంద్ర :— అడ్జర్న్‌మెంట్ మీద ఏ సమస్య అయినా పరిష్కారం కొనుగుంటాది. పరిష్కారమయితే మంచిదే కదా? ప్రయత్నం చేద్దాం. తమరికి సర్వ హక్కులున్నాయి. నేను వేరే ఉద్దేశముతో మాట్లాడడం లేదు. అడ్జర్న్ చేయండి. తరువాత మీరు ఎట్లయినా చేయవచ్చు. .

మిస్టర్ స్పీకర్:— మీరు ప్రయత్నం చేయండి. కూర్చునేటట్లు చేయండి.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇప్పటికే తమరు ఇంత అవకాశం ఇచ్చారు. 15 మినిట్స్ అడ్జర్న్ చేస్తే... (ఇంటరప్షన్)

శ్రీ అజ్మీర గోవిందనాయక్ (ఖానాపూర్) — ఇందరు గౌరవ సభ్యులు చెప్పారు. ఇప్పటికయినా సీట్లలో కూర్చోండి.

Mr Speaker —Please finally tell me My patience is being exhausted. Please tell me something which I can do as a Speaker As a Speaker, I must do something now.

Sri P Ramachandra Reddy —I am fully aware of the stress and strain on the Chair in these circumstances But at the same time, I am very sorry that the Government is not coming forward with a statement of programme — how they are going to do In these circumstances Sir, as disciplined Legislators, we leave it to you You do whatever you like

Mr Speaker —I once again request our friends to go out of the House There is ample time for us to discuss so many problems Nobody has to stand on prestige In fact, I am not also standing on prestige I have been requesting that Members also have to realise my difficulties so that if I am of extra strength I will be of use to Hon Members So my only request is that you please go out so that you can again re-consider the entire issue Heavens are not going to fall today This is not the final day Why should you say that this is final day? and afterwards some Sky-Lab or something is going to fall in Hydrabad? It will not fall and I am sure that nothing will happen to this City and to the Members At least they must

have shown some sign or semblance of respect to the Chair You can also request your Members to co-operate with me Respect has to be there

Mrs Marjorie M Godfrey (Nominated) —The Hon Members said that the Minister has to make a statement He says that he makes a statement if our Hon Members will take their seats We both must work with co-operation After all we are all interested in Rayalaseema as all of you I request the Hon Members, as a lady Member, to please take your seats and give the Minister a chance to make statement Let our Hon Speaker have a say later We should all be a little obedient in this House This is what I feel

Mr Speaker —See that my orders are given proper respect. See that they obey the orders Everybody has rather salvation in that only. Defiance of Speaker's orders is the end of Democracy and end of everything and I will never be able to enforce rules and regulations It is not a pleasure for me to make our Members go out of the House Inspite of several requests they are not moving from their seats They are not respecting the Speaker's directions The only thing left is I have to make them go out

Sri P Ramachandra Reddy —Sir, you are kind enough and thank you very much for that Inspite of our requests Government are not at all coming prepared to solve this problem If either the Hon Speaker is going to ask our friends to go away and if they are not going out do not call a huge number of Marshals Your Marshal is sufficient

Mr Speaker —I will not call anybody further One Marshal alone is standing here

Sri P Ramachandra Reddy —I am suggesting not to send them out through Marshals Even now, if they come out with a statement there is a scope for solution Even otherwise, large number of Marshals are not necessary.

Mr Speaker —You think of Government and yourself but not of me What is this then?

Sri P Ramachandra Reddy —Sir, we will always obey your orders But at the same time, every time with constructive suggestions we come forward and suggest to the people in power Today, there are in power In earlier days also sentiments were there and we solved many problems on this Floor by via media method, but not by adamant method If I recollect Sir, during the Telangana agitation we forty M L As sat on this side from the same party How much stress and strain there was on the Speaker and the then Chief Minister? How they came forward to solve the problem? You are not demonstrating that Sir, I am not blaming you I am blaming the party in power The Minister is not speaking The Chief Minister is absent I regret for it

Mr Speaker —Then, how you are going to assist me? You tell me

Sri P Ramachandra Reddy —I am not suggesting Sir It is left to you But I once again say to you that our people are sufficient to take them out They know the rules Your Marshal is required provided your are adamant to send them out.

Mr Speaker —I have already said that they have to go out because the resolution is moved I am requesting them No compulsion I am just asking them to go away We have sufficient time to discuss all these problems systematically in a calm and quiet atmosphere I am not happy about making them go out of the House I have been restraining myself When the Marshals came and you said "No" I immediately accepted your suggestion and withdrawn them Only one Marshal is standing and if you want him to be withdrawn I ask him to withdraw

(ఇంటరప్షన్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మీరు ఎంత మంది చెప్పిస్తే అంతమందిని తెప్పించండి.

Mr Speaker —Do not worry about my capabilities

Sri D K Samarasimha Reddy —There is no question of having any tangle with the Hon Speaker about the question of capability There is no point of capability We are not questioning the capability of the Speaker Time and again, we have been requesting them to come forward with a statement Bht they have not been coming forward If the Hon Speaker is so particular, then it is well within your prerogative to do it Sir

Mr Speaker —You tell me the number I should call

Sri P Ramachandra Reddy —One man is sufficient Sir Let him stand before each Member and request him and take him out of the House The remaining has to go back because a large number of contingent has come We do not do any violence Sir

(At this stage the Marshal approached first one Hon Member and requested him to move out of well of the House Later the Hon Members sitting in the Well of the House began moving out of Well of the House)

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, సరే అధికారంలో ఉన్న మంత్రులకు ప్రభుత్వానికి తృప్తి అయిఉంటుంది. మార్షల్ ద్వారా మెంబర్లును పంపే చరిత్ర ఈ రాష్ట్రంలో సృష్టించినారు. ఈ విధంగా ఈ పెద్దల ఈ ప్రెస్టేజి అని మొండి తనంగా ప్రభుత్వము పెద్దైతే ప్రదర్శించిందో, కాము ఎహానంతో మాకు అవకాశం ఇచ్చి నందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ ఈ ప్రభుత్వం యొక్క ఈ వైఖరికి వ్యతిరేకంగా మేము వాకౌట్ చేసి వెళ్ళిపోతున్నాము.

(Congress-I Members staged a walkout)

శ్రీ కె. ఇ కృష్ణమూర్తి :— అధ్యక్షా. మినిస్టరుది తప్పు అని వారు అన్నారు. దానికి నేను చెబుతూ ఉన్నాను. మీ ఆదేశాల ప్రకారం మేము నడుచుకుంటామని చెప్పాను కాబట్టి నేను మినిస్టరుని స్టేటుమెంటు ఇవ్వమని అడగను అని మీరు అన్నారు కాబట్టి దానికి ఎబైడ్ అయి నేను కూర్చుని ఉన్నాను. కాబట్టి గవర్నమెంటుది ఏమీ తప్పు లేదు అని మనవి చేస్తున్నాను.

సభా సమక్షమునందు వుంచిన పత్రములు

Mr Speaker —All Papers are deemed to have been laid on the Table of the House

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

Thirty-Second Annual Report of Andhra Pradesh State Financial Corporation for 1987-88

"A copy of the 32nd Annual Report of the Andhra Pradesh State Financial Corporation for 1987-88, as required under sub-section (3) of Section 38 of the State Financial Corporation Act, 1951"

[G O Ms No 183, Revenue (T) Department, dated 10th March 1988]

"A copy of the amendment to the Andhra Pradesh Excise (Intimation of Unwillingness to Tap the Excise Trees) Rules, 1974 issued in G O Ms No 183, Revenue (T) Department, dated 10th March, 1988, as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968"

[G O Ms No 290, Industries and Commerce Department, dated 15th July, 1988]

"A copy of the notification issued in G O Ms No 290, Industries and Commerce Department, dated 15th July, 1988, as required under section 6 of the Andhra Pradesh Relief Undertakings (Special Provisions) Act, 1971"

ప్రభుత్వ బిల్లు

1987, ఆంధ్రప్రదేశ సాధారణ అమ్మకాల పన్ను (నాల్గవ సవరణ) బిల్లు 1987 సం. పు 46 వ ఎల్. ఎ. బిల్లు

Minister for Commercial Taxes (Sri K Kala Venkata Rao) —Sir, I beg to move

"The Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1987 be taken into consideration"

Mr Speaker·—Motion moved.

శ్రీ కె. కళా వెంకటరావు — అధ్యక్షా, ఈ నాల్గవ ఎమెండుమెంటులో మరి ఎప్పుడో 1987 మే లో రావలసినటువంటి బిల్లు. మరి శాసన సభలో సరి అయినటువంటి టైము లేనందువల్ల మరి 1987 నుంచి సంవత్సరన్నర కాలంపాటు సభలోనికి రావడానికి చర్చించడానికి టైము పట్టింది. 1985 లో కొన్ని ఐటమ్సు పైన రేట్ ఆఫ్ టాక్సు పెంచుతూ అదే విధంగా కొన్ని ఐటమ్సు పైన సింగల్ పాయింటుకి తీసుకువస్తూ కొన్ని మేము ఎస్. సి. లకు, ఎవరైతే చిన్నవారు ఉన్నారో రెండు లక్షల రూపాయల లోపు వ్యాపారం చేసే వారందరికి కూడా సమ్మరీ ఎసెస్‌మెంటు చేసి వారి పైన టాక్సు లేకుండా ఎసెస్‌మెంటు లేకుండా చేసేటటువంటి ఉద్దేశం. మరి అదేవిధంగా

అప్పీలు చేసుకునేవారికి మరిఇంతకు ముందు ఎప్పుడో పెట్టినటువంటి 50 రూపాయలు మినిమమ్ అనే దానికి బదులు కాస్త రేటు హెచ్చించి ఎక్కువ చేసేటటువంటి ప్రతిపాదన. అదే విధంగా ట్రిబ్యునల్, హైకోర్టుకి అప్పీలు చేసుకునే వారికి ఇది వర్తిస్తుందని కూడా తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే కాకుండా మరి కొన్ని రిటర్న్సు అయితే నేమి, ఫారమ్సు అయితేనేమి కొంత మంది అక్రమంగా వచ్చి వీటిని విక్రయించడం అట్లాంటిది చేసేటటుంటి వారిపైన కూడా చర్యలు తీసుకోడానికి ఈ బిల్లులో కొన్ని మార్పులు చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. అదే విధంగా ఎస్సెస్మెంట్ చేస్తుండేటప్పుడు ఎస్. సి. లకు సంబంధించి నటువంటి ఆస్తులను అన్యాక్రాంతము చేసి ఏదైన ప్రభుత్వానికి టాక్సు రావలసి ఉంటుందో మరి దాని ఎగవేత కోసం కొంత మంది ముందుగానే ఆస్తిని వేరే పేరులతో మార్చడానికి అవకాశం లేకుండా చేయడం గురించి కూడా ఈ బిల్లులో క్రొత్తగా చేర్చబడిన ఉద్దేశం అని చెప్పి తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా మూడు సంవత్సరాల కాల పరిమితి దాటిన తరువాత ప్రభుత్వానికి రావలసి నటువంటి పైకములో గాని మరి ప్రభుత్వం నుంచి ఎస్.సిలకు పోవలసినటువంటి పైకములో దీన్ని అంతేకాకుండా దీంట్లో కొన్ని ఉద్దేశాలు తీసుకురావడం జరిగింది ఇన్ని మార్పులు చేర్పులతో కూడినటువంటి ఈ బిల్లుని ఆమోదించవలసిందిగా గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:— ఈ బిల్లులో 13 (ఎ) క్రింద ఇంగ్లీషులో ఉన్నదానికి తెలుగులో ఉన్నదానికి పరస్పర విరుద్ధముగా ఉన్నది. ఇంగ్లీషులో హూ ఈజ్ నాట్ లైయబుల్ టు పే, అని ఉంటే తెలుగులో, పన్ను చెల్లించవలసిన ఏ వర్తకుడు అయినను అని ఉంది. ఇంగ్లీషులో ఉన్నదానికి భిన్నముగా ఉంది. ఇది డిఫెక్టివ్ బిల్లు.

శ్రీ కె. కళా వెంకటరావు :— ఇంగ్లీషు వెర్షన్ కరెక్టు. నేను ముందుగానే చెప్ప వలసి ఉన్నది. కాని తొందరలో అది కుదరలేదు. —

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, గవర్నమెంటు అధికారులు ఇంత నిర్లక్ష్యముతో సరిగా చూడకుండా బిల్లు ఇస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:— ఇప్పుడు దానిని సరిచేసుకోవచ్చు. ప్రభుత్వ అధికారుల మీద తరువాత వారు చర్య తీసుకుంటారు. It is all right

Sri C Narsi Reddy —How can it be all right?

Mr Speaker —The rules permit that if any typographical error is there, I can direct him to get it corrected immediately There is no legal impediment there Officials will be punished for that mistake or lapse If you want that House should be adjourned, it is altogether a different matter. Hereafter, it will not happen.

సా. 6–20

శ్రీ కె. కళా వెంకటరావు :— రైతుల నుంచి యీ టాక్సు వసూలు చేయడం కష్టం. బెల్లం విషయంలో రైతు దానిని తయారు చేసి వర్తకుడికి అమ్మతాడు. ఆ వర్తకుడు రైతు నుంచి టాక్సు వసూలు చేసి తనవద్ద ఉంచుకొని తరువాత ప్రభుత్వానికి అతను పే చేస్తాడు. అటువంటి సందర్భంలో రైతులు టాక్సు పే చేయవలసిన అవసరం లేదు కాని అతను రిటర్న్ మాత్రం ఫైల్ చేయాలి. ఎవరైతే వ్యాపారం చేస్తారో వారు రిటర్న్ ఫైల్ చేయాలి.

మిస్టర్ స్పీకర్ ,— ఆ అర్థం యిందులో వచ్చే క్లాజులు లేవు. అసలు డీలరు రిటర్న్ ఫైలు చేయవలసిన అవసరం ఉందా? లేదా? ఇదివరకు యిటువంటి ప్రొవిజన్ యాక్టులో ఉందా?

శ్రీ కె. కళా వెంకటరావు :— ఈ ప్రొవిజన్ కొత్తగా పెట్టడం జరిగింది. టాక్సు పే చేయవలసిన అవసరం లేనివారిని రిటర్న్ ఫైలు చేయాలని కొత్తగా ప్రొవిజన్ పెట్టుకుంటున్నాము.

శ్రీ ఎం. రామకృష్ణారావు :— ఇపుడు యీ సేల్సుటాక్సు బిల్లు ద్వారా కాటుక, కుంకుమలు మొదలైన వాటిమీద టాక్సు వేస్తూ ఆ విధంగా 50 కోట్ల రూపాయలు ఆదాయాన్ని ప్రభుత్వం సంపాదిస్తున్నది. ఇది ప్రజల మీద భారం పడుతుంది కాబట్టి యీ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము.

(ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ కె. కళా వెంకటరావు :— కుంకుమ మీద సేల్సు టాక్సు వేసినది కాదు. కాస్మొటిక్స్‌లో యీ కుంకుమ కూడా వస్తుందా రాదా అనేదానిమీద హైకోర్టువారు క్లారిఫికేషన్ అడిగారు అపుడు యీ కుంకుమ కాటుకలను కాస్మొటిక్స్ నుంచి డిలీట్ చేస్తూ అఫీషియల్ ఎమెండ్‌మెంటు యిస్తున్నాము.

శ్రీ పి. వెంకటపతి :— ఏలక్కాయలు, జీలకర్ర, మిరియాలు వాటి మీద కూడా టాక్సు డిలీట్ చేసారా?

శ్రీ కె. కళా వెంకటరావు :— ఇపుడు మల్టీ పాయింటు మీద టాక్సు వసూలు చేసే వస్తువుల మీద దానిని మార్చి సింగిల్ పాయింటుగా తీసుకోవడం జరిగింది. డీలర్సు రిక్వెస్టుమీద ఇది తీసుకోడం జరిగింది. అంతే గాని కొత్తగా టాక్సు వేసేది కాదు.

శ్రీ జి. యాదగిరి రెడ్డి :— ఇప్పుడు యీ సేల్సుటాక్సు బిల్లు సభ ముందు ఉంచారు. ఈ బిల్లు ద్వారా ప్రభుత్వానికి 50 కోట్ల రూపాయలవరకూ ఆదాయం ఉంటుంది. ఇప్పుడు ప్రజలు వాడుకునే వస్తువులు జీరకర్ర, మిరియాలు, ధనియాలు యిటువంటి వాటి మీద 4 పైసల నుంచి 18 పైసల వరకూ ప్రతిదానిలో పన్ను విధించే పద్ధతి 18 రకాల మీద ఉంది. ప్రజల కొరకు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నామని చెబుతూ యీ నిత్యావసర వస్తువుల మీద కూడా పన్నులు విధించారు. ఒక్క ఉప్పు మీద మాత్రం పన్ను వేయలేదు. అది మరిచారా?

శ్రీ కె కళా వెంకటరావు :— ఇది కొత్తగా పన్నులు వేసినది కాదు. ప్రతి వస్తువు మీద మల్టిపుల్‌గా టాక్సు కలెక్టు చేయకుండా సింగిల్ పాయింటులో కలెక్టు చేస్తున్నాము.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు — ఇపుడు గౌరవ సభ్యులు అడిగినట్లు ఉప్పు మీద కూడా పన్ను వేసారా?

శ్రీ జి యాదగిరిరెడ్డి — ఈ పన్నులు వసూలు విషయంలో బయట ప్రజలు ఏమి అనుకుంటున్నారంటే యిది అన్న ప్రభుత్వమా లేక పన్నుల ప్రభుత్వమా అని అనుకుంటున్నారు ఈ రకంగా పన్నులు వేసి బీద ప్రజలను పీడిస్తున్నారు, ఇపుడు 8 కోట్ల రూపాయల వరకూ పన్నుల బకాయిలు ఉంటే దానిని సక్రమంగా వసూలు చేయడం లేదు, అంతే కాకుండా వేరుసెనగకాయ పై నాలుగు రకాల పన్నులు వేస్తున్నారు విత్తనాల మీద, నూనె తీసిన తరువాత నూనె మీద, అందులో నుంచి
సా. 6–30 వచ్చే పశువులకు వాడే దానా పైన కూడా పన్నులు వేస్తున్నారు. ఒక వస్తువు మీద నాలుగు రకాల పన్ను వేయడం ఏమిటి? కాయ మీద వేయండి లేదా నూనె మీద వేయండి, రైతు కష్టపడి పండించిన సరకుకు మార్కెట్లో రేటు మాత్రం రావడం లేదు, పేద ప్రజలు తమ బర్రెకో, గేదెకో పెట్టుకుంటే దానిపై టాక్స్. గొడ్డు కారంలో కాస్త నూనె కలుపుకొని తినాలంటే నూనెపై టాక్స్ పేద ప్రజలు నిత్యం వాడుకొనే వస్తువులపై టాక్స్ వేస్తున్నారు. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే జంటనగరాలలో రోజుకు కోట్లాది రూపాయల వ్యాపారం చేస్తూ ఇన్‌కం టాక్స్, సేల్స్‌టాక్స్ ఎగగొడుతున్న వారిని, గుప్తధనం వున్న వ్యాపారులను మాటవరసకైనా మందలించరే? ఒక్కొక్క విజిలెన్స్ ఆఫీసర్‌కు సంవత్సరి మామూళ్ళు ఉన్నాయి, డి. సి. టి ఓ లకు, ఏ. సి. టి. ఓ. లకు, ఇతరులకు ఒక్కొక్క మిల్లరు నెలకు 10 వేల రూపాయలు లంచం ఇస్తున్నారు. ఇక ఏ మండలంలోనైనా రైస్ మిల్ వున్నా, ఆయిల్ మిల్ వున్నా ఒక్కొక్క మిల్లు వారు నెలకు 3 వేలు చొప్పున మండల రెవిన్యూ ఆఫీసర్లకు చెల్లించాలి ఇక పోలీసుల విషయం చెప్పనక్కరలేదు. ఎవరు సరకు ఎత్తినా, దించినా ఇది ఎక్కడ కొన్నావు, లైసెన్స్ వుందా లేదా అని అనేక ప్రశ్నలు వేసి లెక్క లేకుండా మామూళ్ళు వసూలు చేస్తున్నారు ఈ భారమంతా ఎవరిపై పడుతోంది? నిత్య జీవితావసర వస్తువులను వాడుకొనే సామాన్యుడిపై పన్నుల భారం పడుతోంది పేద వారు దేవుళ్ళు అంటున్నారు, అలాంటి వారిపై పన్నుల భారం మోపడమా? నిత్యం పేద ప్రజల నుంచి వ్యాపారస్థులు డైరెక్టుగానో, ఇన్‌డైరెక్టుగానో కోట్లాది రూపాయల డబ్బు గుంజుతున్నారే, వాళ్ళపై పన్ను వేయరా? కోట్లాది రూపాయల ఇన్‌కం టాక్స్, సేల్స్ టాక్స్ ఎగవేస్తున్న వ్యాపారస్థుల నుంచి సక్రమంగా పన్నులు వసూలు చేసి రాష్ట్ర పురోభివృద్ధికి ఆ డబ్బును ఉపయోగించండి. అంతేకాని పేదవారు వాడుకొనే నిత్య జీవితావసర వస్తువులమీద

పన్నులు వేయకండి. పేదవారిపై పన్నుల భారం పడే ఈ బిల్లును మా పార్టీ తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నాం, దయచేసి ఈ బిల్లును ఉపసంహరించుకోవలసిందిగా మంత్రిగారికి మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర. — అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రజల అవసరాలను తీర్చేందుకు అనేకమైన హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చింది. కాని ఈనాడు అనేక ఆర్డినెన్సులు జారీచేసి డైరెక్టుగా, ఇన్‌డైరెక్టుగా టాక్సులు పెంచి ఈనాడు బిల్లు రూపంలో తెచ్చి దానిని పక్కా చేసుకోవడం కోసం ప్రయత్నిస్తున్నారు. అసలు ఆర్డినెన్సులే తేవడం జరగదని అన్నారు. కాని తెచ్చారు. అయితే ఈ పన్నుల భారం మోపేది ఎవరి మీద? అర్ధరాత్రి పిలిచినా ఆదుకొంటానని అన్న ఆడపడుచులు వాడుకొనే కుంకుమ, కాటుక వంటి వస్తువులపై పన్ను వేస్తున్నారు.

శ్రీ కె. కళా వెంకటరావు :— ఎప్పుడో అఫిషియల్ ఎమెండ్‌మెంటు వచ్చిందని గౌరవ సభ్యులకు మనవి చేశాను. ఇలా మాట్లాడితే మాట్లాడండి. కాని ప్రెస్‌వాళ్ళు వేరుగా వ్రాస్తే దాని పరిణామం వేరుగా వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర — సామాన్య ప్రజానీకానికి అనేక హామీలు ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చి మసాలా దినుసులు, జీలకర్ర, మెంతులు, లవంగాలు, సాజీరా, సొంటి, సోంపు వంటి సామాన్య ప్రజానీకం వాడుకొనే వస్తువులపైనే కాకుండా గ్రామాలలో నివసించే ప్రజలు చౌకగా దొరుకుతాయని కొనుక్కొనే కృత్రిమ సిల్కు వస్త్రాలపై కూడా పన్నులు వేయడం జరిగింది. ఇంతేకాదు, వ్యవసాయదారులు లేక డైరీ ఫాంలు మెయింటెయిన్ చేసేవారు హర్యానా నుంచి, లేక బీహారు నుంచి బర్రెలను కొనుగోలు చేసి మన రాష్ట్రానికి తెస్తున్నారు. ఆ రాష్ట్రంలో టాక్స్ కట్టి టాక్స్ రిసీట్ తీసుకొని లారీలో ఎక్కించుకొని ఆంధ్రప్రదేశ్ బార్డరుకు రాగానే మళ్ళీ టాక్స్ వసూలు చేస్తున్నారు, బార్డరు దాటి హైదరాబాదు నగరంలోకి వస్తూంటే తిరిగి వసూలు చేస్తున్నారు. హైదరాబాదు నుంచి ఏ నల్గొండకో, మహబూబ్‌నగర్‌కో తీసుకు వెళ్ళాలంటే కూడా టాక్స్ వసూలు చేస్తున్నారు. ఇలా ఆ బర్రె ఎన్ని జిల్లాలు తిరిగితే అన్నిసార్లు టాక్స్ వేయడం జరుగుతోంది. సామాన్యుల గురించి మాట్లాడుతున్నారు, కాని ఈనాడు పెట్రోలు మీద ఎంత టాక్స్ పెంచారు? ఇతర రాష్ట్రాలలో పెట్రోలుపై టాక్స్ తక్కువగా వుంది కాబట్టి అక్కడ తక్కువ ధరకు పెట్రోలు దొరుకుతోంది. కాని మన రాష్ట్రంలో లీటరుకు రూ. 1—26 పైసల టాక్స్ వసూలు చేస్తున్నారు. ఇది తక్కువ విషయం కాదు. అందువల్ల బార్డర్సులో వుండేవారు ఆంధ్ర రాష్ట్రంలో పెట్రోలు పోయించుకోకుండా ఏ కర్ణాటక రాష్ట్రానికో, మహారాష్ట్రకో పోయి పెట్రోలు పోయించుకొంటున్నారు. దాని ఫలితంగా మన రాష్ట్రంలో పెట్రోలు కొనుగోలు తగ్గి మనం ఎంతో రెవెన్యూ నష్టపోతున్నాం. పెట్రోలుపై పన్ను పెంచిన ఫలితంగా వస్తువులను ఒక చోటి నుంచి మరొక చోటికి రవాణా చేయడానికి ఎక్కువ డబ్బు ఖర్చు కావడం వల్ల వ్యాపారస్థులు ఆటోమెటిక్‌గా

తాయి రవాణాచేసే వస్తువుల ధరలను పెంచడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి ఈ బిల్లులోని ఉద్దేశములు, కారణములలో రాజ్యము యొక్క ప్రణాళికావసరములను తీర్చుటకు అదనపు వనరులను సమకూర్చుటకుగాను, పెట్రోలియం ఉత్పత్తుల పైనను, సారాయి పైనను ఇప్పుడు వున్న పన్ను రేట్లను పెంచవలెనని నిర్ణయం తీసుకొన్నామన్నారు ఈరోజున మన ప్రణాళికావసరాలు తీరాలన్న రాష్ట్ర ఖజానాకు డబ్బురావాలన్న నిత్యావసర వస్తువుల మీద పన్నులు వేసినంత మాత్రాన మీ ఖజానా
సా. 6-40 నిండదు ఎన్నో లక్షలు, కోట్ల రూపాయలు సేల్సుటాక్సును ఎగ్గొట్టిన వ్యక్తులు చాలా మంది వున్నారు వాళ్ళందరిని ప్రాసిక్యూటు చేశారా ? చేయకపోతే ఎంత సేల్సుటాక్సు వసూలు చేశారు ? ఎంత మంది దగ్గర డబ్బు రావలసి వుంది ? కేవలం హైదరాబాదు మహానగరంలోనే అనేక మంది పెద్ద పెద్దవాళ్ళున్నారు వాళ్ళందరూ ఎగ్గొట్టిన వారి లిస్టులో వున్నారు. ఎందుకు వసూలు చేయలేదు ? వసూలు చేయడానికి యంత్రాంగం లేదా ? లేక వసూలు చేయడానికి ధైర్యము లేదా ? వారు మీకు వత్తాసు పలుకుతారా ? లేక మీకు ఉపయోగపడతారా ? మీరు స్పేర్ చేసే పద్ధతిని మానుకొని మీరు చెప్పిన టాక్సు అవి సామాన్యునికి గొడ్డలిపెట్టులాగా వున్నాయి. దాన్ని వెంటనే విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఎంతయినా వుంది.

రెండు రూపాయలకు కే. జి బియ్యం కూలీనాలీ చేసుకొనే పేద వారికి ఇస్తున్నారు. పేదవాడు ఎక్కువ ధర పెట్టి బియ్యాన్ని కొనలేడు. ప్రొద్దున్నే లేస్తూనే ఏ విషయం వచ్చినా ఏ చర్చ వచ్చినా మనం వినేది ఏమిటంటే రెండు రూపాయలకు కే. జి బియ్యాన్ని సాంఘిక సంక్షేమం కోసం, ప్రజల సంక్షేమం కోసం ఇస్తున్నామని కనీసం వందసార్లయినా ప్రకటిస్తారు. ఈ రెండు రూపాయల కే జి బియ్యాన్ని తీసుకొని పేదవాడు బార్లకి పోయి బీర్ త్రాగడు, విస్కీలు త్రాగడు బ్రాంది త్రాగడు. వాడు త్రాగేది సారా దాని మీద మీరు టాక్సు పెంచారు ఒక వైపు రెండు రూపాయల కే. జీ బియ్యం అంటున్నారు. రెండో చేతితో వాని దగ్గర నుండి టాక్సు వసూలు చేస్తున్నారు. వానికి తెలియకుండా, ఇదేమి న్యాయం ? యింకొక పెద్ద అన్యాయం చేస్తున్నారు రెండు రూపాయల బియ్యాన్ని ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. మీ ఖజానాలోకి డబ్బు తీసుకొంటున్నారు రూ 400–500 కోట్ల ఖర్చు చేస్తున్నామని అంటున్నారు. ఇది సారా మీద పెంచగా వచ్చినది కాదా అని అంటున్నాను ? ఈ డబ్బు రెండు రూపాయల కే జి బియ్యం మీద ఖర్చు చేస్తున్నామని పేరు గొప్ప కోసము మీరు చేస్తున్నారు. ఆ విధంగా కాకుండా, టాక్సు పెంచడం మానేసి ఈ బిల్లును తక్షణమే ఆలస్యము చేయకుండా ఈ సభలో విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం వుందని మా పార్టీ తరపున కోరుతున్నాను లేకపోతే ప్రజలు మిమ్ములను క్షమించరని హెచ్చరిక చేస్తూ, ఈ బిల్లును విత్‌డ్రా చేసుకొంటారని ఆశిస్తూ కూర్చుంటున్నాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— అధ్యక్షా, ఈ యొక్క బిల్లులో మంత్రిగారు కేవలం 14 చోట్ల నుండి పన్నును వసూలు చేసే బదులు, ఒకరి దగ్గరే వసూలు

నిమిత్తం పెట్టడం జరుగుచున్నదని మంత్రిగారు అంటున్నారు. నిజంగా ఎక్కడ వసూలు చేసినా, కుంకుమ, కాటుక మీద పన్ను వసూలు చేయకూడదు.

శ్రీ కె. కళా వెంకట్రావు :— తీసివేశాము అఫిసియల్ అమెండ్‌మెంట్ కూడా వుంది. ముందే చెప్పాను.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— ఆ మర్యాదను నిలుపుకోవలెను. ఆ విధంగా ప్రవర్తించాలని కోరుతున్నాను. ఏది ఏమైనప్పటికీ... (ఇంటరప్షన్) ఇది మంత్రిగారు ఒప్పుకున్నారు. చాలా సంతోషము కుంకుమ, కాటుకపై పన్ను తొలగిస్తామని అన్నారు సంతోషము. పెట్రోల్ ధర పెంచుతున్నట్లు ముఖ్యమంత్రిగారు ఒకసారే అనౌన్సు చేశారు. కేంద్ర ప్రభుత్వము పెట్రోలు ధర పెంచారు. ద్విచక్ర, మూడు చక్రాల వాహనాలుగల వారికి మేము రెమిషన్ ఇస్తున్నామని అన్నారు దీని మీద పెట్రోలు బంకులవాళ్లు ఏమంటున్నారంటే 4–3–2 పీల్సు బండ్లను డిస్పైడ్ చేయలేమని, కష్టమవుతుందని, దీన్ని కాదని అంటే టాక్సు మాత్రం తగ్గిస్తామని అన్నారు. అది పోయిన తరువాత ఇపుడు టాక్సు వసూలు చేస్తామని అంటున్నారు ఏది ఏమైనప్పటికీ మన రాష్ట్రములో ముఖ్యంగా పెట్రోలు ధర మిగతా రాష్ట్రాల కంటే ఎక్కువగా వుంది ఆ అపవాదు ఎందుకు తెచ్చుకోవాలి ? పెట్రోలు మీద పన్ను లేకుండా ప్రయత్నం చేయాలి. మిగతా చిన్న చిన్న విషయాలపై పన్ను వేసే పద్ధతి—కేవలం పన్నుల ద్వారానే ప్రభుత్వాన్ని నడపాలనే ఆలోచన లేకుండా, సెల్ఫ్ వాణిజ్య పన్నులను ఎగవేసేవారు చాలా మంది వున్నారు ఎక్సయిజు కంట్రాక్టర్లున్నారు. ఖచ్చితంగా ఆ డబ్బులను వసూలు చేయండి. దండించి వసూలు చేయండి. చిన్నవాటిమీద పన్నును తీసివేస్తే, ప్రజలలో పలుకుబడి వుంటుంది సామాన్యుని మీద భారం వుండదు. కోట్ల రూపాయలు పెద్ద పెద్ద వాళ్లు పన్ను రూపములో ఎగ్గొట్టడమే కాకుండా, కోర్టులకు వెళ్లి 10–20 సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టు త్రిప్పుతారు. జడ్జిమెంట్ వచ్చిన తరువాతనే ఇంటరెస్టుపైసలు కడతారు. అటువంటివి చాలా వున్నాయి. ఈ లెక్కలను కరెక్టు చేయండి. ఈ బిల్లును ఆపోజు చేస్తున్నాను. దీన్ని విత్‌డ్రా చేసుకొమ్మని కోరుతున్నాను

శ్రీ ఎం ఓంకార్ :— అధ్యక్షా, ఇక్కడ ఆబ్జెక్ట్సు ఎండ్ రీజన్సులో తెలిపింది. ఏమిటంటే, రెవిన్యూను అధికం చేయడానికి, పెట్రోలియం ప్రొడక్ట్సు మీద, లిక్కర్ మీద పన్నులు పెంచుతున్నామని అన్నారు. ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని, మరొక నాలుగు అధికారాలను చేపట్టుకొంటున్నారు. కొంత మంది డీలర్సును రిజిస్ట్రేషన్ నుండి తొలగించడం, రెండవది అపీల్‌కు వెళ్లినప్పుడు, లిటిగెంట్సు దగ్గర నుండి ప్రభుత్వము ఎక్కువ డబ్బులు వసూలు చేయడం అంటే ప్రభుత్వము అపీల్ చేసుకొనేటందుకు అయ్యేటటువంటి అడ్మినిస్ట్రేషన్ చార్జెస్ భరించడానికి. మూడవది, స్టాచుటరీ ఫారమ్సును దుర్వినియోగం చేసిన వారికి. నాలుగవది, ఆస్థులను ఎటాచ్ చేసుకోవడం.

ఈనాడు మొత్తముగా చూచినపుడు మొదట ఒక విషయం చెప్పవలసి వస్తుంది. మేము ఈ ప్రభుత్వాన్ని, అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రాజెక్టులను చేపట్టాలన్నపుడు, డబ్బులు కావాలని వాదించే వారిలో మేము ప్రథములము డబ్బులు

లేనిది ఏ ప్రభుత్వము నడవదు. డబ్బు ఎక్కడ రాబట్టాలి? ధనికుల వద్ద రాబట్టండని అన్నాను. ఇదొక మంచి రెవిన్యూ సోర్స్. యింకొకటి వుంది. క్లాజ్ 12 లో రు 16 లను రు. 14లుగా రు. 14 లను 12 రూపాయలుగా చేశారు. దీనివల్ల అంచనా వేసిన రు 50 కోట్లకు తగ్గుతుందా? లేక రు 50 కోట్లు వుంటుందా? అది వేరు విషయం కానీ, ఇది వరకే ఈ పన్ను పెంచారు. రు 50 కోట్లు అదనంగా వేయక ముందున్న స్కేల్స్ ప్రకారం మీరు వసూలు చేసి వుంటే, ఎంత వచ్చి ఉండేది? ఇదివరకే ఒక విషయం మంత్రిగారి దృష్టికి ఈ సభా పరంగా తెచ్చాను. మా దగ్గరకు ఎంట్రీ టాక్స్ సందర్భంలో బట్టల వర్తకులు, చాలా అనుభవం వున్నవారు, స్టేటులెవెల్‌లో కీలకమైన బాధ్యతలున్నవారు వచ్చి, చెప్పింది ఏమిటంటే, ఒక రూపాయి కట్టవలసి వుండగా 1/4 కట్టుతున్నాము. 3/4 ఎగవేస్తున్నాము అని అన్నారు. అంటే ఇపుడు సుమారు రు. 400 కోట్లు వస్తున్నాయంటే, దీనికి మూడు రెట్లు డబ్బులు ఎగ్గొడుతున్నారన్నమాట. ఇది ఎగ్జాగరేషన్‌గా వుందని అనుకుంటే, వాళ్లు అనేక రకాల ఆధారాలు చూపారు. చివరకు ఇదంతా మానిపులేషని అన్నారు. అయితే ఇది ఎట్లా చేస్తున్నారు? అక్కడున్న అధికారులను పట్టుకొని, వారి సహాయంచేత చేస్తున్నారు. వారి సహాయం లేనిది ఏమీ జరగదు. ఇది గుడ్డిగా తీసుకోవలసిన అవసరం లేదు. కొందరు నిజాయితీ పరులైన అధికారులున్న మాట కూడా వాస్తవం. ఆ నిజాయితీపరులను చూచే నాథుడే లేడన్న మాట అంతకన్నా నిజమైంది. అయితే క్రింది లెవెల్ సేల్స్ టాక్స్ అధికారులు లంచము తీసుకొని, 2,400 కోట్ల రూపాయలు సంవత్సరానికి మనకు ఆదాయం రావలసినది రాకుండా ఎగ్గొట్టుతున్నారు. పోని, రు 2,400 కోట్లలో సగానికి సగమయినా వసూలు చేయండి. ఆ విధంగా లూప్‌హోల్స్ ప్లగ్ చేసి, సగం కాకపోయినా రు 1,000 కోట్లయినా అదనపు ఆదాయం వస్తుంది కదా? ఎందుకు అటువంటి చర్యలు తీసుకోలేదు? దానికి బదులుగా ఇన్ని రకాలుగా ఎందుకు వసూలు చేస్తారు? కుంకుమ పై పన్ను తొలగించినందుకు వారికి అదే సంతోషం లెండి. మొత్తం మీద మీ వైఖరి ఏమిటి? ఈ వైఖరి ప్రజా వ్యతిరేక వైఖరి. ధనికులకు అనుకూలమైన వైఖరి. బ్లాక్ మార్కెటీర్లకు అనుకూలమైన వైఖరి. అంతా ఆ వర్గానికి చెందిన పార్టీ కాబట్టి మీరు ఆ వర్గాన్ని సమర్థిస్తున్నారు. ఈ రకమైన పన్నుల పద్ధతి, గాడి మంచిది కాదు. డబ్బు వద్దని అనలేదు. వున్నవారి దగ్గర వసూలు చేస్తే సరిపోతుంది. సారా కంట్రాక్టర్ల మీద ఎంతయినా వేయండి వద్దని అనము,
సా. 6–50 సామాన్యుని మీద భారం పడకుండా చూడండి. కాని సామాన్య ప్రజలు త్రాగే కల్లు మీద వేయడం ఏమిటి? తరువాత మసాల దినుసులు ..

శ్రీ కె. కళా వెంకటరావు — గౌరవసభ్యులు చెప్పినట్లు బీర్ మీద పెంచుతూ ఈ మూడింటి మీద ఎస్. టి లేదు.

శ్రీ ఎమ్. ఓంకార్ —మీరు ఇచ్చిన అమెండ్‌మెంట్స్‌లో నాకు ఆ సవరణ అగపడలేదు. ఇక క్లాజులలోకి వచ్చేటప్పటికి ఒక విషయం ఉంది. క్లాజు 2 లో ఇంతకుముందు గౌరవనీయ స్పీకర్‌గారు కూడా చెప్పారు " the State Government may by notification, and for reasons to bespecified therein exempt any dealer or class of dealers

from registration under this section" అన్నారు వివరణ ఇస్తూ రు. 2 లక్షలు టర్నోవర్ కలిగిన వారికి ఇందులోంచి ఎగ్జెంప్ట్ చేస్తున్నాము అంటున్నారు అసలు ఇది ఏమిటి రు. 2 లక్షలు అనే దానిని నిర్దుష్టంగా చెప్పాలి క్లాజు 3 లో 13ఎ క్రింద "If any dealer who is not liable to pay tax under this Act, fails to submit a return as required by the provision of this Act or the rules made these under, the assessing authority may after giving the dealer a reasonable opportunity of being heard direct him to pay by way of penalty a sum not exceeding rupees five hundred" అన్నారు ఇక్కడ గౌరవనీయ స్పీకర్ గారు కూడా అబ్ జర్వ్ చేశారు. ఎప్పుడయితే అతను పన్ను చెల్లించడో who is not liable to pay tax ఎందుకయ్యా అంటే వారు పన్ను చెల్లించడం లేదంటే బయట రైతుల నుంచి వసూలు చేస్తున్నారు కాబట్టి అన్నారు అది ఏమైనా క్లారిఫై చేయండి though he is not liable to pay tax అని పెట్టండి. భాష ఏది పెట్టినా అలా అర్థం వచ్చేట్లు చేయండి. అది స్పష్టముగా ఉండాలి. అది కనక లేకపోతే డీలర్స్ని మీ కమర్షియల్ టాక్స్ అధికారులు ఏడిపిస్తారు కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటులోఉన్న అధికారులు లంచగొండితనములో ఎలాంటివారో చెప్పనక్కరలేదు వెనుకటికి ఒక లంచం పుచ్చుకొనే వాడు ఉంటే వాడిని ఎలాగైన లంచం తీసుకోవడం మాన్పించాలని చెప్పి నీకు పని ఏమీలేదు ప్రొద్దుటి నుంచి ప్రొద్దుగూకే వరకు ఈ సముద్రం ఒడ్డున కూర్చో, నెలాఖరుకు వచ్చి నీ జీతం తీసుకుపో నీకు ఇంతకన్నా పని లేదన్నారు సముద్రంలోనుంచి పడవలు వస్తూ ఉంటే వాటిని ఆపి నన్ను ఇక్కడ సముద్రంలో వచ్చే అలలను లెక్క పెట్టమన్నారు. మీ పడవలు రావడం వల్ల నా లెక్క పోయిందని చెప్పి వాళ్ల దగ్గర నుంచి కూడా డబ్బులు వసూలు చేసుకున్నాడట, అటువంటి మహానుభావులు సేల్స్ టాక్స్ డిపార్ట్మెంట్లో ఉన్నారు. అందుకని అటువంటి వారి విషయంలో తక్కువ అంచనా వేయవద్దు. క్లాజు 5, 17 ఎ, బి పెట్టారు. దానిలో సబ్ సెక్షన్ 2 కి ఒక ప్రొవిజో క్రింద ". the Commissioner may, for reasons to be recorded in writing, extend the aforesaid period by such further period or periods as he thinks fit, so, however, that the total period of extension shall not in any case exceed two years" అన్నారు. అంటే మీరు ఆరు నెలలు మొదలుకొని రెండేళ్ల దాకా వారి ఆస్థిని కుదవపెట్టడానికి ఒప్పుకున్నారు. స్థిరాస్థి అయితే వేరే సంగతి, మీరు పెట్టుకున్న ఆస్థులలో పప్పులు, బియ్యం ఉన్నాయి. ఇప్పటికి కోర్టులలో ఉన్నటువంటివి ఉన్నాయి. ఎస్. టి. సి. టి ఆఫీసర్స్ జప్తు చేసుకున్నవి పుచ్చిపోయి పురుగులు పట్టాయి కాని మంచిగా వాపసు తెచ్చుకోలేదు. అందుచేత జామీను మీద రిలీజు చేయడం లేకపోతే వాటిని ఆక్షన్ చేయడం కాకుండా ఉంటే కేసు తెగే దాకా అంటే మూడు నాలుగేళ్ల దాకా ఉంటూ ఉన్నాయి. దయచేసి ఇక్కడ చాలాఖచ్చితంగా ఉండాలి. ఈ సందర్భంలో ప్రభుత్వం ఒక నిర్ణయం చేయవలసి ఉంటుంది. తినుబండారాలు, ఆహారపదార్థాలు మొదలైన పెరిషబుల్ వస్తువులు ఏవైనా ఉంటే వాటిని జామీను మీద విడుదల చేయడం, వాటిని అమ్మి డబ్బు తీసుకోవడమో ఉండేలా మీరు మార్పులు చేయాలని మనవి చేస్తున్నాను.

ఈ సందర్భములో మంత్రిగారికి నా విన్నపము ఏమిటంటే ఇదివరకు ఉన్న సేల్స్ టాక్స్‌ను సరిగా వసూలు చేస్తే ఇంకా రు. 2400 కోట్లు వస్తుందవేటటు

వంటి సమాచారం ఉంది. పోని అంత కాకుంటే రు. 1000 కోట్లు తక్కువ కాకుండా వస్తుంది. అటువంటప్పుడు ఈ రు. 50 కోట్లు ఒక లెక్క కాదు. మీరు అదనముగా పెంచిన పన్నులను ధనికుల మీద పడేటట్లుగా. ఈ పెట్రోలు మీద పెంచినది ధనికుల మీద పడేటట్లు ఉండాలి కాని సామాన్య ప్రజల మీద పడే వాటిని తగ్గించమని మీకు నేను అప్పీలు చేస్తున్నాను.

سری ابراہیم بن عبداللہ مسقطی - جناب ڈپٹی اسپیکر صاحب یہ جو سیلز ٹیکس بل لایا گیا ہے اس کی میں مخالفت کرتا ہوں کیونکہ اس بل سے غریب لوگوں کو نقصان ہورہا ہے - اس بل سے غریب لوگوں کو کوئی فائدہ نہیں پہونچ رہا ہے - اس سے صرف ڈپارٹمنٹ کو فائدہ پہونچیگا - اینٹ کھپریل ، پتھر کے جو لاریاں ہیں اس پر سیلس ٹیکس لگایا جارہا ہے - لیکن جب یہ لاریاں چیک پوسٹ پر آتے ہیں تو وہاں کے عہدہ دار کو معمول دے کر چلے جاتے ہیں یہ لاریاں ۲۴ گھنٹے چلتے ہیں اور ان عہدیداروں کو معمول مقرر ہوتا ہے - بتائیے اس بل سے غریب لوگوں کو کیا فائدہ پہنچ رہا ہے - اس بل میں جتنے بھی چیزوں پر سیلز ٹیکس لگائے ہیں جیسے نمک ، دھنیاں ، لائسنس و ہلدی اور تمبا کو وغیرہ تمبا کو سے جو چیریں بنائی جاتی ہیں اس پر پہلے ہی سے ڈیوٹی وصول کی جاتی ہے - یہ صاف لکھا ہوا ہے لیکن زردہ ، خام اور تمبا کو پر سنٹرل ایکسائز ڈیوٹی میں روپیے وصول کئے جاتے ہیں اس کے علاوہ سیلس ٹیکس ۱ - ۷۵ سے وصول کیا جا رہا ہے پورے ہندوستان میں سنٹرل اکسائز ڈیوٹی ہی وصول کی جاتی ہے لیکن تمبا کو سے جو بھی چیریں بنائی جاتی ہیں اس پر صرف آندھرا پردیش ہی ایسی ریاست ہے جو سیلس ٹیکس وصول کر رہی ہے - ابھی نریندر نے کہا کہ بھینسوں پر بھی ٹیکس لگایا جاتا ہے - یہ آپ کا اندھا قانون ہے - کیونکہ لاریوں کے ذریعہ جب بھینس ٹرانسپورٹ ہو کے آتے ہیں تو وہ لوگ چیک پوسٹ پر پیسے دے کر آتے ہیں وہاں کے عہدیداروں کو معمول مقرر ہوتا ہے - یہ پیسے سیلس ٹیکس ڈپارٹمنٹ کو وصول ہونا چاہئے لیکن وہاں کے عہدیدار صرف معمول وصول کرلیتے ہیں - میں گورنمنٹ سے یہ پوچھنا چاہتا ہوں کہ جب ڈپارٹمنٹ ٹیکس وصول نہیں کرسکتا تو ان چیزوں پر ٹیکس کیوں لگایا جاتا ہے - آپ اندازہ کیجئے ایک مرغی کے بچے پر جو ایک دن کا ہوتا ہے اس پر سیلس ٹیکس لگایا جاتا ہے - میں آپ کو یہ بتانا چاہتا ہوں کہ جب آپ ایک دن کے مرغی کے بچے پر ٹیکس لگاتے ہیں لیکن کئی بچے مرجاتے ہیں ان لوگوں کو ہزاروں روپیوں کا نقصان ہوتا ہے - میری گذارش ہے کہ یہ بل کو واپس لے لیا جائے کیونکہ یہ غریبوں کے خلاف ہے

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, యీ బిల్లు చూడడానికి సేల్సు టాక్సు సా. 7-00
సంబంధించి చాలా చిన్నదిగానే ఉంది. ఇదివరకే విధించబడిన టాక్సును మల్టిపుల్‌గా ఉన్నదానిని సింగల్ పాయింటుకు తీసుకురావడం కోసం తెచ్చారు. కొత్తగా టాక్సు పెంచేది పెట్రోలియం, సారాయిపైన అదికూడా కల్లు అరక్‌పైన కాకుండా మిగతా సారాయి మీాద వేస్తున్నామన్నారు. ఇవి బాగానే ఉన్నాయి. కాని ప్రతి సందర్భములో సేల్సుటాక్సు బిల్లు మన ముందుకు వచ్చినపుడు కొత్తగా వేసిన పన్ను పెట్రోలు పైన అరక్సుపైన వేసినది చూస్తే ప్రధానంగా సేల్సు టాక్సు అనేది పరోక్ష పన్ను విధానంగా ఉంది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత యీ సాంఘిక వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెస్తామన్నారు ఇదివరకే ఏర్పాటుచేసిన రెవెన్యూ విధానం ప్రకారం సేల్సుటాక్సు పన్ను విధానాన్ని కూడా అమూలాగ్రంగా సంస్కరించి సామాన్య ప్రజలు 100 కు 70 పాళ్లు వినియోగించే వస్తువులపై పన్ను భారం తగ్గించే ఏమీా చేయలేదు. ఇదివరకు కాంగ్రెసు వారు ఏ విధంగా పన్ను వేసారో అది అట్లాగే ఉంచి యిపుడు పన్నులు పెంచి, వస్తువుల సంఖ్యను కూడా పెంచారు. ఆ విధంగా ఆదాయము పెంచే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వానికి 50 కోట్ల రూపాయలు రావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ విధంగానే గత సంవత్సరం, అంతకుముందు సంవత్సరం కూడా 40 కోట్లు, 50 కోట్లు రూపాయలు పన్నులు వేసారు. ఈ విధంగా ప్రతిసారి యీ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం వల్ల ఇదివరకు చేసిన హెచ్చింపు ప్రయత్నాలను ముందుకు తీసుకువెడుతున్నారు తప్ప ఆ విధానాన్ని రేషనలైజు చేసి, శాస్త్రీయం చేసి, సంస్కరించి పేద ప్రజలపైన పన్నులభారం పడకుండా వారి జీవిత ప్రమాణాన్ని సులభతరం చేయడానికి ప్రయత్నం చేసారా? ఆ ప్రయత్నం లేదు. ఆలోచన లేదు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రజ్ఞులు ఒప్పుకున్నది ప్రత్యక్ష పన్నుల ద్వారా ఆదాయం పెంచుకోవాలన్నారు ఇంతకుముందు ఓంకారుగారు చెప్పినట్లు 1000 కోట్ల రూపాయలు రాష్ట్ర ఖజానాకు సంపాదించడానికి ప్రత్యక్ష పన్నుల ద్వారా అయితే దేనిమీాద పన్నులు వేయాలనేది మాకు వారం రోజులు సమయం యిస్తే సెలక్టు కమిటీగా కూర్చొని సలహాలు యివ్వడానికి సిద్ధంగా ఉన్నాము. అంతేగాని యిపుడు డబ్బు గలవారిమీాద పన్ను వేసే విధానం యీ తెలుగుదేశం ప్రభుత్వానికి లేదు. మీారు ఎప్పటికి యీ జీలకర్ర, మెంతులు, ఏలకులు, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువులమీాద పన్నులు వేస్తున్నారు. మహాఅయితే యీ కుంకుమ మీాద పన్ను మినహాయించారు. కాని యీ విధానం సరైనది కాదు వేరుసెనగ వ్యాపారంలో కాయలు ఒకరు తీస్తే, గింజలు ఒకరు తీస్తే, నూనె ఒకరు తీస్తే, చివరకు విత్తులమీాద అందులో వచ్చే పిండిమీాద తలొకచోట నాలుగు రకాల పన్నులు వేస్తే అది కన్‌జ్యూమర్‌పైన పడుతున్నది. నేను పన్నులు వేసే విధానాన్ని వ్యతిరేకించడంలేదు. జరిగేది జరుగుతుంది. కాని యీ విధంగా ఒకే వస్తువుపై నాలుగుచోట్ల పన్ను విధిస్తే లంచం తీసుకునే ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంది. అందువల్ల నాలుగు పాయింట్సుమీాద వచ్చే పన్ను మొత్తంగా ఒకేచోట వేయండి నాలుగుచోట్ల లంచాలు

తీసుకునే విధానానికి గేట్లు ఓపెన్ చేయకండి దానివల్ల ప్రభుత్వానికి లాభం రాదు సరికదా లంచగొండి అధికారులు పెరుగుతున్నారు. వ్యాపారులమీద పన్నువేస్తే వారు ధరలు పెంచుతున్నారు అందువల్ల యీ మల్టిపుల్ పాయింటుమీద వేసే పన్ను సింగల్‌పాయింటు చేయాలి. ప్రత్యేకంగా వేరుసెనగ పంట విషయంలో సింగల్ పాయింటుగా పన్ను విధానం అనుసరించాలి. అలా జరగడంలేదు కాబట్టి యీ బిల్లును నేను వ్యతిరేకిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

డాక్టర్ ఎస్ చంద్రమౌళి — అధ్యక్షా, యీ సేల్సుటాక్సుకు సంబంధించిన బిల్లును నేను సమర్ధిస్తున్నాను. దానికి కారణాలు ఏమిటంటే బిల్లుకు సంబంధించిన ఫైనాన్సియల్ మెమోరాండంలో చెప్పినట్లు రాష్ట్రప్రభుత్వ మనకు దీనిద్వారా 50 కోట్ల రూపాయలు ఆదాయము వస్తుంది మనము అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి డబ్బు కావాలి ఆ డబ్బును అక్రమమైన మార్గాలక్రింద కాకుండా మనం ప్రజల విమర్శలకు గురికాకుండా యీ పన్నులు వేయాలి ఈ బిల్లులో మూడు అంశాలు స్పష్టంగా కనపడుతున్నాయి మొదటిది అంతకుముందు మల్టిపుల్ పాయింట్సులో సేల్సుటాక్సు వేసే విధానాన్ని మార్చి సింగల్ పాయింటుకు తీసుకు వచ్చారు. ఈ విధంగా సింగిల్‌పాయింటు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన అయేటట్లు తెలియపరచవలసిన అవసరం ఉంది రెండవది యీ సేల్సుటాక్సు కట్టకుండా వర్తకులు ఎగకొడుతున్నారు. ఉదాహరణకు అనకాపల్లిలో బెల్లం వర్తకులు సేల్సుటాక్సు ఎగగొట్టారు దానివల్ల రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఎన్నోకోట్ల రూపాయలు నష్టం వచ్చింది. దానిల్ల మన సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి కాబట్టి యీ సేల్సుటాక్సు కమీషనర్‌కు కొన్ని అధికారాలు యివ్వాలి. ఈ సేల్సుటాక్సు కట్టనపుడు వ్యాపారులకు ఎటాచ్‌మెంటు తెస్తారు. ముందు 6 నెలల వరకూ వేస్తూ తరువాత పొడిగిస్తారు. ఎటాచ్‌మెంటు చేసినపుడు వ్యాపారం చేస్తున్న వస్తువులను ఎటాచుమెంటు చేయాలని ఉంది. కాబట్టి ఎటాచు మెంటు చేసిన వస్తువులు నాశనం అయి పురుగుపడుతున్నాయి. కాబట్టి ఆ విలువకు సంబంధించి వ్యాపారుల ఆస్తులను ఎటాచుమెంటుచేసే విధానం పెడితే వస్తువులు పాడవడం వల్ల వచ్చే నష్టం ఉండదు. తరువాత 1వ షెడ్యూలులో కొన్ని వస్తువుల మీద పన్ను వేసినట్లు చెప్పారు. కొన్ని వస్తువులమీద రూపాయకి 9 పైసలు చొప్పున సింగల్‌పాయింటు చేసి వేసారు. అట్లాగే రెండవ షెడ్యూల్‌లో వాము, శొంటి వంటి మెడిసిన్ వాల్యు ఉన్న సరుకులు ఉన్నాయి. కాబట్టి వాటిమీద పన్ను లేకుండా చేయాలి. నాలుగవ షెడ్యూల్‌లో తాడిసీరా, అరక్ వీటిమీద కాకుండా కాటన్ ఫ్యాబ్రిక్స్ మీద కూడా పన్ను పెంచుతున్నారు. ఈ కాటన్ అనేది పూర్ మాన్ డ్రెస్‌కు ఉపయోగించు కుంటారు కాబట్టి వాటిమీద పన్ను తగ్గించాలి.

సా. 7-10 ఆ విధంగానే ఈ పెట్రోలు మీద గానీ, ఆల్ లిక్కర్స్, అదర్‌దేన్ టాడీ అండ్ యారక్ అంటే బ్రాందీ వగైరా వాటిమీద పెంచుతున్నారంటే దానిలో

అర్థం ఉంది. పెట్రోలు ధనికులకు సంబంధించి ఉంది పూర్ మ్యాన్ స్కూటర్ గానీ, కారు గానీ ఇంకే వాహనం ఉపయోగించదు. స్తోమతు ఉన్నవాళ్లు ఉపయోగిస్తారు వాళ్లమీద పన్ను వేయడం సమంజసం. బ్రాందీ, విస్కీ త్రాగేవారు ఆర్థిక స్తోమత కలిగి ఉంటారు వారి మీద పన్నులు వేయడం సమంజసం సేల్స్ టాక్సు విషయంలో ఒకటి చెప్పకోక తప్పదు కరప్షన్ అన్న విధానం ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా సేల్స్ టాక్సు డిపార్టుమెంటులో ఉన్న విషయం విస్మరించకూడదు. చిన్న చిన్న వ్యాపారస్తులు వ్యాపారం చేసుకొన్నప్పుడు సేల్స్ టాక్సుకు సంబంధించిన ఇన్‌స్పెక్టర్లుగానీ, అధికారులుగానీ వచ్చి వారిని ఏ విధంగా హెరాస్ చేస్తున్నారన్నది మనం అనేక రకాల పేపర్ల ద్వారా చూస్తున్నాము ప్రకటనలు చూస్తున్నాము. వారెన్నో బాధలకు గురవుతున్న విషయం తెలుసు. హెరాస్ చేస్తున్న అధికారులపైన, ఎన్‌ఫోర్స్‌మెంట్ పద్ధతిద్వారా గానీ, వారి మీద సూపర్‌చెక్ గానీ పెట్టి కరప్టెడ్ ఆఫీసర్సుని పనిష్ చేయవలసిన అవసరం ఉంది. దీని వల్ల రెండు లాభాలున్నాయి చిన్న చిన్న వర్తకులకు సహాయం చేయడమే గాక. వారిలో కాన్ఫిడెన్సు కలుగజేయడానికి కొంత, మనకు రావలసిన సేల్స్ టాక్సును రాబట్టుకోడానికి అవకాశం ఉంటుంది బీద ప్రజలకు సహాయం చేయాలన్న మన లక్ష్యం నెరవేరడానికి అవకాశం ఉంటుంది. అందువల్ల నేను చెప్పిన సూచనలతో — కొన్ని మినహాయించి కట్టుదిట్టమయిన చర్యలు తీసుకొని ఈ బిల్లును ఉపయోగంలోకి తీసుకు రండి దీని వల్ల రు. 50 కోట్లు కాదు ఇంకా ఎక్కువ రావచ్చు. ఈరోజున బ్రాందీ షాపులు పల్లెటూళ్లలో ఓపెన్ చేసిన విషయం తెలుసు. పోటీ పడి 1, 2 షాపులకు లైసెన్సులు తెచ్చుకొంటున్నారు రు. 50 కోట్లు అన్నది ఉజ్జాయింపుగా వేసినదే గానీ రు. 100 కోట్లు రావడానికి కూడా అవకాశం ఉంది ఈ బిల్లును సమర్థిస్తూ. దీనిలో నేను చెప్పిన సూచనలను గమనించి ఆ విధంగా సవరణ చేసి తీసుకు వచ్చినట్లయితే బీద ప్రజల మీద భారం పడకుండా ఉంటుంది. బీద ప్రజలకు ఏవయితే మెడిసిన్ వాల్యూ ఉన్న వాటి వగైరాల వాటి మీద భారం పడకుండా పన్నులు ఎక్కువ కాకుండా అనుకూలమైన రీతిలో సవరణ చేస్తే, ఈ బిల్లు ఉపయోగం ఎక్కువ ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— అధ్యక్షా, ఈ బిల్ అయితే బాగానే ఉంది గాని కొన్ని చిన్న విషయాలలో శోచనీయంగా ఉంది ముఖ్యంగా నేను చెప్పేది ఇందాక సజ్జా చంద్రమౌళి గారు కూడా చెప్పారు. అయితే ఒక క్లారిఫికేషన్ కావాలి పేజ్ 6 లో పాపీ సీడ్స్ అని వ్రాసారు తెలుగు అనువాదంలో బొప్పాయి అని ఉంది. పపాయా అంటే బొప్పాయి విత్తనాలు, పాపీ సీడ్స్ అంటే నల్లమందు అవుతుంది. వీటి రెండింటికి వివరణ కరెక్టు చేయాలి. డ్రై జింజర్, సోంపు గార్లిక్, కాటుక, కుంకుమ ఇవన్నీ కూడా ఎలిమినేట్ చేయాలి. ముఖ్యంగా ఇంకో విషయం చెప్పవలసిందేమంటే పేజి — 5, క్లాజు 12 లో బ్రిక్స్, టైల్స్, సిమెంట్ ఫ్లోరింగ్ స్టోన్స్, సాండ్ అండ్ గ్రనైట్ స్టోన్స్ ఇన్‌క్లూడింగ్ బౌల్డర్స్ అండ్ చిప్స్ అని

చెప్పారు. ఇది చాలా దారుణమని నేను భావిస్తున్నాను ఇవన్నీ ఇన్‌క్లూడ్ చేసి కామన్ మ్యాన్ నెసెసిటీస్‌కు ఇళ్లు కట్టుకోవడానికి పనికి వచ్చేవి — మనం ఇచ్చే రూరల్ హసింగ్ ప్రోగ్రాంకు గాని ఇంకొకటి గానీ అన్నీ అప్‌సెట్ అయ్యే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి దీనిని మరొకసారి పునరాలోచన చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీ కె. కళా వెంకటరావు :— అధ్యక్షా, గౌరవ సభ్యులకు అంతకు ముందే ఈ బిల్ తాలూకు ఎయిమ్స్ అండ్ ఆబ్జక్ట్స్ గురించి చెప్పడం జరిగింది అయినప్పటికీ కొన్ని సూచనలు చేస్తూ వారి సంహోలనిస్తూ, వారంతా ప్రసంగించారు. దానిలో మొట్టమొదటగా తీసుకుంటే రామకృష్ణారావు గారు పసుపు, కుంకుమ గురించి చెప్పారు. ఇప్పటికే రెండుసార్లు నేను చెప్పడం జరిగింది. కాస్మెటిక్స్ అన్నవి డెఫినిషన్ ఎట్లా క్లారిఫై చేయాలంటే హైకోర్టు ఇచ్చిన దానిలో క్రొత్తగా క్లారిఫై చేయవలసి ఉంటుంది కాబట్టి బిల్లులో తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకొని బిల్లు ప్రవేశపెట్టక ముందు 8 మాసాల క్రితమే కాటుక, కుంకుమ వీటికి అన్నిటికి కూడా జనవరిలోనే ఎక్జంప్షన్ ఇవ్వడం జరిగింది. దానిని అఫీషియల్ ఎమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగిందని మనవిచేస్తున్నాను. అదే విధంగా ప్లాస్టిక్స్ వీటి అన్నిటి గురించి కూడా మల్టీ పాయింట్స్‌లో ఉంటే దానిని కూడా సింగిల్ పాయింట్‌కు తీసుకు వచ్చినట్లు ఇక్కడున్న గౌరవ సభ్యులకు తెలుసు ఆ చేసిన మార్పులు 1 1/2 సంవత్సరం క్రితమే తీసుకువచ్చినవి ఈ రోజు మన ముందు బిల్లు రూపంలో వస్తున్నాయి. ఇందులో క్రొత్తగా వచ్చిందేమీ లేదు యాదగిరి రెడ్డి గారు చెప్పారు. అన్నిటి మీద వేసారు, ఉప్పుని కూడా చేర్చాలని అన్నారు ఉప్పుకు ఎప్పుడు కూడా పన్ను లేదు. ఎ.పి జి.ఎస్ టి. క్రింద దానికి అంతము ఉండదు లేదు ఇప్పుడూ లేదు. ఎప్పుడూ ఉండదు. దానిని ఈ బిల్లులో ప్రస్తావించారు కాబట్టి దానిని ఖండిస్తున్నాను. వేరుశనగ గురించి కొంతమంది సభ్యులు కొన్ని అంశాలను లేవనెత్తారు. రైతు నుంచి వచ్చినప్పుడు 4 శాతం అక్కడ నుంచి గ్రౌండ్‌నట్ మీద వస్తుంది. అదే విధంగా మిల్లర్ కొనుక్కొంటే ఆయిల్ తయారు చేసి అమ్మడం ద్వారా వేరే కమొడిటీ క్రింద మారుతుంది. కాబట్టి అక్కడ కొంత వసూలు చేయడం జరిగింది. దాని నుంచి పిండిని తీసి వేరే విక్రయించడం జరుగుతోంది. ఇది మిల్లర్ దగ్గరకు వెళ్లి పోయిన తరువాత ఇదంతా జరుగుతుంది. వారు పెద్ద వాటు ఇంతకంటే ఏం చెప్పాలి. వారు ఇంకొక సూచన కూడా చేసారు. ఈ త్రీ ఐటమ్స్ ఒక్క దగ్గర వస్తే బాగుంటుందన్నారు. సింగిల్ పాయింట్‌కు తీసుకు వచ్చిన వాటిపైనే నాటికి 90 మంది విమర్శ చేసారు. ఇదంతా సెన్సిటివ్ ఇష్యూ. వాము, జీలకర్ర లాంటివి 2 పాయింట్‌లో వస్తే, దాని మీద 10 శాతం వచ్చి ఉండేది గవర్నమెంటుకు. దానిని సింగల్ పాయింట్‌కు తెచ్చి 5 శాతం చేస్తే దాని మీద ఎక్కువగా విమర్శ వచ్చింది. ఇలాంటి పరిస్థితులలో కొన్ని ఆలోచించి చేయాలి కనుక దీనికి సంబంధించి 3 చేసి

అట్లా చూసినప్పుడు కూడా — అర్థం చేసుకోవడంలో లోపం ఉండి జరుగుతోంది. ఈ మూడు కూడా 3 కమొడిటీస్ కాబట్టి పెద్దగా అబ్జెక్షన్ ఉండదని మనవి చేస్తున్నాను

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు :— రాష్ట్రానికి డబ్బు కావాలి. బిల్ ఫ్రేమ్ వర్క్‌లో కూడా నా ఖచ్చితమయిన అభిప్రాయం వేరుశనగ మీద 4 పర్యాయాలు మొదటిసారిగా రైతు ఇవ్వడం లేదు. కొనుక్కొనేవాడు ఇస్తున్నాడు. ఆయన మళ్లీ పిండి అవన్నీ చేస్తున్నాడు. 4 సార్లు ఎసెస్‌మెంట్ చేయడానికి 4 వేరు వేరు లెక్కలు చేయడానికి అనేక సందర్భాలలో అధికారుల జోక్యం వాళ్ల వేధింపు ప్రభుత్వానికి ఇంకా నష్టం వస్తుంది. సింగిల్ పాయింట్‌కు మారిస్తే, వేస్టేజు పోవడమే కాకుండా మీకు అదనపు ఆదాయం వస్తుంది వేరుశనగ పెద్ద ముఖ్యమైనది కాబట్టి నూనె కాబట్టి తప్పకుండా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది

శ్రీ కె. కళా వెంకటరావు :— ప్రత్యేకంగా గౌరవ సభ్యులకు మనవి చేసేది మూడూ మూడు కమొడిటీస్. మన రైతు పండించేది కొంతమంది ఇతర రాష్ట్రాలకు తరలించవచ్చు. ఇటువంటి వాళ్ల దగ్గర మనం పన్ను తీసుకొంటున్నాము. మిల్లింగ్ చేసేవారి దగ్గర, ఆయిల్ మీద తీసుకోవలసి ఉంటుంది. ఇట్లా చేయాలి కాబట్టి, దానిలో కొన్ని సాధకబాధకాలు ఉన్నాయి. మూడు సింగిల్ పాయింట్‌లో ఉన్నాయి. ఆదే విధంగా మిగతా సభ్యులు మాట్లాడుతూ డీజిల్, పెట్రోల్ గురించి చెప్పారు. ఇంతకు ముందు ప్రశ్నల రూపంలో 1987 మే లో చేసిన తరువాత 2, 3 సార్లు ప్రశ్నల రూపంలో చర్చించుకొన్నాము. విశాఖపట్నం పోర్ట్ ఉంది కాబట్టి అక్కడి రేటుకు మద్రాసు రేటుకు కంపేర్ చేసుకొంటే కొన్ని పైసలు డిఫరెన్సు ఉంది. హైదరాబాదు, బెంగుళూరు కంపేర్ చేసుకొంటే పైసలలోనే వస్తుంది కాని రూపాయలలో తేడా లేదు. అదే విధంగా కొన్ని ఐటమ్స్‌లో కూడా మన స్టేట్ లో తక్కువ, బెంగుళూరులో ఎక్కువ ఉంది. అదే విధంగా మద్రాసులో కూడా వైజాగ్‌లో కన్నా ఎక్కువగా ఉన్న పరిస్థితి ఉంది. పెట్రోల్ ధరవిషయంలో మద్రాస్‌లో కూడా వైజాగ్ కన్నా ఎక్కువవుండే పరిస్థితి సా 7–20 వున్నది. రెండు, మూడు సార్లు దాని గురించి ఇక్కడ చర్చించాము. అలాగే మసాలా దినుసులు, వోము వీటి గురించి సభ్యులు చెప్పారు. అవి 2.0 పాయింటులో వస్తే 10 శాతం వుంటే దానిని ఇప్పుడు సింగిల్ పాయింటు చేస్తూ 5 శాతం వరకు తగ్గించడం జరిగింది. అదే విధంగా ఫైన్స్ విషయంలో ఎవరి దగ్గరయినా ఆరు నెలలు, రెండు సంవత్సరాల వరకు వుంటే కొన్ని ప్రిజర్వ్ చేయడం కష్టమని చెప్పి గౌరవ సభ్యులు చెప్పారు. ప్రిజర్వ్ చేయవలసిన ఐటెమ్స్ కాదు. ప్రత్యేకంగా ఎవరయితే రిటర్న్ ఫైల్ చేయకుండా వుండి టాక్స్ ఎగగొట్టే పరిస్థితి వచ్చినప్పుడు వారిని పట్టుకొని ఎసెస్ చేసి టాక్స్ వేస్తున్నాము. అంటే వారికి వుండే మూవబుల్ ప్రాపర్టీ కానీ, ఇమూవబుల్ ప్రాపర్టీ కాని గవర్నమెంటుకు దొరకనీయకుండా వేసే,

వేరే పేర్లను మార్చివేస్తూ మనం పట్టుకొన్న తరువాత కూడా ఆ ఆస్థిని మనకు రానియ్యకుండా మనకు రావలసిన టాక్స్‌ను ఎవరయితే ఎగవేస్తున్నారో వారి దగ్గర నుంచి స్పెసిఫిక్‌గా తీసుకోవడం జరిగింది. ఇది సంవత్సరమున్నర నుంచి అమలులో వుంది. పన్ను ఎగవేత చేయడం జరుగుతోంది. దానిని వసూలు చేయాలని గౌరవ సభ్యులందరు కొన్ని సూచనలు కూడా చేశారు. దీని విషయంలో వారితో అంగీకరిస్తున్నాను. దీని గురించి అనేకమైన చర్యలు తీసుకొంటున్నాము. మేము వచ్చిన దగ్గర నుంచి ప్రతి సంవత్సరం పర్టిక్యులర్‌గా ఎవరయితే పన్ను ఎగవేస్తున్నారో వారందరు ప్రభుత్వంతో పోరాటం సాగిస్తున్నప్పటికి కూడా వెనుకంజ వేయకుండా వారందరి మీద చర్యలు తీసుకొని వారి దగ్గర నుంచి పన్ను వసూలు చేస్తున్నాము. సిటీలో నిర్దుష్ట పన్ను మీద దాదాపు 1 లక్ష, 173 కోట్లు రూపాయలు వచ్చింది. అది వసూలు చేయడం కోసం అనేకమైన చర్యలు తీసుకొన్నాము. బైట నుంచి వచ్చే లారీలను చెక్ చేశాము. అలాగే ఇన్‌డివిజువల్‌గా వున్న ఏస్. సి. లపై కూడా అకస్మాత్తుగా దాడులు చేసి కొంత మంది దగ్గర ఏమయినా ఎవేజన్ వుంటే వారిపైన చర్యలు తీసుకోవడం జరిగింది. అలాగే సిటీలో లిక్కర్ షాప్స్ ఎక్కువగా వుంటున్నాయి కనుక వాటి మీద అనేకమైన రైడ్స్ చేయడం జరిగింది. ఎన్ని కరువు కాటకాలు వున్నప్పటికి కూడా మొత్తం మీద గత సంవత్సరం 23 శాతం గ్రోత్ రేటు చూపెంచడం జరిగింది. అదే విధంగా 173 కోట్లు పై చిలుకు పన్ను రూపంలో వసూలు చేయడం జరిగింది. దీనికి కావలసిన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకొని సభ్యులు ఇచ్చిన సలహాలను దృష్టిలో వుంచుకొని ఇంకా ఎక్కువగా పగడ్బందీగా ఈ టాక్స్ వసూలు చేయడం అనేది దృష్టిలో వుంచుకొని తప్పకుండా ముందుకు సాగుతామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర — ఇప్పుడు సభ్యులు జర్దా విషయం చెప్పకొన్నారు. నిత్యావసర వస్తువుల మీద జీలకర్ర, మెంతులు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వీటన్నిటి మీద 10 శాతం నుంచి 5 శాతానికి టాక్స్‌ను తగ్గించామన్నారు. అది కూడా ప్రజలకు భారమా కాదా? ఆ భారాన్ని ప్రజల మీద ఎందుకు మోపుతున్నారు. అవి రోజూ ప్రతి మానవునికి, ప్రతి కుటుంబానికి అవసరమయ్యేవి. ఇలా వుంది ఈ బిల్లు అంటే కుంకుమ, కాటుకకు మినహాయింపు ఇచ్చామన్నారు. అసలు ఎలా పెట్టారు? ప్రభుత్వం ఏమి చేస్తున్నది? అసలు ఎందుకు గ్రుడ్డిగా ఈ విధంగా బిల్లు వచ్చింది? బిల్లు వచ్చిన తరువాత నాలిక కరచుకొని అమెండ్‌మెంటు తీసుకు రావలసిన ఆవశ్యకం ఏమి వచ్చింది? దేని మీద పెట్టాలో, దేని మీద పెట్టకూడదో అనేది కూడా ఆలోచన చేయకుండా ఏదో అధికారులు అందించిన బిల్లును మాత్రం ప్రవేశ పెట్టడం పరిపాటి అయిపోతున్నది. ఇది చాలా పొరపాటు విధానం. దీనిని మార్చవలసిన అవసరం వున్నది. ప్రజలలో తిరుగుబాటు వస్తుంది లేకపోతే ప్రజలలో ఒక విప్లవంలాగా వస్తుంది. విమర్శలకు గురి అవుతాము. ఈ బిల్లు చూస్తే ఇంటిలో భార్యకు ఏమి కావలయునో అడగవలసిన పని లేకుండా సంసారానికి

కావలసిన అన్ని వస్తువుల మీద 5 శాతం టాక్స్ పెంచారు. 5 శాతం అంటే వారిని ఆడవాళ్ళు క్షమించరు. ఆడవాళ్ళ వోట్లే వారికి వస్తున్నాయి. మసాలాలు, వీటి మీద ధరలు పెంచడం వల్ల దీని మీద తప్పనిసరిగా పెద్ద వ్యతిరేకత వస్తుంది. గుర్తుంచుకోవాలని చెబుతున్నాను. ఇప్పటికైనా మేము కోరేది నిత్యావసర వస్తువుల మీద పెంచిన టాక్స్‌ను వెంటనే పూర్తిగా మినహాయింపు చేసేదానికి ఆలోచించాలి. పెట్రోల్ గురించి మాట్లాడనే లేదు. ఒక లీటరుకు దాదాపు 2 రూపాయల 30 పైసలు పెంచినారు. దాని మీద ఆధారపడి అనేకమైన వస్తువుల ధరలు రవాణా పేరు మీద ఆధారపడి పెరిగే అవకాశం ఉన్నది. అది కూడా పేద వారికే వుపయోగ పడేవి. తరువాత సారా మీద ఎందుకు పెట్టలేదు? ఈ పెట్రోల్ మీద ఏమి చేయబోతున్నారు? నిత్యావసర వస్తువుల మీద ఎగ్జంప్షన్ యివ్వడానికి సిద్ధంగా వున్నారా?

శ్రీ కె. కళావెంకట రావు :— పెట్రోలు ధర గురించి నేను చెప్పాను. విశాఖపట్టణంకు, మద్రాసుకు కంపేర్ చేసుకుంటే బెంగుళూరు ఇక్కడికి కంపేర్ చేసుకొంటే పైసలలోనే తేడా వుంది. మన స్టేటులో కూడా పెట్రోల్ కెమికల్స్ ఐటెమ్స్ ఒకటి, రెండు తక్కువగా వున్నాయని మనవి చేస్తున్నాను. సారా గురించి చెప్పారు. సారా మీద కాని, తాడీ, నీరా మీద కాని పన్ను లేదు. కాని సిస్టమ్‌లో ఈ మూడింటి మీద తప్పించి మిగత వాటికని చెప్పి మా వాళ్ళు అందులో వ్రాయబట్టి, ఒక వేళ దీనికి పెట్టవలసిందేమో అనే అభిప్రాయం మన సభ్యులలో వుంది కాబట్టి నేను మనవి చేసేది ఎ. పి. జి. ఎస్. టి. లో ఈ మూడింటి మీద పన్ను లేదు. ఇందులో బీర్ మీద పన్ను పెంచడం జరిగింది. కాబట్టి చెప్పేటప్పుడే ఈ మూడింటి మీద లేదని చెప్పడం జరిగింది.

శ్రీ యు. రామచంద్రరాజు (విజయవాడ వెస్ట్) :—"నిత్యం బంగారు గ్రుడ్డు పెడుతున్న బాతును పొట్ట చీల్చినట్లు", మూర్ఖత్వంగా వున్నది. ఉదాహరణకు పేజి 16లో ఇటుకలు, పెంకులు, సిమెంటు ఫ్లోరింగ్ రాళ్ళు, గ్రెనైటు రాళ్ళు, పెద్ద బండరాళ్ళు, చిన్న కంకర రాళ్ళు వీటన్నిటి మీద కూడా పెంచారు. గనుల శాఖ మాత్రమే అటు కంకరకు అలాగే రాతికి 60 రూపాయలు ఒక లారీకి సేల్ రేటు వసూలు చేస్తున్నది. అంటే 60 రూపాయిలు గాకుండా ఇప్పుడు మళ్ళీ సేల్స్‌టాక్స్ దాని మీద వేసారంటే మట్టి మీద కూడా సీస్పేజ్ వుంది. సేల్స్‌టాక్స్ వాళ్ళు మట్టిని వదలి వేశారు. మట్టిని కలిపి వుంటే ఇంకా కొంచెము బాగుండేది. అయితే ఈ పన్నులన్నీ వసూలు చేస్తున్నారా? వర్తకులు కన్‌జ్యూమర్ యొక్క మాడు పగులగొట్టి వసూలు చేస్తున్నారు. ఏదయినా పొరపాటు, గిరపాటుగా వస్తే ఇందులో ఒక భాగం చెప్పారు. పేజ్ 15 అంశము 6 నుంచి 9 వరకు వరుసన ప్రధాన చట్టం యొక్క 23 ప్రచురితములోని రెండులో 100 రూపాయల ఫీజు అనే పదములకు బదులు 500 రూపాయలకు మించకుండాను విధితపరచినట్టి ఫీజు అని అంటే ఈ రకంగా ఇదంతా ఎవరి మీద పడుతుంది. వస్తువులు కొనుక్కొనే కన్‌జ్యూమర్ మీద

పడుతుంది. ఎం(ట్రీ టాక్స్, సేల్స్ టాక్స్, ఆ టాక్స్, ఈ టాక్స్ ఇలా అన్ని టాక్స్లు జనాన్ని మాత్రం కొట్టుకు తిని వసూలు చేయవలసింది మాత్రం వర్తకులు అవుతారు. ఆ వ్యక్తుల మధ్య బాధ ఏమంటే వాళ్ళకు రెండు వేల రూపాయల జరిమానా, ఆరు మాసాల వరకూ శిక్షలు కూడాను. బంగారు గుడ్డు పెట్టే బాతును పొట్ట చీల్చుకోవడానికి మాత్రమే ఈ బిల్లు వుపయోగపడుతుందని మనవి చేస్తున్నాను. కాబట్టి ఈ బిల్లును ఉపసంహరించుకోవాలి.

సా. 7-30 శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా, గత బడ్జెటు సమావేశంలో కాటుక, కుంకుమ, ప్లాస్టిక్, ఇటుక, ఇసుక, బండరాళ్ళు పై పన్ను పెంచినప్పుడు పది కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అప్పుడు అశోకగజపతిరాజుగారు చెప్పారు. ఇప్పుడు మల్టిపుల్ టాక్స్‌ను సింగిల్ టాక్స్‌గా చేయడం వల్ల పది పర్సెంటు వున్న దానిని 5 పర్సెంటు చేశామని ఈ మంత్రిగారు చెబుతున్నారు. అటువంటప్పుడు ఇప్పుడు అయిదు కోట్ల రూపాయలు ఆదాయం రావాలి గాని 50 కోట్లు ఎలా వస్తుంది? ఇది పేద ప్రజలపైన పడే టాక్స్. ఇప్పటికే మనకు రావలసిన టాక్సులు సరిగా వసూలు చేసుకుంటే ఎంతో ఆదాయం వస్తుంది. ఒక్క హైదరాబాదు నగరంలోనే రూ. 100 కోట్లకు పైగా వసూలు కావలసి వుంది. బ్లాక్ మార్కెటీర్ల నుండి, పెద్ద పెద్ద వ్యాపారుల నుండి, ధనవంతుల నుండి రావలసిన ఆ 100 కోట్ల రూపాయలను వసూలు చేయడం లేదు. ఇటుక, పెంకులు, పెద్ద బండరాళ్ళు, కుంకుమ, కాటుక ఇవి పేదలు వాడుకొనేవి. వీటికి మినహాయింపు ఇవ్వాలి. ప్రతి రోజూ వాడుకునే నిత్యావసర వస్తువులపై కూడా పన్నును మినహాయించాలి.

శ్రీమతి పి. మణెమ్మ (పెనుగొండ) :— అధ్యక్షా, ఈ రోజుల్లో స్త్రీలే బజారు వెళ్ళి సరుకులు కొంటున్నారు. అవి ఎంత ఎక్కువ ధరలు వుంటున్నాయో స్త్రీలకే బాగా తెలుసు. ఈనాడు టాయిలెట్ వస్తువులు కూడా నిత్యావసర వస్తువుల క్రింద లెక్క. బట్టల రేట్లు కూడా పెరిగాయి. మూడు నాలుగు రకాల టాక్సులు వేస్తున్నారు. కనీసం వీటిపైనైనా టాక్స్ తగ్గించాలని కోరుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :— కాస్మొటిక్స్ అనేవి అలంకార వస్తువులు, కుంకుమ, కాటుక ఇంట్లో తయారు చేసుకుంటారు. వాటిని కాస్మొటిక్స్ డెఫినిషన్ క్రింద ఇవ్వడం సరికాదు.

శ్రీ కె. కళావెంకటరావు :— కాస్మొటిక్స్‌లో వీటిని చేరుస్తారనే తీసివేయడం జరిగింది. ఆఫీసర్స్ ఇంటర్‌ప్రెటేషన్‌లో ఇది చేరుస్తారనుకొని పూర్తిగా తీసివేయడం జరిగింది. సభ్యులు 50 కోట్లు ఎలా వస్తుందని అడిగారు. పెట్రోలుపై, బీరుపై వేయడం జరిగింది. ఇవి వేసి సంవత్సరం దాటింది. ఆ ఫిగర్స్ నా దగ్గర వున్నాయి. పెట్రోలియం ప్రొడక్ట్స్‌తో వార్మల్ గ్రోత్ వల్ల రూ. 17 కోట్లు వస్తే ఇప్పుడు కట్ ఆఫ్ టాక్స్ పెంచడం వల్ల రూ. 39 కోట్లు వచ్చింది. బీర్

పై పెంచిన దానివల్ల క్రిందటి సంవత్సరం రూ. 12 కోట్లు వస్తే ఇప్పుడు రెండూ కలిపి రూ. 51 కోట్లు వస్తున్నది. ఇసుక, రాళ్ళపై ఇప్పుడు సింగిల్ పాయింట్ తీసుకురావడం జరిగింది.

శ్రీ ఎ. నరేంద్ర :— బీర్ పై పెంచడం మాకు అభ్యంతరం కాదు. కాని పెట్రోలుపై తగ్గించడానికి మీకున్న అభ్యంతరం ఏమిటి? ఏ రాష్ట్రంలోనూ లేని టాక్సు మన రాష్ట్రంలో వుంది. దీనిపై తగ్గించటానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎమ్. రామకృష్ణారావు :— పెట్రోలు మీద పెంచడం వల్ల అది పేద వారిపై పడదు అని అంటున్నారు. బస్ ఫేర్స్ పెరుగుతాయి. ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు పెరుగుతాయి. అందువల్ల పేదవారిపై పడదు అనడం సరికాదు కనుక పెట్రోలుపై తగ్గించాలి.

శ్రీ కె. కళా వెంకటరావు :— పెట్రోలు గురించి గతంలో చర్చించాము. ఇది 1987 మే నెలలో తీసుకున్న చర్య. వసూలు చేయడం జరుగుతున్నది.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కటి (యాకుత్‌పురా) .— అధ్యక్షా, దాల్ క్రింద చున్ని వస్తుంది. దాల్‌కి సేల్స్ టాక్సు తక్కువగా ఉంది, చున్నికి ఎక్కువగా వుంది. నూనె నుండి ఖల్లి వస్తుంది. ఖల్లీకి ఎక్కువ టాక్సు ఉంది. వ్యాపారస్థులు మహారాష్ట్రకు పంపుతున్నారు, అక్కడ టాక్సు లేదని. ఇక్కడ టాక్సు ఎక్కువగా ఉండటం వల్ల ఇతర రాష్ట్రాలకు పంపుతున్నారు. అందువల్ల ఇక్కడ రేట్లు పెరుగుతున్నాయి. దాంతో పేదవారు చాలా బాధ పడుతున్నారు. ఇదేమి న్యాయం?

శ్రీ కె. కళావెంకటరావు :— టొబాకోను ఎ. పి. జి. ఎస్. టి. నుండి కేంద్ర లిస్ట్‌లో చేర్చడం జరిగింది. అందువల్ల దానిని డిలిట్ చేస్తున్నాము. సా. 7-40
అందుకు సభ పర్మిషన్ కోసము మేము ఇక్కడ చూపాము. వారు చెప్పినట్లుగా గేదెలను కొని రోడ్ మీద తెచ్చే వారికి లేదు, లారీల మీద తెస్తూ వుంటే తప్ప—అయినా యీ సబ్జెక్టు యిందులో లేదు. డిమాండు సమయములో మాట్లాడినప్పుడు చెబుతాను.

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కటి :— ఇక్కడి నుండి అక్కడికి, అక్కడి నుండి యిక్కడికి తీసుకుపోతుంటే మధ్యలో చౌకీలు వున్నాయి, సేల్స్ టాక్సు వసూలు చేస్తున్నారు. నల్లగొండ తీసుకుపోతున్నా, లేక సంగారెడ్డి అవతల తీసుకుపోయినా, మేడ్చల్ అవతల తీసుకుపోయినా సేల్సు టాక్సు వసూలు చేస్తున్నారు. డబ్బులు తీసుకొని వదిలి పెడుతున్నారు.

శ్రీ కె. కళావెంకటరావు :— డి. ఆర్. డి. ఎ. లోన్సు స్కీం క్రింద కొన్నప్పుడు విలేజి అసిస్టెంటు ఎవరైనా సర్టిఫై చేస్తే వాటికి ఎగ్జంప్షను చేస్తున్నాము. అట్లా గాకుండా ఎవరైతే డేరీలు వదుపుకోడానికి 500, 600, 1000, 2000 పెద్ద ఫార్మ్సు కొరకు తెచ్చే దాని మీద ఉంది. అది ప్రభుత్వ కన్సిడరేషనులో

వుంది, దాని గురించి ఆలోచిస్తామని చెప్పడం జరిగింది అదర్ స్టేట్సులో కొని లారీలపైన తీసుకువస్తూ కొన్ని వేల రూపాయల వ్యాపారము చేసే వారు దీనిని చెల్లిస్తున్నారు. సామాన్యంగా యింటి కొరకు కొనేవారికి బోర్డరు ఏరియాస్‌లో వుండే చెక్ పోస్టుల, విలేజ్ అసిస్టెంటు సర్టిఫై చేస్తే ఫ్రీగా వదిలిపెట్టే నిబంధన యిప్పటికే వుంది బడ్జెటు సమయంలో పూర్తిగా చెబుతాను.

Mr Deputy Speaker —Now the question is

'That the Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1987 be taken into consideration"

The Members from Opposition Benches demanded division and the House divided thus

Ayes 28

Noes 17

Neutrals Nil

The Motion was adopted and the Bill was considered.

## ENACTING FORMULA

Sri K Kala Venkata Rao, Minister for Commercial Taxes Sir, I beg to move

In the Enacting Formula for "Thirtyeighth year" substitute "Thirtyninth year".

## CLAUSE 1

In sub-clause (1) of clause 1 for "(Fourth Amendment) Act, 1987" substitute "(Amendment) Act 1988"

For sub-clause (2) of clause 1 substitute the following —

"(2) (a) section 15 shall be deemed to have come into force on the 8th July, 1983,

(b) clauses (ii), (iii), (v), (vii), (ix) and items 174 to 184 inserted by clause (xi) of section 12, section 13 clause (i) of section 14 and section 16 shall be deemed to have come into force on the 1st May, 1987,

(c) clause (i) of section 12 and clause (ii) of section 14 shall be deemed to have come into force on the 1st June, 1987,

(d) item 185 inserted by clause (xi) of section 12 shall be deemed to have come into force on the 5th June, 1987,

(e) clauses (vi), (viii) and (x) and items 186 187 and 188 inserted by clause (xi) of section 12 shall be deemed to have come into force on the 15th June, 1987,

(f) clause (xii) of section 12 shall be deemed to have come into force on the 15th January, 1988, and

(g) The remaining provisions shall come into force at once."

## CLAUSE 12

In sub-clause (iv) of clause 12 for "16 paise in the rupee with effect from 1st May 1987 and 14 paise in the rupee with effect from 5th June, 1987 substitute 16 paise in the rupee with effect from "1st May, 1987" and 14 paise in the rupee with effect from 5th June, 1987 and 12 paise in the rupee with effect from 1st September, 1987"

In sub-clause (xi) of clause 12 for the entry "10 paise in the rupee" against item 180 substitute "10 paise in the rupee upto and inclusive of the 14th January, 1988"

After sub-clause (xi) of clause 12 add the following —

"(xii) item 180 and the entries relating thereto in columns (2) and (3) shall be omitted"

## CLAUSE 14

In item 5, of clause 14, for "rayon or artificial silk fabrics "substitute" "man-made fabrics"

## CLAUSE 15

For clause 15 substitute the following —

"Amendment of Sixth schedule

15 In the Sixth schedule to the principal Act, for explanations I and II the following explanation shall be substituted namely —

Explanation —For the purpose of this schedule, —

(a) 'point of first sale' shall mean sale of liquor effected by a dealer who manufactures liquor in the State or imports liquor from outside the State to any other dealer or person,

(b) 'point of last sale' shall mean sale of liquor to a person by a dealer who purchased liquor from another dealer in the State"

"Substitution of new schedule for Sixth schedule

16 For the Sixth schedule to the principal Act, the following schedule shall be substituted, namely —

"SIXTH SCHEDULE"

GOODS IN RESPECT OF WHICH TAX IS LEVIABLE UNDER SECTION 5 (2) (d)

| Description of Goods | Point of levy | Rate of Tax |
|---|---|---|
| (1) | (2) | (3) |
| All liquors other than toddy and arrack. | a) At every point of sale other than at the point of last sale in the State. | 25 paise in the rupee. |
| | b) At the point of last sale in the State | 5 paise in the rupee. |

Provided that at any point of sale other than the first point of sale and the last point of sale, the turnover of the goods liable to tax shall be arrived at by deducting the turnover of such goods on which tax has been levied at the immediately preceding point of sale

Explanation —For the purpose of this schedule —

(a) 'point of first sale' shall mean sale of liquor effected by a dealer who manufactures liquor in the State are imports liquor from outside the State to any other dealer or person,

(b) 'point of last sale' shall mean sale of liquor to a person by a dealer who purchased liquor from another dealer in the State"

Mr Deputy Speaker —The Amendments moved

CLAUSES 2 to 11

Mr Deputy Speaker —The question is

"That Clauses 2 to 11 do stand part of the Bill"

The Motion was adopted and Clauses 2 to 11 were added to the Bill.

CLAUSE 12

Mr Deputy Speaker —There are three Government amendments

The question is

"That in sub-clause (iv) of clause 12 for" 16 paise in the rupee with effect from 1st May, 1987 and 14 paise in the rupee with effect from 5th June, 1987, "substitute" "16 paise in the rupee with effect from 1st May, 1987, 14 paise in the rupee with effect from 5th June, 1987 and 12 paise in the rupee with effect from 1st September, 1987"

"In sub-clause (xi) of clause 12 for the entry" "10 paise in the rupee" against item 180 substitute "10 paise in the rupee upto and inclusive of the 14th January, 1988"

"After sub-clause (xi) of clause 12, add the following.—

"(xii) item 180 and the entries relating thereto in column (2) and (3) shall be omitted."

The amendments were adopted

(pause)

Mr Deputy Speaker·—The question is·

"That clause 12 as amended do stand part of the Bill."

The Motion was adopted and clause 12 as amended was added to the Bill.

CLAUSE 13

Mr Deputy Speaker —The question is

"That Clause 13 do stand part of the Bill"

The Motion was adopted and clause 13 was added to the Bill

CLAUSE 14

Mr Deputy Speaker —The question is.

"In item 5, of clause 14, for "rayon or artificial silk fabrics" substitute "man-made fabrics".

The amendment was adopted

(Pause)

Mr Deputy Speaker —The question is

"That Clause 14 as amended do stand part of the Bill"

The motion was adopted and clause 14 as amended was added to the Bill

CLAUSE 15

Mr Deputy Speaker —The question is.

For clause 15 substitute the following —

"Amendment of Sixth schedule

15 In the Sixth schedule to the principal Act, for explanations I and II the following explanation shall be substituted, namely —

Explanation —For the purpose of this schedule, —

(a) "point of first sale" shall mean sale of liquor effected by a dealer who manufactures liquor in the State or imports liquor from outside the State to any other dealer or person,

(b) "point of last sale" shall mean sale of liquor to a person by a dealer who purchased liquor from another dealer in the State"

"Substitution of new schedule for Sixth schedule

16 For the Sixth schedule to the principal Act, the following schedule shall be substituted, namely·—

"SIXTH SCHEDULE"

GOODS IN RESPECT OF WHICH TAX IS LEVIABLE UNDER SECTION 5 (2) (d)

| Description of Goods | Point of levy | Rate of Tax |
|---|---|---|
| (1) | (2) | (3) |
| All liquors other than toddy and arrack. | a) At every point of sale other than at the point of last Sale in the State. | 25 paise in the rupee |
| | b) At the point of last sale in the State. | 5 paise in the rupee. |

Provided that at any point of sale other than the first point of sale and the last point of sale, the turnover of the goods liable to tax shall be arrived at by deducting the turnover of such goods on which tax has been levied at the immediately preceding point of sale

Explanation —For the purpose of this schedule —

(a) "point of first sale" shall mean sale of liquor effected by a dealer who manufactures liquor in the State are imports liquor from outside the State to any other dealer or person,

(b) "point of last sale" hall mean sale of liquor to a person by a clause (xi) of section 12, section 13 clause (i) of section 14 and section 16

The Amendment was adopted

Mr Deputy Speaker —The question is

"That Clause 15 as amended do stand part of the Bill"

The Motion was adopted and the Clause 15 as amended was added to the Bill.

CLAUSE 1

Mr Deputy Speaker.—The question is

In sub-clause (1) of clause 1 for "(Fourth Amendment) Act, 1987" substitute "(Amendment) Act, 1988"

For sub-clause (2) of clause 1 substitute the following —

"(2) (a) section 15 shall be deemed to have come into force on the 8th July, 1983,

(b) clauses (ii), (iii), (v), (vii), (ix) and items 174 to 184 inserted by clause (xi) of section 12, section 13 clause (i) of section 14 and section 16 shall be deemed to have come into force on the 1st May, 1987,

(c) clause (i) of section 12 and clause (ii) of section 14 shall be deemed to have come into force on the 1st June, 1987,

(d) item 185 inserted by clause (xi) of section 12 shall be deemed to have come into force on the 5th June, 1987,

(e) clauses (vi), (viii) and (x) and items 186, 187 and 188 inserted by clause (xi) of section 12 shall be deemed to have come into force on the 15th June, 1987,

(f) clause (xii) of section 12 shall be deemed to have come into force on the 15th January, 1988, and

(g) The remaining provisions shall come into force at once."

The Amendments were adopted

(pause)

Mr Deputy Speaker —The question is

"That Clause 1 as amended do stand part of the Bill"

The motion was adopted and Clause 1 as amended was added to the Bill

ENACTING FORMULA

Mr Deputy Speaker —The question is

"In the Enacting Formula, for "Thirtyeighth Year", substitute "Thirty-ninth Year."

The amendment was adopted.

(pause)

Mr Deputy Speaker —The question is

"That the Enacting Formula as amended do stand part of the Bill"

The Motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

Sri K Kala Venkata Rao —Sir, I beg to move·

"That the Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1987 be passed."

Mr Deputy Speaker —Motion moved.

(pause)

Mr Deputy Speaker.—The question is

"That the Andhra Pradesh General Sales Tax (Fourth Amendment) Bill, 1987 be passed"

The Motion was adopted and the Bill was passed

(pause)

Mr Deputy Speaker —The House now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House, then adjourned at 7-50 p.m. till 8-30 a.m on Friday, 19th August, 1988.)